మీకున్నూ

—సినీమా తారవంటి ప్రకాశమాన చర్మసౌందర్యము

వైజయంతిమాల ఇలా చెప్పుచున్నది:
"నా చర్మము లక్స్ టాయిలెట్ సబ్బు వల్ల శుభ్రము
గాను నునుపుగాను వుంటున్నది. దాని మీగడ
వంటి నురగ నా చర్మమునకు మంచిది
మరియు దాని పరిమళము రోజల్లా నన్ను
హాయిగా నుంచుచున్నది."
మీరున్నూ వైజయంతిమాలకున్నట్టి మనో
హరమైన చర్మ సౌందర్యమును పొంద
వచ్చును. మీకు ప్రతి దినమూ సౌందర్యము
నిచ్చే సబ్బుగా లక్స్‌ను వాడండి. జ్ఞాపక
ముంచుకోండి, లక్స్‌తో స్నానము
ఎంతో ఆనందదాయకము!

శుద్ధమైన, తెల్లని,

లక్స్

టాయిలెట్ సబ్బు

సినీమా తారలకు సౌందర్యమునిచ్చే సబ్బు



LTS. 9-X52 TL

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి

బంధుప్రేమ

తిప్పావఝుల వెంకటరామయ్య

సాయంత్రం ఆరుగంటలైంది.

ఆఫీసునుండి అప్పుడే ఇంటికి వచ్చి "కమలా!" అని శ్రీమతిని కేకేసి పేము వాల్చాను పడక్కుర్చీలో. చిరాగ్గా ఉంది.

ఒకచేత కాఫీగ్లాసు మరోచేత కార్డు ముక్కతో ప్రవేశించింది కమల.

కాఫీ అందించింది చిరునవ్వుతో.

కార్డుకోసం చేయిజాచాను, కాఫీ అందుకుంటూనే.

"ఇంతలో ఏమీ మునిగిపోదులెండి. అది పుచ్చుకోండి, చప్పగా చల్లారిపోతుంది" అంటూ చెయి వెనకకు లాక్కుంది శ్రీమతి.

"అబ్బబ్బ! అది ఇటివ్వూ నీ పుణ్యముంటుంది," అన్నాను.

"ఊఁ! కానివ్వరూ. ఇచ్చేస్తానుగా," ముద్దుగా అంది శ్రీమతి.

"రెండూ ఒకేసారి కానిస్తానుగా. ఇటివ్వు!" అని, ఇక భరించలేక లేచి గబుక్కున లాక్కున్నాను, ఆ పోస్టుకార్డును.

'అన్నగారికి అనేక నమస్కారములు. మిమ్మల్ని చూచి చాలాకాలమైంది. క్షమింప వేడుచున్నాను. మీవద్దకు రావాలని ఎన్నాళ్ళనుంచో ప్రయత్నం చేస్తూనే ఉన్నాను. ఏదో ఒక అంతరంవల్ల ప్రయాణం నిల్చిపోతూనే ఉంది. ఎల్లుండే ఉదయం బండికే బయలుదేరి వస్తున్నాను. మీవద్దనుంచి బదులు వచ్చాక బయలుదేరాలంటే ఆలస్యమౌతుందని వెంటనే బయలుదేరుతున్నాను. ఇంతేసంగతులు. ఇట్లు, రాజరాజేశ్వరి.'

ఎవరీ రాజరాజేశ్వరి? ప్రశ్నార్థక ముఖంతో శ్రీమతివంక చూశాను.

ఇంకొక ప్రశ్నార్థకం ఎదురైంది.

రెండు ప్రశ్నార్థకాలు ఎదురైతే?

ఒక్క ఉదుటున లేచి పెరట్లో తులసికోటదగ్గర కూర్చొని జపమాల త్రిప్పుకుంటూన్న నాయనమ్మదగ్గర వ్రాలాను.

"ఎవరు నాయనమ్మా, రేపు రాబోయే రాజరాజేశ్వరి!" అన్నాను; ఆశ్చర్యాన్ని వ్యక్తంచేస్తూ.

"అదా!" చిరునవ్వు నవ్వింది నాయనమ్మ.

"మా అన్న విశ్వేశ్వరయ్యగారి కూతురురా!" అంది. త్వరగా తేల్చేసినందుకు సంతోషపడుతూ "ఐతే, నానమ్మా! మీకో అన్నగారున్నారా! మరి నాకా సంగతి తెలీనే తెలీదే" అన్నాను నొచ్చుకుంటూ.

"నాకే బాగా జ్ఞాపకంలేదే! నీకెలా తెలుస్తుందిరా మరి; నిన్నగాక మొన్న కళ్ళు తెరచిన పసిగుడ్డువు!" అంది నాయనమ్మ, బోసినోటితో నవ్వుతూ.

ఔను; పెద్దయి బిడ్డలతండ్రిని గాబోతున్నా ఇంకా పాలబుగ్గలపసిపాపనే నేను, ఆమెదృష్టిలో.

"నా చిన్నతనంలోనే మా అన్నయ్య చనిపోయాడురా! నామీద ఎంతఅపేక్షగా ఉండేవాడనీ! మా అన్నయ్యకు ఇద్దరు కుమార్తెలుండేవారు. పెద్దది సావిత్రి, చిన్నది రాజి, ఆ రాజే మా చిన్న మేనగోడలేరా రేపురాబోయే రాజేశ్వరి;" అంది. కాసేపాగి.

"ఏనాడో! రాకలూపోకలూ ఉంటుంటే గదూ మరి. వారిని నేనుచూచే ముప్ఫై ఏళ్ళకుపైగా అవుతోంది. మీ నాన్న పెళ్ళికి తరలిపోతూ గూడూర్లో బస్సు గోరక్కగా బోలు ఆగితే అక్కడ కనపడిందిరా రాజి. ఎంత సంబరపడిందనుకొన్నావ్! మమ్మల్ని పిల్చుకపోయి విందు చేసేసింది. ఎంత అపేక్ష. ఏమి మర్యాద! మళ్ళా నా దెక్కడున్నారో ఆ విషయమే తెలీదాయెను;" నిట్టూర్చింది నాయనమ్మ.

"ఏనా, దానికి చూడరా! ఎంత బంధుప్రేమోను. ఇప్పుడు నేనిక్కడున్న సంగతి ఆరా తీసి వెతుక్కుంటూ వచ్చేస్తోంది. పాపం!" ఆప్యాయతను కళ్ళతోనే ప్రతిఫలింపజేసింది నాయనమ్మ.

"నిజమేగావోసు!" అనుకున్నాను.

"నానమ్మా! ఇదివరకెప్పుడైనా మీ మేనగోడలు నిన్ను చూడను వచ్చిందా!" అన్నాను.

"ఎక్కడిదిరా! అప్పుడే మాట్లాడమే! మరల రాకలూ లేవు, పోకలూ లేవు!" అంది నిర్లిప్తంగా.

ఔను! విచిత్రంగానే ఉంటుంది. పంధొమ్మిదో శతాబ్దంలో పుట్టి సహజమైన బంధుప్రేమలో మునిగి తేలిన నానమ్మకు రాజేశ్వరమ్మగారి రాక అభిమానపురస్సరంగానే తోచవచ్చుగాక! ఇరవైయవ శతాబ్దపు తార్కిక యుగంలో పుట్టి కృత్రిమమైన బంధుప్రేమతో మొహంమొగి "భోజనంచేసే వచ్చావుటోయ్!" "కాఫీ త్రాగే వచ్చుంటావ్లేవో" వగైరా సంభాషణల్లో మిగిలిఉన్న ఆ కాస్త అపేక్ష ఇంకిపోగా బంధువుల ఇళ్ళకంటే పూటకూళ్ళిళ్ళే ఎంతో నయమనిపించి వారి గడపద్రొక్కను సాహసింపని నేను రాజేశ్వరమ్మగారి రాక కేవలం అభిమాన పురస్సరమైనదేనని ఎలా నమ్మగను? మనస్సెలా నమ్మించేది! ముసురుకొనివచ్చే ఆలోచనల్లో వెనుదిరిగి చూసేప్పటికి "ఇకనైనా సేవిస్తారా! మీ ఆగుడ్తో బాటే చల్లారిన ఈ కాఫీని?" అంటూ శ్రీమతి ప్రత్యక్షమైంది కడగంటి చూపుల్లో చిరుకోపం ప్రదర్శిస్తూ. అప్పటికి ఈలోకంలోకి వచ్చిపడి "అరెరె! మర్చిపోయానే! ఎంత మందమతిని!" వగైరా పదాల్లో శ్రీమతిని తృప్తిపఱచ ప్రయత్నిస్తూ, కాఫీ గ్లాసు అందుకొని గరళకంఠుడు కాలకూటాన్ని మ్రింగినట్లు ఆ చల్లారిన చేదుకాఫీని ఒక్కసారిగా గొంతులో పోసుకొన్నాను. ఇంతలో "ఒరేయ్!" అన్న నాయనమ్మ పిలుపు వినపడింది.

"రేపు సెలవుపెట్టేసెయ్యరా, ఆఫీసుకు. పాపం, వాళ్ళు రాక రాక వస్తుంటే కాస్త మర్యాద అవీ చెయ్యొద్దుట్రా!" అంది. "సరే!" అన్నాను బడి ఎగ్గొట్టే పిల్లాడి మనస్తత్వంతో.

మర్నాడు అనుకున్నట్టుగా వస్తానన్న రాజేశ్వరమ్మగారు రానేలేదు. రావనందుకు విచారించలేదు గాని, ఒకరోజు సెలవు నష్టమైనందుకూ, సమస్య సాధింపబడనందుకూ మాత్రం దుఃఖపడ్డాను నేను. నానమ్మ మాత్రం మహాతాపత్రయమే పడిపోయింది.

అర్థమెట్రిక్స్

లెక్కల మేష్టారు: ఒరే గోపీ! నెలకు 20 రూపాయలు వడ్డీ పద్ధతిని, మీ నాన్నకు నేను వంద రూపాయలిచ్చాననుకో. మూడు నెలల తర్వాత మీ నాన్న నాకెంత ఇవ్వవలసి ఉంటాడు?

గోపీ: వంద రూపాయలు సార్!

లెక్కలమేష్టారు: నీ మొహం! నీకు లెక్క అర్థంకాలేదురా!

గోపీ: సరే -- మీకు మా నాన్న సంగతి అర్థంకాలేదు ముందు.

లజ్జావిహీనంగా తలపోశాము ఆమె రాని కారణాన్ని.

కాని మా ఆలోచనలను తలక్రిందులు చేస్తూ సాయంకాలానికి వచ్చేశారు. రాజేశ్వరమ్మగారి భర్తగారు. ఆ వస్తామనుకొన్న రాజేశ్వరమ్మగారికి అకస్మాత్తుగా గుండెల్లో నొప్పి వచ్చేసిందిట. లేకపోతే తప్పకుండా వచ్చేసేదిట. ఆ భర్తగారు నాయనమ్మతో చెప్తుంటే విన్నాను.

ఏదేలాగున్నా ఆయనగారు చాలా కలుపుగోలు మనిషి. క్షణంలో అందరితో కలిసిపోయి ఆప్యాయనిపించేశాడు. తలనెరసిన ఆ వ్యక్తి అనుభవాలు వింటూనే ఆశ్చర్యపోయాన్నేను

ఒక్కొక్కటే నాయనమ్మ వేసే ప్రశ్నలకు జవాబులుగా తన కుటుంబ పరిస్థితుల్ని కపటం లేకుండా పూసగ్రుచ్చినట్లు చెప్పేశాడు. కథలాగున్నా నన్నాకర్షించింది, ఆ చెప్పే ధోరణి, ముఖ్యంగా దాపరికం లేకుండా, కుండబ్రద్దలు కొట్టినట్టు యదార్థాన్ని చెప్పెయ్యడంలోని సొగసూ మాత్రమే.

వారు ఆరునెల్ల క్రితం ఉద్యోగంనుండి రిటైరయ్యారుట. నలభైరూపాయల పెన్షను మాత్రం వస్తుంటుందిట. దాంతో సంసార నౌక జరగాలి. ఆయనగారికి మగసంతానం లేదుగాని ఎనిమిదిమంది ఆడపిల్లలు. అంతా పెండ్లీడు కొచ్చినవారూ, మించిన వారూనట. పెద్దమ్మాయి పెండ్లితో ఉన్న ఎకరము మాగాని ఊడ్చుకొని పోగా మిగిలింది తనూ, రెక్కల కష్టమూనట.

నలుగు రమ్మాయిలు చదువుతున్నారుట. ఒకమ్మాయి మాత్రం సెకండరీ గ్రేడు ట్రెయినింగు ప్యాసైనా ఉద్యోగం మాత్రం లభింపలేదట.

ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేయలేక తహతహలాడేకుటుంబా లెన్ని లేవు! ఈయన పరిస్థితి వింటేనే భయంకరంగా ఉంది. ఆ వరసని తతిమ్మా ఏడుగురు కుమార్తెలకూ పెళ్ళిళ్ళు చేయాలంటే ఏడు రెండ్లు పద్నాలుగు వేలేనా కావాలా! ఎక్కడనుండి తెచ్చేట్టు! ఎలా నెగ్గుకొచ్చేట్టు? కుతకుతలాడే లావాతో నిండి పైకి గంభీరంగా ఉన్న అగ్నిపర్వతంలా బాధనంతా లోపలే యిముడ్చుకొని కుములూ పైకి గంభీరంగా కనబడ్తున్నాడా యీయన?

రాత్రి భోజనాలవుతున్నాయి. ఆ ఘటువు లెక్కువగానే చేసింది నాయనమ్మ. "దొడ్డమ్మా! నేనేమి బకాసురుణ్ణనుకొన్నారా! ఇలా వడ్డిం చేస్తున్నారు!" అని నవ్వారాయన! కొసిపోగ "విస్తళ్లో వేసినవి పారేయడమంటే చాల కష్టమేస్తుంది దొడ్డమ్మా!" అని నిట్టూర్చారు. ఏ రెండు మూడో తప్ప మిగిలిన వంటకాలు వడ్డించనీయలేదాయన. ఆయన బాధ అర్థమైంది నాకు.

భోజనాలయ్యాయి.

పిండారబోసినట్లు వెన్నెల విరగ్గాస్తోంది. కొబ్బరి చెట్లమీంచి చల్లని పైరు గాలి; పైన మేఘాలచాందినీ, క్రింద తెల్లని పరుపులపైన మేము; మా అతిథి నెమ్మదిగా నాయనమ్మ పక్కకు చేరాడు, "దొడ్డమ్మా!" అంటూ. చెవులు రిక్కించి విన సాగాను నేను.

"ఏమి నాయనా!" అంది నానమ్మ.

"అదే దొడ్డమ్మా! మీ పుట్టింటి సంగతి. మరి మీ తాతగారిపే రేమిటన్నావ్!" అని అడిగారాయన.

"సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి గారు - నాయనా!" అంది నాయనమ్మ. ఆయన్ను గూర్చి ఒక చిన్న ఉపోద్ఘాతం ప్రారంభిస్తూ.

"అదిగాదమ్మా! మీకక్కడ కొంత ఆస్తి ఉన్నది గదూ!

"ఔను. పెద్దమందువాయిలు. నాలెక్కరాల మంచి మాగాని ఉండేది" అంది, నాయనమ్మ.

"ఐతే; ఆ మాగాని మీ తాతగారి హయాంలో లభ్యమైందీ, లేక మీ నాయనగారి హయాంలోనిందీ! నీకేమైనా తెలుసునా దొడ్డమ్మా?"

"ఏదో, నాయనా! యాభైఏళ్ళనాటి సంగతి. చాలాకాలంనుంచి ఉన్నట్టే జ్ఞాపకం. ఎలా లభ్యపడిందో నాకెలా తెలుస్తుంది. అప్పటికి పసిదాన్ని నేను. ఎక్కువగా మా అక్కగారింట్లో ఉంటూ ఉండేదాన్ని. మా అన్నగారు చనిపోయాక మరి రాకలూ పోకలూ కూడా లేవాయెను ఐనా దేనికిరా, ఆ వివరా లిప్పుడూ?" ప్రశ్నించింది నాయనమ్మ.

"మీ పెదమేనగోడలికి కొడుకొకడున్నాడు. వాడొట్టి వాజమ్మలే. వాడి కావులికి తాటాకులు గట్టి ఏదో పాతికో పరకో చేతబెట్టి పదివేలు చేసేమాగాని, కనీసం నాలుగువేలు చేసే యిల్లూ వ్రాయించుకొన్నాడో మోతుబరి వాడిచేత. మీ అన్నకేమో మగపిల్లలు లేక పోయిరి. సగమాస్తికి మీ చిన్న మేనగోడలికి హక్కుంది గదూ, దొడ్డమ్మా!"

"నిజమే గదూ! లేకుండా ఎలాపోతుంది, మరి." బలపరిచింది నాయనమ్మ.

"పెద్ద మేనగోడలుకు వారసు చిన్న మేనగోడలు. చిన్న మేనగోడలుకు తదనంతరం మాత్రమే వాడికి సగమాస్తి సంక్రమిస్తుంది. అక్రమంగా వాడి చేత విక్రయించుకొన్నారు గాబట్టి వ్యవహారం చేయాలనుం- దొడ్డమ్మా! అందుకు ఆస్తి పై మీ తండ్రిగారికి గల హక్కును ముందుగా ఋజువు పర్చాలి. ఆ వివరాలు మీకేమైనా తెలిసి ఉండవచ్చని... ..." తేల్చేశాడాయన వచ్చిన పని.

"అయ్యో, తెలిస్తే అభ్యంతరమేముంది నాయనా చెప్పనూ! ఆ వివరా లెక్కడ దొరుకుతాయో విచారించి వ్యవహారం చేసెయ్. వచ్చే ఆస్తి ఎందుకు పోగొట్టుకోవాలి మరి! పాపం! నాకేమైనా తెలుసునేమోనని ఇంతదూరం వెదుక్కుంటూ వచ్చి నిరుపయోగమాయెను!" అని నాయనమ్మ ఎంతగానో నొచ్చుకుంటూంటె "పోనీలే! దొడ్డమ్మా. తెలిస్తే నీవు మాత్రం చెప్పక పోదువా ఏమిటి?" అని ఓదార్చాడు ఆయన.

"ఐతే రాజేశ్వరి ఇందుకేనట్రా వస్తానని వ్రాసింది!" ప్రశ్నించింది నాయనమ్మ.

"అవలిస్తే ప్రేగులు లెక్కిస్తుంటే నాయనమ్మ!" అనుకున్నాను నేను.

అంతబోళా మనిషీ కాస్త తటపటాయించాడీ ప్రశ్నకు జవాబు చెప్పటానికి.

"అవును...... రెండు విధాలా కలిసొస్తుందని రావాలను కొంది, దొడ్డమ్మా!"

"పోనీ లేరా! ఇంకోమారైనా పంపరా! నాల్గురోజు లుండొస్తుంది రాజి." అనునయంగా చెప్పింది నాయనమ్మ.

"ఆ! ఇక వచ్చినట్టే!" అనుకున్నాను నేను.

"అలాగే దొడ్డమ్మా! చిన్నమ్మాయి సమ్బంధాలొస్తున్నాయా! మాచి రానాని నేనూ అదిపోయి. తీరిక చూసుకుని వస్తుందిలే!" నాన్నాడు రాజేశ్వరమ్మగారి భర్త.

మబ్బుల్లో దాగున్న చందమామ బిలికి వచ్చి స్వచ్ఛంగా ప్రకాశిస్తున్నాడు. మనస్సులోని మంచుతెరలు విడిపోగా సంతృప్తితో మేను వాల్చాను నేను. ★

అమ్మ పెట్టేవి నాలుగూ....

అనుకోకుండా పక్కింటి దండపాణిగారు ఆయన భార్య ఒక రోజున ఎక్కడికో వెళ్ళవలసివచ్చింది. తిరిగివచ్చేదాకా అమ్మాయిని జాగ్రత్తగా చూడమని చెప్పి వెళ్లడంతో చిన్నపాప వసంత రక్షణభారం నాపై పడింది.

తోటి పిల్లలతో ఆడుకోడానికి పొరుక్కెళ్ళిన వసంత పరుగెత్తుకుని యింటికి వచ్చి చూసింది. తలుపు తాళం పెట్టిఉండటం చూసి అమ్మ నాన్నా తన్నెప్పటికీ విడిచి వెళ్ళిపోయారని రాగం మొదలుపెట్టింది. వసంత ఆరున్నొక్క రాగం వినపడ్డంతోనే నేను వెళ్ళి సముదాయించబోయాను. పెద్దగా అరుస్తూ మొహమంతా రక్కుకుని జుత్తంతా పీక్కుని రాగం శ్రుతి పెంచడంతో ఇంకా చాలా మెత్తగా తీయగా సముదాయించబోయాను.

బయట రోడ్డుమీద ఎందుకొచ్చిన గోల అనుకుని గట్టిగా చేతుల్లోకి తీసుకుని యింట్లోకి తీసుకొచ్చాను. అక్కడనించి కిందపడి దొర్లడం—అరవడం నానా అఘాయిత్యం!

ఇదెక్కడి గోల! కర్మచాలక ఎవరయినా పిల్లను చంపేస్తున్నారనుకుంటే కొంపతీసి. నాకు గాభరాపుట్టి కిటికీలోంచి బయటికి చూద్దునుకదా ఇరుగుపొరుగు అమ్మలక్కలు ప్రశ్నార్థకంగా కిటికీల్లోంచి తొంగి చూస్తున్నారు! అందులో ఆడవాళ్ళు! గుండె గుభుక్కుమంది.

ఎన్ని విధాల చూసినా శాంతించదాయె గొడవ! ఆఁయ్ అంటూ కసురిమాను. లోపలి గదిలోకి లాక్కుపోయాను.

చాలా ఓపికపట్టి చేసే రాద్ధాంతం అంతా ఓర్చుకున్నాను, అంతకన్న గత్యంతరం లేక.

ఇలా కొన్ని క్షణాలు గడిచాయి. మరి కొన్ని లక్షణాలు నడిచాయి.

కాస్సేపయిం తరవాత లోపలికి వెళ్ళి చూశాను. ఘోష పెట్టని సముద్రాన్ని చూసినంత పని.

పెడబొబ్బలూ, ఏడుపూ మాని వసంత నా టైపురైటరు ముందుకూర్చుని కాయితాలు అన్నీ లాగి నానాధ్వంసమూ చేస్తోంది. 'అర్థంకి

యస్. వి. ఈశ్వర్

వారికి ఐశ్వర్యమిచ్చినా కష్టమే, దరిద్రమిచ్చినా కష్టమే' నన్నట్లు ఇందాక ఊరూ నాడూ ఏకంచేయడమూను, ఇప్పుడు ఈ గొడవానా అనుకుంటూ దగ్గిరికెళ్లాను.

వసంత టైపురైటరు ముందు ఉద్యోగ హోదాలో కూర్చున్నట్టే కూర్చున్నది. అక్షరలక్షలతో అక్కడి కాయితాల్ని శిక్షించింది వసంత.

దృష్టి మరల్చాలి లేకపోతే టైపురైటరూ, కాయితాలూ అన్నీ ధ్వంసమే. ఎలా? కాస్సేపు ఆలోచించాను.

మంచి సంగీతం ఉంటే కదా అని రేడియో పెట్టాను. కమ్మని పాటకయినా కన్నుమూసి నిద్రపోతుందేమోనని. కనీసం దృష్టి మళ్లుతుందేమోనని. పిల్లల మనస్సులు చాలా గమ్మత్తుగా ఉంటాయి. వెంటనే వసంత లేడిపిల్లలా చెంగున గెంతుతూవచ్చి రేడియో బగబరా తిప్పటం మొదలెట్టింది ఇంకేముంది ... టైపురైటరు నావు రేడియో కొచ్చిందని గల్లంతు పడ్డాను.

'నాకు సిలోనే కావాలి. ఏం మీ రేడియోమీద సిలోనే రాదేం' అని మొహమంతా కందగడ్డ చేసుకుని, బుంగమూతి పెట్టి అడిగింది వసంత.

'సిలోనే నీకిష్టమా' అన్నాను.

"ఊఁ నాకు సిలోనే కావాలి. ఈ వెధవ పాటలొద్దు" గారాంగా సాగతీస్తూ అన్నది.

ఆక్షణంలో మా రేడియో మీద సిలోను రాదంటంకన్న అవమానం వేరేయేం లేదు. అప్పటికప్పుడు సిలోన్‌కు తిప్పక పోయినా వసంతవాళ్ల నాన్నగారికి ఫిర్యాదు చేస్తుంది. నేను ముద్దాయినైపోతాను.

క్షణం ఆగకుండా తక్షణం సిలోను పెట్టేశాను.

'కాఫీ తాగమ్మా' అని తెచ్చి యిచ్చాను. 'ఊహుఁ!' అని తల అడ్డంగా తిప్పింది. 'పోనీ పాలు తాగుతావా? మరి ఒవల్టీన్—'? అన్నిటికీ తల అడ్డంగానే తిప్పింది.

సిలోన్ రేడియో అంటే ఇంతున్నానో లేదో, వీళ్ల దగ్గర్నుంచి అంతా చెవికోసుకోడమే, అనుకున్నాను చిరంజీవి వసంత దివ్య గానామృతంలో మునిగి తేలుతోంది. ఆ పాటలముందు కాఫీ ఓవల్టిన్ ఏమీ రుచించేట్టు లేవనుకున్నాను.

సరే వసంత అలా కూచున్నాది పట్టాన మంచిదే ననుకుంటూ మెల్లిగా పుస్తకం తీసుకుని గ్రంథసమాధిలో మునిగాను.

ఇంతలో మళ్లీ ఏంవచ్చిందో చివ్వున దూసుకువచ్చి చేతులో పుస్తకం కాస్తా లాక్కుని అవతల పారేసింది—వసంత. చురుమన్నది. ఏంచేయను? ఏంచేసినా మళ్లీ రణరంగమే కొంప. చేసుకున్న వారికి చేసుకున్నంత మహాదేవా అనుకుంటూ చేతులు ముడుచుకూర్చున్నాను.

'నాన్నా అమ్మ' కావాలి అంటూ మళ్ళీ ప్రారంభించింది. మళ్లీ గాలివాన చెలరేగుతుందేమోనని నాకు అదురు ప్రారంభమైంది.

'చూడమ్మ పాపా అమ్మా నాన్నా ఇప్పుడే వస్తారుగాని మంచిదానివి కదూ—చక్కగా సిలోన్ పాటలువిను—' అని ఏమార్చబోయాను. నిముష నిముషానికి ప్రశ్నలు ఒకటికాదు రెండుకాదు, ఎక్కడికెళ్లారు? ఎందుకెళ్లారు? నన్ను తీసికెళ్లలేదేం? ఇత్యాదిగా ప్రశ్నలవాన తుంపర పరంపరతో సతమతైపోయాను.

మళ్ళీ రణగొణధ్వనిగా ఏడుపు మొదలు, ఏమిటయ్యా గొడవఅంటే, అర్జంటుగా

టాక్సీ తీసుకొచ్చి అమ్మానాన్న ఉన్నచోటికి తీసుకెళ్లాలి-తప్పదురా భగవంతుడా అని టాక్సీ తీసుకొచ్చాను. వసంత పంతం నెగ్గింది. అయితే ఎక్కడికని పోవడం? దండపాణి గారూ వాళ్లు ఎక్కడికెళ్లారో సరిగా తెలీదు. మహాపట్నంలో ఎక్కడుంటారని? ఒక్కసారి నిట్టూర్చాను. తోక లేని గాలిపటంలా టాక్సీ అయినకాడికి పోతోంది.

కారులో షికారు వసంతకు బలేబలేగా ఉంది. ఇక మళ్ళీ ప్రశ్నల పరంపర ఆకనిపించే మేడవైపో, ఈపోయే కారువైపో చూపించి ఏవో ప్రశ్నలడుగుతుంది. క్షణం విరామం లేకుండా అన్నీ క్షుణ్ణంగా నాకు తెలిసినట్లు, లేకపోతే అన్నిటికీ జవాబుదారీ నేనయినట్లు - గుక్క తిప్పుకోకుండా ఆమె అడిగే ప్రశ్నలకు నేను ఉక్కిరిబిక్కిరి అయిపోవటం, ఎలా బయటపడతాంరా బాబూ అని వేయి దేవుళ్లకు మొక్కుకున్నాను. ఆ చిలిపి ప్రశ్నలన్నిటికీ నాన్నలాగా నేను సమాధానాలిస్తానని తన ఉద్దేశ్యం కాబోలు. కొన్నింటికి సమాధానం నాతరం కాలేదు.

ఎనిమిదయింది. పిల్లకు ఆకలేస్తూ ఉండాలి. ఇంటికి పోనీమన్నాను డ్రైవర్ని- టాక్సీ ఇంటిముందు దిగడంతోనే మళ్ళీ మొదలు రగడ. ఆగోల లెక్కచేయనట్లు, సీరియస్‌గా మెట్లెక్కి లోపలికి పోయాను. కంచంలో అన్నం పెట్టి వసంత ముందు కూడా పెట్టాను. అన్నమైనా తింటుందేమోనని, ఏడుపు మానుతుందేమోనని.

నేను మాత్రం తినేశాను. మధ్యాహ్నం నుంచీ కాఫీకూడా తాగకుండా ఉన్నప్పటికీ పంతం పెట్టి కూర్చుంది అన్నం తినకుండా.

ఇహ మాట్లాడి ప్రయోజనం లేదనుకొని నిశ్శబ్దంగా చెయ్యి కడుక్కుని వచ్చేశాను. అన్నం ఎలా తిన్నానో ఏమో హాల్లోకి వచ్చి కూర్చున్నాను: కాని మధ్య మధ్య బాధ్యత పీడిస్తుంటే రెండుమూడుసార్లు లోపలికి వెళ్ళి కంచంలో పదార్థం చెల్లిందో లేదో ఇవతలనుంచి తొంగిచూశాను. అరున్నొక్క రాగం మాత్రం అలా సాగుతూనే వుంది. చివరికి లోపలికి వెళ్ళి ఎంగుకమ్మా మాంఛిదానివి కదూ, మరి ఏడవక ఏంకావాలో చెప్పు.' అని బుజ్జగిస్తూ అడిగాను. ఏం అన్నం బాగా లేదా-అమ్మ యేం వేసి పెట్టేది అన్నాను.

ఏడుస్తూనే 'మా అమ్మ బోలెడు పెట్టేది! అన్నది వసంత.

అమ్మయ్య-అవేవో తెలిస్తే ఎలాగో అలా అవి పెట్టి ఊరుకోపెట్టవచ్చును కున్నాను. తర్వాత "చెప్పమ్మా బంగారు బాలవిచ్చుకవు కదూ, అమ్మ ఏం తెచ్చి పెట్టేదో చెప్పు" అని వందసార్లు ఓపికగా అడిగాను.

కోపంగా మూతి బిగించుకు చూస్తూ రాగం తీస్తుందిగాని బదులు ఎంతకూ చెప్పదు. రకరకాలుగా ఓపికను ప్రదర్శిస్తూ ప్రశ్నించాను. ఖర్మ! విసదాయె గొడవ- బుజ్జగించటం, బతిమాలటం, బెట్టుచేయటం, ఎన్నెన్నో చేశాను. ఈ అవిధేయతకు సహించలేక ప్రాణం విసిగి చేతికొద్దీ నాలుగు ఎడా పెడా అంటించాను. అబ్బ! నా చేతులే నొప్పిపెట్టాయి. ఎంత దెబ్బతగిలిందో ఎంతవరకు రావాలో అంతవరకూ వచ్చింది కథ అని లోపల స్పృహలో అనిపించింది.

చిత్రమేమిటోగాని, కిక్కురు మనకుండా పిల్లికూనలాగా వసంత కంచంలో అన్నం క్షణంలో తినేసింది. కళ్ళనుంచి కారుతున్న నీలాలు చిట్టి ఎడమ చేత్తో తుడుచుకుంటూ చిన్నారి వసంత వెక్కి వెక్కి ఏడుస్తూ 'ఇలా మా అమ్మ నాకు అన్నం తినేముందు పెట్టేవి ఇవే' అంటూ వీపున తేలిన దెబ్బలు చూపించింది.

జన్మజన్మాల ఆర్ద్రత ఒక్కసారి ఉప్పొంగి హృదయం ద్రవించి నిలువునా నీరయి కుర్చీలో కూలిపోయాను. నిష్కృతి లేని యేదో గత కార్యానికి మనస్సు చివుక్కుమని, నరాలు జివ్వున లాగినట్టు కోటి ఆర్ద్రభావాల విద్యుదాఘాతానికి దెబ్బతిని సొమ్మసిలిపోయిన నేను వసంత పలకరింపుతో తేరుకుని చూశాను. చక్కగా చేతులూ కాళ్లూ కడుక్కుని వచ్చేసింది చిన్నారి వసంత. "నీ దగ్గిర పడుకుంటా. ఒంటరిగా నాకు భయం నిద్రరాదు." అన్న అమాయికత్వానికి గుండె చెరువై గాఢంగా కౌగలించుకున్నాను.

మరి కొద్దిక్షణాల అనంతరం నా పక్క మీద పడుకున్న వసంతను చూస్తే— హాయిగా ఆదమరచి దేవతలాగా నిద్రపోతోంది.

నాలో నాకో ఊహాగానం సన్నగా సాగింది.

"ఎన్ని విధాలా కానిపని ఒక్క దెబ్బతో అయిందే—ఏమి హస్తస్పర్శ అందులో ఉందో కదా" అని ఆశ్చర్యపడ్డాను.

"అమ్మ పెట్టేవి నాలుగు పడితే నే గాని......" నీలిమబ్బులలో కిరణంలాగా ఊహాప్రపంచంలో ఏదో భావం ఒక్కసారి తళుక్కుమంది. ★



హాయిగా ఆదమరిచి దేవతలాగా నిద్రపోతోంది.

ఎవరో తెలియక

ట్రాఫిక్ పోలీస్ సైకిలిస్టుతో: "ఆపవయ్యా అని గొంతు చించుకుంటే నీకు వినపట్టం లేదుటయ్యా?"

సైకిలిస్టు: "మీరుటండీ అన్నది! ఇందాక సైకిలుకింద పడ్డవాడేమో ననుకున్నానండీ."

లీలావతి లీలలు

రాజేంద్ర

లక్ష్మీకాంతం ఒక్కొక్కరి ఆన్సరు పేపరు యిచ్చేస్తూ, తక్కువ మార్కులు తెచ్చుకొన్నవారిని మందలిస్తున్నాడు.

"మిస్టర్ సుబ్బారావ్! నీకు పొగరెక్కినట్లుంది. ఇదివరకు క్లాసులో ఫస్టొచ్చేవాడివి. ఈసారి జస్టుపాసు మార్కులు! ఈసారి ఎక్కువ మార్కులు రాకపోతే, ఫెయిల్ మార్కులు వేసేస్తాను. నిన్న సాయంకాలం మీ నాన్నగారితో కూడా చెప్పాను ఇదే" సుబ్బారావ్ పేపరు తీసుకొని తలవంచుకొని వెళ్ళి సీట్లో కూర్చున్నాడు.

"ఓరేయ్ గణపతీ! అచ్చు వినాయకుడివి రానువ్వు! ఏభైకి పది మార్కులకన్న ఎక్కువ రాలేదు నీకు! నీ ముఖానికి స్కాలర్ షిప్ కూడా! నేనే హెడ్ మాస్టరయితే... స్కాలర్ షిప్ కాదు....నీదగ్గరే...నీకు... ఏయిదలచి...నీలాంటి కుంకకు చదువు చెప్తున్నందుకు...నీదగ్గరే సబ్బు ఖర్చులు చేయిద్దును. ఇంతకూ నన్ను హెడ్ మాస్టరు కానిస్తారనా...ఈ గాడిదవెధవలు! నా పైన ఒకటే కుట్రలు! లెక్కలయ్యవార్లకు మతి సరిగావుండదట! ఎవ్వడా చెప్పింది అలా అని! మహానుభావుడు భమిడిపాటి కామేశ్వరరావుకూడా లెక్కలమాస్టరే! ఆమాటకొస్తే ఉమర్ ఖయామ్ కూడా మా వంశానికి చెందినవాడే. ప్రపంచమంతా లెక్కల్లోనే వుంది. లెక్కలే లేకపోతే మీ ముఖం ప్రపంచం ఎట్లా వుంటుందిరా! లెక్కలు వాళ్ళే కదా ఇంజనీర్లయ్యేది! అందరికన్నా ఇంజనీర్లు ముఖ్యమని...ప్రైమ్ మినిష్టరంతటి వాడన్నాడు. ఈ సోషల్ స్టడీస్...మా అవ్వ... నాలుగోతరగతి తప్పిన మా చచ్చిపోయిన అవ్వకు ఎక్కువ తెలును...అదో గొప్ప అని మీ హెడ్ మాస్టర్ విర్రవీగుతున్నాడు... చింటాడేమో! విన్నిలే! సాకేంభయమా!.. ఆఁ...సరేలేరా! ఓరేగణపతిగా..కొంచెం శ్రద్ధగా చదివి ఏడవరా! మీ అబ్బ నాకు చిన్నప్పటిస్నేహితుడు.అందుకని యిదంతా! సాయంకాలాలు...షికార్లు మాని ఇంటికొచ్చి ఏడువు, ఏదైనా చెప్పిస్తాను. ఇంక పోవరా..." అని పేపరందిచ్చి కూర్చున్నాడు లక్ష్మీకాంతం.

లక్ష్మీకాంతం ఎప్పుడూ పరుషంగా పాడుగా...తీవ్రంగా మాట్లాడుతాడు. క్లాసులో బూతులు మాట్లాడటం ఆయనకు అపరిమితమైన యిష్టం.ఎన్నన్నా ఆయనంటే పిల్లలకు మిక్కిలి యిష్టం...ఎందుకనో!

పీరియడ్ పూర్తయినట్లు బెల్ కొట్టా లక్ష్మీకాంతం ఇంటికి బయలుదేరాడు.

దారిలో ఇంకొంటిచరు సుబ్రహ్మణ్యంకూడా వస్తూ ఏదో గొణిగాడు. ఆ గొణుగుడేమిటో సరిగా వినిపించక లక్ష్మీకాంతానికి చిరాకేసింది.

"ఏమిటో...ఏమిటో ఆ ఏడ్చేదేదో సరిగా ఏడవరాదూ! ఏదైనా నాసరే స్పష్టంగా చెప్పాలి. 'ఓరేయ్ నిన్ను ఖూనీ చేస్తాను' అనే మాటయినాసరే వణుక్కుండా దీటుగా చెప్పాలి" అన్నాడు ఘాటుగా!

సుబ్రహ్మణ్యం పెదవులు కదల్చలేక పోయాడు. కదల్చక తప్పదు. తనదగ్గర లెక్కలు ప్రైవేటుగా ట్యూషను చెప్పించుకొన్న సరస్వతికి లెక్కల్లో తక్కువ మార్కులొచ్చాయి. సాయంకాలం ఆ అమ్మాయి నాన్న...వూరి పంచాయితీబోర్డు మెంబరు ...కాదలచుకొంటున్న ప్రెసిడెంటు (కొంత మంది అసభ్యంగా వచ్చిందంటు అని కూస్తారని ఒక సభికుడు...కొంపోయి తప్పిపోయిన పసిదంటు అనదలచుకొని వూరుకొన్నాడు) కనిపిస్తే...నిక్కచ్చిగా... నడిబజార్లో నిలదీసి అడిగేస్తాడు. 'ఏం కేశ్వరా...నా కూతురికి లెక్కల్లో మార్కులెవా వేయిస్తానంటివి. లేదా మార్కులొచ్చేట్లు సరిగా ట్యూషనైనా చెప్తానంటివి! నిన్ను నమ్మితే... నట్టేట్లో

> **బడుగు గొడుగు**
>
> "ఎబ్బే మీదగ్గర కొన్న గొడుగు ఉత్త చచ్చుబాపతు" అన్నాడొక పిసుగు, గొడుగుల షాపు ఆయనతో.
>
> "ఏమండీ! ఏం అలా అంటున్నారు?" అన్నాడా గొడుగులతను.
>
> "కాకపోతే ఏమిటయ్యా, వారం రోజుల క్రితం ఒక హోటల్లో పారేసుకున్నా, తిరిగి ఇవాళ వెళ్ళేదాకా ఎవరూ పట్టుకుపోనేలేదు," అన్నాడు పిసుగు.

ముంచావు. నిన్ను బావిలో తోసేస్తే... ఏమయ్యా పాపం ... అంటే ... ఏంగతి! అసలే తనకి వూళ్ళో పరువులేదు. ఎవరూ అప్పివ్వరు. ఇదివరకిచ్చినవాళ్లు అడగనుకూడా అడగరు. ఇలాంటివి రెండు జరిగితే... వాళ్ళంతా అడగటం ప్రారంభిస్తే...ఏం దారి?

"లెక్కల్లో...సరస్వతి.. కి .. తక్కువ మార్కులు..." మళ్ళీ గొణిగాడు.

"నీ పేరు సరస్వతా! నీ కొంగు కయ్యా ఆ గొడవ! నేను హెడ్ మాస్టరు పదవికి పనికిరానని పి. ఏ గారితో అన్న నీకేనా... నా మార్కులు కావలసి వచ్చాయి" అన్నాడు కటువుగా లక్ష్మీకాంతం!

కిక్కురుమనలేదు సుబ్బరమణ్యం! తుక్కైన పేనుకు మల్లే....తల వంచుకొన్నాడు. క్రింద భూమి తడిగా చీకటిగా అవుపించింది!

"కానీ వదిలేస్తే ఎలా? సరస్వతి నాన్నకు మీసాలున్నాయే! కోరమీసాలు! పెద్ద కళ్లు...చిన్న తల. ఒక్క ఉగురుమ ఉరిమి చూస్తే...తన గుండెకాయ ఎడ్రెస్ చిక్కుతుందా? ఇంకొంచెం ధైర్యం చేయాలి."

"ఎవరో గిట్టనివాళ్లు అనివుంటారు. తమరు దయ చూపాలి. పిల్లలుగలవాణ్ణి ప్రైవేటు లేకపోతే... నేనూ పెళ్లాం పిల్లలూ... గంగలో పడిచస్తాం. సరస్వతి ఫెయిలయితే నా పేరు ఫెయిలయినట్లే...తమరు...పెద్ద వారు...దయార్ద్రహృదయులు......బీదా బిక్కా అంటే జాలి పడేగుండె..."

"అప్పుడే పేపర్లిచ్చేశాను! ఇంక నేనేం చెయలేను. అసలు... అసలే సెకండరీ గ్రేడువి...అందులోనూ 'భూగోళం...' పూర్వకాలపు భూగోళంవాడివి...నిన్ను లెక్కలెవరయ్యా చెప్పమంది. కావలిస్తే... ఆ అమ్మాయికిస్తే...ఉచితంగా చెప్తాను. యాన్యువల్లో మార్కులు తెచ్చుకొని పాసవుతుంది...వస్తామరి...నిలువు.."అని ముందుకు జోరుగా సాగిపోయాడు లక్ష్మీకాంతం!

"ఏం పశువు! మృగంలాగ మాట్లాడుతాడు. మనుష్యుల్ని...కోడె...ఆవును చూసినట్లు చూస్తాడు. అదైనా ప్రేమగానే చూస్తాడేమో! ఈ చూపుల్ని ఏమనాలో! ఇంక రాత్రికి కలలో కొస్తాయి. మహా ప్రిన్సిపల్సుగలవాణ్ణి అనుకొంటున్నాడు. వీడి కూతురికి అన్ని మార్కులెట్లా వచ్చాయో! నేనే గాని...ముప్పై సంతకాలు...ఒక్క నీల కంఠం దగ్గరే తీయించి...డైరెక్టరునుంచి మినిష్టరూ...కలెక్టరు వరకు రాసి పగువు తీయకపోతినా...నా పేరు...సుబ్రహ్మణ్యం కాదు...హు...!" అని లక్ష్మీకాంతం వెళ్లిపోయిన దారికేసి ఉరిమి చూసి...వెనక్కి మరలాడు సుబ్బరమణియం!

ఇంట్లో అడుగు పెట్టగానే... 'లెక్క

ల్లాని మొద్దు' ముద్దుమాటలు నీలాల కళ్ల లీలావతి ఇంగ్లీషు పద్యాలు కంఠస్థం చేస్తున్న దృశ్యమూ, ప్రశ్నయూ. .గమనించి కోపగ్రస్తుడై వణకిపోయాడు లక్ష్మీకాంతం.

"లీలీ...ఆ వెధవ ఇంగిలీషు ఎవరు చదవ మన్నారమ్మా నిన్ను. తల్లిభాష రాకుండా తల పొగరెక్కి వుంది. ఆ బానిసభాష రాక పోతే.. కొంప మునిగిపోతుందా? చాకలిపద్దు రాయడానికైనా లెక్కలు రాకపోతే ఉప్పు రాతికి పనికిరాకుండా పోతవు. ముందు ఆ పుస్తకం కిటికీలోంచి పారేసి ఆ లెక్కలు వేసి చూపించు' అని గదిలోకి వెళ్ళిపోయాడు. ఆయన గదిలోకి వెళ్ళగానే, అటే చిత్రంగా చూసి లీలావతి వినోదంగా, చిలిపిగా నవ్వేసి, 'ఇంగ్లీషు'లో పడింది.

ఆ సాయంకాలం గణపతి లక్ష్మీకాంతం మాష్టరు ఇంటిగడపలో దిగులుగా నిల్చుని భయంగా లోపలికి చూశాడు. నవ్వేకళ్ల లీలావతి కిటికీలోంచి గణపతిని వింతగా చూసింది. 'నిండుగా వున్న ముఖంలో విచారరేఖ లెందుకో?' అనుకొంది జాలి గుండెల లీల!

"సార్" అన్నాడు రెండుగా చీలిన స్వరంతో గణపతి.

ఆ స్వరం లీల హృదయతంత్రులమీద స్పందించి ఇలా పలికించింది:

"నాన్నగారు లేరు....ఉన్నారు"

కిటికీ కేసి బెగురుతూ గణపతి చూపులు మరల్చాడు. గులాబిరంగు వోణీ కిటికీనుంచి ఇవతలికి ఎగురుతూ రెపరెపలాడింది. పైన కళ్ల తళతళలు అతనిగుండెను గుబగుబలాడించాయి.

"ఉన్నార్లే. లోపలికొచ్చి కూర్చో" అని కిటికీనుంచి మాగామెంది పలుకు చెలుగు!

గణపతి లోపలికి అడుగు పెట్టనేలేదు. గణపతి గుండె ఆజ్ఞ యివ్వలేదు.

"రావోయ్ అఖండ ప్రజ్ఞాశాలీ: అపర అసుర గణపతి' అని లక్ష్మీకాంతంగారొచ్చి పిలిచేవరకు గణపతి సిగ్గుతో అక్కడే నిల్చునివున్నాడు.

లోపలికి వెళ్లి గదిలో చాపమీద ఆయన చెప్పినట్లు కూర్చున్నాడు. ఆగదిలో వెలుతురు తక్కువ. కూర్చున్న కొంతసేపటికి ప్రక్కగా కళ్లు మెరవడం కనిపించింది! సిగ్గుతో అతనికళ్లు చెమ్మగిల్లాయి! ఎక్కువ సిగ్గుపడినప్పుడూ, భయపడినప్పుడూ, దిగులు పడినప్పుడూ, ఎక్కువ నవ్వినప్పుడూ... ఎవరైనా ఎన్నో ఏళ్ల కొకసారి ఆప్యాయంగా పలకరించినప్పుడు అతనికళ్లు ఆర్ద్రము లవుతాయి— ఎదురుగా గోడవార పడకుర్చీలో లక్ష్మీకాంతం కూర్చున్నాడు.

"ఈ ముప్పై ఒకట్లో లెక్క వేయండి. తప్పు వేశారంటే ఒకరిచెవు లొకరు పట్టుకొని నూరు గుంజీలు తీయాలి" అన్నాడాయన.

లీలావతి రఫ్‌నోట్ బుక్ తీసి లెక్క వేయ సాగింది. తండ్రి అన్నమాట ఆపిలలో కదలికనే లేదు. గణపతికి మాత్రం తను



లీలావతీ లీలలు

లీల చెవులు పట్టుకోవడం. లీల తన చెవులు సున్నితంగా పట్టుకోవడం ... దృశ్యం తలచుకొంటే, ఎంతో ఆనందం కలిగింది. అతనికి చక్కిలిగింతలు పెట్టినట్లయింది.

"ఔరా గాడిదా, కుక్కా, ఫూల్ గీల్ ...లెక్క వెయ్యమంటే చిన్నగా నవ్వుకొంటున్నావేమిరా...దద్దమ్మా...పెద్దమ్మ ...లెక్కలాని- మొద్దువా...ఊ... కాని" అనే మాష్టరుగారి వడగళ్ళ వర్షంతో ...ఈ లోకంలోకి వూడిపడి, లెక్కగురించి ఆలోచిస్తూ, వర్క్ చేయసాగాడు.

లెక్క కరెక్ట్‌గా వేశాడు.

లీలావతి తప్పు వేసింది.

లక్ష్మీకాంతం రెంటినీ చూసి విసుక్కొన్నాడు. ఇద్దర్నీ తిట్టాడు.

"అంకెలు సరిగావేసి ఏడ్వరాదుట్రా. ఈ అక్షరాలు కోడి బరికినట్లు బరికావేమిరా? ఏం దెయ్యం. అసలీ లెక్కమిటో కూడా నీకు బోధపడినట్లు లేదే! నిన్ను చదివించేకన్న ఏ కుక్కపిల్లకో, పిల్లితల్లికో చెప్పి తర్ఫీదు చేస్తే, సినిమా యాక్టర్లయిపోయి కూర్చుంటాయి...హూం..." అని నిట్టూర్చాడాయన.

"నాకు తెలీదుపో. నాకు లెక్కలొద్దుపో" అని పుస్తకాలు గణపతిమీద పారేసి లేచి వెళ్ళిపోయింది లీల.

"నువ్వు...లెక్కలు బాగా నేర్చుకో నాయనా! మీరు వృద్ధికి రావాలనే కదా నా తాపత్రయం. నాకు నోటిదురుసని అంటారు. నేనింత అరచి గీపెట్టడం ఎవరి కోసమని! మీ కోసమే కదా. మా పాప లీలకేం తెలీదు. కానీ నెమ్మది మనిషి. చురుకయిందిలే! నువ్వు శ్రద్ధగా రోజూ వచ్చి లెక్కలు వర్క్ చేసి, నాదగ్గర చూపుతూవుండు. వృద్ధికొస్తావు" అని అప్యాయంగా చెప్పాడు.

గణపతికి అపరిమితమైన ఆనందం కలిగింది...అతనితో ఎవరైనా అంత అప్యాయంగా మాట్లాడి, ఏళ్ళు గడిచాయి.

"అలాగేసార్" అన్నాడు గాద్గదికమై, పూడుకుపోయిన కంఠంతో. అతని కళ్లు నీళ్లనిండి చెలువుల్లా వున్నాయి.

ఆయనే నెమ్మదిగా లేచి వెళ్ళిపోయాడు. గణపతి పుస్తకాలు పుచ్చుకొని బయలుదేరాడు. వరండాలో లీలావతి నిల్చుని, కుక్కను ఆడిస్తోంది.

"గాడిదా...కుక్కా...మొద్దూ" అని కుక్కనుబాది కిలాగుమని నవ్వింది గణపతిని చూసి. ఈసారి గణపతి సిగ్గుపడలేదు. తనూ నవ్వేశాడు. కళ్ళనుండి నీళ్ళు ధారగా కారింది.

"ఛీ...ఏడుపెందుకూ! రేపూ వస్తావు కదూ" అంది లీల కంఠంలోంచి అమృతం ఒలికిస్తూ.

"వస్తాను..." అని గొణుక్కుంటూ... గణపతి తొందరగా...ముందుకు ... ఎక్కడికో తనకే తెలియనిచోటుకు నడిచాడు.

ఆ వేళప్పుడు రూముకువెళ్లితే అంతా గలాటాగా ఉంటుంది. గదిచుట్టూ పిల్లలుఅరుస్తూ ఆడుకొంటూవుంటారు. చదువుకో బుద్ధవదు. అందుకని అలావెళ్ళి స్కూలు కాంపౌండులో చెట్టుక్రింద అరుగుమీద కూర్చున్నాడు. అతనికళ్ళముందు లీలావతిచిత్రం లీలగా గోచరిస్తూనే వుంది. లీల అతనికళ్ళలో ఆడుతోంది.

లీల బియ్యేవరకు చదువుకొంటుందేమో! కాదు...లేడీడాక్టరవుతుందేమో! తను ఏమీ కాడు. హైస్కూలుచదువే కష్టంతో సాగుతోంది. తను బాగా చదువుకొని పెద్ద ఆఫీసరు కావాలని నాన్నకోరిక. అందుకే తనని ఇక్కడ హైస్కూల్లో చేర్పించి, బంధువులింట్లో భోజనం చేసి, గదికివెళ్ళి చదువుకొనే ఏర్పాటు చేశాడు. అప్పట్నుంచీ నాన్న పడుతున్న కష్టాలు యిన్నీ అన్నీ కావు. వర్షాలు సరిగాకురవక, పంటలు పండక, అనుకొన్నవిధంగా ఇక్కడికి బియ్యమూ అదీ పంపడంలేదు. తనకు స్కూలుఫీజు కట్టడం ప్రతినెలా ఎంతో కష్టం అవుతోంది. పోయినసారి ఇక ఈసారిలో చదువు ఆఖరనుకొన్నాడు. మళ్ళీ పట్టుబట్టి నాన్న ఈసారీ పంపించాడు. ఏమవుతుందో...ఎలా సాగుతుందో? తను లెక్కల్లో మొద్దు కాదు. ఈవిచారంతో చదువుకోడానికి ప్రశాంతత లభించని కారణాన లెక్కల్లో ఫస్టుమార్కులు రాలేదు.

బాగా రాత్రయిన తర్వాత లేచి, గణపతి బయలుదేరాడు.

* * *

మరునటి టెస్టులో గణపతి లెక్కల్లో నూటికి నూరు మార్కులు తెచ్చుకొన్నాడు. లక్ష్మీకాంతం ఆనందంతో...'భేష్' అని గణపతిభుజం చరిచాడు. అదే క్లాసులోని లీలావతి ఒక్క లెక్కకూడా 'రైటుగా' వేయక.. 'సున్న' మార్కులు మాత్రమే తెచ్చుకొంది. తనే ఫెయిలయినట్లు అవమానంతో బాధపడ్డాడు లెక్కల మాస్టరు.

ఆ సాయంకాలం గణపతిని దగ్గరగాపిలిచి భుజంమీద ఆప్యాయంగా చేయివుంచి,

"సాయంకాలం ఇంటికి వచ్చిపో" అన్నాడు లక్ష్మీకాంతం మాష్టరు.

గణపతి ఆ సాయంకాలం వరుడులాగా లెక్కలమాష్టరు ఇంట్లో ప్రవేశించి

"లీలావతీ" అని పిలిచాడు!!?

"గణపతివచ్చాడు నాన్నా" అంటూనే లీలావతి వచ్చింది.

"రా రూంలో కూర్చో. నాన్నగా



★ లీలావతి లీలలు ★

రొస్తాయి" అని గదిలోకి దారితీసింది.

గణపతికూడా వెళ్ళి చాపమీద కూర్చున్నాడు. లక్ష్మీకాంతం ఐదునిముషాల్లో వచ్చాడు. లీలావతి కిటికీగుండా ప్రపంచం చూస్తోంది!

"లెక్కలమొదలు నువ్వు కూర్చో చెప్తాను" అని ఆయన కుర్చీలో కూర్చున్నాడు. లీలావతివచ్చి దక్కరగా కూర్చుంది. "నువ్వు లీలావతికి లెక్కలు చెప్పు. నీకు సోషల్ స్టడీస్‌లో మార్కులు తక్కువొచ్చాయట. లీలావతి సైన్సులో సోషల్ స్టడీస్‌లో ఫస్టొచ్చింది. అంచేత నువ్వు ఆ రెండూ లీలావతిదగ్గర చెప్పించుకోవాలి. రోజూ వస్తూవుండు, మొన్న మీ నాన్న 'ఎవరో వస్తుంటే మనుగు బెల్లం పంపించారు. ఆరగించు బెలం! ఫస్టుగా వుందిలే' "ఊఁ కానీ గండి... గణపతీ... నువ్వు లీలా లెక్కలు వేస్తూవుండండి. క్లాసులో హోమ్‌వర్కు కిచ్చిన లెక్కలుచూడండి. నేను బజారుకెళ్ళొస్తాను" అని ఆయన లేచివెళ్ళిపోయాడు.

గణపతికేం చేయాలో తోచలేదు. కొన్ని నిముషాలు నిశ్శబ్దంగా గడిచాయి. గణపతి కళ్ళెత్తి లీలావతిని చూశాడు. అప్పుడే రెండు మెరిసే కళ్ళు ఇటు తిరిగి వున్నాయి.

"నాకు లెక్కలు చెప్తావా?" అని నవ్వింది లీలావతి.

గణపతి తలవంచుకున్నాడు.

"అయితే నాన్నగారొచ్చేలోగా ఒక లెక్క వేసిపెట్టు" అని నోటు బుక్కూ, లెక్కల బుక్కూ తీసి ముందు వుంచింది. గణపతి అందులో ఒక లెక్క వేసి, ఆన్సరు చూశాడు.

"సరీగా వుంది" అన్నాడు.

"ఇలా యివ్వు. చూసివేసి పెట్టేస్తాను" అని నోటుబుక్ లాక్కుని, టకటకమని కాపీ చేసింది.

"మరినీకు లెక్కలెలావస్తాయి" అన్నాడు ఆశ్చర్యంతో గణపతి.

"రాకపోతే పోతుంది. పోనీలే!" అంది లీలావతి:

గణపతి వింతగా చూశాడు.

"నీకు ముక్కలాటవచ్చా" అంది.

"ఓ" అన్నాడు జంకుతూనే గణపతి.

... అలా కొన్నాళ్ళు గడిచాయి. లీలావతికి లెక్కలు రాలేదు.

లీలావతి స్కూలుఫైనల్ ఫెయిలయి ఇంట్లోకూచుంది.

అప్పుడే గణపతిని కాలేజీలో చేర్పించాడు గణపతి నాన్న.

* * *

మధ్యలో లక్ష్మీకాంతం పంతులుగారింటికి కాలేజీ విద్యార్థి గణపతి ఎన్నిసార్లు వచ్చి, లీల దరహాసాన్ని తిలకించాడో నే ప్రశ్నకు సరియైన జవాబు గణపతికి తెలియదు. నాలుగేళ్ళ తర్వాత బి. ఎస్. సి పరీక్ష రాసి ఊరికొచ్చినప్పుడు......లీలను చూసిన రోజును మాత్రం గణపతి జీవితంలో మరచిపోలేడు.

ఆరోజు లీల సుందరమైన ముఖం మీద 'విరిసిన' చిగునవ్వు అతనికి వెన్నెలబాటగా కనిపించింది. అది జీవిత రస్తా అనుకొన్నాడు. ఆవెలిగే ముఖంలో...ఆ 'జిగేలు' మనే కళ్ళలో తన భవిష్యత్తును చూసుకొన్నాడు.

అప్పుడు లక్ష్మీకాంతం గారు ఇంట్లో లేరు. లీలావతి కిటికీలో...భవిష్యత్తు కేసి చూసోంది ఎదురుగా గణపతిని చూసి...జవాబు దొరికినప్పుడు పొందే ఆనందం పొందింది. లేచి గబగబా వరండాలోకి వచ్చి నిల్చుంది.

"బావున్నావా లీలా?" అన్నాడు గణపతి. "ఏం ఎలా వున్నావు?" అంది లీలావతి. అని...వరండాలో ఒక ప్రక్కగా వెళ్ళి గోడకు ఆనుకొని నిల్చుంది.

గణపతి దగ్గరగా వెళ్ళి స్తంభానికి ప్రక్కగానిల్చుని రెప్పవాల్చకుండా లీలావతిముఖంలోకి చూస్తూ పరవశం చెందాడు.

"నాన్న లేరా..." అన్నాడు...

"లేరు...పరీక్షలు బాగా వ్రాశావా?" అంది లీల.

"రాశాను. ఇంకేం చేయాలనేదే సమస్య!" అన్నాడు దిగులుగా గణపతి.

(39-వ పేజీ చూడండి)

దశమ రసం

ఒకవ్యాపారస్థుడితో కవి ఒకాయన పోతనను గురించి యిలా అన్నాడు:

"చూశారూ! ఆయన కలంలో నవరసాలూ ఉన్నాయి!"

"ఏం లాభమండీ. మాకంపెనీ సిరా లేకపోయింతర్వాత" అన్నాడు తటాలున ఆ వ్యాపారస్థుడు.

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

శివరాం వేడికాఫీ త్రాగేశాడు మౌనంగా.

"ఎక్కడికి?" ప్రశ్నించింది టోమటి కోడలు జాలిగా.

"హల్లో మిస్టర్! శివరాం?"...హల్లో మిత్రమా! అంటూ రాజారావు, చక్రవర్తి ఇంట్లో ప్రవేశించారు. కాఫీకప్పు తీసుకుని కోమటి కోడలు సిగ్గుతో గబగబ మేడమీదకు పోయింది.

"ఏం మిత్రమా! రసమయఘట్టాన్ని పాడుచేశానా?—క్షమాపణ వేడుకుంటున్నాం!" చక్రవర్తి పకపక నవ్వాడు.

"మనవాడు ఇంకా మునీశ్వరుడే కదూ!" రాజారావు శివరాంబుజం తట్టాడు.

"ఏమిటి కార్యక్రమం?" అడిగాడు శివరాం.

"మామూలుగా మనం నడిపే నగర సంచారం...వీధులన్నీ చిన్నపోతున్నాయి మనం లేకపోవడంవల్ల....పద మిత్రమా పయనమౌదాం!" చక్రవర్తి త్రోశాడు శివరాంను.

గది తాళంవేశాడు శివరాం. ముగ్గురూ ఏవో కబుర్ల ధోరణిలో నవ్వుకుంటూ వీధిలోకి నడిచారు. మేడమీద కోమటికోడలు నిరాశగా మోచేతికి చుబుకాన్ని ఆన్చి పాలిపోయిన ముఖంతో కన్నీరు కార్చింది. వెళ్ళిపోయే శివరాంను చూచి. కొంచెంసేపట్లో ఒక హోటల్లో ప్రవేశించారు ముగ్గురూ. ఒక టేబిలు చుట్టూ కూర్చున్నారు.

"మిత్రమా! జ్ఞాపకముందా!...మీ ప్రథమ సందర్శనం మాకు యిక్కడే లభించింది!" చక్రవర్తి శివరాంతల ఆప్యాయంగా నిమిరాడు.

దొంగతనం కారణంగా జీతం ఆపు చేయబడిన రోజు నిరుత్సాహంగా జేబులో పావలాతో ఆ హోటల్లో ప్రవేశించాడు శివరాం. ఏదో ఆలోచనగా, బాధగా కాఫీ త్రాగేడు. ఆపావలా ఖర్చయిపోతే చేతిలో యింక డబ్బులేదు. ఎలా బ్రతకడం? ఒక భీకర సమస్య ఎదురుగా తాండవం చేస్తోంది.

ఇంతలో రాజారావు, చక్రవర్తి ఆ టేబిలువద్ద కూర్చున్నారు. వసపోసిన పిట్టల్లా యిద్దరూ ఏవో గట్టిగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

"మిత్రమా కొంచెం మెల్లిగామాట్లాడు.. మన మాటలు వీరి ఆలోచనలకు అంతరాయం కలిగించవచ్చు!" చక్రవర్తి రాజారావును ఉద్దేశిస్తూ శివరాం వైపు చూశాడు.

"ఫరవాలేదు ... మాట్లాడుకోండి!" శివరాం బలవంతంగా నవ్వాడు.

"హోటల్లో ఆలోచన లేమిటి? ఇంతగడబిడ జరుగుతూంటే...దేన్ని గురించి ఆలోచన చేస్తున్నారు స్వామీ!" రాజారావు చనువు తీసుకుని ప్రశ్నించాడు శివరాంను.

"అబ్బే ఏమీలేదండి!" శివరాం ముభావంగా ఊరుకున్నాడు.

"మన దేవూరు!" రాజారావు ప్రశ్నించాడు శివరాంను బాహ్యంగా పరిశీలించి.

> **కాలక్షేపం**
>
> "అయితే ప్రపంచమంతా ఒకసారి చూడవచ్చని నీవు సైన్యంలో చేరావుకదా, మరి మానుకున్నావేం?" అన్నాడొకాయన ఒక మాజీ సైనికుడితో.
>
> "ఏంచేయమంటారండీ. భూప్రదక్షిణమంతా కాలిమీద చేయాలని ఉత్తరువులు జారీ చేశారు," అని అతను జవాబిచ్చాడు.

"నేను యిక్కడకు వచ్చి చాలా రోజులయింది!" స్వవిషయాన్ని కప్పిపుచ్చాడు శివరాం.

"ఆ సంగతి నాకు తెలుసు ... మీరేదో బాధలో ఉన్నట్టున్నారు!" రాజారావు శివరాం ముఖభంగిమలు చూసి ప్రశ్నించాడు.

తనపరిస్థితికి లోపలినుండి వచ్చేదుఃఖాన్ని దిగమ్రింగుకున్నాడు శివరాం.

"వస్తాను..." అంటూ లేచాడు శివరాం.

"ఉండండి...మేమూ వస్తాము!" రాజారావు శివరాంను బలవంతంగా కూర్చోపెట్టాడు.

అతి చనువుగా దగ్గర స్నేహితుడిలా పలకరిస్తున్న రాజారావును చూడగానే ఎంతో అభిమానం ఏర్పడింది శివరాంకు. రాజారావు చక్రవర్తి ఫలహారం పూర్తిచేసి లేచారు. సెర్వరు బిల్లు యిచ్చాడు.

శివరాం బిల్లు కూడా యిమ్మన్నాడు రాజారావు. శివరాం యివ్వలేదు.

శివరాం జేబులో పావలా తీసి తన బిల్లు చెల్లించబోయేడు

"ఈ పావలా అరిగిపోయింది...మారదు!" హోటలు యజమాని బిల్లు తీసుకోలేదు.

"ఇప్పుడేనా నేను యివ్వవచ్చా డబ్బు!" రాజారావు బిల్లులన్నీ చెల్లించాడు.

కిళ్ళీ దుకాణంవద్ద ఆగి, మసాలా కిళ్ళీలు బుగ్గకు బిగించారు. రాజారావు, చక్రవర్తి. మొహమాటపడినా శివరాం చివరకు కిళ్ళీ తీసుకుని, అందిచ్చిన గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్టు ముట్టించాడు.

"ఒక సిగరెట్టు అందిస్తే ఎంత తెలియనివాడైనా స్నేహితుడైపోవాలి!" రాజారావు శివరాం బుజంపై చెయ్యివేశాడు.

"ఒక సిగరెట్టే కాదు ... కిళ్ళీ ... కాఫీ కూడా యిచ్చావు యీయనకు...అందువల్ల ఆయన స్నేహితుడైపోయి మూడు తరాలు గడిచింది!" చక్రవర్తి పక పక నవ్వాడు.

"బేగంపేట చూశారా?" రాజారావు శివరాంను ప్రశ్నించాడు.

అయితే...రండి మాతో ... విమానాలు చూద్దురుగాని!" రాజారావు చెయ్యి పట్టుకుని శివరాంను లాగాడు, అతని జవాబు వినకుండా ముగ్గురూ వెళ్ళిపోయారు బేగంపేట విమానాశ్రయానికి.

శివరాంతలలో తిరిగింది, తనకు స్నేహబంధం ఏర్పరిచిన ఆ రోజు. రాజారావు స్నేహం లభించాక ఎన్నో క్రొత్త విషయాలు చూశాడు. తన కష్టంలో ఆదుకుని నిర్లక్ష్యంగా డబ్బు ఖర్చు పెడుతూ నీరస జీవితంలో ప్రతినిమిషం చైతన్యం కలిగిస్తూన్న రాజారావుబుుణం ముందు ఏవిధంగా తాను తీర్చుకోగలనని ఆలోచనలో పడ్డాడు శివరాం.

"మనవాడు మళ్ళీ పాతరికార్డుముఖం పెట్టాడు!"

★ అన్వేషణ ★

రాజారావు మొదటి పరిచయంనాటి శివరాం ముఖం జ్ఞప్తికి తెచ్చాడు. చక్రవర్తి పకపక నవ్వాడు.

హైదరాబాదుకుపోయి రోజులన్నీ నడిచారు. పబ్లిక్ గార్డెన్సులో మూలనున్న పచ్చగడ్డి మైదానాల్లో పడుకున్నారు. నాంపల్లి రైల్వే ప్లాట్‌ఫారంమీద కాస్సేపు తిరిగారు. సాయంత్రం సినిమా చూశారు. హోటల్లో భోంచేశారు. రాత్రి పదిగంటలయింది.

"స్వామీ సెలవా?" శివరాంను ఉద్దేశించాడు రాజారావు.

'మనవాడికి సంభావన ముట్టచెప్పు!' చక్రవర్తి పకపక నవ్వాడు.

రాజారావు శివరాం చేతిలో ఒకరూపాయి పెట్టాడు.

'జాగ్రత్త! ... పారేశావుకనుక ... బస్సు కండక్టరు చొక్కా ఊడదీసుకోగలడు!' నవ్వాడు చక్రవర్తి.

'ఈ పాతచొక్కా బస్సుటిక్కెట్టు ఖరీదుకూడా చెయ్యదు' శివరాం జాలిగా నవ్వాడు.

'కండక్టరు చొక్కాలు నువ్వేలాక్కునే కాలం వస్తుందిలే స్వామీ...బస్సుఎక్కు!'

రాజారావు ఎదురుగావచ్చిన బస్సు చూపించి శివరాంను ఎక్కించాడు.

శివరాం నల్లకుంట చేరాడు. వరండాలో కోమటికోడలు ఒంటరిగా కూర్చుని చదువుకుంటోంది. శివరాంను చూసి ఆశగా, నోరు ఆవలించి, కళ్ళు పెద్దవిచేసి నవ్వింది ఆమె. శివరాంకు భయం వేసింది. ఈరాత్రి గండం ఏవిధంగా గడుస్తుందా అనుకుంటూ ఉక్కిరిబిక్కిరిగా బిత్తరపోయి తన గదితాళం తీయసాగాడు.

వీధిగుమ్మంలో టాంగా నిలుచుంది. కోమటి యజమాని టాంగాలోంచి దిగాడు. శివరాం మనస్సు కుదుటబడింది.

'ఏమండి ఖులాసాగా ఉన్నారా!' కోమటి యజమాని శివరాంను ప్రశ్నిస్తూ ఎదురేగి నిలుచున్న భార్య వేపు ముసిముసిగా నవ్వుతూ లోపలికి పోయాడు.

మరో మూడునెలలు చైతన్యంలేకుండా గడిచిపోయాయి. శివరాంకు జీతాలు అందలేదు. పోలీసు కేసు విచారణ పూర్తికాలేదు. కోమటియజమానికి ఇవ్వవలసిన అప్పుఅద్దె పెరిగి నూటయాభై రూపాయిలయింది. చేతిలో చిల్లిగవ్వలేదు. ఆఫీసులో గుమాస్తాలు శివరాం స్నేహంమాని ఎవరి జాగ్రత్తలో వారుంటున్నారు. ఆ వెయ్యి రూపాయలు తనే దొంగతనం చేసిఉండవచ్చు అని గుమాస్తాలు చెవులు కొరుక్కోవడం శివరాం విన్నాడు. ఈ క్లిష్టపరిస్థితుల పరిష్కారం ఎప్పుడు లభిస్తుందా అని శివరాం దినదినం దుష్క ఆలోచనలతో కాలం గడపసాగాడు.

ఒకరోజు హోటల్లో కొనుక్కున్న టిక్కెట్ల పుస్తకం అయిపోయింది. చేతిలో డబ్బు లేదు. రాజారావు ఆ రోజు కనిపించడం దుస్సాధ్యమనిపించింది. మధ్యాహ్నం భోజనంమాని నాల్గు జామిపళ్ళు తిని నీళ్ళు త్రాగాడు. పార్కులోకిపోయి ఒంటరిగా కూర్చుని ఏడ్చాడు. శివరాం తన పరిస్థితుల దుష్టవిధిని దూరుకుంటూ రాత్రికూడా ఆకలితో గడపడం చాలా కష్టమైపోయింది. ఇంటికిపోయి కోమటికోడలును ఒక రూపాయి అప్పు యిమ్మని అడిగాడు. 'మా యింట్లో భోంచెయ్యండి!' ఆహ్వానించింది కోమటికోడలు. శివరాం ఒప్పుకోలేదు. తన పెట్టెలో దాచుకున్న స్వంతసొమ్ములోని రెండు రూపాయలు శివరాం చేతిలో పెట్టింది కోమటి కోడలు. వీటితో ఎన్నాళ్లు గడపాలో! బాధతో హోటలువైపు నడిచాడు. పెద్దబజారులోని సన్నని సందుల్లో ఒక చిన్న హోటలు కనిపించింది. అందులోకి నడిచాడు శివరాం. భోజనం ఖరీదు అర్ధరూపాయి. సొమ్ము తక్కువని సంతోషించాడు. విస్తరిముందు కూర్చున్నాడు. ఉప్పుడుబియ్యం కుళ్ళువాసనలు వెదజల్లింది సాంబారు చప్పగాఉంది. దబ్బ

కాయ నీచువాసనతో గుప్పుమంది. నీళ్ల మజ్జిగ విస్తరాకులో కారిపోయింది.

అర్థాకలితో బయటపడ్డాడు. ఒక అణా అరటిపళ్ళు కొనుక్కుని కడుపునింపుకున్నాడు.

మర్నాడు మలేరియాజ్వరం. శరీరాన్ని వణికించివేసింది. చలితో గిజగిజలాడిపోయాడు. శరీరంలోని నరాలు లాగేస్తున్నాయ్. దుప్పటి ముసుగుతో పడుకున్నాడు కదలలేక. కోమటి యజమాని వచ్చి పలకరించాడు. డాక్టరు దగ్గరికి వెళ్ళి మందు తెచ్చిపెట్టాడు. నాలుగురోజులు జ్వరతీవ్రత వీరవిహారం చేసి, శరీరం, పిల్చి పిప్పిచేసింది. కోమటికోడలు అభిమానంగా వేన్నీళ్ళు, పళ్ళరసం అందిచ్చేది. దెబ్బతిన్న పాములా క్రుంగిపోతున్న జీవితం తల్చుకుని కుమిలి కుమిలి లోలోపల ఏడ్చాడు శివరాం.

బ్రహ్మయ్యగారు మనుడివద్దనుంచి ఉత్తరాలు లేవని అలమటిస్తూ ఉత్తరం వ్రాశారు. ఒక పాతిక రూపాయలు మనియార్డరు పంపారు. శివరాం స్వాభిమానం పెరిగి ఆ మనియార్డరు వాపసు చేసేశాడు. పుష్కలంగా సంపాదించుకుంటున్న తనకు మనియార్డరు అవసరం లేదని త్వరలో నేవచ్చి అందర్నీ చూస్తానని, తల్లి, చెల్లెలు క్షేమం వ్రాస్తుండమని జవాబు వ్రాశాడు.

జ్వరతీవ్రత మూడురోజులు శెలవు పెట్టాడు ఆఫీసుకు శివరాం. జ్వరం తగ్గేక పథ్యం కోమటికోడలు అమర్చింది! "కొన్నాళ్ళు మాయింట్లో భోజనం చెయ్యండి. ఆరోగ్యం బాగుపడుతుంది!" కోమటి కోడలు ప్రతిమాలింది. భర్తచేతకూడా చెప్పించింది. ఇంక మరోగతి లేక శివరాం కొన్నాళ్ళు కోమటివారి యింట్లో భోజనం చెయ్యసాగాడు.

నారాయణ తరుచు కనిపిస్తూ ఎన్నో సంబంధాలు శివరాంకోసం వేచిఉన్నాయని, పిల్లలని చూడమని వేధించ మొదలుపెట్టాడు. ఒంట్లో బాగులేదనే నెపంతో శివరాం నారాయణను సర్దిపంపించేశాడు.

ఒకరోజు ఒక పోలీసు యిన్స్పెక్టరు యింటికివచ్చాడు. ఆఫీసులోని దొంగతనం గురించి ఎన్నో ప్రశ్నలు వేశాడు.

"కొంచెం జాగ్రత్తగా మసులుకోండి!" అంటూ మందలింపు స్వరంలో వెళ్ళిపోయాడు, పోలీసు యినస్పెక్టరు.

రాజారావు తన భార్య పుట్టింటికి వెళ్ళాడు. ప్రసవసమయం దగ్గరకు రావడం వల్ల రాజారావులేనిదే ఒక్కడుగు ముందుకు వెయ్యని చక్రవర్తి శివరాంను కలుసుకోలేక పోయేడు.

చుట్టూ వాతావరణం నిరాశ, నిస్పృహలు శివరాంలో కలిగించి, అతన్ని వేధించాయి. ఈ నగరంలో యింక తన బ్రతుకు బాగుపడే మరోమార్గం లేదనిపించింది. పెరిగిపోయిన అప్పులు తీర్చే అవకాశంకాని, ఉద్యోగం నిలబడే సూచనలుకాని, దొంగతనం నేరం పరిష్కారమయ్యే పద్ధతికాని, కనిపించకపోగా, తనకు జైలు సిద్ధిస్తుందేమో అనే భయంలో పడ్డాడు శివరాం.

ఒంటరిగా సాయంత్రం మహాబూబ్ కాలేజిదాటి పార్కులో కూర్చున్నాడు ఖిన్నుడై. గడియారం ఏడుగంటలు కొట్టింది. ప్రక్కనున్న క్రైస్తవుల చర్చిలో ఏక స్వరంలో ఎన్నో గొంతులు ప్రార్థనలు చేస్తున్నాయి. డబుల్ డెక్కర్ బస్సులు పెద్ద రోదన చేస్తూ విసురుగా బరువుగా పోతున్నాయ్. గాలి తోపుల్లో చెట్లు విచారంగా క్రుంగిపోతున్నాయి. శీతలవాతావరణములో తడిబారిన విద్యుద్దీపాలు మసకగా గుడ్డిగా వెలుగుతున్నాయ్. రేడియోలోంచి వార్తల్లో పరిచితమైన పాతకంఠము, దేశములోని మరణాలు, బీదరికం, నిరుద్యోగ సమస్యలగూర్చి వివరిస్తోంది.

శివరాం శరీరమంతా క్రుంగి, ముడుచుకుని ముద్దయిపోయింది. మనస్సు బండబారింది. నరాలు చైతన్యం పోగొట్టుకున్నట్లయ్యాయి. ఇల్లు విడిచి సాహసంగా బ్రతుకుదామని వచ్చిన ఆశలన్నీ చల్లబడిపోయాయి. శివరాం ఉసిరిచెట్టు క్రింద కూర్చుని వెక్కివెక్కి ఏడ్చాడు. జీవితంలో జ్ఞానం వచ్చాక, [illegible] ఆవేదనతో, అసంతృప్తితో బ్రతుకు ధ్వంసమైపోయిందని శివరాం విలపించడం అదే ప్రథమం. ఉబికివచ్చిన కన్నీరు బుగ్గలమీద జారి చొక్కాను తడిపి ముద్దచేసింది. ఒక్క నిట్టూర్పు విడిచాడు.

ప్రపంచజ్ఞానం అంటే మరేం లేదు; మానవుల లోటుపాట్ల సమూహం.

—డికెన్స్]

ఆకాశం నల్లటి మబ్బులలో శోకదేవతలా ఉంది. తారల తళుకులుకూడా ఆ నల్ల మబ్బుల మాటున మణిగిపోయాయి. కదలని మబ్బులు గాఢంగా అల్లుకుని ఆకాశాన్ని బంధించి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయ్.

వేరుశెనగ లమ్మేవాని నిప్పుపిడత క్రింద జారి బ్రద్దలయి నిప్పులు వెదజల్లింది. దారినిపోయే ఒక సైకిలు కిరసనాయిలు దీపం అంటుకుని భగభగ మండసాగింది. కారువేగంలో రోడ్డుమీద కాలు నలిగిన కుక్క కుయ్యోమని అరుస్తూ పార్కులోకి పరుగెత్తుకు వచ్చింది. చెట్లమీది పక్షిగుంపులు అపస్వరాల కూతలతో అలజడిగా ఎగురుతున్నాయ్.

బాధలు ఆవేదనలు, చితికిన ఆశలు దిగ్గైన బ్రతుకులు, తన చుట్టూ ఉన్న వాతావరణమంతా నిండినట్లనిపించింది. ఈ వాతావరణాన్ని బలవంతంగా మార్చుకుంటే గాని, మారేలా కనుపించలేదు. బలవంతంగా మార్చడం మానవుడికి సాధ్యంకాని పనిగా తోచింది. మరో మార్గం... వాతావరణం నుంచి దూరమైపోవాలి. ఈనగరాన్ని విడిచి పోవాలి...ఎక్కడికి? ఇంటివైపు మళ్ళడం బ్రతుకు హీనపరుచుకున్నట్లే... తెలియని మరో ప్రదేశంలోకి పోవాలి.

...ఆలోచనల్లో రైలు కూతకూసింది. బెడ్డింగుతో, ట్రంకుతో... రైలు ఎక్కాడు ...ఎక్కడికి... బొంబాయి...వెళ్ళిపోవాలి ...దీర్ఘంగా నిట్టూర్చి శివరాం పార్కులోంచి లేచాడు, ఒక నిశ్చయానికి వచ్చి.

మబ్బులుకమ్మిన ప్రాతఃకాలం పాగిపోయినరంగులో పేలవంగా ఉంది. గతదినం రహదారిలో పయనించిన ప్రజలు, టాక్సీలు, టాంగాలు జంతువులు చేర్చిన చెత్త, చింత, మామిడి, సీమతంగేడు వృక్షాలు రాల్చిన ఆకులు, రోడ్లమీద చెదిరిపడిఉన్నాయి. ఈదురుగాలి జోరుగా విసురుతోంది. ఆ గాలి విసురులో చెత్త కమలముఖంమీదకు ఎగిరింది.

నిద్రలేని రాత్రిగడిపి, ప్రొద్దునే భయంతో బాధగా పరుగెత్తుకువచ్చిన కమలకు నీరసం వచ్చింది. కాలకృత్యాలు తీర్చుకుని సేదదీర్చుకోడానికి ఎదురుగా ఉన్న రైల్వేస్టేషను అనాయక ఆగంతకు రక్షణాస్థలంగా కనిపించింది. స్టేషనులోకి పోయి మొదటి తరగతి ఆడవాళ్ళ గదిలోకి నడిచింది. ముఖప్రక్షాళన చేసుకుని మంచినీరు త్రాగి కుర్చీలో మేనువాల్చింది.

అలసిపోయిన శరీరం ఆమెకు అతి సులువుగా, సుషుప్తి కలిగించింది.

నిద్రనుంచి మెలకువ వచ్చేటప్పటికి పది గంటలయింది. ఎదురుగా కుర్చీలో ఎవరో ఆడవాళ్ళు కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. కళ్లజోడుతో గర్వంగా కూర్చున్న ఒక అమ్మాయి ఏదో ఇంగ్లీషు పత్రిక తిరగవేస్తోంది. ఒక తల్లి తన పిల్లలకు తలదువ్వి కొత్త యిస్త్రీబట్టలు తొడుగుతోంది. ఒక గుజరాతీ వనిత మేలిముసుగుతో చేతిగాజుల ఘల్లున శబ్దం చేసుకుంటూ బట్టలపెట్టె సర్దుతోంది. ఒక ముస్లింవనిత గులాబి సిల్కు పూర్తి పరదాలో ఆవిష్కరణ ముందున్న రాతిబొమ్మలా ఒక మూల కుర్చీలో కూర్చుంది.

ఎదురుగా ప్లాటుఫారం సందడిగా జనంతో నిండిపోయింది. గది బయటకు వచ్చింది కమల. తెల్లపంట్లాం తెల్లకోటులో గేటుదగ్గిర టిక్కట్టు కలెక్టరు నిలబడ్డాడు.

(47 వ పేజీ చూడండి)



ఎప్పతేలు

"జొనవం"

మొన్న మేలో బి. ఇ. పాసై, ఇంకా ఉద్యోగం రాక పోవడం చేతా, ఇప్పట్లో రాదనే ధీమా ఉంటంచేతా, హాయిగా తీరిపిగా గడపాలని పిన్ని గారింటికి వచ్చి వారం రోజుల్నించి అక్కడేవుంటూ ఈ మధ్యనే ముక్కుచివర చిన్న మరుపు వేసిన రాజారావు పేముకుర్చీలో ధ్యాన ముద్రలో ఉన్నాడు. వేసంకాలం మధ్యాహ్నం...

రాజారావు ధ్యానమంతా ఆ ఇంట్లోనే మరో వాటాలో అద్దెకు ఉంటున్న వాళ్లమ్మాయి (వారం రోజుల్నించి వీధిగది కిటికీలో కూర్చుని స్కూల్ ఫైనల్ పరీక్షా ఫలితాలకై ఎదురుచూస్తున్న) వసంత గురించి. రాజారావు ఈ వారం రోజుల్లోనూ ఆమె గురించి రెండు వేల గంటలు ఆలోచించాడు. నిజానికి అంత తక్కువ వ్యవధిలో అంత ఎక్కువ ఆలోచించగలిగినందుకు అతను తనని తాను అభినందించుకుని ఉండాల్సింది; కాని అలాంటిదేమీ జరగలేదు. ఈ వారం రోజుల వసంతనుగురించి ఆలోచనా తను వసంతగురించి ఆలోచించకుండా ఉండె డానికి చేసిన ప్రయత్నమేనని అతనికి తోచింది.

వసంత రాక్షసి. తను చవట.

తను ఎంతో చవట. అంచేతే చూడగానే వసంతని ప్రేమించాడు.

రెండుజెడల అమ్మాయే కావచ్చు. అయితే మాత్రం?

రాక్షసులు రెండుజెడలు వేసుకోలేరనా? వేసుకోగలరు.

కోపంతో అతని మొహం నిప్పులమీద వెయ్యగానే మెలికలుతిరిగే అప్పడంలా అయిపోయింది. అతనికి వెంటనే వసంత మొహం గుర్తొచ్చింది. తను ఆ మొహాన్ని ఒక్కసారే చూశాడు. అదీ వారంరోజుల క్రితం తను సూట్ కేసుతో వచ్చి ఆ ఇంటి వీధితలుపు తట్టినప్పుడు.

అప్పుడే తెల వారుతోంది. తను రెండుసార్లు తలుపుతట్టి మూడోసారి తట్టబోతుండే తలుపు వెనక్కి వెళ్ళిపోవడం మొదలెట్టింది. తలుపులు బార్లా తెరుచుకున్నాయి. ప్రయత్నం లేకుండా అతని నోయకూడా తెరుచుకుని అలానే ఉండిపోయింది.

వసంత!

తను పిన్ని ఇంటికి రాగానే తలుపు తెరిచి, రానిచ్చిన వసంత.

ఆతర్వాత వారంరోజుల్లోనూ మళ్ళీ మొహం చూపించని శిలాహృదయ!

అంతే. అప్పుడు ఒక్కసారి చూశాడు తను. ఇంతకాలం ఆ మొహాన్ని, అప్పుడే నిద్రలేచి రావడంచేత చెదరగా, అద్భుతంగావున్న ఆమె ఆకారాన్ని ఎలాగో జ్ఞాపకం తెచ్చుకుంటూ గడిపాడుతను. మళ్ళీ కంటపడలేదు ఆ మొహం.

అద్దెఇల్లు అవునా? స్నానాలకీ, కుళాయికీ, బట్టలు ఆరెయ్యడానికీ ఇంకా ఎన్నో పనులకీ పెరట్లోకి రావలసిందే గామరి. ఎప్పుడొస్తోందో, ఎప్పుడు మాయమైపోతోందో! ఒక్కసారీ తనకి కనపడలేదు. కోపంతో, ఉక్రోషంతో కుమిలిపోయాడు అతను.

తనకి కనపడకూడదా? అంత సిగ్గయితే హైస్కూల్ కి వెళ్ళి ఎలా చదువుకుందీ అంట? అడిగేవాళ్ళు లేకపోతేసరి!


సిగ్గుకాదని తేల్చుకున్నాడు రాజారావు. 'అప్పే సిగ్గేంకాదు. పొగరు. తను అందమైందని గొప్ప. ఎంత తెలివైనదాన్నో చూశావా? నీకంటపడకుండా వారంరోజులు ఈ ఇంట్లో మసిలాను అని చెప్పుకోవాలని!'

వసంతకి తనంటే ప్రేమలేదని ఏనాడో అనుకున్నాడు అతను. 'ప్రేమలేకపోవడమే కాదు. దారుణమైన అసహ్యంకూడాను' అనుకున్నాడు. ఎంత భయంకరమైన ఊహ! అతని గుండెలు గుబగుబలాడాయి. ఎందుకో తనంటే...

"ఆc. అంతే. ఆమెకి సినీపురుషులాగో, ఈగలాగో కనిపించానుకాబోలు. ఈ దేశంలో







రైల్లో నూటపది మైళ్ళు ప్రయాణం చేసిన ఏమనిపి, రైలుదిగ్గానే హీరో నాగేశ్వరరావులా ఉంటాడని? ఎప్పుడూ, అఖరికి నాగేశ్వరరావుకూడా ఉండడు. అయితే అంచేత ఇంకెప్పుడూ ఇతనింతే, పరమ అసహ్యంగా దోకొస్తూ ఉంటాడు అని నిర్ణయించెయ్యడమే?...తనకిమల్లే హాయిగా, బొమ్మదగ్గర కూచుని ముద్దుగా తినిపించిన అన్నం తిని ఏని మిదికూడా కొంకుండా వాకిట్లో మంచంమీద బజ్జుకుంటే నేనూ బాగానే ఉంటాను...'

అతను వెంటనే లేచి అద్దంలో చూసుకున్నాడు. తన మొహాన్ని తనే ముద్దు పెట్టుకోవాలనిపించింది. ముక్కు చివర చిన్న కురుపు ఉందనుకో. అయినా ఫరవాలేదు. వెంటనే అతనికి ఉక్రోషం వచ్చింది. ఇలాంటి మొహం ఉన్న తనని వసంత పురుగులా చూస్తోంది 'ఇలాంటి మొహం ఏ పురుగుకి ఉంటుందనుకుంటో' అనుకున్నాడు ఏడుపు గొంతుతో.

ఆరోజున – తలుపు తెరుచుకోగానే ఎదురుగా ఆమె! అప్పుడే చిగిర్చిన లతలాంటి ఒళ్ళు. చివర పువ్వులాంటి లేత మొహం. రెండు జెడలు వెంటనే వెనక్కి తిరిగింది. రెండు జెళ్లలోనూ ఒక జెడని ఉన్న రిబ్బన్ నుడి ఊడి తోకలా వేలాడుతోంది. తల్లో వడిలిపోయిన మల్లెలు... అంతే. ఆ తర్వాత మళ్లీ కనపళ్ళేదు.

పేపర్ బోయ్ పత్రిక గుమ్మంలో పడేశాడు. రాజారావు గుండెలో ఆశలు చిగిర్చాయి. వసంత రిజల్ట్స్‌కోసం రాదూ, అప్పుడు చూడొచ్చు అని—రాలేదు.

ఏడుపు దిగమింగుకుని పేం కుర్చీలో పడుకుని గట్టిగా చదవడం మొదలెట్టాడు. "క్రికెట్. భారతజట్టు ఓటమి. జైల్లో దొంగకి తేలుకుట్టిన వైనం. ఆంధ్రా వర్సిటీ. స్కూల్ ఫైనల్ పరీక్షా ఫలితాలు...మూడేళ్ల పాస్టు చెయ్యాని ఈ తరం..." ఓ కంటితో వసంత ఒస్తుందేమోనని చూస్తున్నాడు. కన్నునొప్పి పెట్టింది, కాని వసంత రాలేదు. వరండాలోంచి వంటింట్లో పిన్ని దగ్గరికి వెళ్లి ఉంటుంది.

"అబ్బాయి చదువుతున్నాడు. వెళ్ళి చూసుకో," అంటోంది పిన్ని. వసంత జవాబు వినపడదు. పిన్ని గట్టిగా అంటోంది "రాజా! ఈ నెంబరు చూడరా... ఎంత...ఇరవై వేల రెండువందల ఏడు."

రాజారావుకి ఒళ్ళు మండింది. వెంటనే ఆ నెంబరు ఉందని చూసేశాడు. పైకిమాత్రం 'ఎందుకు పిన్నీ. తరవాత చూడొచ్చు'లే అన్నాడు... "ఒక్కసారి ఇటు రాకూడదూ! తనకేనా అంత పట్టుదల ఓహో! ఇలాంటివాళ్లని చాలామందిని చూశాం" వెంటనే అతనికి గుర్తొచ్చింది. అలాంటివాళ్ళని తను ఎప్పుడూ చూడలేదని! వసంతలాంటి అమ్మాయి తనింతవరకూ చూళ్ళేదు. ఇప్పుడు ఖుర్త్రకొలిచూశాడు, అనుభవిస్తున్నాడు.

ఎదురు చూశాడు-బిక్క మొహం వేసుకుని వసంత వస్తుందని. ఆ మూడ్‌లో వసంత ఎంత అద్భుతంగా ఉంటుందో!

అతని ఊహ అతనికే మిగిలింది. బిక్క మొహంతో కాకుకదా, ఏ మొహంతోనూ రాలేదు వసంత. రాజారావు కోపం నషాళం అంటింది. కళ్ళనీళ్లు తిరిగాయి. అంత అందమైన శరీరంలో ఎంత క్రౌర్యం! రాక్షసుల్లో కూడా అంత మైనవాళ్ళుంటారని అతనికి గుర్తొచ్చింది.

ఏడుపు గొంతుతో "ఆ నెంబరుండని పిన్నీ! ఎవరిది అది? గోపాలంమావయ్య కొడుకు భైరవమూర్తిదా?" అని ఊరుకున్నాడు.

ఎర్ర తేలు

పాత కోసుంచేను. కాని పోలేదు.

ఇరవై ఆరు మైళ్ళు పాటపాడుతూ పరుగెత్తిన మనిషిలా అలసిపోయి, మంచంమీద పడుకుని 'ఓ ఏస్సెన్నీ పాసైన 'బాపు గీసిన బొమ్మా!' నీ హృదయంమాత్రం శివప్రసాద్ రాయ్ చౌధురీ చెక్కలేక విసిరేసిన నల్లరాయికదా!' అనుకుని నిట్టూర్చాడు. అతనికి 'నిస్పృహ' వచ్చింది!

* * *

సగం నిద్దర. మగతగా పడుకుని ఆలోచిస్తుంటే హాయిగా, ఉక్కగా ఉంది. రాక్షసి వసంతకి రాక్షసవివాహమే తగింది అని రాజారావు అనుకున్నాడు. తను వసం[...] మీద కూర్చో పెట్టుకుని ఎత్తుకు[...]ంతి నాన్న, బంధువులు వెంట[...] చేతికందిన వసువులతో తనని కొట్టటానికి ప్రయత్నించడం, తను దెబ్బల్ని లెక్క చెయ్యక పొలాల్లోంచీ, కాలవల్లోంచీ సైకిల్ తొక్కడం, చివరకి సైకిల్ పంచకళ్యాణిగా మారిపోయి తొక్కకుండానే వెళ్ళిపోవడం......ఊహించుకుంటుంటే అదంతా సరిగా ఎడిట్ చెయ్యని జానపద సినిమా చూస్తున్నట్లుంది.

ఆమె కొన్ని చీలుస్తూ పిన్ని మాట వినపడింది. "తేల్రోయ్...రాజా ఇటురారా! తేలొచ్చింది. అమ్మో ఎంతుందో...పొతిక[...]గ..." పిన్ని ఎంతో హుషారుగా "మా[...]య్యొచ్చాడా-రాజా!..." అని పిలుస్తున్నట్లు పిలిచింది.

రాజారావు బద్ధకంగా లేచి పరుగెత్తాడు. పిన్ని చిన్న గంగాళంలోకి వంగి చూస్తోంది. తేలు గంగాళం లోపల గోడ మీద ఉంది. గోధుమనూక తీద్దామని వెళ్తే దాంట్లో ఉందన్న మాట.

పిన్ని కూతుళ్ళూ వసంత చిన్న తమ్ముడూ కర్రలూ, చెప్పులూ, నాపరాళ్ళూ తీసుకుని వచ్చారు. ఆయుధాలేం పనికిరావని వెంటనే కనిపెట్టాడు రాజారావు. లోపలున్న తేలు కొడ్తే, చచ్చి గోధుమనూకలో పడుతుంది.

అంచేత వెంటనే చీపురులోంచి ఒపుల్ల తీసి విరిచి, దాంతో తేలుని బయటకి ఈడ్చాడు. పుల్లతో దానితోకని నేలకి నొక్కి పెట్టి ఉంచాడు. పిన్ని ఆ గోధుమనూకని తీసుకుని వెళ్ళిపోయింది.

"ఇదిగో దీంతో కొట్టు అన్నయ్యా..." పిన్ని కూతురు పెంకుముక్క ఇచ్చింది. వాళ్ళంతా చుట్టూ మూగి తేలుని చూస్తున్నారు.

రాజారావుకి ఆ ఎర్ర తేలుని చూడగానే వసంత గుర్తొచ్చింది. ఎంతో నాజూగ్గా ఉంది ఆ తేలు.

చాలా మంది తేలుని చంపే ఉంటారు, కాని ఇంత మానవజాతిలోనూ తేలుని చూసినవాళ్ళు అరుదు. ఎందుకంటే మనుషులు తేలుమీద కసితో అది ఒకంటపడి ఇంకా రెండో కంటికి ఆనకుండానే దాన్ని పచ్చడిచేసేస్తారు. అప్పుడింక చూడ్డానికేమీ ఉండదు.

రాజారావు మాత్రం పుల్లతో నేలకి నొక్కి ఉంచి ఆ తేలుని చూస్తూ ఉండిపోయాడు. ఆ తేలు ఎంత లలితంగా ఉంది- పదిహేనేళ్ళ అమ్మాయిలా! కుడుతుందనే ఒక్క చెడుగుణం ఉండటంచేత మనుషులు దాని అందాన్ని నిర్లక్ష్యం చేశారు. వసంత తేలులా కొండితో కుట్టలేదు కాని, తనని అంతకంటే ఎక్కువే బాధించింది. ఈ తేలు ముద్దొస్తూ ఉంది.

పిన్ని గంటె కడగడానికి అలావెళ్తూ 'ఇంకా చంపలేదుట్రా. అది మీ కేదో ఆటబొమ్మలా వుంది. ఎప్పుడో కుట్టి పారిపోతుందిలేండి' అంది. రాజారావు గట్టిగా (వసంత వినాలని) 'తేలు నన్ను కుట్టదు పిన్నీ! నేను వృశ్చిక లగ్నంలో పుట్టానట. అంచేత స్వజాతి అభిమానం', అన్నాడు. పిన్ని నవ్వుతూ 'నిజమే. అభిమానంతో ముద్దు పెట్టుకుంటుందిలే'అని వెళ్ళిపోయింది. రాజారావుకి మళ్ళీ వసంత గుర్తొచ్చింది. వెంటనే బ్రహ్మాండమైన ఐడియాకూడా వచ్చింది.

వెంటనే పాపని దారబ్బండి తెమ్మని, తెచ్చాక దారంతెంపి జాగ్రత్తగా తేలు తోకకి కొండికి కొంచెం పైన కట్టేశాడు. దారం చివర పట్టుకుని వరండాలోకి వెళ్ళాడు. పిల్లలు సంతోషంతో కేరింతాలు కొట్టారు. తేలుని ఎవరూ దారంతో కట్టగా చూసిలేరు వాళ్ళు. తేలుని పచ్చడిచేస్తారనీ, కాని ఆపచ్చడి ఎవరూ తినరు అనీ మాత్రమే వాళ్ళకి తెలుసు. ఇప్పుడు రాజారావు దారంతో తేలుని బంధించడం వాళ్ళంతో మెచ్చుకున్నారు.

తోకకి తాడుకట్టిన తేలు హుషారుగా ఉండదు; మనం దగ్గరికెళ్ళి కొండిని ముట్టుకున్నా కుట్టాలనికూడా దానికి తోచదు. ఎంతసేపూ దానికి తప్పించుకోవాలనే ఉంటుంది. దానికి మామూలుసమయాల్లో మనుషుల్ని కుట్టడమే హాబీ; మనిషిని కుట్టకుండా పోనిస్తే దానికి తోచదు; మనస్సు అదోలా అయిపోతుంది. కాని కట్టేసినప్పుడు తప్పించుకు పోవడమే దాని పరమార్థం. ఆ సమయంలో అది తన జీవితలక్ష్యమైన మనుషుల్ని కుట్టడంకూడా మరిచిపోతుంది.

రాజారావు దాన్ని ఎంత ఏడిపించాలో అంతా—పించాడు. దాన్ని ఆ గచ్చు నేలమీద మైళ్ళకొద్దీ పాకించాడు; విడిచేసి స్వేచ్ఛవచ్చిందని నమ్మకం కలిగించి పారిపోతుంటే మళ్ళీ ఆపేసేవాడు. దారానికి చివర బరువులుకట్టి దాన్ని లాగించాడు. అదంతా పిల్లలకి బ్రహ్మాండంగా ఉంది. వాళ్ళు తేలుకి చాలాదగ్గరగా చేతులుపెట్టడం వగైరాపనులు మొదలెట్టారు.

'అరే అంత దగ్గరకు రాకురా. కుట్టేస్తుంది,' అని గోపీకి గట్టిగా వార్నింగ్ ఇస్తూ నేనున్నాడు రాజారావు. అతని ఆశ ఆ 'ప్రమాదం'నించి తమ్ముణ్ణి రక్షించుకోడానికైనా 'ఆమె' రాదా అని.

అరగంట గడిచాక తెలిసింది ఆమె రాదని.

అలాంటప్పుడే చిరాగ్గా ఉంటుంది. అలాంటప్పుడే మనుషులు వేదాంతులూ, దుర్మార్గులూ అయిపోతారు. సుమతీశతకం రాసినమనిషికి వసంత తెలీదు; తెలిస్తే 'అక్కరకురాని చుట్టము...' పద్యంలో వసంతకికూడా చోటిచ్చి ఉండేవాడు; ఆ మాటకొస్తే పద్యమే ఆమెతో మొదలెట్టేవాడు.

తేలు అంటే మనుషులకి మోజు అని రాజారావుకి తెలుసు. వాళ్ళ ఇంట్లో గోడ గడియారంలో దూరేసి పెండ్యులంమీద ఉయ్యాలలూగే తేలుని చూడ్డానికి ఎక్క

డెక్కణ్ణించో వచ్చేవారు మనుషులు! ఓ రోజుని ఏకంగా ముగ్గురొచ్చారు.

"ఎవరికోసమండి..."

"పెద రాజారావుగారిల్లిదేనాండి..."

"ఊఁ. ఎవరు కావాలి? మా నాన్నగారు ఓ గంటలో వస్తారు. కూచోండి."

"అహాఁ. ఎందుకులెండి..." అని వాళ్లు మొహమాటపడ్డారు. కొద్దిక్షణాలు గడిచాక వాళ్లలో సాహసి "గంటలు కొట్టే గడియారం..." అని మొదలెట్టాడు.

తనకి అర్థం అయిపోయింది. వెంటనే గొప్పగా 'మీరు తేలుని చూడ్డానికి వచ్చారా? రండి చూపిస్తా,' అని తీసుకెళ్లి చూపించాడు తను. పెండ్యులం బాబ్ మీద ఉంది చిరంజీవి సౌభాగ్యవతి ఎర్ర తేలు. ఉయ్యాలా ఊగుతున్నాననుకుంటోంది.

కాని ఈ వసంత తేలుని ఏమీ ఖాతరు చెయ్యదు 'పోజ్' అనుకున్నాడు రాజారావు. 'ఎంత రెండు జెడలయితే మాత్రం—తేలుని చూస్తే నే అరిగిపోతుందా? అయ్యో అయ్యో...'

తలుపవతల గాజులచప్పుడు. వసంతే. ఎందుకంటే వసంతబొమ్మకి గాజులు లేవు.

వచ్చింది!

గోపిని లాక్కుపోడానికి.

'ఎందుకో అందుకు. మొహం చూపించకుండా ఎలా వెళ్తుందో చూస్తాను ఈసారి.'

అయినా 'ఎఫెక్ట్'కోసం "గోపీ! అలా వేలు దగ్గర పెట్టావంటే పుటుక్కున కుట్టేస్తుంది తెలుసా?" అన్నాడు.

వసంతి రాదేం?—

అతనికి తల కొట్టేసినట్లైంది. ఊరించి ఆశపెట్టి గిరి ఏడిపిస్తోంది. 'పిల్లి గోత్రం ఏమిటి చెప్మా! కర్కోటక అని కాదూ పిన్ని చెప్పింది' అనుకున్నాడు.

అతను ఆశ వదులుకున్నాడు. తెరిపిగా ఉంది.

పిన్ని కాఫీకి పిలిచింది. దారం గోపీ చేతుల్లో పెట్టి "జాగ్రత్త, విడిచేవా కరిచేస్తుంది," అని వెళ్లిపోయాడు. పిన్ని కాఫీకి ముందు రెండు గారెలుకూడా ఇచ్చి తినమంది. వసంతి 'పరీక్షైందని' వాళ్ల బొమ్మ చేసి ఇచ్చిందిట. అతను ఆ గారెలు కుంకుడుకాయలు తింటున్నవాడిలా తిన్నాడు. తన శత్రువు వసంత పరీక్షపాసై ఈ గారెలు చేయించుకుందిట! కాఫీ మామూలుగానే తాగాడు.

అతనికి లైబ్రరీలో తను చదవని బరువైన వేదాంతపుస్తకాలు గుర్తొచ్చాయి. సీరియస్‌గా ఉంటాయని వాటిని తను ముట్టుకోనైనా లేదు. కాని అవి చదివిఉంటే తను వసంతని చూసినా ప్రేమించకపోను. ఈ జ్ఞానంతా తప్పిఉండేది. ఇప్పుడు బుద్ధొచ్చింది. తనుకూడా పెద్దవాడయ్యాక ఓ పెద్ద పుస్తకం రాసేస్తాడు. అందులో మొదటి వాక్యం "వసంతని బుద్ధున్నవాడెవడూ ప్రేమించడు..." పిన్ని మళ్లీ కాస్త కాఫీ పోసింది. అదికూడా తాగేసి లేచి నిలుచున్నాడతను. కిటికీలోంచి వరండాలోకి చూశాడు. అంతే. నీరైపోయాడు.

వసంత తేలుతో ఆడుతోంది.

వసంత ఇంత అందంగా ఉంటుందా!

తను వారంరోజులక్రితం చూశాడు. మళ్లీ ఇప్పుడు చూస్తున్నాడు.

తను ఇన్నాళ్లూ జ్ఞాపకం ఉంచుకున్న వసంతకీ, ఈమెకీ పోలికే లేదు. రోజురోజుకీ ఆమె రూపచిత్రం మారిపోయింది. తన తప్పేంలేదు. తప్పు ఎవరిదైనా ఉంటే అది వసంతదే. తనని ఎందుకంత మురిపించి, తరవాత ఏడిపించాలి?

తను వస్తే వసంత పారిపోతుందనే భయం ఉన్నా అతను వరండాలోకి వెళ్లాడు. దారం ఉందికదా అనే ధీమాతో వసంత ఆ తేలుని గడపకింద తూములోకి వెళ్ళనిచ్చింది.

(55-వ పేజీ చూడండి)

నక్షత్ర ఫలితాలు

[29-7-59 మొదలు 4-8-59 వరకు]

బి. నరసింగరావు

గ్రహ స్థితి.

శు			
	మేష, వృషభ, మిథున కర్కాటక ములలో చంద్రుడు.		ర బు
			కు జు
కే	గు		రా

అశ్విని [చూ, చే, చో, లా]

ఈ వారము యత్నకార్యములకు ఆలస్యము. వర్తకులకు లాభము తక్కువ. ఆత్మీయుల ఆరోగ్యము చెడుటచే చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్తులకు వనపర్వత ప్రాంతములకు బదిలీ అయే సూచనలున్నవి. రహస్యములను కనిపెట్టుటకు నియోగించబడుతారు. వారమంతా చికాకుగా వున్నా వారాంతమందు అజ్ఞాత మిత్రుని సహాయమువల్ల కార్యసిద్ధి జరుగుతుంది.

* భరణి [లీ, లూ, లే, లో] *

ఈ వారము ధనాభావము ఎక్కువ. ఎవరి సహాయమువలన కార్యసాధన పొందుదామనుకున్నారో వారి వల్లనే ఆటంకములు కలుగుతాయి. అయినా ఈశ్వరానుగ్రహము వల్ల క్రమేణా కార్యానుకూలత అవుతుంది. ఇంట్లోవారి ఆరోగ్యము బాగుండదు. ఉద్యోగస్తులకు ఒత్తిడి. వర్తకులకు నిరాశ. విద్యార్థులకు మంచిరోజులు కావు. వారమంతా అందోళనగా వున్నా సజ్జనసాంగత్యము పుణ్యక్షేత్ర సంచారము, దేవతాదర్శనము, నష్టద్రవ్య లాభము కలుగును.

* కృత్తిక [అ, ఈ, ఊ, ఏ]

ఈ వారము అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ. యత్నకార్యములు శ్రమాధిక్యముతో ఫలిస్తాయి. కోర్టుదావాలు అనుకూలిస్తాయి. పరోపకారానికి ప్రయత్నించి సాగక నిందలు పొందుతారు. భార్యకు అనారోగ్యము కలుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనేపట్ల వివాదాలు. ఉద్యోగస్తులకు అధికారుల ఒత్తిడి వున్నా తోటివారి సహకారము లభిస్తుంది. వారమంతా వర్తకులకు నిరాశగా వున్నా వారాంతమున స్వల్ప అనుకూలత కలుగుతుంది.

రోహిణి [ఓ, వా, వీ, వూ]

ఈ వారము ఎన్ని అవాంతరములు వచ్చినా పట్టుదలతో ప్రయత్నించి కార్యలాభము పొందుతారు. ఆశించిన డబ్బు అందక అప్పుచేస్తారు. సోదర సహాయము కలుగుతుంది. ఆత్మీయులవల్ల నిందలు. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. గనుల యజమానులకు, భూస్వాములకు, ఇంజనీరింగుశాఖ ఉద్యోగులకు, లోహపు సామానుల వ్యాపారస్తులకు కష్టముతో కూడిన లాభము. 3న ప్రమాద సూచన.

* మృగశిర [వే, వో, కా, కీ] *

ఈవారము మీకు యోగప్రదము. బంధువుల సహాయముతోనూ, అధికారుల సహాయముతోనూ, ఆటంకములు గడిచి ఫలం పొందుతారు. ఆదాయము అభివృద్ధి అవుతుంది. వైద్య జ్యోతిషశాస్త్ర ప్రసంగాలు చేస్తారు. ఈశాన్య దిక్కునుండి క్షేమవార్త తెలుస్తుంది. గణిత శాస్త్రజ్ఞులకు, కవులకు శిల్పులకు, నటీనటులకు యోగకాలము. 29 30,31 తేదీలలో ధనలాభము, కార్యసిద్ధి.

* ఆరుద్ర [కూ, ఘ, ఙ, ఛ] *

ఈవారము మీకు యోగదాయకముగా వుంటుంది. ఆశించిన డబ్బు చేతికి వస్తుంది. నూతన కార్యములు ప్రారంభిస్తారు. కోర్టు దావాలలో అనుకూలత వుంటుంది. పండితగోష్ఠి జరిపి నూతన విషయాలు తెలుసుకుంటారు. వారమంతా శుభయోగములతో కూడి వుంటుంది. 31, 1 తేదీలలో ధనలాభము కార్యసిద్ధి, పుత్రుల లాభాభివృద్ధి, న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు పండితులకు, ఉపాధ్యాయులకు మేలుగా వుంటుంది.

* పునర్వసు [కే, కో, హా, హి] *

ఈవారము వినోదములలో పాల్గొనుట, దధిక్షీర మధుర పదార్థయుక్త సుభోజనము రజితపాత్రలలో భుజించుట, నీటిమీద ప్రయాణము చేయుట, తలచిన కార్యములలో జయము, తెల్లటి వస్త్రములు కొనుట, మొదలగు యోగములు కలుగును. ప్రత్తి, దూది, నూలు, బట్టలు, బియ్యము, వెండి, ద్రవ పదార్థజనిత వస్తువుల క్రయవిక్రయములలో వర్తకులకు లాభము. కవులకు, గాయకులకు కళాకారులకు, నటీనటులకు మేలుగా వుంటుంది. 3 4 అధిక ఖర్చులు, అందోళన.

* పుష్యమి [హూ, హే, హో, డా] *

ఈవారము ధనధాన్య వృద్ధి, యత్నకార్య లాభము, వివాహాది శుభకార్యములగురించి ఆలోచనలు, ఇష్టవస్తులాభము, పరోపకారమువల్ల కీర్తి వంటి రాజయోగములు కలుగును. విలువగల వస్తువుల క్రయవిక్రయములలో వర్తకులకు లాభము కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకూ యోగకాలము. ఆప్తులతో విందు, వినోదము.

* ఆశ్లేష [డీ, డూ, డే, డో] *

ఈ వారము మీకు కార్యభారము ఎక్కువ. రాబడితక్కువ. గృహావసరములు తీరనందున కలతలు. ఆరోగ్యము చెడుచున్నట్లు సూచనలు కనబడగానే ఔషధ చికిత్స పొందడమే కాకుండా గ్రహాగతైన రవికి శాంతిచేయించుట మేలు. ఉద్యోగస్తులకు కొత్తసమస్యలు. వర్తకులకు అందోళన. రాజకీయవాదులకు స్వల్పానుకూలత. 31, 1 పితృవర్గ సహాయము, ధనలాభము. 3, 4 అనారోగ్యము.

* మఖ [మా, మీ, మూ, మే.]

ఈ వారము మీకు మొదట్లో నిరాశగా వున్నా అజ్ఞాత మిత్రసహాయమువల్ల కార్యలాభము పొందుతారు. ధనలోపమువల్ల అందోళన. ఉద్యోగస్తులకు ఏమంత బాగుండదు. విద్యార్థులకు బద్ధకమువల్ల చదువు సాగదు. వారములో అవయోగములున్నా మిత్రసహాయము, కార్యసిద్ధి, విదేశీయుల పరిచయము, విచిత్రవస్తు సంపాదనవంటి శుభయోగములు కూడా వుంటవి.

* పూర్వఫల్గుణి (పుబ్బ) *
[మో, టా, టీ, టూ,]

ఈ వారము మీరు సహాయము పొందదలచుకున్న వ్యక్తి మూలముగా కార్యహాని అవుతుంది. ధనాభావము ఎక్కువగా వుంటుంది. ఇంట్లోవారి ఆరోగ్యము అందోళన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక చింతవల్ల దైవముపై భారము వేసి కార్యలాభము పొందుతారు. ఉద్యోగస్తులకు ఒత్తిడి.

ఈవారము ధరలు:

నూలు,వస్త్రములు:-మార్పు లేదు.
నూనెదినుసులు:-సమ స్థాయిలో వుండును
ఆహారధాన్యములు -మార్పు లేదు.
బెల్లము, పంచదార, చింతపండు:-నిలకడగా వుండును.
పప్పుదినుసులు :-మందముగా వుండును.
వెండి, బంగారము:- స్వల్ప తేడాలో వుండును.
సర్వానుకూలముగా వర్షించును.

జన్మనక్షత్రమును బట్టిగాని, జన్మనక్షత్రము తెలుగనివారు నామనక్షత్రము (వారివారి పేర్లననుసరించి పేరు మొదటి అక్షరము)ను బట్టిగాని ఫలితాలు తెలుసుకోవలెనది. కృష్ణుడను పేరునకు మృగశిరానక్షత్రమును, విష్ణువను పేరునకు స్వాతియు, శ్రీధరుడను పేరునకు చిత్తయును, క్షేత్రపాలుడను పేరునకు హస్తయును, భీముడు, భైరవుడు అనే పేర్లకు పూర్వాషాఢయును చూచుకోవలెనది.

వ్యాపారస్తులకు నిరాశ. విద్యార్థులకు మంచి కాలము కాదు. పుణ్యక్షేత్ర సంచారము, దేవతాదర్శనము, విచిత్రములను చూచుట, నవద్రవ్యలాభము జరుగును. వారమంతా అవయోగ శుభయోగ మిశ్రమముగా వుంటుంది.

* ఉత్తరఫల్గుణి (ఉత్తర) * (టే, టో, పా, పీ)

ఈ వారము మీకు అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ. యత్నకార్యములు ఎక్కువ శ్రమతో ఫలిస్తాయి. కోర్టుదావాలు అనుకూలిస్తవి. ఇతరులకు సహాయము చేయబూని సఫలము గాక నిందలు పొందుతారు. ఇచ్చిపుచ్చుకోవడములో వివాదములు వస్తవి. ఉద్యోగస్తులకు అధికారుల అనాదరణ, తోటివారి సహకారము. వర్తకులకు వారమంతా నిరాశ, వారాంతమున మేలు. విద్యార్థులకు చదువు బాగా సాగదు. భార్యకు అనారోగ్యము కలుగుతుంది.

* హస్త [పూ, ష, ణా, ఠ] *

ఈ వారము ఎన్ని ఆటంకములు వచ్చినా పట్టుదలతో ప్రయత్నించి కార్యసాధన పొందుతారు. ఆశించిన డబ్బు సమయానికి అందక అప్పు చేస్తారు. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. రసాయనిక శాస్త్రజ్ఞులకు, లోహ, ఖనిజ వ్యాపారస్తులకు కష్టముతో కూడిన యోగము. గనుల యజమానులకు, యంత్రములు నడుపు నిపుణులకు, ఇంజనీరింగుశాఖ ఉద్యోగులకు మేలు కాలము.

చిత్ర [పే, పో, రా, రి]

ఈ వారము మీకు యోగకాలము. బంధువుల సహాయము, అధికారుల సహాయము కలుగుటచేత వచ్చిన ఆటంకములు గడిచి కార్యసిద్ధి పొందుతారు. ఆదాయము వృద్ధి అవుతుంది. శాస్త్రప్రసంగాలలో పాల్గొంటారు. బంధువుల క్షేమవార్త తెలిసి సంతోషము పొందుతారు. విద్యార్థులకు ఉత్సాహముగా చదువు సాగుతుంది. గణితశాస్త్రజ్ఞులకు, కవులకు, శిల్పులకు, నటీనటులకు మేలు.

* స్వాతి [రూ, రే, రో, తా]*

ఈ వారము మీకు మంచియోగము. అనుకున్న డబ్బు చేతికి వస్తుంది. ఇబ్బందులు తీరుతాయి దావాలలో గెలుపుపొందుతారు. పిల్లల అభివృద్ధికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. గ్రంథపఠనవల్ల విజ్ఞానాభివృద్ధి కలుగుతుంది. న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు, పండితులకు, ఉపాధ్యాయులకూ మేలుకాలము ఉద్యోగస్తుల హోదా పెరుగుతుంది. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుంటారు.

* విశాఖ [తీ, తూ, తే, తో] *

ఈ వారము మీకు యోగదాయకము. ధనయోగము వుంటుంది. సంగీత సభలు, కవితాగోష్ఠి వంటి వినోదములలో బంధువులతో కలిసి పాల్గొని మృష్టాన్న భోజనము వెండి పాత్రలలో చేస్తారు శుభకార్యములగురించి ఆలోచనలు చేస్తారు. నీటిమీద ప్రయాణము చేయవలసివస్తుంది. నూలు, బట్టలు, బియ్యము, వెండి వర్తకులకు లాభము. విద్యార్థులకు ఉత్సాహముగా చదువు సాగుతుంది. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు మేలుకాలము.

* అనూరాధ [నా, నీ, నూ, నే] *

ఈవారము కూడా గతవారము వలెనే యోగదాయకముగా వుంటుంది. అసంపూర్తిగా వుండిపోయిన పనులు లాభదాయకముగా ముగుస్తాయి. శుభపుణ్య కార్యాలలో పాల్గొంటారు. నూతన గృహ నిర్మాణమునకు ప్రయత్నములు చేస్తారు. వాహనయోగము కలుగుతుంది. ఉద్యోగస్తులకు హోదా పెరుగుతుంది. వర్తకులకు విలువగల వస్తువుల క్రయవిక్రయములలో ఎక్కువ లాభము. వారమంతా శుభయోగములతో కూడివున్నా కుటుంబ కలహముచే ఆందోళన కలుగుతుంది. కవులకు గాయకులకు, కళాకారులకు నటీనటులకు యోగకాలము.

* జ్యేష్ఠ [నో, యా, యీ, యూ,] *

ఈవారము రాబడితక్కువ, ఖర్చులు ఎక్కువ. కార్యభారముచే తీరుబడివుండదు. గృహావసరములు తీరక స్పర్థలు వస్తాయి. ఆరోగ్యము చెడుచున్న చిహ్నాలు కనబడగానే ఔషధచికిత్స పొందడము గనుక శాంతి చేయించడము మంచిది. ఉద్యోగస్థులకు కొత్తసమస్యలు. వర్తకులకు ఆందోళన. విద్యార్థులకు చదువు సరిగా సాగదు. వారమంతా భయాందోళనలతో కూడివున్నా పితృవర్గ సహాయము, కార్యలాభము, ప్రయాణము కలుగును.

☆ నక్షత్రఫలితాలు ★

* మూల [యే, యో, బా, బీ] *

ఈవారము నిరాశగావున్నా అజ్ఞాత మిత్రసహాయమువల్ల కార్యలాభము అవుతుంది. ఇంట్లో వున్నవారి ఆరోగ్యము చెడుటచే ఆందోళన కలుగుతుంది. ఉద్యోగస్తులకు స్వల్ప అనుకూలత. వర్తకులకు వారాంతమందు లాభము. వారమంతా ఉద్రేకముతో కూడివుంటుంది. విదేశీయుల పరిచయము, అపురూపవస్తు సంపాదన కలుగుతవి. విద్యార్థులకు చదువు బాగా సాగదు.

పూర్వాషాఢ [బూ, ధ, భా, ఢా]

ఈవారము మీకు మిశ్రమయోగము. ఆశించిన సహాయము లభించక అవసరములు తీరక అశాంతి కలుగుతుంది. అయిననూ ఈశ్వరానుగ్రహమువల్ల కష్టాలనుగడిచి కార్యసిద్ధి పొందుతారు. వర్తకులకు చాలాకాలము నుండి నిలిచిపోయిన బాకీలు వసూలవుతవి. ఉద్యోగస్తులకు అధికారుల అనాదరణ. పూజ్య పురుషుల సాంగత్యమువల్ల మనోవికాసము కలుగుతుంది. వారమంతా అశాంతి వున్నా వారాంతమందు నష్టద్రవ్యలాభము కలుగుతుంది.

ఉత్తరాషాఢ [బే, బో, జా, జీ]

ఈ వారము అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ. ఇచ్చి పుచ్చుకు నేపట్ల వివాదములు వచ్చి మనోవ్యథ కలుగుతుంది. కొత్త వ్యవహారాలు అనుకూలించినా ఆ సంతోషము అమిత ఖర్చులవల్ల వుండకుండా పోతుంది. భార్యకు అనారోగ్యముగలిగే సూచనలున్నవి. మినుములు, కొర్రలు, రాగులు, ఉప్పు, నువ్వులు, నూనె వ్యాపారస్తులకు లాభయోగము. ఇతరజాతులవల్ల గౌరవము కలుగుతుంది. 2, 3 భార్య ఆరోగ్యభంగము, అధిక ఖర్చులు.

* శ్రవణము [జూ, జే, జో, ఘా] *

ఈవారము ఎంత ప్రయత్నించినా యత్నకార్యములకు ఆటంకములు కలుగుతునే వుంటవి. అయినా పట్టుదలవల్ల కార్యలాభము పొందుతారు. సోదర సహాయమువల్ల ఒడిదుడుకులు సర్దుకుంటాయి. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. గనుల యజమానులకు, లోహ, ఖనిజ వ్యాపారస్తులకు, పోలీసుశాఖ ఉద్యోగులకూ మేలుకాలము 3, 4 ప్రమాదభయము, అధిక ఖర్చులు.

* ధనిష్ఠ [గా, గీ, గూ, గే] *

ఈ వారము మీకు యోగదాయకము. ప్రయత్నించినపనులు నెరవేరుతవి. ధనలాభము కలుగుతుంది. ఈశాన్య దిక్కునుండి క్షేమవార్త తెలుస్తుంది. బంధు దర్శనము, శుభకార్యాలోచన కలుగుతవి. గణిత, జ్యోతిషశాస్త్ర చర్చలు జరుపుతారు. ప్రత్తి, దూది, నూలు, బట్టలు, ఇత్తడి, కంచు వర్తకులకు లాభదాయకము. కవులకు, శిల్పులకు, చిత్రకారులకు నటీనటులకు మేలుకాలము. 3, 4 అధిక ఖర్చులు.

శతభిషం [గో, సా, సి, సూ]

ఈ వారము మీకు శుభయోగము. ఆశించినడబ్బు చేతికి వస్తుంది. ఇంట్లో శుభకార్యాలకు ప్రయత్నాలు చేస్తారు. పుణ్యకార్యాచరణ శాస్త్రచర్చలు ప్రభుత్వ సన్మానమువంటి యోగములు కలుగుతవి. విద్యార్థులు నూతనాంశాలను నేర్చుకుంటారు. ఇంట్లో వున్నవారి ఆరోగ్యము బాగుపడుటచే ఆందోళన తొలగుతుంది. పిల్లల క్షేమలాభములకొరకు కొన్ని యేర్పాటులు చేస్తారు. న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు, పండితులకు, ఉపాధ్యాయులకు మేలుగా వుంటుంది.

* పూర్వాభాద్ర [సే, సో, దా, దీ] *

ఈ వారము మీరు తలపెట్టిన పనులలో జయము పొందుతారు. బంధుమిత్రులతో వినోదములలో పాల్గొని మృష్టాన్న భోజనము చేస్తారు. నీటిమీద ప్రయాణము చేయవలసి వస్తుంది. విద్యార్థులకు చదువు ఉత్సాహముగా సాగుతుంది. ప్రత్తి, దూది, నూలు, బట్టలు, వెండి, బియ్యము, ద్రవపదార్థజనిత వస్తువుల వర్తకులకు లాభదాయకము. కవులకు గాయకులకు, కళాకారులకు, నటీనటులకు మేలుకాలము.

ఉత్తరాభాద్ర [దూ, శం, ఛా, ధ]

ఈ వారము మీకు యోగప్రదము. ధన, ధాన్య వృద్ధి వుంటుంది. ఇష్టవస్తులాభము కలుగుతుంది. భార్యకు అలంకార ప్రాప్తి యగును. వివాహాది శుభకార్యాలోచనలు ఫలప్రాప్తి పొందుతాయి. పరోపకారము వల్ల కీర్తి. విద్యార్థులకు చదువు చురుకుగా సాగుతుంది. ఖరీదైన వస్తువుల క్రయవిక్రయములలో వర్తకులకు ఎక్కువ లాభము కలుగుతుంది. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగదాయకముగా వుంటుంది.

* రేవతి [దే, దో, చా, చీ] *

ఈ వారము కార్యభారము ఎక్కువ. వింతమాటలు వినుట, పరాక్రమమువల్ల ఘనత, ప్రయాణము, ధనలాభము వుండును. అకాలభోజనమువల్ల అనారోగ్యము కనబడగానే జాగ్రత్తపడుట మంచిది. ఉద్యోగస్తులకు స్వల్ప అనుకూలత. విద్యార్థులకు చదువు బాగాసాగదు. రాజకీయవాదులకు వారమంతా అలజడితోపాటు అనుకూలత. 3. 4 అనారోగ్యము. ★

లీలావతి లీలలు

[28-వ ... తరువాయి]

"సమస్యేముందీ...హాయిగా పెళ్ళి చేసుకొని...ఉద్యోగం చూసుకొంటే...నీ పని హాయిగా ఉంటుంది" అని ప్రశ్నార్థ చిహ్నాలు ముఖమంతా మొలిపించుకొని గణపతి ముఖంలోకి 'చిక్కు చూపు' చూసింది.

గణపతి కదిలిపోయాడు. అప్పటి లీల నిల్చున్న తీరు...ముఖము పెట్టిన విధము అతని మనసును వశీకరించాయి.

'ఈ లీల నాదేమో, నేను లీల వాణ్ణేమో!' అనిపించింది. లీల తనమనసుకు దగ్గరగా కనిపించింది. లీల తనలో ఐక్యమయినట్లు, తను లీలలో కలిసిపోయినట్లు అనుభూతి కలిగింది. విడిపోటం దుస్తరమని తోచింది. గణపతి మౌనం...లీలముఖంలో మళ్ళీ వింత నవ్వును మెరిపింపజేసింది. ఆనవ్వు మనోహరంగావుంది. ముందుకుపడిన జడ...గణపతి. హృదయాన్ని కట్టి లాక్కుంటోంది!

"లీలా"...అన్నాడు ప్రేమ పుట్టిపడే కంఠంతో గణపతి.

"గణపతీ..." అని వూరుకొంది లీలావతి. ఈ రెండు మాటల్లోనే ఇద్దరి మూగభావాలు ...ఒకరినొకరికి అనువదించాయి.

ఆ సెలవుల్లో లీలను నాలుగయిదు సార్లు చూశాడు గణపతి. మళ్ళీ మాట్లాడుకో లేదు. చాలసేపు ఇద్దరూ దగ్గరగా నిల్చునేవారు. అంతే లీలకు పెళ్లి చేసేయాలని...అంతవరకు తనకు మనశ్శాంతి లభించదనీ...లక్ష్మీకాంతం చాలసార్లు ఎంతో ఆ వేదనతో గణపతికి చెప్పారు.


*　　　　*　　　　*

ఒకరోజు పల్లెలో పొలానికివెళ్ళి తిరిగొస్తుంటే, పోష్టుమేన్ గణపతికి ఒకఉత్తరం యిచ్చాడు. ఆ కవరుమీది చిరునామా ముత్యాలతో కూర్చబడివుంది! అతనికళ్లు జిగేల్మని మెరిశాయి. కవరువిప్పి ఉత్తరం తీశాడు. అతని ప్రేళ్ళు వొణికాయి. ఆ ఉత్తరం లీల రాసింది!

*　　　　*　　　　*

"అయ్యో నా తల్లి ఎంతపని చేసిందీ... పిన్నిగారి వూరుకని వెళ్ళి కొంపముంచిందే" అని బావురుమంది లీలావతి అమ్మ.

"అయ్యో...బంగారంలాంటి... లెక్కల్లో అఖండుడయిన అబ్బాయి పాడయిపోయాడే! దీనికి లెక్కలురావు, శుద్ధమొద్దు సన్నాసి! పాపం గణపతి గతేంకానూ...ఎంత ఘోరం జరిగిపోయిందీ..." అని ఆశ్చర్యంతో కూలబడ్డారు, లెక్కల మేష్టారు లక్ష్మీకాంతంగారు. ★





నెమళ్ళరాజు

జి. భానుమతీదేవి

(గత వారం తరువాయి)

పద్మప్రియనీ, ఆమె పెంపుడు కుక్కనీ సుఖంగా నిద్రపోతూండగా పరుపుతో సహా నీళ్ళలో వదిలేశారుగదా! మరి పద్మప్రియ మునిగిపోయిందా? లేదు. మామూలు పరుపైతే తడిసి ముద్దయిపోయి బుడుంగున మునిగేది! కాని అది మామూలు పరుపు కాదు, హంస తూలికలతో చేసిన పరుపు. ఈ తూలికలు చాలా తేలికవి కనుక మునగలేదు. అలాగే హంసలాగా తేలుతూ, ఆ హంసతూలికాతల్పం గాలి ఎటు వీస్తే అటు కొట్టుకుపోయింది. కొంతసేపటికి పరుపులోనించి నీళ్ళూరి దుప్పట్లు తడిశాయి అప్పటికి పద్మప్రియకి మెలకువ వచ్చింది. చుట్టూ చూసింది. కటిక చీకటి. ఎక్కడున్నదీ తెలియలేదు. అలల చప్పుడు, నీళ్ళలో ఎగిరెగిరి పడే చేపల చప్పుడు విని చేతులు బయటికి పెట్టింది. నీళ్ళు తగిలాయి. కెవ్వున కేక వేసింది.

ఆ కేకకి కుక్క లేచింది. అది వెంటనే పసిగట్టింది నీళ్ళ మధ్య ఉన్నట్టు. దానికీ భయమేసి భౌ భౌమని అరవసాగింది.

చలికీ, భయానికీ వణికిపోతూ పద్మప్రియ అలాగే తెల్లవార్లూ ఏడుస్తూ కూర్చుంది. "నామీద నెమళ్ళరాజుకి ఎందుకో కోపం వచ్చింది. అతడే నన్ను నీళ్ళలోకి తోసేయించాడు, నన్ను పెళ్ళిచేసుకుంటాను రమ్మనటం ఎందుకు. ఇలా నీళ్ళలో తోసెయ్యటం ఎందుకు? నేనేం తప్పు చేశాను? అయ్యో. సుఖానికిపోతే దుఃఖం ఎదురైందే! అని కన్నీరు మున్నీరుగా ఏడవసాగింది

ఆవిధంగా ఒకరోజంతా పద్మప్రియ సముద్రంలో హంసతూలికా నౌకలో గడిపింది. ఆమెకి తింటానికేం దొరకలేదు. చుట్టూ చేపలున్నాయిగాని వాటిని కాల్చకుండా ఎలా తినటం? అందుకని ఆకలీ, దుఃఖం ఆమెనే కాల్చుకుతిన్నాయి.

ఆ మర్నాడు తెల్లవారేసరికి పద్మప్రియ పరుపు నెమళ్ళరాజ్యానికి దగ్గర్లో ఒక ఒడ్డుకు చేరుకుంది. మెలకువ వచ్చి చూసేసరికి ఒడ్డున దట్టంగా చెట్లు, ఆ చెట్లమధ్య ఒక కుటీరం కనిపించాయి. పద్మప్రియ సంతోషంతో నాట్యం చేయబోయి, నీళ్ళలో పడిపోతానే భయంతో మానేసింది. "ఎవరోహో! చచ్చిపోతున్నాను రక్షించండోహో!" అని ఎక్కడలేని శక్తి తెచ్చుకుని అరిచింది.

ఈ అరుపు కుటీరంలో ఉన్న వృద్ధుడైన ఒక సిద్ధుడికి వినిపించింది. ఆ సిద్ధుడు కుటీరం బయటికివచ్చి చూశాడు. హంసతూలికా నౌకమీద తేలుతున్న చక్కని యువతిని, కుక్కను చూసి ఆశ్చర్యపడ్డాడు. గబగబ సముద్రపుటొడ్డుకి వెళ్ళాడు. ఆమె అతిలోక సౌందర్యం చూసి మరింత ఆశ్చర్యపడి లేచి,



"అమ్మాయీ! ఇంద్రుడూ వాళ్లూ కులాసాగా ఉన్నారా?" అని అడిగాడు.

"నాకేం తెలుసు?" అని పద్మప్రియ తెల్లబోతూ అడిగింది.

"అప్సరసవి, నీకు తెలియదా?" అన్నాడు సిద్ధుడు.

"నేను అప్సరసనికాను. ఒకానొక రాజకుమార్తెని. నా పేరు పద్మప్రియ. ఆపదలో ఉన్నాను. రక్షించండి స్వామీ!" అంది ఆ పద్మప్రియ. అని తన విషాదగాథ అంతా చెప్పింది.

సిద్ధుడు చాలా జాలిపడ్డాడు. "మరేం పరవా లేదమ్మా. చివరికి దేవుడి దయ వల్ల అంతా సుఖాంతం అవుతుంది. ఏమీ బెంగపడకు. అందాకా నా కుటీరంలో ఉందువు గాని రా," అని ఆమెను తనతో తీసుకువెళ్లాడు.

సిద్ధుడు చలి మంట వేశాడు. రెండురోజుల్నించీ చలితో బిగుసుకుపోయి వున్న పద్మప్రియ చలి కాచుకుని తడిబట్టలు ఆరబెట్టుకుంది. ఇక ఆకలితీరాలి. సిద్ధుడిలా అన్నాడు.

"అమ్మా! మీరేమో రాజభోగాలకు అలవాటుపడినవారు. నేను కందమూలాలు తిని కాలం గడుపుకునే వాడిని. మీకు పెట్టదగినంత మంచి ఆహారం నా దగ్గిర లేదు. ఏం చేద్దాం?" అని సిద్ధుడు కాస్త ఆగి "నెమళ్ళరాజు రాజధాని ఇక్కడకు దగ్గిరలోనే ఉంది. నువ్వు ఒప్పుకుంటే ఆయనకు నీ సమాచారం చెబుతాను నిన్ను చూశాడంటే ఆయన వెంటనే ఎగిరి గంతేసి పెళ్ళిచేసుకుంటాడు," అన్నాడు.

"వద్దు, వద్దు. నెమళ్ల రాజు మంచివాడుకాదు. ఆయనే నన్ను

బడిగంట

అల్లరి చేసే పిల్లలారా
ఆటలనాడే బాలుల్లారా
అదిగో గణ గణ గంట కొట్టిరి
బడులే తెరిచిరి బయలుదేరుడీ.

అమ్మ మాటను, నాన్న మాటను,
బయటకు నెట్టి బజారుకెక్కి,
చీటికి మాటికి గొడవలు తేను,
సమయం లేదిక పయనంకండీ.

గుజ్జన గూళ్లతో, గోటికాయలతో
చిర్రగోనెలతో, రింగుడు బిళ్లతో
చెలిమిని కొంచెం దూరం చేసీ,
పలకా బలపం పట్టుకొనండీ.

పంతులుగారికి దండం పెట్టి,
అ ఆ ఇ ఈ లన్నిటి నేర్చి,
చదువు పందేలను చక్కగ నేర్చి,
భావి పౌరులై వర్ధిల్లండీ.

—పి. వి. రామనర్సయ్య.

నీళ్లలోకి తోయించాడు. నేనింకా బతికే ఉన్నానని తెలిస్తే చంపేస్తాడు. ఆయనకి నా సంగతి చెప్పవద్దు. నా పెంపుడుకుక్క చాలా తెలివైనది. దానికి ఒక చిన్నబుట్ట ఇచ్చి పంపిస్తాను. పట్టణంలోకి వెళ్లి తినటానికి ఏదన్నా తీసుకువస్తుంది," అంది పద్మప్రియ.

సరేనని సిద్ధుడు ఒక బుట్ట ఇచ్చాడు. దాన్ని ఆమె కుక్క మెడకు కట్టేసి "పోయి పట్టణంలో గొప్పవాళ్లు తినే ఆహారం తీసుకురా" అని చెప్పింది.

కుక్క పరుగు పరుగున పట్నంలోకి పోయింది. సరాసరి రాజుగారి భోజనశాలలోకి వెళ్లింది, అక్కడ వంటవాడులేడు. కాని రాజుగారి కోసం అట్టే పెట్టిన బంగారు కంచంలో పంచభక్ష్యపరమాన్నాలూ ఉన్నాయి. కుక్క ఆ కంచాన్ని బుట్టలో వేసుకుని ఎవరూ చూడకుండా పరుగెత్తుకుని సిద్ధుని కుటీరానికి వచ్చింది.

రాజుగారు భోజనానికి వచ్చి కూర్చున్నాడు. తీరా చూస్తే బంగారుకంచం మాయమైపోయింది. రాజుగారు కోపంతోనూ, వంటవాడు భయంతోనూ కొయ్యబారిపోయారు. "సరే ఎవరు దొంగిలించారో కనుక్కుంటాను. సాయంత్రానికైనా జాగ్రత్తగా భోజనం అమర్చు" అని ఆజ్ఞాపించి రాజుగారు మంచినీళ్లు మాత్రం తాగి లేచాడు.

సాయంత్రం కాగానే పద్మప్రియ

పిచ్చిక గూళ్లు

పక్కన ఒక్కొక్క గదిలో మూడేసి మాటలున్నాయి. వాటిల్లో ఇచ్చి పుచ్చుకునే గుణం ఉంది. ఏ రెండు మాటల్లోనో ఒక అక్షరం అటూ, ఇటూ తీసిన స్థానంలో వేస్తే మాటలు మారి కొత్త మాటలు అవుతాయి. మచ్చుకు మొదటిగడిలోని మూడు మాటలు, అక్షరాలు మారిస్తే నీరము, జాలరి, హీరో,గా మారుతాయి. అర్థం పోకుండా చేరి ఒక్క అక్షరం మార్పు చేయటం మీ చురుకుతనానికి ఒక చిన్న పరీక్ష.

హీరము	జేబులు
జాలరి	పానము
నీరో	దీపము
విరాగము	పాపాయి
పరుస వేది	రూకలు
సరసము	కాగితము
కాకము	కలుగు
జాగు	తెలుపు
లోకులు	తుమ్మెద

★ నెమళ్ళ రాజు ★

మళ్లీ కుక్కను పరపించింది. కుక్క మళ్లీ రాజుగారి భోజనశాలకు వెళ్లి ఇంకో బంగారు కంచంనిండా పంచ భక్ష్యపరమాన్నాలూ ఎత్తుకు వచ్చింది.

పొద్దున తినలేదుగనుక, ఆకలి అని రాజుగారు పెందరాళే భోజనానికి వచ్చారు. వస్తే ఏముంది? మళ్లీ భోజనపదార్థాలు మాయమయ్యాయి. ఆకలితో మాడిపోతున్న రాజుగారు కోపంతో ఇంకా మండిపడ్డాడు. మళ్లీ మంచి నీళ్లు తాగి లేచాడు.

ఇలాగే ఆమర్నాడు, ఆ మర్నాడుకూడా జరిగింది. రాజుగారికి మూడురోజులనుంచీ తిండి లేదు. అసలే పద్మప్రియను బొమ్మలో చూసి బెంగెట్టుకుని కృశించిపోతున్న నెమళ్ల రాజు తిండిలేక మరీ చిక్కిపోయాడు.

ఇలా కాదని రాజుగారి ముఖ్యమంత్రి తనుస్వయంగా దొంగను పట్టుకోవాలని ఆలోచించాడు. భోజనశాలలో ఒకమూల చీకటిలో దాక్కున్నాడు. ఇంతలో మామూలు ప్రకారం బుట్ట మెడకుతగిలించుకుని కుక్క వచ్చింది. ముందు రెండు కాళ్ళతో బంగారుకంచాన్ని ఎత్తి బుట్టలో పెట్టుకుంది. దొంగలాగా బయటికి జారుకుంది.

ముఖ్యమంత్రి అదంతా కనాకర్పకుండా ఆశ్చర్యంగా చూశాడు. కుక్కను వెంబడించాడు. కుక్క పోయిపోయి సముద్రపు ఒడ్డున ఉన్న సిద్ధుని కుటీరంలోకి పోయింది. అది గుర్తుపెట్టుకుని మంత్రి పట్నానికి తిరిగివచ్చాడు. రాజుగారికి తను చూసినదంతా చెప్పాడు.

రాజుగారు ఆకలితో మలమల మాడిపోతున్నా, ఓపిక తెచ్చుకుని కోపం తెచ్చుకుని "ఆ కుటీరంలో ఎవరున్నా సరే బంధించి తీసుకురండి" అని భటులకు ఆజ్ఞాపించాడు.

రాజభటులు రాజాజ్ఞ ప్రకారం పరిగెత్తుకుపోయి సుష్టుగా భోజనం చేస్తున్న వృద్ధసిద్ధుణ్ణి, పద్మప్రియను, కుక్కను బంధించి తీసుకువచ్చారు. రాజుగారు వాళ్లని సరిగా చూడకుండానే "వీళ్లనికూడా ఉరితీద్దాం. చెరసాలలో పెట్టండి" అని హుకుం జారీ చేశాడు.

అప్పుడు సిద్ధుడు రాజుగారితో ఇలా అన్నాడు: "రాజా! ఇది అన్యాయం. మేము చెప్పకునేది వినకుండా మాకు శిక్షవిధిస్తారా?"

"ఏమిటి నువ్వు చెప్పకునేది?" అన్నాడు రాజు.

"వినండి. మేము దొంగలము కాదు. నేను ఒంటరిగా అడవిలో ముక్కు మూసుకు తపస్సుచేసుకునే సిద్ధుణ్ణి. ఈమె ఒకానొక రాజకుమారి. పేరు పద్మప్రియ. ఈవిణ్ణి మీరు పెళ్లిచేసుకుంటాం రమ్మని నెమలిచేత కబురుపంపించారు. పడవలో వస్తుండగా అన్యాయంగా ఈమెను సముద్రంలో తోయించారు..." అని ఇంకా ఏమో చెప్పబోతుండగా రాజుగారు "పద్మప్రియా!" అని అరిచాడు.

అప్పుడు పద్మప్రియ ధైర్యంగా "అవును. నేను పద్మప్రియనే. మీరు రమ్మంటేనే బయలుదేరి వచ్చాను. నన్ను మోసంచేశారు. నా అన్నలనేం చేశారో చెప్పండి" అంది.

రాజుగారు ఆమె పటాన్ని తెప్పించి ఆమెనూ, పటాన్ని పోల్చిచూశాడు. కొన్ని పోలికలున్నట్లు అనుమానపడ్డాడు గాని, పటంలో కంటె చాలా అందంగా ఉందని నిర్ణయించుకున్నాడు. ఆమె తప్పక

పద్మప్రియే నని నమ్మాడు. వెంటనే ఆమె సంకెళ్లు తీయించాడు.

తరవాత అజయ విజయులను తీసుకురమ్మన్నాడు. ఇంకా గడువు ఉండగా ఇవ్వాళే ఉరితీయటానికి తీసుకు వెడుతున్నారేమిటా అని వారు భయపడుతూ కొలువుకూటంలోకి వచ్చారు. దాసీ దాన్నీ, ఆమె కూతుర్ని కూడా రాజభటులు తీసుకువచ్చారు. అన్నలను చూడగానే పద్మప్రియ గభాలున వారిని కావలించుకుంది. దాసీది నెమళ్ళరాజు కాళ్ళమీదపడి తను చేసిన తప్పుడుపని అంతా చెప్పి క్షమించమని వేడుకున్నది. రాజుగారు వాళ్ళని క్షమించాడుగాని తనమాట ప్రకారం దాసీదాన్నీ, ఆమె కూతుర్నీ అప్పటికప్పుడే కోతుల రాజ్యానికి పంపించేశాడు.

అజయవిజయులతో నెమళ్ళరాజు "జరిగిన పొరబాటు తెలుసుకోకుండా మిమ్మల్ని బాధపెట్టాను, క్షమించండి" అన్నాడు.

"దానికేముంది? ఇప్పుడు మిమ్మల్ని మేము బాధపెడతాము. నుంచున్నపళంగా మా చెల్లెల్ని పెళ్లాడండి" అన్నాడు విజయుడు.

"అలాగే పెళ్లాడతాను గాని, నన్ను బాధపెట్టినందుకుగాను మళ్లీ మిమ్మల్ని బాధపెట్టదలచుకున్నాను. నా చెల్లెలు ఒకామె ఉంది. పద్మప్రియ అంత అందగత్తె కాకపోయినా మొత్తంమీద చక్కనిదే. ఆమెను అజయమహారాజుకిచ్చి పెళ్ళి చేస్తాను," అన్నాడు నెమళ్ళరాజు.

"భేష్" అన్నాడు విజయుడు.

నెమళ్ళ రాజుకి పద్మప్రియకి, అజయుడికీ నెమళ్ళరాజు చెల్లెలికీ ఒకే ముహూర్తాన పెళ్ళిళ్లు జరిగాయి. ఆనాడు నెమళ్ళ రాజ్యమంతా పెళ్ళిల్లులా మెరిసిపోయింది.

పద్మప్రియవద్ద, నెమళ్లరాజువద్ద సెలవుతీసుకొని అజయుడు భార్యతోను, విజయుడితోనూ కలిసి తన రాజ్యానికి బయలుదేరాడు. దోవలో తమకు దోవచెప్పి సహాయంచేసిన సీతాకోకచిలకల రాజును మళ్లీ కలుసుకున్నారు. అతను జరిగిన కథంతా విని కష్టాలకు విచారించి సుఖాలకు ఆనందించాడు. హఠాత్తుగా అతడు "నేనుకూడా మిమ్మల్ని బాధపెట్టదలుచుకున్నాను" అన్నాడు.

అజయ విజయులు తెల్లబోయారు.

"మరేం లేదు. మా చెల్లెలు చక్కని చుక్క. ఆమెను విజయుడికిచ్చి పెళ్లిచేస్తాను," అన్నాడు సీతాకోకచిలకల రాజు.

విజయుడు సిగ్గుపడ్డాడు. "నాకిప్పుడు పెళ్లి వద్దండీ. కొన్నాళ్లపాటు హాయిగా ఉందామనుకుంటున్నాను," అన్నాడు. కాని అన్నగారు, సీతా...రాజు బలవంతం చేయగా బాధగా ఒప్పుకున్నాడు. ఝామ్మని పెళ్లయిపోయింది.

ఆ తరవాత అజయ విజయులు భార్యలతో సహా తమ రాజ్యం చేరుకున్నారు. నెమళ్ల రాజ్యంలో పద్మప్రియ, నెమళ్లరాజు మల్లేనే తాముకూడా కలకాలం హాయిగా జీవితం గడిపారు. ★

(అయిపోయింది)

చప్పున చెప్పుకోండి!

(1) గుడివాడలోని రెండు అక్షరాలు కలిపితే వదులైన అని అర్థం.

(2) 'సుహాసయాత్రతయానహాసు' అనే వాక్యం సరిగా చూచి అందులో గమ్మత్తు చెప్పండి చూదాం.

(3) ఇద్దరు ప్రముఖ సినిమా తారల పేర్లు రెండు వదులు.

(4) 'వినయనగరం'లో విలువైన వస్తువు.

(5) తానిపాకు ఎప్పుడూ తనలో దేఉంటుంది.

(6) ఏకాంతంలో ఉన్న కథానాయిక.

(జవాబులు 64 వ పేజీలో)

విమానం కథ

పి. దక్షిణామూర్తి

(గతవారం తరువాయి)

"విమానముల నెవరు కనిపెట్టిరి?"

"రైటు సోదరులు" అని ఫస్టుఫారంలో రాస్తే ఆన్సరు రైటేనని ఒక మార్కు వడేస్తారు మేస్టారు. ఇలా అంటే, సెకండు ఫారంలో ఈ జవాబు తప్పు అని కొట్టేస్తారనుకోకేం?

పెద్ద క్లాసుకి వచ్చేకొద్దీ జవాబులు చెప్పడం కొంచెం కష్టం. ఎందుకంటే విమానాలని ఒకరు కనిపెట్టలేదు. అసలు ఏదీనీ ఒకరు కనిపెట్టడం జరగదు సాధారణంగా. ఒకళ్ళు కొంచెం తెలుసుకుంటే ఇంకోళ్ళు అది తెలుసుకున్నాక దాన్ని గురించి ఆలోచిస్తే ఇంకోటి తడుతుంది. అలా ఎందరో తెలుసుకున్న విషయాలన్నీ కలిసి ఒక విమానం, ఒక రైలుబండి, ఒక మందు, ఒక ఆటంబాంబు అవుతాయి. ఒకొక్కసారి ఒకళ్లుఒకటి కనిపెట్టిన వేళకే ఇంకో దేశంలో ఇంకోళ్ళు అదే తయారుచేస్తారు. ఒకళ్ళకే ఒకోసారి పేరు వస్తుంది.

మొట్టమొదటిసారి ఇంజను విమానాన్ని చేసిన లాంగ్లీ ఉన్నాడనుకో. ఆయన పాపం అంతో జాగ్రత్తగానే చేశాడుగదా. అయితేనేం కొన్ని చిన్న పొరపాట్లు ఉండిపోయాయి. విమానం ఎగిరింది కాదు. ఆయన మొదటిసారి నీటిమీద విమానం ఎగరేదామనుకున్నపుడు ఆయన సహాయం వెళ్ళింది ఎవరో తెలుసా? గ్రాహం బెల్. అంటే టెలిఫోను కనిపెట్టినాయన.

ఇద్దరూ వెళ్ళి నీళ్ళమీద పడవలా తేలుతున్న ఆ విమానంలో కూర్చుని జోరుగా పోనిచ్చారు. తీరా అది ఎగరలేదు. బోల్తా కొట్టింది. వాళ్ళిద్దర్నీ—పెద్దవాళ్ళని కూడా చూడకుండా అందరు ఎగతాళి చేశారు. పత్రికల్లో కూడా వెక్కిరిస్తూ రాశారు. పాపం లాంగ్లీ అలాగే చచ్చిపోయాడు.

ఆయన చచ్చిపోయిన తరవాత కొన్నాళ్ళకి కొందరువచ్చి అసలు ఈయన గొడవేమిటో చూదాం అని పెరట్లో విమానాన్ని తీసి చూశారు. ఇందాక చెప్పలేదూ అదే. అందులో పొరపాట్లు వాళ్ళకి కనిపించాయి. కొద్దిగా సర్ది వదలగానే అది ఎగిరింది మరి.

ఇలా వుంటాయి.

అయితే రైటు సోదరుల విషయంలో మనం సందేహపడ నక్కరలేదు. వాళ్ళు చాలా గొప్పవాళ్ళు ధైర్యశాలులు. నిజంగా ఎగిరారు. చాలాదూరం ఎగిరారు. పరాయి దేశాలలో కూడా తిరిగారు. అనుమానాలున్న వాళ్ళందరికీ వాళ్లుచేసిన గొప్ప పని చూసేసరికి ధైర్యం వచ్చేసింది.

రైటు సోదరులు అమెరికన్ కుర్రవాళ్ళు. అన్న పేరు విల్బర్. తమ్ముడు ఆర్విల్. వాళ్ల నాన్న చర్చిలో బిషప్. ఓహియో రాష్ట్రంలోని డేటన్ అనే ఊళ్ళో వీళ్లు సైకిళ్లు, మోటారుసైకిళ్ళూ రిపేరు చేస్తూ తీరిక వేళల్లో విమానంలో ఎగరాలని సరదా పడుతూ ఉండేవాళ్ళు.

అంటే తీరిక వేళలో విమానం ఎక్కాలని కాదు అక్కడికి ను విమానాలు వీళ్ళకోసం కూచున్నట్టు. తీరిక వేళల్లో సరదాపడేవారన్న మాట.

అప్పుడు లిలియంతాల్, లాంగ్లీ, కానూట్, కెయిలీ, మాక్సిం వీళ్లందరూ బెలూన్లమీదా విమానాలమీదా ఎగురుతూ పడుతూ ఉన్నారని రోజూ ఖబుర్లు వచ్చేవి గదా. పత్రికలలో వాటి గురించిన వైనాలు అచ్చుపడేవి ఆవన్నీ వినీ చూసీ వీళ్ళకీఅలా ఎగిరి చూడాలని సరదా వేసింది. కొత్త కొత్త ఊహలు కలిగాయి. ఒకరోజున వాళ్ళే ఒక గ్లయిడరుచేసి ఎగరవేశారు. అది బాగానే పోయింది. తరవాత ఇంకో పెద్ద గ్లయిడరు చేశారు. ఇవి ఎగరేయడానికోసం అని వీళ్లు (ఊళ్ళో అయితే తంతరు జనం) ఉత్తర కెరోలినా రాష్ట్రంలోని కిట్టిహాక్ అనే ఊరుకు పోయారు. అక్కడ విశాలమైన మైదానం ఉంది. కిందపడితే బుర్ర బద్దలు కాకుండా ఇసుకతిన్నెలున్నాయి. ఒక రోజున ఒక పెద్ద గ్లయిడరు చేశారు దానికి 40 అడుగుల బారుగల రెక్కలు కట్టారు. 12 హార్స్ పవర్ (అంటే 12 గుర్రాలబలం గల అన్నమాట) ఇంజను అమర్చారు రెండు ప్రొపెల్లర్లు బిగించారు. నేలమీద పొడుగ్గా పట్టాలువేసి దానిమీద ఈ విమానాన్ని జోరుగా పోనిచ్చారు. అందులో విల్బర్ కూర్చున్నాడు. కాని ఎగిరిన విమానం కూలిపోయింది.

రెండురోజులు నానా అవస్థపడి దాన్ని మరమ్మతు చేసుకుని పంతంపట్టి మళ్లీ ఎగరబోయారు. ఈసారి ఆర్విల్ కూర్చున్నాడు. అతనిపక్కనే అదృష్టం, కృషిఫలితమైన విజయం కూర్చున్నాయి.

ఈసారి ఆ విమానం గాలిలో చరిత్ర వ్రాసింది. అది 1903వ సంవత్సరం. డిసెంబరు నెల. 17వ తారీకు. విమానాల కథలో, మానవుడి చరిత్రలోనే చాలా గొప్పరోజు.

ఆ రోజున ఆవిమానం గాలిలో సరిగ్గా పన్నెండు సెకండ్లు ఎగిరింది.

ఆ తరవాత రెండేళ్ల పాటు ఆ అన్నదమ్ములిద్దరూ దానికి కూర్పులు మార్పులూ చేస్తూ కొత్త హంగులుచేస్తూ చాలా కష్టపడ్డారు.

చివరకి ఒకరోజున ఆ విమానం గంటకు 38 మైళ్ళ వేగంతో ఏకబిగిన 24 మైళ్ల దూరం ఎగిరింది!

రైటు సోదరుల ఆనందానికి పట్టపగ్గాలు లేవు. ఉత్త గాలిపడగ ఎగరేసినప్పుడే మనకి ఎంతో ఉత్సాహంగా వుంటుంది గదా. సొంతంగా విమానం కట్టి, ఎవరూ ఎగరలేని రోజుల్లో వాళ్లు అంతసేపు అంతదూరం ఎగిరితే ఎంత సంతోషంగా ఎంత గర్వంగా ఉంటుంది?


వాళ్ళేకాదు, అందరూ సంతోషించారు. అందరూ చప్పట్లు కొట్టారు. పత్రికల్లో వాళ్ళ బొమ్మలు వేశారు. బోల్డు రాశారు. అన్ని దేశాలవాళ్ళూ వీళ్ల పేర్లు చెప్పుకున్నారు గొప్పగా.

అయితే ఇంకా చాలా విమానాలు కడతాం అన్నారు రైట్ బ్రదర్సు.

రైటో అని అందరూ డబ్బిచ్చారా? లేదు. ఎవ్వరూ ఇవ్వలేదు వీళ్ళు చూస్తే బీదవాళ్లు. సరే ఈ దేశంలో కాపోతే ఇంకో దేశంలో అడుగుదామని రైటుసోదరులు నిశ్చయించుకొన్నారు. యూరప్‌నించి కొందరు పెద్దలు వాళ్లని పిలిచారు కూడా. 1908లో వాళ్ళు యూరప్ వెళ్లి అక్కడ అన్ని దేశాలలోనూ విమానం ఎగరేసి చూపించారు.

ఇక్కడే ఒకగమ్మత్తు ఉంది.

అమెరికాలో యీ రైటుసోదరులు 29



రైటుసోదరులు స్వయంగా తయారుచేసి ఎగిరిన విమానం.

రైట్లు ఎగిరినవేళకే, కాస్త అటూ ఇటూగా యూరప్‌లో ఇంకో అతను ఒకవిమానంచేసి ఎగిరాడు. అతనిపేరు ఆల్బర్టో సాంటోస్ డుమాంట్. బ్రెజిల్ దేశీయుడు. చాలా కాలంగా అతను ఇందులో కృషిచేస్తున్నాడు. ఇంతకుముందు దొరచుట్టులాటి బెలూనుకు ఇంజను తగిలించి ఫ్రాంసులో ఈఫిల్ టవర్ చుట్టూతిరిగాడే, అతనే ఇతను. బెలూన్లువదిలేసి, గాలికన్నా బరువైన విమానాలు కట్టి ఎగరాలని ప్రయత్నించాడన్నమాట. ఇతను బాక్స్ కైట్‌లాటి విమానం కట్టాడు. అంటే పూర్వం గాలిపడగలు ఒక్కొక్కటే ఎగరేస్తే సరదా చాలక పెట్టెలలా కట్టేవారు.

దీనికి ఓ పెట్రోలు ఇంజను అమర్చి రెండు ప్రొపెల్లరతో నడిపి 1906 అక్టోబరు 23-న డుమాంట్ గొప్పవిజయం సాధించాడు. యూరప్‌లో మొట్టమొదటిసారి విమానంలో ఎగిరినందుకని అతనికి ఆర్చిడీకన్ కప్పుబహుమతి ఇచ్చారు.

ఆతరవాత ఒక ఫ్రెంచివాడు ఒక బైప్లేన్ (జంట రెక్కలు – అంటే రెండేసి రెక్కలుంటాయి అటూ ఇటూ.) కట్టి ఆకాశంలో గుండ్రంగా చక్రాలు కొట్టాడు. చెప్పినట్టు వినదనుకొన్న విమానం ఇలా చక్రాలుకొట్టడం గొప్ప విశేషమని అంతా సంతోషించారు ఈ విమానాన్ని మొదటి ప్రపంచయుద్ధంలో బాగా వాడారు

ఇంకో ఏడాదితరవాత ఇంకో ఫ్రెంచి శాస్త్రజ్ఞుడు లూయీ బ్లెరియో మోనోప్లేన్ తయారుచేశాడు అంటే ఇటో రెక్క అటో రెక్కమాత్రమే ఉంటాయన్నమాట దీనివల్ల విమానం బరువు చాలవరకు తగ్గింది ఇతను ఇంకోపని కూడా చేశాడు. విమానానికి పొడుగాటి రూపం కల్పించాడు. అంతవరకూ చతురంగానో, కొంచెం పొడుగ్గానో ఉండేవి దాని తోకదగ్గర మళ్లీ రెండు చిన్న రెక్కలు పెట్టాడు విమానం కుడికీ ఎడమకీ తిరిగినంత చప్పునే పైకీ కిందకీ కూడా ఎగిరేందుకు వీలుగా ఆరెక్కలలోనే ఎలివేటర్లు అమర్చాడు అలాగే కుడికీ ఎడమకీ చప్పున తిరిగేందుకని ఆ తోకదగ్గిర రడ్డర్–చుక్కాని ఏర్పాటు చేశాడు ఇన్ని కొత్త హంగులతో 1908 లో ఈయన కట్టిన విమానమే ఇప్పటి విమానాల స్వరూపానికి ఆధారం.

మొట్టమొదట - బెలూన్ల తయారీలో ఫ్రాంసు గొప్పది అనిపించుకున్నా, జెప్పెలిన్ మూలంగా జర్మనీ ఫ్రాంసుని దాటిపోయింది. అయితే ఇప్పుడు మళ్ళీ ఇంజన్ విమానాలలో ఈయనవల్ల ఫ్రాంసే గొప్పది అయింది.

ఈరోజున విమానబలంలో అన్ని విధాలా అందరికన్నా గొప్ప దేశాలు అమెరికా రష్యాలు అనుకో.

1908 ప్రాంతంలోనే బ్రిటన్‌లో కూడా కొందరు గొప్ప బుద్ధిమంతులు విమానాలు తయారుచేశారు. షార్ట్ సోదరులు, సోప్‌విత్, హాండ్లీ పేజ్, సి. ఎస్. రోల్స్, ఎస్. ఎల్. కోడి, క్లాడ్ గ్రాహం మొదలైన వాళ్లు ఇందులో చాలా గొప్ప ఫలితాలు సాధించి పేరు సంపాదించారు. అంతలో ప్రపంచ యుద్ధం వచ్చింది. దీనివల్ల ఇంకా మంచి మంచి విమానాలు చప్పచప్పన రావడానికి సహాయం అయితే జరిగిందికాని, అవి అలా రావడంవల్ల చాలా అపకారం జరిగింది. మనుషులకు అనేకవిధాల సేవ చేయవలసిన విమానాలు వాళ్ల నెత్తిన బాంబులు పడేసి అందర్నీ చంపడానికి సాధనాలు అయ్యాయి. (ఇంకావుంది)

బ్రిటిష్ విమానశాస్త్రజ్ఞుడు కర్నల్ సి. ఎల్. కోడీ మూడుచక్రాల బండీ మీద కట్టిన గ్లయిడర్ విమానం. దీన్ని కారుతో గబగబాలాగించేవారు అది ఎగరగానే తాడు తెంపేసేవారు.



బాలల సంఘం

కొందరు సభ్యుల పేర్లు

బి. వెంకటరమణమ్మ (బద్వేలి, కడప జిల్లా) బొమ్మిశెట్టి వెంకటజ్వాలయ్య (విజయవాడ) వెలగపూడి పాండురంగారావు (పాతకమూరు, నెల్లూరుజిల్లా) పద్మనాభుని ఉదయకుమారి (విశాఖపట్నం) సింగరాజు సాంబశివరావు (గుంటూరు) వలాది చంద్రావతి (విజయవాడ) కరుసోది రాజకమల (రాజమండ్రి, తూ. గో. జిల్లా) ఆట్లూరి శివరామకృష్ణ బాబు (కాకినాడ, తూ. గో. జిల్లా) పిట్ట శివానందం (మద్రాసు) పాలంకి సూర్యనారాయణ (హైదరాబాదు).


కేతుభారతీరెడ్డి (యోడమీదిపల్లె, కడప జిల్లా) పుచ్చరి శేషశాయి రంగరాజు (ఆకివీడు, ప. గో. జిల్లా) మత్తికంటి శీలా రామమ్మ (నెల్లూరు) పి. రాజేందర్ (హనుమకొండ, వరంగల్ జిల్లా) అన్నం త్రిలోకనాగ వెంకటరత్న రావు (కోడూరు, తూ, కృష్ణాజిల్లా) రాయికోటి సరోజని బాయి (హైదరాబాదు) గోవిందరాజు రుక్మిణి (గురజాడ, కృష్ణాజిల్లా) మాడభూషి వేణుగోపాల్ (దొడ్డిపట్ల, ప. గో. జిల్లా) వెగ్గళం (శ్రీ) విజయలక్ష్మి సుశీలాదేవి (శిరిపురం), కృష్ణాజిల్లా) వెంపరాల వెంకటసుబ్బలక్ష్మి (ఉంగుటూరు, ప. గో. జిల్లా) పెయ్యేటి (శ్రీ) కృష్ణ (మచిలీపట్నం, కృష్ణా జిల్లా) పి. రాజారాం (మంచిర్యాల, ఆంధ్రప్రదేశ్) ఉడత్తు సుబ్బరాజు (రాజమండ్రి, తూ. గో. జిల్లా) కందాల అలివేలమ్మ (దొంతవరం, ప. గో. జిల్లా) శ్రీపతి అనసూయ (తెనాలి, గుంటూరుజిల్లా) తూచిమంచి సుబ్బారావు (కశింకోట, విశాఖజిల్లా) దండాయం నామదేవి (పాడిరేవు, చిత్తూరుజిల్లా) వడ్డపట్ల సంపూర్ణకుమారి (కొమరవరపుకోట, ప. గో. జిల్లా) ఆముదాలపల్లి విమలా ప్రసాద్ (ఏలూరు, ప. గో. జిల్లా) పినిశెట్టి రవీంద్రనాథ్ (నవాబుపాలెం, ప. గో. జిల్లా)

కొండేపూడి గోవిందరావు (ఉంగుటూరు, ప. గో. జిల్లా) కొండుభొట్ల నరసింహఅప్పయ్యశాస్త్రి (నర్సారావుపేట, గుంటూరుజిల్లా) ఎక్కిరాల గోపాలకృష్ణ (విజయవాడ) సూరికట్టు శివాజీరావు (కాకినాడ, తూ. గో. జిల్లా) ముండూరు కనకరాజు ఆచారి (ఛత్రపురం, గంజాంజిల్లా) కంపరాజు ఈశ్వరి (ఓలేటివారిపాలెం, నెల్లూరుజిల్లా) గంజాం భానుమూర్తి (పెదగంజాం, గుంటూరు జిల్లా) దళిగి అన్నపూర్ణ (ఖుర్దారోడ్, పూరిజిల్లా) వాసిరెడ్డి కనకలింగేశ్వరరావు (హైదరాబాదు) భట్టిప్రోలు భారతీదేవి (భీమవరం, ప. గో. జిల్లా) యం. ప్రభాకర్ (హుజూర్ నగర్, నల్లగొండజిల్లా) చివుకుల చిట్టిబాబు (కాన్పూరు, ఉత్తరప్రదేశ్) చివుకుల రవీంద్రనాథ్ (అద్దంకి, గుంటూరుజిల్లా) చివుకుల రఘునాథ్ (అద్దంకి, గుంటూరు జిల్లా) గోపరాజు వెంకట సత్యశ్యామసుందర్ (తెనాలి, గుంటూరుజిల్లా) డి. సుభాషిణి (బొంబాయి) వాడ్రేవు విజయశంకర్ (కలకత్తా) సి. హెచ్. సూర్యనారాయణ ప్రసాదు (ముంజులూరు, కృష్ణా జిల్లా) కె. రంగభాష్యం (మద్రాసు) కొల్లు మధుసూదన్ రావు (జగన్నాథపురం, కృష్ణాజిల్లా).

కొల్ల సత్యనారాయణ (వరంగల్) రాజులపూడి రామ సూర్యకుమారి (పాలకొల్లు ప. గో. జిల్లా) కొణజయశ్రీదేవి (మచిలీపట్నం కృష్ణాజిల్లా) మద్ది అన్నపూర్ణ (గుంటూరు) పాసిల అప్పారావు (రాజమండ్రి తూ. గో. జిల్లా) రాయసం హేమలతమ్మ (తాడిపత్రి. అనంతపురంజిల్లా) శెటిపల్లి వెంకటసర్సి రెడ్డి (గానుగపాడు, కృష్ణాజిల్లా) చిన్నకోట రామచంద్రరావు (విశాఖపట్నం) యం. ఆనందసాగర్ (కామారెడ్డి, నిజామాబాదుజిల్లా, తాతిని పాపారావు (మోర్తి ప. గో. జిల్లా) దాసు నారాయణరావు (విజయవాడ) వెలుమూరి రామకృష్ణ (విశాఖపట్నం) పార్నంది వెంకట ప్రసాదరావు (వాల్తేరు) చుండూరి సత్యానంద సిన్హా (పెనుగంచిప్రోలు, కృష్ణాజిల్లా) వల్లూరి నాగేశ్వరరావు (తాడేపల్లిగూడెం ప. గో. జిల్లా) చిన్నవీర వెంకట సుబ్రహ్మణ్యం (నర్సాపురం ప. గో జిల్లా) వ్యాకరణం వెంకటరమణమ్మ (సికింద్రాబాదు) గూడపాటి రామమోహనరావు (పెదపాడు ప. గో. జిల్లా) డి వెంకటరావు (మద్రాసు) కుంచా అప్పల నరసింహమూర్తి (సాలూరు శ్రీకాకుళంజిల్లా).

చామర్తి రాజబాబు (బరంపురం, గంజాం జిల్లా) బూరాడ ఉదయ సంధ్య (విజయవాడ) ఆయపిళ్ళ శేషుఅమ్మాయి (అంబోదళి, కోరాపుట్ జిల్లా) ద్రోణంరాజు రాఘవేంద్రరావు (విశాఖపట్నం) వంబూరి నరసింహదత్తు (నూడికొండ, తూ. గో. జిల్లా) ★

రంగుల రాట్నం-15 వాల్ట్ డిస్నీ



"కోటులో పువ్వులు పెట్టుకున్న మనిషినిచూసి, నాకూ అలా పెట్టుకోవాలనిపించింది."

(31 వ పేజీ తరువాయి)

బయటకి వడితే టిక్కట్టు అడుగుతాడేమో అని భయపడింది కమల. స్టేషనులో ఆగిన రైలులోంచి దిగిన ప్రయాణీకులు పూర్తిగా వెళ్ళిపోయాక, ప్లాట్ ఫారం ఖాళీఅయితే టిక్కట్టుకలెక్టరును తప్పుకోవచ్చుఅనుకుంది ...తిన్నగా ప్లాట్ ఫారంమీద నడిచింది కమల. రకరకాల జనం కన్నులపండువుగా కనిపించారు. భర్తలను వెంటబెట్టుకునడిచే గృహిణులు, సోదరుల సహాయంతో ప్రయాణంచేసే జవ్వనులు, తన జీవితంలో అండలేని లోపాన్ని వేలెత్తి చూపించినట్లయింది కమలకు. తన గడిచిపోయిన చరిత్ర తలుచుకుని కన్నీరు కార్చింది.

స్టేషను ప్లాట్ ఫారమ్ చివరకు రాగానే ప్రక్కనే దూరంగా పూలవృక్షాలతోట కనిపించింది. జనం రైలుకట్టలు దాటి ఆ తోటద్వారా నడిచిపోతున్నారు. టిక్కట్టు కలెక్టరు బాధ తప్పించుకోవాలంటే ఆ పూల తోటలోంచి పోవడమే శ్రేయస్కరం అనుకుంది కమల.

జనంతో పాటు తనూ నడిచింది. పచ్చగడ్డి మైదానాలు, పువ్వులవృక్షాలు, లేత ఆకుల చూతాలు, తామర ఆకులు తేలుతూ పువ్వులతో, ఆకుమీద వాలే కొంగలతో సుందరంగా, ఉన్న కొలను...కొలను ప్రక్కనే సిమెంటులో చెక్కిన మూతి విప్పుకున్న పెద్దకొంగ, వనదేవతల్లా నిలుచున్న శ్వేత మందిరాలు, మసీదు...పిల్లల గ్రంథాలయం ......కోళ్లు,...కుందెళ్ళు...లేళ్ళు, ఏనుగులు ఎలుగుబంటులు ప్రదర్శిస్తున్న జంతుశాల...పిల్లలకు ఆటలకు అమర్చబడిన తూగుటుయ్యాలలు పనిలేక తిరిగే కమలకు కన్నుల పండుగయింది.

సూర్యుని ఎండవేడి తీవ్రమయింది. చెట్ల నీడలలోంచి వీచే పిల్లగాలిలో మెల్లిగా హాయిగా నడిచి కొలను ఎదురుగా ఉన్న కర్ర కుర్చీలో ఒక చెట్టుక్రింద విశ్రాంతితో భావి కార్యక్రమం ఆలోచించుకోవాలని కూర్చుంది కమల.

ఆకలి దహించుకుపోతుంది. చేతిలో బాలమ్మ యిచ్చిన నాల్గు రూపాయలే ఉన్నాయి. వేరుశెనగలమ్మేవాణ్ణి పిలిచింది. ఒక పేపరుపొట్లంకొని తినడం మొదలెట్టింది.

ఆడది ఒంటరిగా బ్రతకాలంటే, సిగ్గు, భయం, విడిచి, కాలప్రవాహంలో కాలికి తగిలే అవకాశాలన్నీ ఉపయోగించుకుంటే కాని, జీవితంలోని అంతస్థులు ఎక్కలేదు. ఆధునిక యుగంలో స్వేచ్ఛగా బ్రతకడానికి ప్రయత్నించే ఆడదాన్ని కూడ పురుషుడు తన స్వలాభ దృష్టితో చూడడం మానలేదు. ప్రకృతి కలిగించిన జాతి విభేదాలలోనే స్త్రీకి పురుషుడిపై ఆధారపడే లక్షణము సహజంగా ఏర్పడిందేమో అనుకుంది కమల.

చదువు సంస్థలు నేర్పుకుని, నాగరికత ఆధారంగా, నాజూకైన స్వేచ్ఛా గృహ జీవితం గడిపే ఉన్నత తరగతి స్త్రీలకు, చదువు సంధ్యలు లేక, అనాగరిక మోటు స్వతంత్ర జీవితం గడిపే నీచజాతి బీదరిక పు స్త్రీలకు, ఉన్న లక్షణాలన్నీ తనలో సమన్వయమయి ఒక క్రొత్త వ్యక్తిగా తాను సృష్టింపబడినట్లనిపించింది కమలకు. స్త్రీ ఔన్నత్యపథం చేరడానికి నిమిష నిమిషానికి ప్రతిబంధకమయ్యే పురుషుని లాలనగా చలింపజేసి, పాలించి, లక్ష్యసాధన అయినాక త్యజిస్తేనే, తగిన ప్రతీకారం తీర్చుకున్నట్లవుతుంది. కమల తన ఆలోచనకు తానే నవ్వుకుంది.

బూట్లు పాలిష్ చేసే కుర్రవాడు ఆమె దగ్గరకు వచ్చి కాలికి చెప్పులేకపోవడం చూసి నిరాశగా వెళ్ళిపోయాడు. పాలిష్ చేసేవాడు నాల్గు పీసాల తీగ కొక్కెం నాజూకుగా ఆడిస్తూ వచ్చి, ఆడమనిషిని అడగాలా లేదా అనే అనుమానంతో వెనక్కి తిరిగిపోయేడు. ఆ తోటలు చూడటానికి వచ్చిన యువకులు కొందరు ఆమెవైపు ఖులాసాగా వింతగా చూశారు. చెట్లనీడల క్రింద పనిలేని బికారులు పచ్చగడ్డి మైదానాలమీద స్వేచ్ఛగా హాయిగా పడుకుని నిద్రపోతున్నారు. ఒక ఆడది టిఫిన్ కేరియరు గంపలో పెట్టుకుని వయ్యారంగా నడిచిపోతోంది, ఆ తోటలోని శాసనసభ వైపు.

అనుభవంలోంచి వివేకం వస్తుంది. మరి అనుభవమో? అవివేకంలోంచి!

—సైమన్ బోలివర్ బక్నర్]

చీర కొంగులో నమిలివేసిన వేరుశెనగల పెచ్చులన్నీ రాలి పోగుగా ఏర్పడ్డాయి. ఎదురుగా కొలనులో జపంచేసిన కొంగ హఠాత్తుగా చేపను ముక్కుకు దక్కించుకుంది.


కమలకు తన జీవితం గురించి ఒక ఆలోచన తట్టింది. గబుక్కున కర్రబెంచి మీద నుంచి లేచింది. వేరుశెనగతుక్కు క్రింద రాలిపోయింది.

తోటవిడిచి వడివడిగా నడిచింది రోడ్డుమీద. మొజంజాహి మార్కెటు చేరింది. ఆరణాలు యిచ్చి ఒక గంప కొనుక్కుంది. వేలాడే చీర కొంచెం ఎగగట్టి మేలిముసుగు వేసుకుంది. నెత్తిమీద గంపపెట్టుకుని, పళ్ల దుకాణాలవద్ద పచారు మొదలిడింది.

ఒకఆఫీసరుభార్య ఆజ్ఞతో ఆమెతో నడిచి, వివిధ దుకాణాలవద్ద సరుకులు సేకరించుకుని, ఆమె కారులో పెట్టించింది. ఒక బొజ్జ అయ్యరుగారు అర్ధరూపాయి చేతిలోపెట్టి ఒక మైలుదూరం నడిపించి తన హోటల్లో కూరలు సుమ్మరించమని, "అప్పుడప్పుడు కనిపిస్తూండు" అంటూ కులికాడు. ఒక యువకుడు నాల్గు మామిడిపళ్లు కొని ఆమెను గంప ఎత్తమని రెండుమైళ్ళు నడిపించి, ఆమె జీవితంగురించి ఏవో ప్రశ్నలు వేసి వేధించి ఒక రూపాయి యిస్తూ, ఆమె చేతులు తాకి పరవశమయి, ఒక్కనిముషం తన్మయత్వంలో మైమరచి, తేరుకుని ఇంతలో ఆమె అదృశ్యమవగా, తెల్లముఖం వేసుకున్నాడు. మార్కెటులోని పళ్ళదుకాణాల మీసాల ఆసాములు ఓరచూపులతో ఆమెవైపు చికిలిగా నవ్వుతూ పిలవసాగారు. బహిరంగంగా ఆకారం మార్చుకుని మసలినా సహజమైన అందం కప్పిపుచ్చుకోవడం కష్టమనిపించింది. సాయంత్రానికి గంపకూలివల్ల అయిదు రూపాయిలు చేతిలోకనిపించినా, కమలకు ఆ దినంఅసంతృప్తిగా, అసహ్యంగాకనిపించింది.

సాయంత్రం అయిదుగంటలకు ఒక వయసుడిగిన ముత్తైదువు మార్కెటుకువచ్చి కమలను పిలిచింది. చేతిలో గొడుగు...ఆకుపచ్చ సిల్కుచీర, నెరసిన వెంట్రుకలు, అందాలు వాడిపోయిన ముడుతల ముఖం...వంకరనవ్వు...ఆవనిత కమలను ఎందుకో ఆకర్షించింది బత్తాయిలు, అరటిపళ్ళు, కూరలుకొని గంపలో వేయించింది. కమల ఆమెవెనుక నడవసాగింది. ట్రూప్ బజారు దాటి కోటీకివెళ్లే పెద్దవీధిలోంచి దక్షిణంగా వెళ్లే ఒక సందులోకి నడిచింది ఆముసలిస్త్రీ. ఒక ఎత్తైన గుమ్మాలయింట్లో అడుగుపెట్టింది. నడుం వొంగిపోయి పూర్తిగా శరీరకాంతి శక్తిహరించిపోయిన మరొక ముసలిది యింట్లోంచివచ్చి సుమ్మరించిన కూరలు సజ్జల్లోకి అమర్చి లోపలికి తీసుకుపోయింది. కమల చేతిలోకి ఒకపావలా రాలింది. గంప ఎత్తుకుంది బయటికి పోదామని.

(ఇంకా వుంది)



కాల దోషం పట్టిన ప్రవచనాలు

నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి

ఋషులు, మహాదాతలు, త్యాగులు, పతివ్రతలు, ధర్మపరిపాలనా దక్షులు, జన్మించిన దేశం మన భారతదేశం. అందుకే పాడిపంటలకు లోటేలేని బంగరుతల్లి మన దేశం అని పాడుకొని, ఒకనాటి మన దేశ సిరిసంపదల్ని స్మరించుకొని మధ్యకాలంలో స్వార్థ, దుష్టపరిపాలకుల హస్తాల్లో శృంఖలాబద్ధమైన మన భారతమాత స్వేచ్ఛకై శాంతి, సత్య, అహింసా మార్గాల్లో అపరబుద్ధ భగవానుడు గాంధీ నాయకత్వపు దారిని చేపట్టి స్వాతంత్ర్యం సంపాదించుకొన్నాం. ఆ పోరాటంలో విజయలక్ష్మీపండిట్, సరోజినీదేవి, కమలాదేవి ఛటోపాధ్యాయ, కస్తూరిబాయి గాంధీ, వేదాంతం కమలాదేవి, దువ్వూరి సుబ్బమ్మ, జయంతి సూరమ్మ, నబకృష్ణచౌదరి పత్ని మాలతీదేవి, గిరిగారి సోదరి అదుర్ల లక్ష్మీబాయి వంటి వేలాది వీరమాతలైన మహిళలు పాల్గొని స్వాతంత్ర్యం సంపాదించుటలో చూపిన త్యాగం, ధైర్యం భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడినది.

గృహనిర్వహణములో పురుషుని భాగ్యతిలకంలో స్త్రీ పాత్రలో అధికమయిన బాధ్యతలున్నాయి. రోజులు మారాయి. అంటే కాలచక్రం గిర్రున తిరిగింది. ఉల్టా వాదాలు, బొమ్మ - బొరుసు ఎక్కువ తిరిగినవి కావు. ధర్మం నాలుగుకాళ్లా నడిచే రోజుల్లో కూడా అధర్మం ఏమూలో కొంత జరిగేది. అందుకు సీతను రావణుడు ఎత్తుకుపోవడం వంటివి ఎన్నో ఉన్నాయి మన పురాణాల్లో, ఇపుడు ప్రత్యక్షంగా కొన్ని కనిపిస్తున్నాయలాంటివి.

మనం ఒక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాం, అందులో కూడా పురుషులతో సమానమయిన ఓటింగు హక్కు, అదిన్ని స్త్రీకి పూర్తిస్వాతంత్ర్యంతో సహా. అదిచ్చింది. అప్పటి నుండి విద్యల్లో, వినోదాల్లో, ప్రెస్సుల్లో, ప్లాట్‌ఫారాల్లో, నాటకాల్లో, సినిమాల్లో చివరకు బైరాగుల్లో కూడా స్త్రీలు ఉన్నారు. వుండకతప్పదు. ప్రాణం లేని, స్టీలు, సిమెంట్సు వి బియ్యం పంచదార లాటివాటినే కంట్రోలు చేయలేని యీ నాయకులు ఆదిశక్తి స్వరూపిణి స్త్రీని కంట్రోల్ చెయ్యడం సాధ్యమా? స్త్రీ స్వాతంత్ర్యాన్ని ఉక్కుచట్టాలతో బంధించడానికి శాసనరీత్యా కాకపోయినా సామాజికంగా ఎన్నో కట్టుబాట్లు ఉంటూవచ్చాయి, వాటిని నిలబెట్టడానికి స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః న


ఎన్. ప్రేమజ్యోతి. (కలకత్తా.)

స్త్రీస్వాతంత్ర్య మర్హతి వంటి వచనాలనెంతో దగా బాగా ఉపయోగించుకుంటూ వచ్చారు.

అయినా రోజులు మారాయి. స్త్రీ ఓటు హక్కు ఆస్తిహక్కు సంపాదించుకొన్నది. రాజ్యాంగం స్త్రీ అన్నివిధాలా మన్నిస్తుంది. 40 కోట్ల భారతదేశంలో ప్రధాన రాజకీయ పక్షంగా ప్రఖ్యాతిల్లుతూన్న కాంగ్రెస్ ప్రెసిడెంటు అనిబిసెంటు తర్వాత మరల స్వతంత్ర భారతంలో శ్రీమతి యిందిరాగాంధీ ఎన్నిక అయింది. అక్కడ బ్రిటన్ లో రాయబారి పదవిని శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ యిక్కడ బెంగాల్ లో గవర్నరు పదవిని శ్రీమతి పద్మజానాయుడు నిర్వహిస్తున్నారు. ఇంతేకాదు, రోజూ చూస్తున్న సినిమాలో, కళలలో, సారస్వతంలో మహిళల స్థానం ప్రముఖమైనది. స్త్రీలు పాల్గొనని సభలు దీపంలేని కొంపలా కనిపిస్తున్నది మనమెరిగినదే. స్త్రీలే నేడు పురుషుని కంటె పట్టుదలగా పది క్లాసులు చదివి భర్తతో పాటు ఉద్యోగం, అంతేకాదు ఏదో చేతి పరిశ్రమ చేస్తున్నారు. గృహనిర్వహణాన్ని మరువక, తాను హద్దుతప్పక భర్తను హద్దు తప్పనీయక, స్వతంత్రంగా తన గృహంలో సంఘంలో, కార్యాలయాల్లో, ప్రకాశిస్తోంది. భారత మహిళ కనుక నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి అనునది యీ కాలానికి తగదు.

మహిళలు అనంతశక్తి సంపన్నులని పూర్వం ఋషులచే ఎప్పుడో వ్రాయబడ్డ పురాణాల్లో "అహల్యా ద్రౌపదీ, సీతా తారా మండోదరీ తథా పంచకన్యాస్స్మరేన్నిత్యం మహాపాతక నాశనం" అని వ్రాయబడినది. ఆనాడా భారత మహిళలు పతివ్రతా ధర్మాన్ని సూర్యునికూడా శపించే శక్తి ప్రదర్శించారు. "సర్వే జనా సుఖినో భవంతు" అను నానుడికి ప్రస్తుత స్వతంత్ర భారత కాంగ్రెసు పరిపాలనా విధానంలో అమలుగాకపోయినా ఉద్దేశమాత్రంగా వర్ధిల్లుతూన్న శ్రేయోదాయక రాజ్యాన్ని గాక అసలైన నిసలైన ప్రజాక్షేమంకర ప్రజారాజ్యాన్ని నిర్మించి ఆ వాక్యాన్ని నిజం చేయడానికి జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళలే పూనుకోవాలి. జాతి మత కులవర్గ ప్రత్యేకతలు, ఆర్థిక అసమానతలూ, సంపూర్తిగా తొలగించేందుకు పూనికతో మన రాజ్యాంగంలో 100 కి 51 మందినయినా మహిళా ప్రతినిధులను పంచాయితీనుంచి పార్లమెంటు వరకూ ఏర్పాటయేందుకు చూడాలి. తగినంతమంది మహిళలు లేరనే సాకు కుంటిసాకే. మన మహిళల ప్రాతినిధ్యం జనాభా ప్రాతిపదికగా భావించి రూపొందించ కృషి చేయాలి. మనలో తల్లులు తమ పిల్లల విద్యాభివృద్ధి విషయంలో బాలికలకు విద్య చెప్పించుటలో అలసత్వం తొలగించి తమ పిల్లలందరకూ విద్యా సముపార్జనలో సమానావకాశము కలుగజేయాలి. వెనుకబడిన స్త్రీజాతి అభ్యున్నతికి ప్రభుత్వం సర్వసర్వత్రా అందరు బాలికలకూ ఎంతవరకయినా ఉచిత విద్యావకాశం కలిగించాలి. ★

పూసలతో సంచి



రకరకాల పూసలతో మనకు కావలసిన విధములుగా ఈ సంచులు కుట్టుకోవచ్చును. ఈ పూసలు, బొంబాయి, మద్రాసులాటి పట్టణములలో అయితే ఫాన్సీ షాపులలో దొరుకుతాయి. మన ప్రాంతంలో బహుశ పాములవాళ్ల దగ్గర, ఎరుకలదగ్గర దొరకవచ్చు. దీనికి జాకెట్లమీద కుట్టే పూసలకంటే కొస్త పెద్ద సైజు కావాలి. జాకెట్లమీద కుట్టే పూసలకిమల్లె మెరుస్తూ ఉండవు. స్వెటర్లు కుట్టే వాళ్లైన చప్పున ఈ సంచి వచ్చివేస్తుంది. దీనిలో ఉండే కష్టమల్లా మనకి కావలసిన డిజైన్ గ్రాఫ్ కాగితంమీద, (తెల్ల కాగితం మీదైనా సరే) నోట్ చేసుకొని, తరువాత దారంమీద జాగ్రత్తగా లెక్కపెట్టుకొని ఎక్కించి, కుట్టేటప్పుడు ప్రతివరసకి ఒకసారి మనకి కావలసిన డిజైన్ వస్తుందో లేదో చూచుకోటం. నాలుగు వరసలు ఓపికతో అల్లితే ఇక కుట్టడం తేలిక. ఈ నమూనా చూచి మనకి కావలసిన షేప్‌లో కుట్టుకోవచ్చును. అల్లిక సూదిమీద కుట్టవచ్చును. కాని స్వెటర్ సూదులమీద తేలిక.

కావలసిన సామానులు: 1 జత స్వెటర్ సూదులు (సన్నవి). పూసల సైజ్ (పెద్ద ఆవగింజ కంటే కొస్త పెద్దది).

దారం: ఎరుపురంగు (12 అణాల సిల్కు రీలు లేకపోతే 6 కొనుల విచ్చులు (పికో గామ్‌కి వాడే దారం).

పూసలు: 650 తెల్లటివి, 650 నీలంవి, 650 తేనెరంగువి, 650 ఆకుపచ్చవి.

ఈ పూసలు తులాలు చొప్పున అమ్ముతారు. ఎవరికి ఇష్టమైన రంగులు వారు మార్చుకోవచ్చును.

స్వెటర్‌కి మల్లె మొదట దారంతో సూది మీదకి 116 రింగులు (గొళ్లాలు) వేసుకోవాలి. (సంచికి కావలసిన రింగులు 90. దీనిలో 80 రింగులకి పూసలు వస్తాయి. మిగిలిన 10 రింగులు సంచికి ఒకవైపున 5 రింగులూ, రెండవవైపున 5 రింగులు (పూసలు లేకుండా) సాదాగానూ వస్తాయి. ఆఖరున సంచి కుట్టేటప్పుడు సాదాగా కుట్టిన భాగం మడిచి కుట్టాలి).

1-వ వరస, 116 రింగులు వేసుకోవాలి ఈ వరస జడఅల్లాలి. 2 వ వరస, పెరల్ (ముడి) అల్లాలి. ఇలా మొత్తం నాలుగు వరసలు అల్లాలి. అంటే 2 వరసలు జడా, రెండు వరసలు ముడీను. 5-వ వరస, జడ అల్లేటప్పుడు 3 రింగులు మామూలుగాఅల్లి, తరువాత 3 రింగులు ఒక్కసారి సూదిమీదికి తీసి ఒకరింగు అల్లాలి. అంటే అవతల సూది

గుర్తులు:

〰〰 తెలుపు

||||| ఆకుపచ్చ

..... తేనెరంగు

XXX నీలం

3 రింగులు మామూలుగానూ, తరువాత 3 రింగులు కలిపి ఒకరింగు చొప్పున ఆ వరసంతా అల్లుకుపోవాలి ఆఖరున సూదిమీద రింగులు 90 ఉంటాయి. కన్నాలు కనబడే చోట తాడు ఎక్కించాలి. 6-వ వరసముడి 7-వ వరస జడవేసి తరవాత దారం తెంపి ఒకచోట ఉంచుకోవాలి.

ఇప్పుడు దారానికి 80 పూసలు తెలుపు, 320 పూసలు ఆకుపచ్చ 160 పూసలు తెలుపు ఎక్కించుకొని మొదట తెంపిన దారానికి ముడివెయ్యాలి.

8-వ వరస, 5 గొళ్ళాలు జడ (పూసలు లేకుండా) అల్లాలి. 6-వ రింగు అల్లేటప్పుడు ఒకపూస సూదిదగ్గఱకు జరిపి పూసప్రక్క దారం రెండవ సూదిమీదికి వేసి మామూలుగ గొళ్ళెం అల్లాలి ఇది ఏమాత్రం కష్టం కాదు. అల్లేటప్పుడు ఈజీగా తెలుస్తుంది. ఈ 8-వ వరసకి 80 తెల్లపూసలు అల్లినతరవాత ఆఖరున 5 గొళ్ళాలు పూసలు లేకుండా అల్లాలి. 9 వ వరస ముడి అల్లాలి. ఈసారి పూసలు వెయ్యకూడదు. 10-వ వరస, 8 వ వరసకిమల్లే 5 మామూలు రింగులు అల్లి 80 తెల్లపూసలు అల్లి ఆఖరు 5 రింగులు మామూలుగా అల్లాలి.

11-వ వరస ముడి మామూలుగా పూసలు లేకుండా అల్లాలి.

12-వ వరస 5 రింగులు మామూలుగా అల్లి 80 ఆకుపచ్చ పూసలు అల్లి ఆఖరు 5 రింగులు మామూలుగా అల్లాలి.

13 - వరసముడి అల్లాలి (పూసలు లేకుండా.)

14-వ వరస 12-వ వరసకిమల్లే అల్లాలి.

15 - వ వరసముడి అల్లాలి (పూసలు లేకుండా)

16-వ వరస 14-వ వరసకిమల్లే అల్లాలి.

17-వ వరస ముడి అల్లాలి (పూసలు లేకుండా.)

18-వ వరస 16-వ వరసకిమల్లే అల్లాలి.

19-వ వరస ముడిఅల్లాలి (పూసలు లేకుండా)

20 వ వరస 5 రింగులు పూసలు లేకుండా అల్లి 80 తెల్లపూసలు అల్లి ఆఖరు 5 రింగులు పూసలు లేకుండా అల్లాలి.

ఈసారి దారం మరల తెంచి 80 తెల్ల పూసలూ, 320 తేనెరంగు పూసలూ దారానికి ఎక్కించి మామూలుగా ఇందాక చెప్పినట్లు అల్లాలి. ఒక్క విషయం గుర్తు ఉంచుకోవాలి. ఒకవరస జడా రెండవవరస ముడీ అల్లాలి. జడ అల్లేటప్పుడే పూసలు అల్లాలి.

ఈసారి మరల దారంతెంచి 80 తెల్ల పూసలు 320 నీలంపూసలు ఎక్కించి అల్లాలి. ఇంతవరకు అల్లితే ఇక సంచిఅల్లటం తెలిసిపోతుంది. బొమ్మలో చూపెట్టినట్లు అల్లాలి. రంగులు మార్చుకున్నా ఫరవాలేదు. ఆఖరువరస తెల్లపూసలు అల్లాలి. ఇష్టమైతే 2- వరసలు తెల్లపూసలు అల్లుకోవచ్చు. ఆఖరున, స్వెటర్ ముగించినట్లుగానే ఇది ముగించాలి. ఊలు సంచికిమల్లే రెండు తాడులు అల్లి మొట్టమొదట 116 రింగులు, 90 రింగులుగా అల్లినచోట ఏర్పడిన కన్నాలలో ఎక్కించాలి సంచి మడిచి అడుగు భాగన, సంచికి ఒకవైపు మామూలు సూదితో కుట్టాలి (సంచి తిరగేసి కుట్టాలి.) సంగి అడుగుగాన ఎఱ్ఱ సిల్కుకుచ్చు వేసి కుట్టాలి.

బి. లీలావతి ★

కాఫీ హాని కాశీయాత్ర

కాఫీ ప్రపంచ ప్రసిద్ధమైన పానీయము. నాగరికతగల అన్ని దేశాల్లో ప్రజలూ దీనిని భక్తితో కొలుస్తున్నారు. అమెరికన్లు సగటున రోజుకి 2½ మొదలు 3½ కప్పులు కాఫీ స్వాహా చేస్తారు. అయితే మన ఆంధ్రులు కప్పున్నర మొదలు 2½ కప్పులతో చాలిస్తున్నారు. ఈ లెక్కలు సాధారణంగా కాఫీలు త్రాగే మధ్యరకం కుటుంబీకులవేనని మరచిపోరాదు. ఈ కాఫీలు ఇల్లు గుల్ల చేస్తాయనీ ఆరోగ్యం పాడుచేస్తాయని మన ఇళ్ళలో బామ్మలూ, అమ్మమ్మలూ పోరు పెడుతుంటారు.

"నోవ కాఫీ-ఇల్లుసాఫీ, ఒళ్ళు మాఫీ" అని మొన్న ఒక తాతగారు ఘాటుగా తిట్టేరు. ఈ విధమైన విమర్శలు రోజూ మనం వింటూనే వున్నాం. కొనిచాలామంది పాపం మానాలని ఉన్నా మానలేక పోతున్నారు. మన బలహీనతకి ఇది చక్కని నిదర్శనం. అయితే ఈ కాఫీలవల్ల ఆర్థికంగా ఎలాగున్నా, ఆరోగ్యదృష్ట్యా ఏదైనా నష్టంవుందా అని అడుగుతున్నారు. ఈవిషయంలో డాక్టర్లలో కూడా పెద్ద భేదాభిప్రాయాలున్నాయి. డాక్టర్లు ఒకదానికి ఒకటి వ్యతిరేకమైన అభిప్రాయాలు చెబుతున్నారు.

కాఫీమీద అభిమానమున్న డాక్టర్ల రిమార్కులు: కాఫీ మిమ్మల్ని తెలివిగా నిద్రపోకుండా వుంచుతుంది: కాఫీ మీకు చక్కని నిద్రపట్టడానికి ఉపకరిస్తుంది: రక్తప్రవాహాన్ని ఉద్రేకపరచి చురుకు పుట్టిస్తుంది: రక్తసంచలనంపై చెడు ప్రభావమేమీ ఉండదు. కాఫీ ఆకలి పుట్టిస్తుంది. అది ఆకలి తీరుస్తుంది: ఆహారము జీర్ణమవడానికి తోడ్పడుతుంది: అసలు ఆహారం జీర్ణమవడంపై దాని ప్రభావమే సోకదు. కడుపులోంచి అధికపు ఆసిడ్‌ని తొలగిస్తుంది: కడుపులో అదనపు ఆసిడ్ పుట్టిస్తుంది!

శిష్టా కోసలాదేవి
(హైదరాబాదు)

నమ్మకాల ప్రభావాలు: పై అభిప్రాయాల్ని జాగ్రత్తగా పరిశీలిస్తే వొక్కొక్కరికి ఒక్కొక్క అభిప్రాయంమీద నమ్మకముంటుందని తెలుసుకుంటారు. వ్యక్తిగతంగా మనం సృష్టించుకునే నమ్మకాలమీదే కాఫీ ప్రభావం చూపిస్తుందని అనిపిస్తుంది. కాఫీ తమని నిద్రపోకుండా ఆపుతుందని గట్టి నమ్మకమున్నవాళ్ళు మితిమీరకుండా మామూలుగానే త్రాగితే తప్పక తెలివిగా ఉండగలరు. అదేవిధంగా రోజూ అలవాటుగా పెద్దదోసు స్ట్రాంగు కాఫీని త్రాగినవాళ్ళు హాయిగా నిద్రపోతారు.

కాఫీ పౌడరులో ఉండే ముఖ్యపదార్థం "కాఫైన్". శుద్ధమైన కాఫైన్ తెల్లని పౌడరులాగుంటుంది. ఇది మెదడుకి, హృదయానికి చురుకు పుట్టిస్తుంది. అంతేగాక మూత్రవిసర్జనలో సహాయపడుతుంది. రోగి గుండెలకి ఉత్సాహం కలగడానికి డాక్టర్లు వాడే కాఫైన్ సుమారు మూడు కప్పుల కాఫీలో ఉండే దానికి సమానం.

ఇతగాడికి జతగాడు

ఇతగాడికి జతగాడు 'టీ'. ఒక కప్పు కాఫీలో 90 మిల్లిగ్రాముల కాఫైన్ ఉంటే ఒక కప్పు టీలో 67 మిల్లిగ్రాములు ఉంటుంది. అయితే ఈ కాఫీలో కంటే టీలో హానికరమైన పదార్థాలు ఎక్కువ ఉన్నాయని అంటారు. ఇప్పుడు బజారులో కొన్ని రకాల కాఫీ పౌడరు అమ్ముతున్నారు. అందులో 97 శాతం కాఫైన్ తొలగించి వేస్తారు. కొన్ని పరీక్షలవల్ల కొందరు ప్రజలు ఈ కాఫీకి, మామూలు కాఫీ పౌడరుతో చేసిన కాఫీకి భేదం కనిపెట్టేయ్యగలరని తేలింది.

అయితే ఇదంతా చదివాక కాఫీ మనకి గొప్ప హాని ఏమీ చెయ్యదని తెలుసుకొంటారు. ఆమాటకొస్తే అసలు మన ఆరోగ్యానికి పుష్టినిచ్చే పదార్థాలని కూడా ఏమీ ఇవ్వదు.

హానిలేదు కాని...

కాఫీ త్రాగే వారిలో నూటికి తొంభై ఏడు మందికి అది ఏ హాని చెయ్యటం లేదు. మిగతా ముగ్గురికి మాత్రం కీడు కలుగుతోంది. సుమారు అంతే మంది పాలు, గుడ్లు ఇంకా ఫలములూ తినడంవలన కీడుపొందుతున్నారు. హానిలేదు కాని డబ్బు ఖర్చు చూసుకుంటే మాత్రం మధ్యతరగతి కుటుంబీకులు ఈ కాఫీల అలవాట్లు సాధ్యమయినంత వరకూ తగ్గించడం శ్రేయస్కరం. నలుగురున్న కుటుంబానికి ఎలా లేదన్నా కాఫీలకి పది, పన్నెండు రూపాయలవుతుంది. కాఫీఅంటే ఒకసంగతి జ్ఞాపకం వచ్చింది. ఒక ఇల్లాలు భర్తనిలా అడిగింది. 'ఏమండీ మనం కాఫీలు మానేస్తే ఒక ఏడాదిలో మిగిల్చే డబ్బుతో కాశీ యాత్రకి పోవచ్చు.' అప్పుడాయన అన్నాడు కదా "ఒక్క కాఫీ లేయేం: ఏకంగా భోజనమే మానేస్తే వైకుంఠయాత్రకే పోగలం."



కొద్ది సన్‌లైట్ చాలా బట్టలను ఉతికింది
-అట్లు చేసినట్టిది దాని అధిక నురగ
SUNLIGHT SOAP
Rs.10,000 Reward!
LESS LABOUR GREATER COMFORT
SUNLIGHT SOAP
ఆ బొమ్మకు చాలా మంచి బట్టలే కావాలి !
లీల తన బొమ్మ కోసం తన దుస్తులే గాక, తన అక్కవి, అమ్మవి కూడా వాడి చూస్తూంటుంది. అవన్నీ చాలా కొద్ది సన్‌లైట్‌తో తెల్లగాను కాంతిగాను ఉతుకబడి నట్టివి.
ఆ బట్టలన్నిటినీ చూడండి, దుప్పట్లు, తువ్వాళ్లు! చాలా బట్టలు అంత కొద్ది సన్‌లైట్‌తో ఉతుక బడినవి.
దాని అధిక నురగ అన్ని ఎక్కువ బట్టలను ఉతుకును మరియు బట్టలోని ప్రతి మురికి అణువునూ వదలకుండానే తొలగించి వేయును ! మీ బట్టలను ఉతుకు కొఱకు సన్‌లైట్ వాడండి !
సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును
S/P.2-X52 TL
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి తయారీ

వంటలు

వెలగకాయతో వూరుగాయ

కావలసిన సామాగ్రి: పది దోర వెలగకాయలు (మధ్యరకం సైజు) పావుశేరు మిరపపొడి (కొలత); పావుశేరు నీరు, పావుశేరు మెత్తని ఉప్పు; అర్ధపావు ఆవపిండి, రెండు టేబిలు స్పూనుల పసుపు; ఒక తులం జీలకర్ర, రెండు తులముల మెంతులు వేయించి కలిపి విసిరిన పిండి.

తయారుచేయు విధానము: వెలగకాయల గుజ్జును పెచ్చుల మాదిరిగా తరిగి, పైన చూపిన కొలతల ప్రకారం మిరపపొడి, ఆవపిండి, ఉప్పు, పసుపు, జీలకర్ర, మెంతుల పొడి, నీరు తీసికొని కలుపవలెను. (కళాయిపాత్రలో) పొయ్యిమీద బాణలి పెట్టి మూడు చటాకుల మంచినూనె పోసి బాగుగా కాగిన పిదప అదపంగా జీలకర్ర, మెంతులు, ఆవాలు ఇంగువ (తిననివారు వేయనక్కరలేదు) వేసి పోపు చల్లారబెట్టవలెను. అట్లు చల్లారిన పోపు నూనెను పైన సిద్ధపరచివుంచిన వెలగ గుజ్జునందు వేసి బాగుగా కలిపి శుభ్రమైన జాడీలో వుంచుకొని మధ్య మధ్యన కలుపుచుండవలెను. వారంరోజులు వూరిన పిదప దీనిని వాడవచ్చును. ఊరుగాయ ఆరు మాసముల వరకు చెడకుండా ఉంటుంది.

చింతకాయతో

అర్ధపావు చింతకాయలను పొయిమీద నీటిలో ఉడికించి చిక్కగా గుజ్జు తీసికుని వుంచాలి. తగినన్ని పచ్చిమిరపకాయలు, ఉప్పు, ఒక టేబిలు స్పూను పసుపు, ఒక టీస్పూను జీలకర్ర, మెంతులు దోరగా వేయించి కలిపి విసిరిన పండి, నాలుగు స్పూనుల నువ్వుల పొడి, కొత్తిమీరి, అల్లపు ముక్క, తీసికొని వీటన్నింటని కలిపి మెత్తగానూరి పైన చేసివుంచుకొనిన గుజ్జుతో కలిపి రోటిలోవుంచి మెత్తగా నూరి కళాయిపాత్రయందుంచవలెను. తరువాత గరిటెను నిప్పులమీదనుంచి తగినంత నూనె వేయవలెను నూనె కాగిన పిదప ఎండుమిరపకాయలు, మినపపప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, ఇంగువ వేసి పోపు పెట్టవలెను. ఈపచ్చడి మూడు రోజులవు ఎక్కువగా నిలువవుండదు కాని చాలారుచిగా వుండును.

(వి. సుమిత్ర, హైదరాబాదు)

తెలంగాణాపొంగల్

కావలసినవి: ఉప్పు, కారము, మసాల పొడి, ఉల్లి, వెల్లుల్లిగడ్డలు, పసుపు, నూనె.

తాళింపునకు కావలసిన మిరపకాయలు, ఆవ, మెంతులు. చేయు విధము: అన్నం మెత్తగావండి తగినంత ఉప్పు (నూరి) వేసి తగినట్లుగా కారము. మసాలాపొడి వేసి కలుపవలెను. ఉల్లిగడ్డను తరిగియుంచవలెను. వెల్లుల్లిగడ్డలో 5 6 పాయలు దంచి యుంచుకొనవలెను. ఇక కుంపటి లేక పొయ్యిపై భగోణి (మూకుడు) ఉంచి ఆవ, మెంతులు వేసి మిరపకాయలు, తరిగిన ఉల్లిగడ్డలు వేయవలెను. పిదప వెల్లుల్లిపాయ (దంచినది) వేయవలెను. అవి వేగిన తరువాత పసుపు వేసి కలిపియుంచినఅన్నము వేసి కలుపవలెను. కొద్దిగా వేడిఅయిన తర్వాత దింపి తినవలెను. ఇది ఉదయపు పలహారానికి గాని మధ్యాహ్నము అయినగాని చేసి తినవచ్చును.

కె. రాజరత్నం, (భిక్కనూరు)

'బొప్పాయికాయతో వడియాలు'

కావలసిన సామాను:-మినప్పప్పు, దంచిన కారము.

మినప్పప్పు (పొట్టులేనిది) బాగా నాన వేయవలెను. ఉదయమే బొప్పాయకాయ ముక్కలు, ముక్కలుగ తరిగి ఎండలో పెట్టాలి సాయంత్రంవరకూ. ఈ విధంగా ఎండపెట్టుటవల్ల, వడియాలు గుల్లగా వుంటాయి. ఆ సాయంత్రమే ముక్కలకు సరిపడు మినప్పప్పును నానపెట్టవలెను. మర్నాడు ఉదయమే పప్పుని, సరిపడు ఉప్పును వేసి, మెత్తగా రుబ్బాలి. ఈ పిండిని గారె పిండివలె రుబ్బవలెను. కొలతప్రకారం కొట్టిన మిరపకాయలకారము కలుపవలెను. ఒకవేళ కారము దొరకనిచో మిరపకాయలనే, పప్పుతో రుబ్బవచ్చును. ఇప్పుడు క్రిందటిరోజు ఎండబెట్టిన బొప్పాయి ముక్కలను ఈ పిండిలో కలపాలి. తరువాత గుమ్మడివడియాలవలె వడియములు తయారుచేసి, పీటలమీదకాని, బల్లచెక్కలమీద కాని ఎండలో పెటవలెను. రెండురోజులు ఎండినపిమ్మట, వడియాలను అట్లకర్రతో కొంచెం జాగ్రత్తగా తిరుగ వేయవలెను. (మూడవరోజు ఉదయము) తిరుగవేసిన తరువాత ఇంకొక రెండు, మూడురోజులు ఎండ వేయవలెను. ఈ వడియాలు చూడ్డానికీ, రుచికీ అచ్చంగా గుమ్మడికాయ వడియాల మాదిరిగనే ఉంటాయి. ఎన్నాళ్ళయినా నిలువకూడా ఉంటాయి.

కె. సావిత్రి

గృహ రామాయణం

జీవితం ఒక నాటకమన్నారు పెద్దలు. అందులో ఏ రోజు ఏకాంకిక ఆరోజుదే. నవరస భరితమైన ఈ నాటకంలో ఎన్నెన్నో కథలూ గాథలూను.

కోడలు పిల్లమీద విరుచుకు పడుతున్న సక్కుబాయిఅత్త గారు ఒకావిడ ఇంట్లో చెంబులు గిన్నెలు గిరాటువేస్తూ ఇంతలో కొడుకును 'అన్నంవచ్చి మెక్కిపో'మ్మన్నది.

పిల్లిలాగా చల్లగా కొడుకు వచ్చి కంచంలో అన్నం తప్ప ఆధరువు ఏమీ లేకపోవడం చూసి 'అన్నంలోకి ఏం లేదా' అన్నాడు.

వెంటనే ఆతల్లి వంటింటోంచి వచ్చి ధడాబిడా నాలుగు పదార్థాలు కరువొచ్చినట్లు పడేస్తూ "లేకేం నాయనా వాయనం చెల్లోద్దూ. ఇటికరాళ్ళ ఇగురూ, కోడలుతల్లి పొగరు, గుండ్రాళ్ళ గుజ్జపులుసూ, అందరికీ అలుసూను" అని పళ్ళు పట పట, మొహం మటమట లాడిస్తూ ఏకగ్రీవంగా ఏకరువు పెట్టి మూతి ముడుచుకూర్చుంది. ముందు గ్లాసెడు మంచినీళ్లు తాగి తర్వాత ఎంగిలి పడ్డాడా తల్లి కొడుకు, ఇల్లాలి భర్తా అయిన అతడు.

★ ఉత్తరాలు ★

(2-వ పేజీ తరువాయి)

అనుమానం

సత్యవతిగారి "అనుమానాలు" వ్యాసం చాలా బాగుంది. కాని ఈలాంటి వ్యాసం చదివి దానిని సహృదయంతో అర్థం చేసుకో గలవారు ఎంతమంది వుంటారు?

రావిపాటి వెంకటేశ్వరం వు
(నిడుబ్రోలు)

కృత్రిమ సహజత్వం?

వి. సత్యవతి గారు రాసిన "అనుమానాలు" అనే వ్యాసంలో అసహజమైన సహజత్వం ఉంది. ఆవిడ వ్రాసిన విషయాల్లో కొన్ని పూర్తిగా అతిశయోక్తులు. "నీవుగాక నాకు పదిమందున్నారు" అనేమాట చాలా అసభ్యంగా,—విజ్ఞానదాయకమైన విషయాలు ఉండవలసిన చోట ఉండతగనిదిగా ఉంది.

రాయసం మహాలక్ష్మి
(భీమవరం)

భాష బాలిక

వి. సత్యవతి గారు వ్రాసిన 'అనుమానాలు' వ్యాసం చదివాను. ఏమీ బాగులేదు. శీర్షిక చూడగానే కలిగినంత ఉత్సాహం వ్యాసం చదివిన తరువాత కలుగలేదు.

విన్నపం:— తెలుగులో వ్యాసాలు రాసేవాళ్ళు—ముఖ్యంగా వనితాలోకానికి రాసేవాళ్ళు ఇంగ్లీషు మాటలు వేసి బాగు చెడగొట్టి వ్రాసేవాళ్లు, దయచేసి యికముందు అలా వ్రాయకుండా ఉండాలను కుంటున్నాను. తెలుగుభాషలో లేనిపదాలు, చిన్నా వ్రాయడానికీ, మాట్లాడడానికి అనుకూలంగా లేనివి ఇంగ్లీషు భాషలో ఉన్నాయి. (అందుకని భాషాభిమానం లేదనుకోకండి.)

కె. సుహాసిని (హైదరాబాదు.)

ఓటు

"అనుమానాలు" అన్న వ్యాసాలు రెండూ చదివాను. సత్యవతి గారు వ్రాసిన వ్యాసం మాత్రం అమోఘంగా వున్నది.

తంగెళ్ల పాండురంగశర్మ (విజయవాడ.)

15-7-59 ది వారపత్రికనుండి వనితా వాణి అనే శీర్షిక తీసివేసి ఉత్తరాలు అనే శీర్షిక వేశారు. దీనివలన "వనితాలోకం" సమస్యలపైనే గాక అనేక ఇతరవిషయాలపై కూడా పాఠకులు అభిప్రాయాల్ని తెలిపేందుకు అవకాశం లభించింది. సంతోషం.

బి. హెచ్. రావు (ఒరిస్సా)

చైన్ రియాక్షన్

ఇ. నిర్మల, లక్ష్మిగారలు వ్రాసిన చిన్న కథ బాగుంది. దానికి "కలికాలం పిల్లలు" పేరు మాత్రం సరిపోదు అని నా అభిప్రాయం. అలాంటి శేషమ్మగార్లతో నిజం చెబితే అనుభవించే బాధ చాల ఉంది "నాకు పెళ్ళికాలేదండీ" అంటే "అమ్మో! ఇదేం చోద్యమమ్మా, ఇంకా పెళ్ళికాలేదా? మా రోజుల్లో నయితే పదేళ్ళొచ్చే టప్పటికే ముగ్గురు పిల్లల తల్లి అయ్యేవాళ్ళం" అంటూ బుగ్గలు నొక్కుకుని విసుగెత్తిస్తారు. అలా జవాబును బట్టి ప్రశ్న, దానికి జవాబు, మళ్ళీ ప్రశ్న ఇలా చైన్ రియాక్షన్‌లా, సాగుతుంది మన పేరో పెళ్ళిగాని 'మహా నేరం' చేసినట్లు అదోమాదిరి చూపులతో బాధపెడతారు. ఇలాంటివారినుండి తప్పించుకోవాలంటే అలాంటిసమాధానాలే 'కొన్ని సమయాల్లో' అత్యవసరంగా కనిపిస్తాయి.

అంతగా అంతా తెలియని మనుష్యులు అమాంతంగా ఎక్కడో తటస్థపడి వ్యక్తిగత విషయాలను అడిగి తమ వ్యాఖ్యానాలను వినిపించటం ఏమంత బావుంటుంది. మీరే ఆలోచించండి.

అందుచేత దీనికి 'శాస్త్రి' అన్న పేరు చాల బాగుంది. ఇలాంటి వారికి అలాంటి సమాధానాలు చెప్పితేగాని వారి నోరు మూతబడదు.

—ఎస్. సూర్యకుమారి, (హైదరాబాదు.)


అభాసుకాదూ?

నేను చదువుకునే రోజుల్లో ఒకమాటు మా బంధువు లావిడతో కలిసి ప్రయాణం చేయడం మాటల ధోరణిలో ఒకరినొకరు తెలుసుకోవడం తటస్థించింది. ఆతరువాత ఆమెఎవరో నేనెవరో మళ్ళీకలుసుకోలేదు. కానీ యిప్పుడు రెండు సంవత్సరాల తరువాత వారి అబ్బాయికి మా ఆడబిడ్డనిచ్చాము. రైలులో కలిసి ప్రయాణం చేసినప్పటి పరిచయంవల్ల మేము చాలా సన్నిహితం అయాము. ఒకవేళ నేనే గనుక కథలో చెప్పిన అమ్మాయిలాగ అప్పుడు ప్రవర్తించి నట్లయితే, ?

లక్ష్మి (బొంబాయి)

వెటకారం

పిచ్చాపాటిగదా! ఏమి విమర్శిస్తుందో అని వెంకటరమణ పరిహాసంగా నిజస్థితి చెప్పివుంది. ఆమెకు సంతృప్తికలిగేదాని కోసమో లేక తన్ను అభినందిస్తుందనో తమాషా చేసివుండాలి. అంతమాత్రాన వెంకట...



నాగార్జునసాగర్ సాంకేతిక శిక్షణా కేంద్రంవద్ద ఈనెల 4వ తేదీన పట్టప్రదానోత్సవం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి 40 మంది సాంకేతిక పట్టభద్రులకు యోగ్యతాపత్రాలను బహూకరించారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి, భారత దేశంలో అమెరికా సాంకేతిక సహకారానికి చెందిన పారిశ్రామికశాఖ ప్రధానోద్యోగి శ్రీ ఎడ్విన్ హెచ్. స్మిత్. కేంద్ర జలవిద్యుత్ సంఘసభ్యులు శ్రీ యాదవమోహన్.

★ ఉత్తరాలు ★

రమణ శేషమ్మగార్కి "శాస్తి" చేసింది అనేది అనాగరికంగావుంది. దీనికి "వెంకట రమణ వెటకారం" అనే తమాషా పేరు చాలు.

"శివప్రియ," (కందుకూరు.)

దూరదృష్టి

"అనవసరప్రసంగం" అన్న పేరు పెట్టిన బాగుంటుంది. ఎందుకంటే ఆ అమ్మాయి నిజము చెప్పితే ఆమె మొగమువీదనే ఏదో ఒకటి అనుకు అంటుంది. ఇటువంటి సంఘటనలకు ఆ అమ్మాయి అలవాటుపడినట్లున్నది. అందువల్లనే ఆమె విమర్శనలు తప్పించుకొనుటకు అబద్ధమాడేసింది.

డి. సరోజమ్మ, (పులివెందుల.)

* * *

'మీ అభిప్రాయం ఏమిటి? అని ప్రచురించిన చిన్న కథ బలే తమాషాగా వుంది. అటువంటి శేషమ్మలను మనం ఎందరినో చూస్తుంటాము. రమణమ్మ చాలా చలాకీపిల్లగా కనిపిస్తుంది. లేకుంటే అంతబాగా వడ్డిస్తుందా! నా అభిప్రాయంలో యీ కథకు "వదరుబోతుకు నాయనం" అన్న శీర్షిక సరిపోతుంది.

* * *

'కలికాలం పిల్లలు', 'శాస్తి' అన్న పేరు నాకు అంతగా నచ్చలేదు. "పెంకితనము" అని పేరు పెట్టినచో చాలా బాగుంటుందని అభిప్రాయం.

—సలాది జయలక్ష్మి, (విజయవాడ)

* * *

నడమంత్రపు నాగరికతకు ఈకథ సరియైన ఉదాహరణ.

—కురుమద్దాలి శ్యామలా నరసింహశర్మ, (కృష్ణలంక - విజయవాడ.)

* * *

'నిర్లక్ష్యం' అని పేరుపెట్టాలి.

—ఎస్. ప్రభాకరరావు, (నెల్లూరు.)

* * *

కలికాలం పిల్లలుకూడా పెద్దవాళ్ళని అంత చెలుకూటగా పరిహాసం ఆడకుండారు. అందువల్ల ఘాటైన పరిహాసం అని పేరు పెట్టాలి.

—ఎం. సుభాషిణి, (బందరు)

* * *

శేషమ్మగారు ఉబుసుపోకకు అడిగింది. రమణమ్మ అందుకే చెప్పింది. ఆ పేరు చాలు విమర్శలు అక్కరలేదు.

—ఆర్. పరమేశ్వరి, (గుడివాడ.)

* * *

సహృదయంతో, స్త్రీ సహజ కుతూహలంతో అడిగిన పెద్దామె ప్రశ్నకు ఆధునిక నాగరిక యువతినన్న నే ఆ ముగ్ధ అలా జవాబులివ్వటంలో ఏమిసంస్కారం వుందో నాకర్థంగాదు. ఎకసక్కెపు జవాబులిచ్చుట విపరీత మనిపించుకొంటుంది. 'శాస్తి' బుద్ధులు కలవారే 'శాస్తి' అని పేరు పెడతారు.

కొమురాజుగడ్డ లక్ష్మీప్రసాదు రంగారావు, (మద్రాసు.)

* * *

బి. అమృతవల్లి, (హైదరాబాద్.)

రమణమ్మకు 20-ఏళ్ళ వయస్సున్నట్లు, నాజూగ్గా ఉన్నట్లు శేషమ్మ గమనించి గూడ పిల్లలెంతమంది అని ప్రశ్నించుట చాల అనాహ్యం. 20 ఏళ్ళ యువతికి-ముగ్గురు పిల్లలా? అదీ ఏచంటివాడైనా ప్రక్కలో లేనిదే ఉంటుందా? అని. ఆ శేషమ్మగారికి తెలీకూడా. ఇదంతా చూడగా శేషమ్మగారు! రమణమ్మను అడగడమే తప్పు. ఈ కథకు "శాస్తి" అంటేనే సరిపోతుందని నా అభిప్రాయం.

కే. లింగమూర్తి, (మరికల్లు.)

* * *

ఇటువంటి విషయములు ఎన్ని వ్రాసినను చదువుటకు వినుటకే తగదని నా నమ్మకము.

పి. చంద్రశేఖర్ రాజు (పుత్తూరు)

* * *

సహజంగాను, సంఘానికెంతో వుపయుక్తంగాను వుండేటట్లు వ్రాసిన సోదరి వి. సత్యవతిగారికి కె. సత్యవతి అభినందనాలు.

కె. సత్యవతి (విజయవాడ)

హామీ

"మన కళ్ళారా మనం చూసిందాకా, దానికి తగిన బుజువులు దొరికిందాకా, ఒకరిపై ఒకరు మోయలేని అభాండాలు వేసుకుని పోవుట "మంచిదికాదు." ఈ మాటలు గుర్తుంచుకొంటే 'అనుమాన పిశాచం' బారి నుండి సులభంగా తప్పించుకోవచ్చు.

జి. జగన్నాథం (ఎలమంచిలి)

అభినందనలు

గతవారం ప్రచురించిన 'ఒకరికి ఒకరు' (సంధ్యాప్రియ), 'మార్పు' (ఇందిరారాజ్) వ్యాసాలు బాగున్నాయి.

బి. గుర్నాబాయి (కంకరగుంట, గుంటూరు)

నూతన దంపతులు తెలుసుకోతగ్గ విషయాలగురించి హెచ్చరిక చేసిన సంధ్యాప్రియ గారికి అభినందనలు.

ఎం. వి. లక్ష్మి (కలకచెర్ల)

లేఖకులకు మనవి

వివిధ విషయాలపై సంపాదకునికి లేఖలు వ్రాసేవారు కార్డులపైగాని, కవర్లపైగాని "ఉత్తరాలు" శీర్షికకు అని వ్రాయవలెనని మనవి. ఉత్తరాలు సాధ్యమైనంత క్లుప్తంగా ఉండాలి.

సమస్యా? పరిష్కారమా?

వి. సత్యవతిగారు పేర్కొన్న దృష్టాంతాలు తక్కువరకం కుటుంబాల్లో తప్ప, కొద్దిగా చదువు, సంస్కారంగల సంసారాల్లో జరుగుతాయని నేననుకోను. అనుమానాల్ని ఉంచుకోకూడదని నొక్కి చెప్పారే కాని, అనుమానాలు కొన్ని నిజమై పోతున్నప్పుడు ఏం చేయాలో సూచించలేక పోయారు.

మల్లిక (జమ్మలమడుగు)

మంచిదా?

ఈ మధ్యన నాలుగు నెలలబట్టి రెండు పావురాలను పెంచుతున్నాము. మా ఇంటికి వచ్చినవారు కొంతమంది వాటిని పెంచకూడదని అంటున్నారు. వాటిని ఎక్కడయినా వదిలివేయమంటున్నారు. ఇన్ని రోజులనుంచి పెంచి, ఇప్పుడు వాటిని వదిలివేయవలయునంటే మాకు చాలా కష్టముగావుంది. కాబట్టి వనితాలోకం ద్వారా పాఠకులు పావురాళ్ళను పెంచవచ్చును మంచిదా, కాదా అనేవిషయం దయచేసి తెల్పుమని కోరుతున్నాను.

పి. ఆదిలక్ష్మి, (నెల్లూరు.)

ఇంటగెలిచి

"ఆఫీసులూ-ఆడవాళ్ళు" అన్న రచన బాగుంది. ఆమెగారి అభిప్రాయములతో నేను ఏకీభవిస్తున్నాను. కాని ఒకమాట. ముందు ఇంటగెలిచి తరువాత రచ్చగెలువమన్నారు మన పెద్దలు. మన స్త్రీలలోనే అలా చులకనగా మాట్లాడేవారున్నప్పుడు మగవారిని వారి పద్ధతిని మార్చుకోమనుట అంత సమంజసంగా నుండదేమో. ఈ విషయముగా ఎందుకు వ్రాస్తున్నానంటే నేనూ ఒక ఉద్యోగము చేస్తున్న వనితనే. ఆఫీసులో తోటిసహోద్యోగులు అనే మాటలటుంచగా, వాటికన్న ఇంటిచుట్టుపరిసరాల్లో ఉన్న స్త్రీలు అనే మాటలే ఎక్కువ బాధాకరంగా ఉంటాయనటంలో తప్పేమీ లేదు. ఇటువంటి పరిస్థితుల నెన్నిటినో నేను నా ఉద్యోగము నిర్వహణలో ఎదుర్కోవలసి వచ్చింది.

సరు, (బళ్ళారి).

★ ఎఱ్ఱ తేలు ★

(35 వ పేజీ తరువాయి)

దారాన్ని పడుతూ తేలు తూములోంచి అవతలి వేపుకొస్తే చూడాలనుకుంటున్నాడు.

వెళ్ళగానే అతను ఓ ఘోర దృశ్యం చూశాడు. వసంత తలంటిపోసుకుని ఒదులుగా వేసుకున్న జెడమీద తేలు ఉంది! వసంత పాపం చూసుకోక తేలు బయటికి వస్తుందని తూములోకి చూస్తోంది.

'దొరికిందిరా దొంగ' అనుకున్నాడు. 'తేలేది?' అన్నాడు. వసంత ఉలిక్కిపడి ఆ దారాన్ని ఇవతలికి లాగింది. దారంకొసని తేలులేదు. ఆశ్చర్యంతో అక్కడే, అలాగే ఉండిపోయింది వసంత.

రాజారావు తేలుని ఒకంట కనిపెడ్తూ, 'పారిపోయింది' అన్నాడు, కుర్రాడితో 'నీకు సున్నా వచ్చింది' అనే మేస్టారిలా. 'చింత మొహం' చేసుకుని ఇంట్లోకి నడిచి వెళ్ళిపోయింది వసంత. పిల్లలతో 'తేలుని వెతికించరా. ఏ గోలు కిందో దూరి ఉంటుంది' అని గట్టిగా చెప్పి వసంతని ధీమాగా అనుసరించాడు రాజారావు. ఇప్పుడు వసంతకి తనని ఏమీ అనడానికి హక్కులేదు. ఎందుకంటే, ఆమె గొప్పగా తన తేలుని ఎక్కడో జారవిడిచింది; అదీగాక తేలు ఆమె జెడమీదే ఉంది. ఆమెని రక్షించాలని తను వచ్చాననచ్చు.

గదిదాటి వరండాలోకి వెళ్ళాక రాజారావుని చూసింది వసంత. "........?!" అని అడిగినట్లు చూసింది.

'నీ జెడమీద ఉంది తేలు. తీద్దామని,' శుభవార్త వెల్లడిచేశాడు.

ఆమె కంగారుపడబోతుంటే ఆపి, జాగ్రత్తగా కొండికి పైగా పట్టుకుని తేలుని తీసేశాడు రాజారావు. కుట్టడమూ చేతకాక, పారిపోవడమూ చేతకాక తేలు కంగారు పడుతోంది. అతన్ని మెచ్చుకునడమూ చేతకాక, పొమ్మనడమూ ఇష్టంలేక వసంత చాలా ఇబ్బంది పడుతోంది.

"వసంతా! నే చెప్పేదంతా వింటావా లేక తేలుచేత మొహాన్నిండా కరిపించేసుకోనా? మొహం ఉండ్రంలా అయి, కుమిలి చచ్చిపోతాను," అన్నాడు రాజారావు. తేలు గింజుకుంటోంది.

వసంత నవ్వేసింది. తేలు కుడుతుంది కాని, కరవదని ఆమె విశ్వాసం. ఐనా వింటానని తల ఆడించింది.

'మా బామ్మ ఇంట్లో లేదుగా?'

'లేదు.'

'అయితే విను,' అన్నాడే కాని అతనికి ఎలా చెప్పాలో తెలీలేదు. 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' అని ముందే చెప్పేయడం నిద్రపోతున్న ప్రేయసిని రాళ్ళతో కొట్టి లేపినట్లుంటుందనుకున్నాడతను. అంచేత అక్కడున్న మంచంమీద కూర్చుని పిచ్చిగా ఆమె మొహంలోకి చూస్తూ ఉండిపోయాడు.

తనకి వారంరోజులు ఎంత తపించినా కనపడని మొహం! 'ఏం చెప్పాలి, ఎలా చెప్పాలి ..' ఏమీ తోచదు.

ఐదు నిమిషాలు. తేలు అతని వేలుని చుట్టి మరీ వెళ్ళాలనుకుంటోంది. రాజారావుకి తెలిసిపోయింది: తను వసంతకి ఏమీ చెప్పనక్కర్లేదు.

వారం రోజులూ పడ్డబాధని తల్చుకుంటూ, ప్రయత్నం లేకుండానే వచ్చిన ఏడుపు గొంతుతో 'ఈ వారం రోజులూ నన్నెంత ఏడిపించావో తెలుసా?' అన్నాడు.

"తెలుసు" టక్కున నవ్వేసింది వసంత.

"చాలు" అనుకున్నాడు రాజారావు; ఆమె చెయ్యికోసం తన ఎడం చెయ్యి చాపాడు. ఇంగ్లీషు సినిమాలు బాగా చూసిన అమాయికొవడంచేత వసంత తన అరచేతిని ఎంతో అందంగా, వయ్యారంగా అందించింది "ఈ తేలు సాక్షిగా..." అంటూ ఆ అరచేతిని ముద్దుపెట్టుకున్నాడు, తనంటే తనకి నమ్మకం కుదిరిన రాజారావు. ★

చంద్రమ్మ స్వయంవరం

(9-వ పేజీ తరువాయి)

నుంచి పెద్ద గుంపొకటి వూళ్ళోకి వస్తున్నది. ఆ గుంపు తిన్నగా ప్రెసిడెంటు గారింటి దగ్గరకొచ్చి ఆగింది. ప్రెసిడెంటు చుట్ట కాల్చుకుంటూ బయటకొచ్చి చూసి ఆశ్చర్యపడిపోయాడు.

నరిసిగాడి పైమీదున్న పెద్దాపురం కండువాకొస చంద్రమ్మ నీలంరంగు పువ్వుల చీర తాలూకు పయిటకొంగుకి ముడిపెట్టి వుంది. చంద్రమ్మ తలవంచుకుని వుంది. నరిసిగాడుమాత్రం అందరి వేపు సగర్వంగా చూస్తూ ఠీవిగా నిలబడ్డాడు.

"ఏరోయ్ నరిసిగా! స్వయంవరంలో గెల్చేవేంటి?" ప్రశ్నించేడు ప్రెసిడెంటు.

నరిసిగాడు ముసిముసి నవ్వులు నవ్వి ఒకసారి చంద్రమ్మవేపు దర్జాగా చూశాడు. ఇద్దరూ ప్రెసిడెంటుగారి కాళ్ళకు నమస్కారం చేశారు.

ఇద్దర్నీ ఆశీర్వదించి "యింక మీరెళ్ళండి! మీ అయ్యకి వాళ్ళకి నేను చెపుతాను" అన్నాడు ప్రెసిడెంటు.

ఇంటికివెళ్ళి చంద్రమ్మ మరిడమ్మకు జరిగిన సంగతంతా చెప్పింది. మరిడమ్మ ఆమె దగ్గరున్న నరిసిగాడి కండువా తీసుకుని పోలయ్య దగ్గిరకెళ్ళి పెళ్ళి ముహూర్తం నిర్ణయించుకుని వచ్చింది.

మరికొన్ని రోజులకు పెళ్ళయిపోయింది.

* * *

పొలాలు కోతలు పట్టేరు. నరిసిగాడికి యింటికి రావడానికి కూడా తీరుబాటు చిక్కడం లేదు. చంద్రమ్మ అన్నం పట్టుకుని పొలమెళ్ళింది. పెద్దముగతగారి తోటలోంచి అవతలికెళ్ళేసరికి పెద్దబాదం చెట్టు పక్కనుంచి ఎవరోవచ్చి ఆమె చెయ్యిపట్టుకున్నారు.

ఆమె గతుక్కుమంది. ఎవరా అని చూసేసరికి నరిసిగాడు!

"నువ్వేనా? గుండె గతుక్కుమన్నాది" అంది చంద్రమ్మ చెట్టునీడని కూర్చుంటూ.

"అవును నువ్వన్న మాటలు మర్చిపోనావేటి? చేతనయితే సెంగుకట్టి చెయ్యట్టుకోమన్నావుగా? ఎలాగయితేనేం సెంగుకట్టేను కదూ?" అన్నాడు గర్వంగా.

"ఆ రోజు సంబరం సందట్లో వుండిపోనాను. కాని లేకపోతే రెండో సెంపకూడ ఛెళ్ళుమనేది" అంది పాతదెబ్బ జ్ఞాపకం చేస్తూ.

"దెబ్బకొట్టుంటే నాకు బగులు మా బంగారానికి తగుల్ను" అన్నాడు మెల్లిగా.

"నిన్ను కొడితే దానికి తగల్డమేంటి" అంది అసలు జరిగిన మోసం అర్థంచేసుకోలేక చంద్రమ్మ.

"అదేతే యిప్పుడు సెప్పినా ఫరవాలేదు. అసలా సెంగుకట్టింది నేనుకాదు. సుబ్బి బంగారం దొంగతనంగా కట్టింది. బయటికొచ్చేక నేను వెనకనుంచొచ్చి నువ్వు దాంతో మాట్లాడుతూ వుంటే పైమీదేసుకున్నా"నన్నాడు జరిగినదంతా వెల్లడిస్తూ.

'ఆఁ!' అని అన్నంపట్టుకుని అలాగే వుండిపోయింది చంద్రమ్మ!. ★

విదేశీ సహాయం

వైద్యశాస్త్రవేత్త ఆర్థికశాస్త్రవేత్తతో:

"ఈ ఇన్‌ఫ్లూయెంజా-మనకి అమెరికానుంచి దిగుమతి అయిందండి."

ఆర్థికశాస్త్రవేత్త: "చచ్చాం. దీనికి ఫారిన్ ఎక్స్‌ఛేంజి నష్టమెంతో?"



సినిమా

★ బొంబాయి లేఖ ★

రాత్ కీ రాహీ

'రాత్ కీ రాహీ' (పుష్పాంజలి పిక్చర్స్)


చిత్రంలో కథ ఏమిటని పసిగట్టడం ఎంత కష్టమో, సెన్సారువారి కత్తెర చిత్తం వచ్చినట్టు ఫిలింతో ఆడుకుందని గ్రహించడం అంత సులభం. అనగనగా చాలా కాలం నాడు, ఈ చిత్రం నిర్మాణం ఆరంభించిన రోజులలో దీనికి ఒక కథ ఉండేదనీ, షమ్మి కపూరు, నసర్న చిత్రాలలో కొన్ని సన్నివేశాలూ, చివరికి సెన్సారువారూ పుణ్యం కట్టుకోగా రీలు క్రమంగా అది చిక్కి భగ్నమై శల్యమై పారించిపోయిందనీ అనిపిస్తుంది.

అయినా, గతవారం బొంబాయి లామింగ్టన్‌లోను మరి 13 థియేటర్లలోను విడుదల అయిన ఈ చిత్రం చూడడానికి జనం విరగబడి వెళ్తున్నారు.

ఒక గుహను ఒక పెద్దమేడని ఏర్పాటు చేసుకుని, హాలివుడ్ మార్కు వెస్టర్న సెలన్ సెట్ల మీద దోపిడీలు గట్రా చేస్తూ చేయిస్తూ భయంకరంగా ఇకిలిస్తూ హాస్యాస్పదంగా నటిస్తూ ఉంటాడు. అతనికి బొంబే పిస్ సెట్ క్లబ్‌లలో తారసపడే ఆడమనిషి (నాదిరా, నిషీలతరహా) సైదోడు. వీళ్ళ దౌష్ట్యాన్ని అరికట్టి న్యాయాన్ని నాలుగు కాళ్ళ మీదా నడిపించేందుకు షమ్మీకపూర్ గన్ బెల్టు కట్టుకుని కూపర్, జాన్ వేన్, బర్ట్లంకాస్టర్ కౌబాయిలా విహరిస్తూ అపసా తపసా పాడబోతూ ఉంటాడు.

ఇన్ని విధాల ఇబ్బందులున్నా, కొట్టొచ్చినట్టు కనబడేది, కనబడి మెప్పించేది దర్శకుడు నసీం ప్రతిభ. హాస్యరస ప్రధాన సన్నివేశాలను వేలిగా సాగతీయకుండా సరదాగా చిత్రించడంలో, పాటలను అందంగా రూపొందించడంలో ఆయన మంచి పనితనం చూపాడు.

షమ్మీకపూర్ నటన చాలా దిగులుగా,



గాంధీవారి 'భాగ్యదేవత'లో జగ్గయ్య, సావిత్రి, సూర్యకాంతం

చిరాకు కలిగించేదిగా ఉంది. ఎవరికి ఏకలవ్య శిష్యుడో తెలీదుగాని, ఆ గురువుకూడా ఇది చూస్తే బాధపడతాడనిపించింది. అక్కడక్కడ షమ్మీకపూర్ భుజంమీద ఎవరిదో ఓ చెయ్యి లీలగా కనిపిస్తుంది అది దర్శకుడిది. మరీ అంతఅతిగా నటించవద్దని అదుపు చేస్తున్నట్టు తోస్తుంది ఇక జబీన్ చేసింది నటన అని మీరు ఒప్పుకుంటే, ఆ చేత్తో నేను కాంబోడియా రాజాసనం కూడా ఒప్పుకోవాలి. ఆ అమ్మాయి, కనీసం అచలాసచ్‌దేవ్‌ని చూసైనా కొంచెం నేర్చుకుని ఉండవచ్చు. అచలా, ఇందులో తాగుబోతు దుష్టుడి భార్యగా సమర్థంగా నటించింది. ఉన్నవారందరిలోకీ నిజంగా మెచ్చుకోదగిన నటన ప్రదర్శించినవాడు అన్వర్ హుసేన్. సంభాషణలు చురుగ్గా పదునుగా ఉన్నాయి పాటలు బాగున్నాయి మీరు చూడదలచుకున్న చిత్రానికి టిక్కెట్టు దొరక్కపోతే దీనికి వెళ్ళొచ్చు.

బేదర్ద్ జమానా

బాంబే యువశ్రీ సాంఘిక (?) చిత్రం "బేదర్ద్ జమానా క్యా జానే", మారువేషంలో ఉన్న జానపదంలా కనిపిస్తుంది. ఇందులో నిరుపరాయ్ ఒక అనాథ బాలిక. రెండు మూడు రీళ్ళలో తల్లికి "దూరను అయిపోవడం"తో ఆమెకు నా అన్నవారెవరూ ఉండరు. అది కనిపెట్టి సినీ దుష్టుడు ప్రాణ్, కళావాలీ సినిమాల్లో అనాథ స్త్రీలందరిలాగే ఈమెనూ నానాఅవస్థలూ పెట్టబోతాడు ఆమె వాళ్ళని తప్పించుకొని బ్రతుకు తెరువు చూసుకోబోతుంది. ఒక శారీనరు గారు ఆమెను ఆదరించి తరవాత వివాహం చేసుకుంటారు. విధి, దుష్టులు మళ్ళీ ఆమె కాపరంలో జొరబడి చిచ్చుపెడతారు లాయరుగారు అపోహపడి ఆమెను తిరిగి ఇంట్లోంచి మరికొన్ని సినీకష్టాలలోకి వెళ్ళగొడతాడు చివరికి ఓపిక పోయి, మనకి చిరాకు కలిగి, కథా. సినిమా అయిపోవచ్చే వేళకు చెడ్డవాళ్ళూ, 'పొరపడ్డ వాళ్ళూ చెంపలేసుకొని సంతాప ప్రకటనలు చేసి, కష్టపడ్డవాళ్ళకి క్షమాపణలు చెప్తుంటారు.

"ఇదంతా ఓ పెద్ద సినిమా కథ కదా. పాపం మీరు మటుకేం చేస్తారు, మీ తప్పేం లేదు" అన్నట్టుగా హీరోయిను అంపైర్ని క్షమించి అవతల (ఔట్ ఫీల్డులోకి) పారేస్తుంది చివరికి మనం ఆమెమీద కోపం, ఇందులో పాత్ర ధరించిన అశోక్ కుమార్ మీద సానుభూతి ప్రకటిస్తూ ఇందులోకూడా గొప్పదనం చూపగలిగిన అతని ప్రతిభను మెచ్చుకుంటూ కల్యాణ్ జీ వీర్ జీ వినిపించిన రెండు పాటలను నెమరు వేసుకుంటూ ఇంటికిపోతాం. కథమళ్ళీ నా గొంతుకి రెడీఅవుతూ ఉంటుంది.


వీరపాండ్య కట్టబ్రహ్మన'లో పద్మిని, జెమిని గణేశ్

నిర్మాణంలో చిత్రాలు

హాస్యనటుడు రాధాకిషన్, దర్శకుడు ప్రభుకేసి తలపెట్టిన చిత్రం "అమర్ రహే యే ప్యార్" (ఆర్. పి. ఫిలింస్) 4½ రీళ్లు పూర్తి అయింది. రాజేంద్రకుమార్, నంద, నళిని, జయవంత్, తివారి, హనీ ఇరాని, రాధాకిషన్ నటిస్తున్నారు రాధాకిషన్ స్వయంగా ఈ చిత్రానికి మాటలు వ్రాస్తున్నాడు. సంగీత దర్శకుడు సి. రామచంద్ర

అశోక్ పిక్చర్స్ వారి "కల్పన" 5 రీళ్లు తయారైంది సంగీతం నయ్యర్. వైజయంతిమాల, రాజేంద్రకుమార్‌లు నాయికా నాయకులుగా ఫిల్మ్‌యుగ్ వారు ఒక చిత్రం తీయబోతున్నారు. వైజయంతిమాల పర్యటన ముగించుకురాగానే షూటింగ్ ఆరంభిస్తారు మోహన్ సెగల్ దగ్గర లోగడ పని చేసిన మోహన్‌కుమార్ ఈ చిత్రానికి తొలిసారి దర్శకత్వం నిర్వహిస్తాడు.

చిరకాలంగా శరవేగంతో వస్తున్న 'దాసి' చిత్రం నిర్మాత వి. ఎస్. నయ్యర్ తరువాతి చిత్రానికి అద్భుతమైన కథను ఎన్నుకున్నాడు — ప్రసిద్ధ హరిజన్ మహాకవి రవిదాసు జీవితం. దీనికి కథమాటలుపాటలు ప్రముఖ ఉర్దూ నవలా రచయిత జి. ఎస్. ఆలమ్ వ్రాస్తారు.

కామినీ కౌశల్, శేఖర్, రాధాకిషన్ నజీర్ హుసేన్, నటిస్తున్న 'దోదిల్ ఏక్ రహీ' గతవారం షూటింగ్‌తో ఎనిమిదిరీళ్లు పూర్తిఅయింది ఇందులో అమిత్ కుమార్ అనే కొత్త నటుడిని పరిచయం చేస్తున్నారు. సంగీతం మదన్‌మోహన్ గాయత్రి పిక్చర్స్ వారి "సుహాగ్ కీ మంజిల్" ఒక హరి జనబాలిక జీవితకథ. నిమ్మి ముఖ్యపాత్ర ధరిస్తోంది.

శేఖర్, సులోచన, ధుమల్, బి. ఎం. వ్యాస్, మారుతి, రైజ్ శర్మ మొదలగువారు పాల్గొంటున్నారు. సంగీతం శివరాం.

(62-వ పేజీ చూడండి)

కాన్స్‌లో బహుమతిపొందిన

ది క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్

యుద్ధంలోంచి పుట్టుకొచ్చే వాటిలో సంక్షోభం, విధ్వంసం, నైతిక పతనం, కరువు కాటకం, ధరలు పెరగడం వంటి చిన్న 'వ్యవస్థ' లేకాక ఇంటర్వెల్ లో శాంతి, దానిమీద లావుపాటి పుస్తకాలూ పొడుగుపాటి ఉపన్యాసాలూ కూడా చెప్పుకోవలసినవేనేమో మా రెజెస్ యూనిటా నాగరికతను పతీకంగా ఉంచుకోడానికి బాల్య వివాహాలు చాలా అవసరమన్న గిరీశం వ్యాఖ్యానం లాగే సీమదొరలూ వాళ్లూ తెలిసో తెలీకో యుద్ధానికి పట్టించి, నిరంతరం శాంతి సాధిస్తూ జీవకోటిలో మానవుడి గొప్పతనాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఉండడానికి గానూ నిరంతరం యుద్ధం సాగుతూ ఉండాల్సిందేనని తీర్మానించుకున్నారు ఈ విధంగా అందరూ తృప్తి ఈ యుద్ధంలోంచి ఆత్మహత్యలూ, అఘాయిత్యాలూ, అంగ్ధాలూ మొదలైనవాటితో పాటు కళాఖండాలు కూడా ఆవిర్భవించాయి. ఉత్కృష్ట కథలు, కావ్యాలూ, నాటకాలూ, హాలివుడ్ నుంచి సినిమాలూ వచ్చాయి. సినిమాలు ఇతర దేశాలనుంచి కూడా వచ్చాయి. వచ్చిన వాటిలో కొన్ని చాలా గొప్పవి. కొన్ని యుద్ధం విశ్వరూపాన్ని చూపించబోయాయి కొన్ని అందులో ఒక భాగాన్ని, ఒకరిద్దరి జీవితాన్ని క్లోజప్‌లో చూపించి కోటితో గుణించుకోమన్నాయి కొన్ని, యుద్ధాలవల్ల ఫలానా పిక్చర్‌లో హీరో హీరోయినూ పన్నెండు రీళ్ళపాటు వేరైపోవలసివచ్చిందని మాత్రం చెప్పగలిగాయి మరికొన్ని భయపడి, భయపెట్టాయి. ఎన్ని ఉత్పాతాలు వచ్చినా జీవితం సాగిపోతూనే ఉంటుందనీ, కృతాన్ని వదిలి కళ్ళు వెళ్ళుమార్చి జీవితాన్ని బాగు చేసుకోవాలనీ వ్యక్తులకు ధైర్యం చెబుతుంది 'క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్' అనే సోవియట్ చిత్రం ఇది యుద్ధం కారణాలు వెదకదు ఎవరిదీ తప్పనదు కాని యుద్ధం ఎంత ఘోరమైనదో ప్రతి వాడికీ గుండె ఝల్లుమనేలా చెబుతుంది. వెరోనికా అనే అమ్మాయీ, బోరిస్ అనే అబ్బాయీ యౌవనోత్సాహానికీ, ప్రేమకూ టీకా తాత్పర్యాలనదగ్గ కులాసాగా తిరుగుతూ రేపో మాపో పెళ్ళి చేసుకుందామనుకుంటారు. అంతలో యుద్ధం వచ్చి



వెరోనికా, బోరిస్,

బోరిస్‌ను ఎత్తుకుపోతుంది అలా ఎందరో భర్తలనూ, తండ్రులనూ, కుమారులనూ తీసుకుపోతుంది తెలిసీ తెలిసీ వాళ్ళందరినీ మరణరంగానికి సాగనంపుతున్న తల్లుల, భార్యల పిల్లల శోకసముద్రంలో ఈ అమ్మాయి ఒక్క కన్నీటి చుక్క. ఆ తర్వాత అరేలోగానే, విమానాల దాడిలో ఆ పిల్ల తల్లిదండ్రులు మరణిస్తారు. బోరిస్ తల్లిదండ్రులు ఆమెకు ఆశ్రయం ఇస్తారు. బోరిస్ అన్నదమ్ముడు మార్క్, వెరోనికాను ప్రేమించి, పెళ్ళి చేసుకుంటానంటాడు. బాంబు వర్షంతో భూమి దద్దరిల్లి పోతున్న వేళ, నేతి వా తీ విరబడుతున్న వేళ



జెరోనికా అతనికి లొంగిపోతుంది. తరువాత తప్పనిసరిగా పెళ్ళి చేసుకుంటుంది. కాని, ఆమె కంటన కన్నీటిబొట్టు ఆరదు. బోరిస్‌మీద ప్రేమ, భర్తమీద ద్వేషం కూడా పెరుగుతాయి. ఎట్టకేలకు యుద్ధం ముగిసి, [illegible] సైనికులు ఆలుబిడ్డలను కౌగిలించుకునే [illegible] వస్తుంది. బోరిస్‌కోసం ఎదురుచూస్తూ, తిరిగివచ్చిన సైనికదళంలో ప్రియునికై వెదుకుతుంది. అతను చనిపోయాడన్న వార్త అంతకుముందే విన్నా...

"ఎందరో 'వెరోనికా'లు తమ 'బోరిస్'లు తిరిగి దొరికినందుకు వాళ్ళని అభినందించి ఆనందించు... ఒక్క వెరోనికాకోసం దిగులుపడకు" అంటాడు ఒక వృద్ధుడు.

వెరోనికా, తన ప్రియుడికోసం తెచ్చిన పూలను అందరికీ పంచిపెట్టి సేవన్‌వించి మళ్ళీ మెల్లగా జీవితంలోకి వెళ్ళిపోతుంది. జీవితం యథాప్రకారం సాగిపోతూనే ఉంటుంది...

యుద్ధం పూర్తిఅయిన కొంతకాలానికి నిర్మితమై, పదిహేనేళ్ళ దూరంనుంచి చూసి తీసిన ఈ చిత్రం యుద్ధం భీకరస్వరూపాన్ని, దానివల్ల అప్పట్లో ప్రబలంగా ఏర్పడిన సేతక రూపాంతరంలో రసాత్మకంగా మిగిలిన విరాళ నిష్ప్రభావాలను ఒకసారి ఉంచించి ఈ కాల చిత్రాల్లో అగాధమైన నిండుతనాన్ని, కళాకారులవారి ప్రశంసలనూ, కాన్స్ అంతర్జాతీయ దాన చిత్రోత్సవంలో ప్రథమ బహుమతినీ సంపాదించుకొంది.

ఈ చలన చిత్రోత్సవంలో బహుమతికి కారణం కథ, ఊహా సంచివికాసం మాత్రమే కావు. దర్శకుడు, ఛాయాగ్రహణ దర్శకుడూ ఈ కథను అభివ్యక్తీకరించడంలో, చలనచిత్ర కళకుగల శక్తిని, అఖండంగా చూపే ఉత్తమ శిల్పాన్ని ప్రదర్శించారు. శిల్పం ప్రయోగించడంలో ఉండవలసిన నిగ్రహాన్ని పాటించారు. అది ఎక్కువగా తోచకుండా సాకల్యంగా ఉపయోగించుకున్నారు.

వెరోనికాగా టటియానా సామొయిలోవా అనే నటి, బోరిస్‌గా, కొంతకాలం క్రితం మద్రాసువచ్చిన చిత్రం 'రుమ్యాంత్సెవ కేస్'లో ముఖ్యపాత్ర ధరించిన అలెక్సీ బాతలోవ్ నటించారు.

ఈ చిత్రం ఈనెల 24 న మద్రాసు ఎల్ఫిన్‌స్టన్ సినిమాలో విడుదల (నవభారత్ డిస్ట్రిబ్యూటర్స్) అయింది. 10 న పత్రికల వారికి చూపించారు.



కళాకార్ ప్రొడక్షన్స్‌వారి 'వాగ్దానం' చిత్రం ప్రారంభోత్సవం ఇటీవల జరిగింది. ఛాయాగ్రహణదర్శకుడు సి. నాగేశ్వరరావు, వేదాంతం రాఘవయ్య, దర్శకుడు టి. రామారావు, జమున, జగ్గయ్య.

వార్తావరణం

క్రొత్త నటులను, టెక్నీషియన్లను పరిచయం చేయగల చిత్రం 'జన్మహక్కు' నిర్మాణానికి కళాధిక చిత్ర నటుడు రేలంగి వెంకటరామయ్య గతవారం ప్రారంభోత్సవం జరిపి శుభాకాంక్షలు తెలిపారు. ఝాన్సీ ప్రొడక్షన్స్ పేరిట తయారవుతున్న ఈ చిత్రంలో రాజగోపాల్ (నిర్మాతలలో ఒకరు,) సుజాత అనే యువనటి తొలిసారి ప్రముఖపాత్రలు ధరిస్తున్నారు. నాయికానాయకులు కాక రమణమూర్తి, బాలకృష్ణ, హేమలత, లక్ష్మీకాంత మొదలగు వారు పాల్గొంటున్నారు. కథ మాటలూ పాటలూ రామచంద్ర (తప్పించె పెళ్ళి) వ్రాస్తున్నారు. 'గంగాగౌరి సంవాదం' చిత్రానికి స్క్రిప్టు వ్రాసిన 'మహీధర' తొలిసారిగా దర్శకత్వం, గోపాలరావు ఛాయాగ్రహణం నిర్వహిస్తున్నారు. సంగీత దర్శకుడు నిత్యానందం. శశి తోట.

నృత్యదర్శకుడు జంపటి ఆధ్వర్యం గత వారం ఒక రాకండ్‌రోల్ డాన్సుతో చిత్రించారు. స్వర్ణలత, పిఠాపురం నాగేశ్వరరావు పాట పాడారు.

వాగ్దానం

కళాకార్ ప్రొడక్షన్స్‌వారి తొలిచిత్రం 'వాగ్దానం' నిర్మాణం గతవారం ప్రారంభమైంది. ఆత్రేయ వ్రాసిన 'ఇలా రెండు హృదయాలు ఏకమైనవో' అనే పాటను చిత్రించారు. జమున కెమెరా స్విచ్ ఆన్ చేసింది.

ఈ చిత్రంలో జగ్గయ్య, జమున, సుమశ్రీ, రమణారెడ్డి, శ్రీరంజని, హేమలత, పెరుమాళ్లు మొదలగు వారు పాల్గొంటున్నారు. కథ, మాటలు పినిశెట్టి వ్రాస్తున్నారు. సంగీతం డి. బాబురావు. దర్శకుడు టి. రామారావు. పర్యవేక్షకుడు వేదాంతం రాఘవయ్య. నిర్మాతలు ఆర్. నూరయ్య, డి. నారాయణరావు.

రచయిత కొండముది గోపాలరాయ శర్మ (గౌతమ బుద్ధ) నిర్మిస్తున్న 'శ్రీశైల మల్లికార్జున మాహాత్మ్యం' వాహినీ స్టుడియోలో చురుకుగా తయారవుతోంది. గతవారం మోహన్ దాస్ కూర్చిన పాటకు, శేషీ చంద్రిక నృత్యంతో రూపకల్పన చేసి చిత్రించారు. ఛాయాగ్రహణ దర్శకుడు సి. నాగేశ్వరరావు.



“ఏ హాస్యం చూస్తేగాని నమ్మలేరు. అది మాటల్లోనికి అచ్చుపత్రం లాగే ఉంటది” అని రాశాడు ఒక పత్రికావిలేఖరి సముద్రాన్ని తొలిసారి సినిమాల్లో చూసిన కొత్తన.

జనం విరగబడి చూడటంతో యూరపు. సినిమాలు పుట్టిన ఆ తొలిరోజుల్లో ఇవే చూపించేవారు. రైలు పరిగెత్తడం, సముద్రంలో జనం ఈతకొట్టడం, చిన్న పిల్లలు ఆడుకోవడం లాంటివి. కొంతకాలం తిరిగాక పోతూవున్న వేళ, కథాచిత్రాలు ఇంకా పూర్తిగా రూపుసంతరించని వేళ ఫ్రాంసులో కామెడీలు పుట్టాయి. అవి చిన్నచిన్నవి. కొయ్యాకాయా తిరుగుకోవడం, సర్కస్ విదూషకుల చేష్టలూ, లావుపాటివాడు పరుగెత్తడం, పన్నెండు ఈ కొలలా ఉండేవాడు తిరిగా నటించడం, సెక్స్‌తో చేరిన ఒక పత్రికాగులవాడు హాస్యలాలూ అపహాస్యంగా తోసుకోవడం, తిన్నగా నిలబడలేకపోవడం లాంటివి. రెనే క్లేర్ అంటివారు చిన్నచిన్న అందమైన హాస్యప్రధానమైన కథలు కూడా కట్టి చిత్రాలు తీశారు. మాక్స్ లిండర్, రిగాడిన్ పేరిట చిన్న చిన్న హాస్యచిత్రాలు చాలా తీశారు. అవన్నీ దృశ్యప్రధానమైనవి. రిగాడిన్ అనే ఒక పాత్ర. చాలా ప్రసిద్ధికెక్కింది. రిగాడిన్ కథలన్నీ సాదీబిల్ హాస్యసన్నివేశాలలోంచి పుట్టి సాజామతిఅం సంపాదించుకున్నాయి. మాక్స్ స్వంతమైన తోని పాత్రను కల్పించాడు. అన్యదేశాల్లో హాస్యచిత్రాలకు మాక్స్ లిండర్ ఒకవిధంగా మార్గదర్శి.

ఆ మార్గంలో వెళ్ళి గొప్ప ప్రయోగాలను అందుకొన్న అమెరికన్లలో మాక్ సెనెట్‌ను చెప్పుకోవాలి. సెనెట్ కీస్టోన్ స్టుడియోలో చేరి దర్శకుడుగా, నటుడుగా ఎన్నో చిత్రాలు తీశాడు. అప్పటికి రాగానున్న సీరియల్ చిత్రాలను వెక్కిరించడం దగ్గర నుంచి, నాటకమనుషుల వ్యతిరేకమైన దాకా అనేక అంశాలు ఆలోచించుకుని సమర్పించి నింపుకుని ఏకాబోటికాయి. చిత్రంలోని సినిమాలు ఒకరి మొహాన ఒకరు కస్టర్డ్ పై విసిరికొట్టుకోవడం అనేది హోలుహోలంతా ఎవ్వరినీ ఆపలేనంతగా నవ్వించగల అయినేమో. కీస్టోన్ బృందంలో వ్యక్తులకు ప్రాధాన్యం ఉండేది కాదు.

అయినా అందులో మాక్ స్వెయిన్, ఫాటీ ఆర్బకిల్, జాన్ బన్నీ, హెరాల్డ్ లాయిడ్, బస్టర్ కీటన్ ప్రభృతులు ఉండేవారు. కొందరు రాక్షస్ మాసనర్లలో తీస్తే, అది చిత్రంగా, కొరుకు కొంపకిగా కనబడి నవ్వించేది. ఒక రైలులో ముందర పెట్టె కిటికీలోంచి తొంగిచూస్తున్న వాని టోపీ ఎగిరిపోతుంది. అతను చివరి పెట్టె కిటికీ దగ్గరకు చేయి చాపేసరికి, ఆ వేళకి ఆ టోపీ అక్కడికి వచ్చి అందుతుంది. ఇట్టిట్లా, ప్రేమ సన్నివేశాలు కూడా మాక్ సెనెట్ చేతిలో ఆహ్లాదకరమైన హాస్య సన్నివేశాలుగా రూపుదిద్దేవి. పిటీగా కొన్ని ఎక్కువగానూ వికారంగానూ ఉండేవి. కొన్ని ఈ నాటికీ ఆ రమం అనిపించేటంత ...

రూపొందాయి. అంతలో సంగీత చిత్రాల పోటీ వచ్చింది. రెండవ సారి మాక్ సెనెట్ పిటీలో ‘బేదింగ్ బ్యూటీల’ బృందాన్ని ప్రవేశపెట్టి పోటీ చిత్రాలను తీత చేశాడు. కీస్టోన్ కాప్స్ (పోలీసుల) ఓనూయి తొలి విటన్ని డిలోను హామార్చి వని.

ఈ సంద్రభంలో ఈ సముద్రంలో ఒక గొప్ప చాప్లిన్ అవతరించాడు. అతని పేరు జనుడు, చార్లీ అతనికి ఉన్నారు. ఎవరూ వాళ్ళ వెంటనే నవ్వు పట్టలేరు.

కానీ కొద్ది రోజులలో కీస్టోన్ సంస్థలోంచి చాప్లిన్ ఎత్తుగా వెళ్ళిపోయి పెక్స్ రూపం ధరించాడు. వ్యక్తి పేరుకు ప్రచారం ఇవ్వడానికి ఇష్టపడని వాళ్ళు కూడా చాప్లిన్ గడించిన ప్రఖ్యాతి మానం మాని తోసిపుచ్చలేక అతని అడ్డుపడకపోవటం కనుక్కున్నారు. చాప్లిన్‌తో హాస్యానికి ఒక క్రొత్త దిశ ఆరంభమైంది. హాస్యానికి గౌరవం, ఉన్నతమైన స్థాయి లభించాయి. దెబ్బ కూడా లెక్కకొద్దీ వచ్చిపడేది. ఏసుక్రీస్తు పేరు, బుద్ధుడి పేరు ఎరగని మారుమూల ప్రాంతాల వాళ్ళు కూడా చాప్లిన్ అంటే ఏంటో వినే తెలుసుకున్నారు.

సహజంగానే, హాస్యనటులు అందరికీ క్రమంగా వ్యక్తిత్వం, వ్యక్తిగతమైన శిల్పం ఎక్కువైపోయాయి. అయినా చాలామంది చాప్లిన్ విజయాన్ని సాధించబోయి అతన్ని అనుకరించడం దగ్గర ఆగిపోయారు. ప్రతి హాస్యనటుడూ, చార్లీ డ్రెస్ మొదలుకొని లాగూ, టోపీ, నడకం, మీసాలు అ



బస్టర్ కీటన్ వంటి ప్రఖ్యాతనటులు కూడా ఈపని చేశారు. జాక్ అనే ఒకతను, చివరిమిలా పేరుకూడా కొల్లగొట్టిన చార్లీ అనే మరోనటుడూ ఇలా అనుకరించి డాలర్లబ్బు గడించారు.

ఆకంగారులో — ఆ ఇద్దరూ చాప్లిన్‌ను అనుకరిస్తున్నారని మరచి పోయి, 'జాక్ నన్ను కాపీకొడుతున్నాడని చార్లీ, 'చార్లీ నాకు పచ్చికాపీ' అని జాక్ ఒకరిమీదఒకరు దావాలు వేసుకుని కోర్టుకెక్కారు. ఇద్దరూ ఓడిపోయారు.

ఇలా అందరూ అనుకరించటంవల్ల చాప్లిన్ ప్రతిష్ఠ మరింత పెరిగింది.

చాప్లిన్ అనుసరణయోగ్యుడు కావచ్చు గాని, అనుకరణ సాధ్యుడు కాడనీ, అనన్య సామాన్య ప్రతిభాశాలి అనీ లోకానికి త్వరగా వెల్లడైయింది.

* * *

అదృష్టవశాత్తు, సినిమాలో శబ్దంరావటం ఆలస్యం కాబట్టి, సినిమా హాస్యం దృశ్య ప్రధానమైనదిగా, నటనద్వారా, సన్నివేశం ద్వారా అందించగలిగినదిగా ఆరంభమైంది. అందులో చాప్లిన్‌ద్వారా పరమావధినే అందుకుంది. చాప్లిన్ టాకీలువచ్చినా సంభాషణలో వాడడానికి మొన్న మొన్నటిదాకు ఇష్టపడలేదు. ఉత్తమమైన హాస్యం స్వతంత్రంగా సంభాషణల ప్రమేయం లేకుండా నిలుస్తుందని ఆయన ఋజువు చేశాడు. మాటని వాడినా, అవసరమైనపుడు, అవసరమైనంత మేరకు వాడితే అందగిస్తుంది. అయితే ఈ పరిహద్దులు ఈనాడు చెరిగిపోయాయి. కేవలం సంభాషణమీదనే హాస్యాన్ని పోషించే పద్ధతికి ఈనాడు ప్రచారం ఎక్కువవుతుంది. సంభాషణలు హాస్యాన్ని కల్పించడానికి అవసరమైనవని ఈ వ్యాఖ్యలు చెప్పడం లేదు. వాక్చాతుర్యంలో ఉత్తమహాస్యం సృష్టించినవారూ ఎందరో ఉన్నారు. కాని, ఒక విధంగా కల్పించి పోషించదగిన హాస్యాన్ని రెండో విధంలో అడ్డదారిన సాధించలేకపోవటమే సాధారణం. ప్రఖ్యాతులైన ఎందరో హాస్యనటులు ఈ విధంగా అపమార్గాన వెళ్లటంవల్ల, వారు సృష్టించ గలిగిఉండే హాస్యం లభ్యం కాకుండా పోయిందని ఒక [illegible] ఇటీవల అన్నాడు.

ఈ రెండువిధాలా హాస్యాన్ని సృష్టించినవారిలో మార్క్స్ బ్రదర్స్‌ను ముందు చెప్పుకు మరీ మాట్లాడాలి. గ్రూచో మార్క్స్ నోట మాటలు, చికో ఇటాలియన్ ఇంగ్లీషు, హార్పో మూగ హావాయా చేష్టలే ప్రత్యేకత సంపాదించుకున్నాయి. తలా తోకా, కుడీ ఎడమా మినహా మనకు తెలిసిన ప్రపంచానికి తల్లక్రిందులుగా ఉండే వీరి ప్రపంచం అద్భుతమైనది.

(మిగతా పైవారం.)



బొంబాయి సినిమాలేఖ

(57 వ పేజీ తరువాయి)

'బాబాభాయ్ భట్ గారి చిత్రం 'కంగన్' ఆగష్టు 15 న విడుదల అవుతుంది. అశోక్ కుమార్, నిరూపరాయ్ నటించారు.

'కాలీటోపీలాల్ రుమాల్' విజయాన్ని పురస్కరించుకొని, దేవీశర్మ రెండు కొత్త చిత్రాలు ప్రారంభించారు. ఒకదాని పేరు "బత్నే వాలే జలాకరే". ఇందులో చంద్రశేఖర్; కుంకుం, ఆగా, రత్న, కె. ఎన్. సింగ్ ఉన్నారు. సంగీతం చిత్రగుప్త. దర్శకుడు తారాహరీష్.

రెండో చిత్రంలో షేర్ ఖాన్ ముఖ్య పాత్ర ధరిస్తాడు. దీనికి నిర్మాత దేవీశర్మ. రచన, దర్శకత్వం నిర్వహిస్తారు.

తారాహరీష్. తీసిన 'డాకూకీ లడ్‌కీ' పూర్తికావడంతో కొత్తగా మరొక చిత్రం తీసుకున్నారు. ఇప్పుడు తిరిగి 'ఘర్ సంసార్' అనే చిత్రం నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో అశోక్ కుమార్, మధుబాల నటిస్తారు.

దర్శకనిర్మాత ప్రకాష్ ద్వారా "సారా జహాఁహమారా" అనే చిత్రం తీస్తున్నారు. గతవారం ముఖేష్ పాడినపాటను, కొత్త నటుడు అజయ్‌కుమార్‌తో చిత్రించారు. సంగీతం బాబుల్. ఇందులో ప్రేమ్‌నాథ్, శ్యామ, ఆజ్రా (సుదర్శన్), హీరాలాల్, ముమ్తాజ్, వీణ పాల్గొంటున్నారు.

నాజ్ ని, రాజ్ తో యూరప్‌యాత్రకు పంపాలా కూడా అన్న విషయమై, ఆ పిల్ల తల్లిదండ్రులు తర్జనభర్జన పడుతున్నారు. తండ్రి తేగేళు ఇది మంత్రామూ ఇష్టం లేదు. వయసొచ్చిన పిల్లని, ఒక్క ఎడమా తెలీని దాన్ని హోటల్ వెంట పంపడం మంచిదికాదని ఆయన వాదం. కాదని, పిల్ల దాని భవిష్యత్తుకు ఈ యాత్ర మంచిదనీ తల్లి పట్టుదల.

కీ. శే. బిలిమోరియా

వ్యక్తిగా తన ఎరిగిన వారందరి ప్రేమను, వ్యాపారవేత్తగా పోటీవారి గౌరవాన్ని గడించుకొన్న చలనచిత్ర పరిశ్రమ ప్రముఖుడు ఎం. బి. (మంగళా బుక్స్) బిలిమోరియా మృతి, ఫిలిం పరిశ్రమలో యావన్మందికీ సంతాపం కలిగించింది.

"37 సంవత్సరాలుగా ఈ పరిశ్రమతో సన్నిహితంగా ఉంటూ, దీని అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఎన్నో విజయాలకు దోహదం చేసిన బిలిమోరియాకు ఫిలిం పరిశ్రమ ఋణపడి ఉంటుంది...!' అని పరిశ్రమలో వారంతా అన్నారు. బిలిమోరియా, విదేశీ చిత్రాలను ఈ దేశంలో డిస్ట్రిబ్యూట్ చేసే వ్యాపారం ప్రధానంగాను, దేశీయ చిత్రాల నిర్మాణం, పెట్టుబడి సమకూర్చడం, పరికరాల దిగుమతి మొదలైన ఇతర వ్యాపారాలూ నిర్వహిస్తూ వచ్చారు. పరిశ్రమ బలపడడానికి సంఘం అవసరమని గుర్తించి ఫిలిం ఫెడరేషన్ స్థాపనకు కృషిచేసిన వారిలో ఆయన ఒకరు. పరిశ్రమకు సంబంధించిన వివరాలన్నీ సేకరించి స్వరూప స్వభావాలనూ, పరిమాణాన్ని మనం తెలుసుకొని ఇతరులకు తెలియచెప్పాలని చెప్పి ఆ పని మొదట సాధించిన వారు కూడా ఆయనే.

జూలై 10 సోమవారం రాత్రి బొంబాయిలో టాటా మెమోరియల్ ఆస్పత్రిలో, కామెర్ల వ్యాధివల్ల బిలిమోరియా మరణించారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు.

వార్తావరణం

నేషనల్ ఆర్ట్ థియేటర్స్ వారు 'రక్త పగటి ముగ్గు' తమ ప్రతి నిర్మాణంలో ఉన్నారు. ఇది కాగానే, కొత్త తెలుగు చిత్రం ఆరంభిస్తారు. నిర్మాణానికి సిద్ధంగా రెండు కథలు ఉన్నాయి. ఒకటి 'అల్లూరి సీతారామరాజు' మరొకటి 'సీతారామకళ్యాణం' రెండూ విశేష వ్యయ ప్రయాసలతో కూడిన వ్యవహారాలే. సీతారామరాజు నిర్మాణానికి ఔట్‌డోర్ ఎక్కువ కావలసి ఉంటుంది. ఇతర చిత్రాలలో నటుడు రామారావు పని ఒప్పుకొన్నట్టే, దీనికి కార్యక్రమం ఏర్పరుచుకోవలసి ఉంటుంది. కాబట్టి ఇతర కార్యక్రమాలను దీనికి సమన్వయించుకోవడం జరగవలసి ఉంటుంది. అందువల్ల ఇవన్నీ ఏర్పాటు అయి, సెట్టింగులోను ఏదో ఒక్కటి ఆరంభించే లోగా ఒక చిన్న సాంఘిక చిత్రం నిర్మించాలని త్రివిక్రమరావుగారు ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

* * *

బెంగాలీ కథలమీద మోజు తగ్గిందని తొందరపడి అనేందుకు వీలులేకపోయినా, తెలుగు నిర్మాతలు ఇటీవల కొంతకాలంగా హిందీ మార్కెట్ లో కూడా కథలను వేటాడుతున్నారు, రాజ్ వంశీ, తలాక్, ఏక్ హీ రాస్తా, సాధనా ఈ కోవలోవి. తమిళ చిత్రం 'కల్యాణపరిసు' కూడా పునర్నిర్మిస్తున్నారు. తెలుగు స్టుడియోలో త్వరలో మేకప్ కోటా వేసుకోబోతున్న బెంగాలీ కథలలో శ్యామలి, చంద్రనాథ్ మొదలయినవి ఉన్నాయి. శ్యామలి, కల్యాణపరిసు, ఏక్ హీ రాస్తా కథలు ఆధారంగా నిర్మించనున్న చిత్రాలలో ముఖ్య పాత్రలను నాగేశ్వరరావు నిర్వహిస్తారని తెలుస్తూంది. 'శ్యామలి' తెలుగు చిత్రంలో నాగేశ్వరరావుతో బహుశా సావిత్రి నటించ గలదనుకుంటున్నారు. ఈ చిత్రం నిర్మాత సుందర్ లాల్ నహతా.

వచ్చే సంక్రాంతి నాటికి అన్నపూర్ణా వారి కొత్త చిత్రం ఏమీ ఉండదు. ఈయేడాది ఎ. వి. ఎం. తో కలసి 'దొంగరాముడు'ను హిందీలో నిర్మించాలనుకోవడం విదితమే. అన్నపూర్ణా మానేజింగ్ డైరెక్టరు మధుసూదనరావుగారు డాక్టరు సలహాపై విశ్రాంతి తీసుకోవలసి రావడంవల్ల ఈ సంకల్పాన్ని విరమించుకున్నారు. అయితే ఆయన స్క్రిప్టు రచన ([illegible]) పూర్తి చేయించి ఉంచినందువల్ల బహుశా ఎ. వి. ఎం. వారు [illegible]



ధవలక్ష్మీవారి 'మహారథి కర్ణ' చిత్రంలో చంద్రకాంత్, కె.ఎన్. సింగ్,

ఆరుద్ర గళ్ళ నుడికట్టు 11

ఆధారాలు

అడ్డం

2. తాగడానికి ఇదేమిటి? తీసుకురా నీళ్ళు.

5. పెరటి చెట్టు ఇందుకు పనికిరాదు.

7. నకిలీ కానిది వడ్డీ తెస్తుంది.

8. నేటి మరకత్తులు రక్తపుడాగులు చేస్తాయి; అయితే దీర్ఘం కురచకావాలి.

12. నేత్రం.

13. బావుటాకి అటూ ఇటూ పాదరక్షు!

15. వికారంతో కూడుకొన్న త్రిభుజకర్ణం ఆలస్యం కావచ్చు!

16. అవి సరుకులు. తిరగలిలో పోసి ఏం చేయాలో లోన తెలుస్తుంది.

17. ఒకటి, ఇంకొకటి.

19. చీర.

20. నీ విటవాలకము సరిదిద్ది చూడు! కిటికీ వికారమైన 3 నిలువు రంగుగలదని తేలుతుంది.

23. వదిలె నగాసుతున్నా అందులో నే ప్రేమ కనబడుతుం .

24. కప్పుకొనేది. ఇందులో గుద్దులాట తప్పదు!

25. ఆ! నడు. ఇది విపత్తు.

నిలువు

1. వేరే మాట లేకపోతే పసువకు ఏమవాలి?

3. నీలి మచ్చ మొదట ఏ రంగులో ఉంటుంది?

4. భావాలు తెలుగులో వాగ్దానాలు.

6. నీకు బంక (అం)టిత్తుగ. గొంతుక పర్యంతం నీరు. అందుచేత వతుకో!

7. హా! హాస్యము! మొత్తం మీద అడ్డదిడ్డంలేక తారుమారు.

9. మొదట గుడి ప్రాపించిన టస్సు డబ్బా అవుతుంది.

10. మురబా మొదట తిని వేయగా మిగిలింది.

11. ఆ పువ్వు నీళ్ళునురిగితే వస్తుంది.

14. ఒకలాగ వురుమే బంగారుకొంత కావచ్చు!


18. టిల (యధాతథం)!.

19. తెలుసుకో వాళ్ళ చేయడంలో మిఠాయి వస్తుంది.

20. వికారమైన నగం అణువు.

21. పలక ఈ క్రరతో తయారవుతుంది.

22 రుసుమువల్ల నానుడు వాన.



10-వ నుడిగట్టుకు జవాబులు

1ని	షా	ద	2ము	■	3ప	శు	వు	లు
షా	■	■	సు	■	ర	■	■	■
దు	■	4ఊ	రు	■	5దా	6క	■	7గం
డు	■	త	■	■	■	8సు	ర	గ
■	■	9ప	చ్చి	కా	య	లు	■	■
10సిం	ప	ద	■	■	■	మూ	■	11ర
త	■	12ము	13ని	■	14క	సి	■	వ్వ
■	■	■	జ	■	ల	■	■	ర
15పా	త	క	ము	■	16త	ల	క	ట్టు



ఎస్. ఎం. సాగర్ నిర్మిస్తున్న "తు నహీం ఔర్ సహీం" చిత్రంలో కుంకుం నృత్యానికి ఆలంబనంగా సంగీతదర్శకుడు రవి చేసిన ఒక పెద్దపాటను గతవారం రికార్డుచేశారు. పదినిముషాలు వినిపించే ఈ పాటను ఆశా భోస్లే పాడింది. జానపదగేయాల బాణీలో రవి దీనికి వరస చేశారు.

* * *

రవిపాటనే, (మరొక చిత్రంలో) పాడేందుకై చాల రోజులతరువాత గతవారం రెండు పాతకంఠాలు కలసి స్వరప్రసారం చేశాయి. ఒకటి ముఖేష్‌ది. మరొకటి గీతా (రాయ్) దత్ ది. రవీ, ముఖేష్ చేత తనపాట పాడించడంకూడా ఇదే తొలిసారి. కైజర్ ఫిలింస్ వారి "అప్నా ఘర్"లో ఈ పాట వినబడుతుంది. శ్యామ్ ప్రేమ్‌నాథ్‌లు దీనికి చిత్రాలన్నిటికీ సంగీతం సమకూర్చుతూ వచ్చారు. కాబూలీవాలాకు ఈయన సంగీతం బెర్లిన్‌లో బహుమతి గడించుకొంది.

సితార్ పండిట్ రవిశంకర్, సరోద్ విద్వాంసుడు అలీఅక్బర్ ఖాన్ జనవరిలో విదేశయాత్రకు వెళ్లి యూరప్, అమెరికాలలో పర్యటించి గానసభలు చేయబోతున్నారు. ఈ యిద్దరికీ విదేశాలలో కూడా పేరుంది. విడి విడిగా పర్యటనలు చేసి వచ్చారు

* * *

రవిశంకర్‌ను ఎ. వి. ఎం. వారు ఒక చిత్రానికి సంగీతదర్శకత్వం వహించగోరారనీ ఆయన అంగీకరించారనీ తెలిసింది.

కాబూలీవాలా బెంగాలీకూ సత్యజిత్ రాయ్

★

బుచ్చి ఆనందలహరి

(15 వ పేజీ తరువాయి)

చెబుదునుగాని చోటు అయిపోయింది అన్నాడు సుబ్బన్న.

పక్క పేజీలో అప్పచెద్దూ అంది నాగలక్ష్మి.

అదిగో ఆ మాటేగదా వద్దన్నది అన్నాడు సుబ్బన్న ఇకిలిస్తూ.

ఇకిలింపు బావుందనుకుంటున్నావు గాని కోరలు లేవని గుర్తుతెచ్చుకో. బోసినోరూ నువ్వూను అంది నాగలక్ష్మి కోపంగా.

(మరోవాయిదాలో రెండో కథ)

పుస్తక సమీక్ష

కథాసరోవరం

సంగ్రహ కథా సరిత్సాగరము

సంగ్రథనము: శ్రీ వేదము వెంకటరాయ శాస్త్రి, వెల: రు 1 50. దక్షిణభాషా పుస్తకసంస్థ సహకారమున ప్రకటితం. ప్రాప్తిస్థానం: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, సికిందరాబాదు.

"సంసార విషవృక్షమునకు రెండు ఫలములమృత తుల్యములు. అందొకటి కావ్యామృత రసపానము, రెండవది సజ్జన సాంగత్యము" అని నీతిచంద్రికా వాక్యము. రామాయణ, భారతాది కావ్యాలతోపాటు మూడవదిగా చిరకాలంగా ఈ కథాసరిత్సాగరం కూడా భారతీయులకు అభిమానపాత్రమైనదే. అయితే రామాయణ భారతాలు జీవితాలతో పెనవేసుకుపోయినట్లుగా ఈ గ్రంథం ప్రాశస్త్యమును కూడా జన జీవితంలో ప్రవేశించి స్థిరపడలేదు. దానికి కారణం రామాయణ భారతాలలో గుప్తంగా ఉన్న జీవత్కథావస్తువొకటి ఇందులో లేదు. రామకథ ఆధారంగా రామాయణంలో అహల్య కథ, గుహునికథ, ఇలా ఎన్నెన్నో ఉపకథలు మూలానికి సొబగులు దిద్దినవి. అలాగే కురుపాండవుల కథకు ఎన్నెన్నో ఉపకథలు భారతంలో వన్నెలు చేకూర్చినవి. కాగా కథా సరిత్సాగరంలో మూలకథ అంటూ జీవత్కథావస్తువు ఒకటి లేదు. అన్నీ ఉపాఖ్యానాలే. అన్నీ కూడా రసనిర్భరమై, నీతిదాయకాలైన కథాగుళికలే. అనేక కథల గుచ్ఛం—కథా సరిత్తులు నిండిన సముద్రం; అందుకనే అన్వర్థమైంది గ్రంథ నామం.

అయితే కథాసరిత్సాగరం దాదాపు మానవుడూహించుకునే ఆదర్శజీవితానికి, 'నేతి నేతి' అన్నట్లు రూపురేఖలు లీలామాత్రంగా చూపిస్తుంది. ఏది కాకపోతే ఏది అవునో, అంతా 'నెగిటివ్'గా వ్యాఖ్యానించుకుంటూ వస్తుంది.

విక్రమార్కునికి భేతాళుడు చెప్పినకథలనీ, పంచతంత్ర కథలనీ దాదాపు విశ్వవాఙ్మయప్రపంచంలోనే అజరామరమైన కథారత్నాలు ఈ కథా సరిత్సాగరంలోవే. ఈ కథాసరిత్సాగరంలో మానవ జీవితానికి అవసరమైన నిజాయితీనిండి నిబిడీకృతం అయింది. కథాసరిత్సాగరం స్వతః ఆంధ్రులదేననే వాదం ఒకటి ఉంది. అయితే కాశ్మీర కవి 'కృషికులపతు'లయిన క్షేమేంద్ర సోమదేవులు విడివిడిగా రచించిన గ్రంథాలే దిగంతవిశ్రాంతలబ్ధప్రతిష్ఠాకలైనవి. కాగా బాలబాలికలకు, మేధ కుదుటపడే "ఫార్మెటివ్ పీరియడ్"లో కథాసరిత్సాగరంలాగా నవజీవనమిచ్చే జ్ఞానౌషధం లేదేమో! అలాగే 'పలుసందియముల దొలచె' ప్రౌఢవయః పరిపాకంలో కూడా ఈ మహాగ్రంథం దారిదివ్వెగా పేరొందింది.

ఈ త్రిమ్ముగ్రంథాలను చౌకగా అందించడమే తమలక్ష్యంగా పెట్టుకొన్న దక్షిణ భాషాపుస్తక సంస్థవారు ఇలాటి ప్రాచీన గ్రంథాలు ప్రజా పరిభాషలో అందించడం అభినందనీయం. తాతగారినాటి అనువాదపు తెలుగులో పెను కథాసరిత్సాగరాన్ని సంగ్రహించి మనోహర సరోవరంగా కుదించి జ్ఞాన విహారయోగ్య మొనర్చిన శ్రీ వేదము వేంకటరాయశాస్త్రి గారికృషి సర్వసర్వత్రా బహుజనోపయోగకారి కాగలదనటంలో సందేహం లేదు.

★

"వేటూరి"

సాలీడు సందేశం

(చిన్నపిల్లల నవల)

ఆంగ్లమూలం: శ్రీ ఇ. బి. వైట్. అనువాదం: శ్రీమాన్ బి. వి. సింగరాచార్య. కల్యాణీ ప్రచురణలు, విశాఖపట్నం-3 పేజీలు 206; వెల రు 1-50.

శ్రీ ఇ. బి. వైట్ ఇంగ్లీషులో రాసిన పుస్తకం. ఇది ఇంగ్లీషు పిల్లలకు ఎక్కువగా ఉత్సాహమిస్తుంది. ముఖ్యపాత్రలు సాలీడు, పందిపిల్ల. మనదేశంలో సాలీడంటే అయిష్టత లేదు. అంతేగాక ఆ పురుగు మీదపడితే శుభమని, కొత్తగుడ్డలు వస్తవని అంటారు. ఇక పందిని చూస్తే అసహ్యం, అయిష్టత అన్నీ వున్నవి. కారణం? మనం చూస్తే పందులు ప్రత్యేకంగా పెంపబడినవి కావు గాబట్టి, బజారు పందులే మనకు కన్పిస్తవి. ఇంగ్లండులోనో? మనం పశువులను పెంచినట్లు ఆ దేశంలో శ్రద్ధగా పెంచుతారు.

పసిపిలలు ఏ జంతువునైనా ఎంత శ్రద్ధగా పెంచుతారో ఫెన్ తనపంది పసికూనను ఒళ్ళో పెట్టుకొని మెల్లిగా పాలు కుడపడం వల్ల తెలుస్తుంది. జంతువులకు కూడా భాష వుంటుందని, వాటికి కూడా విచక్షణా శక్తి, దయాదాక్షిణ్యాలు వుంటవని తెలుస్తుంది. సాలీడు ఈగలను, దోమలను తిని జీవిస్తుంది. విల్బర్ అంటే పంది, "ఏమో! ఇది చాలా చెడ్డ అలవాటు" అంది విచారంగా. జంతువులకు కూడా కొత్త జంతువులు వాటి అవగాహనలోకి వస్తే ఎంత భయమో! వేసవి రోజులను ఈ పుస్తకంలో బాగా వర్ణిస్తారు—పిల్లలకు తినుబండారాలు బాగా దొరుకుతవని. ఎలుకకు నీతి నియమాలు వుండవని బాతులు స్పష్టీకరిస్తవి. క్రిస్మస్ పండగకు పందులను చంపి తింటారు. విల్బర్‌కు కాలం మూడిందని వార్త వచ్చింది. సాలీడు పాపం ఆ పందిని రక్షించాలని కంకణం కట్టుకొని తన సాలెగూడు మీద తన కళాకౌశలంచేత "గొప్ప పంది" అని అల్లింది. ఈపందిలో ఏదో విచిత్రము, ప్రాముఖ్యము మహత్తు ఉన్నదని చంపడం మానివెయ్యడమే కాకుండా ప్రత్యేకత చూపించారు. ఈ విషయం దేశమంతా పాకిపోయింది. అది యాత్రాస్థలమయింది. సాలెగూడు అల్లడం కష్టమని, మనుష్యులు కూడా అల్లలేరని సాలీడు అంటుంది. తరువాత "భీముడు" అని అల్లింది. జంతువుల భాష తెలిసిన ఫెన్ ఈ విషయాలు పూసగుచ్చినట్లుగా ఇంట్లో జనానికి చెప్పితే ఫెన్‌కు మతి సరిగా లేదని డాక్టరుకు చూపారు. డాక్టరు అన్నాడు: "పెద్దవాళ్ళకన్న పిల్లలకు ఈ శ్రద్ధ ఎక్కువ. అందువలన ఆ భాషా చాతుర్యం తెలుసుకొనివుండవచ్చు"నని.

ఇందులో మన ఇళ్ళలో తిరిగే జంతువుల ప్రవృత్తులు చిత్రించారు. మూలంలోనించి సులభశైలిలో ఈ గ్రంథాన్ని అనువదించారు. అట్ట ఆకర్షణీయంగా వుంది. చిత్రాలు చక్కగా ఉన్నాయి.

★


"రా. మూ."

చప్పున చెప్పుకోండి

జవాబులు

1. వాడి.
2. ఎటు నుంచి చదివినా ఒకటే వాక్యం.
3. కృష్ణవేణి, జమున.
4. నగ.
5. నిషా.
6. 'శాంతం'.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty Street, M...



నృత్యవిలాసము

(కదిరి నృసింహస్వామి ఆలయంలోని శిల్పానికి ప్రతికృతి)   చిత్రకారుడు : ఆర్. యస్. శర్మ

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.

తిరిగి [illegible] పూర్తి స్వస్థత చేకూరుతుంది !



పిల్ఫర్-ప్రూఫ్ మూతతోను, క్రొత్త ఎఱ్ఱ లేబిల్‌తోను యిప్పుడు సరఫరా చేయబడుచున్నది.

వాటర్ బరీస్ కాంపౌండ్ టానిక్కును ప్రపంచములో ఆరోగ్యమును వాంఛించు పిన్నలు పెద్దలు అందరూ కూడా ఆరోగ్యము నిచ్చుటలో సాటిలేనిదని పేరొందుటచే విడువక వాడుచున్నారు.

వాటర్ బరీస్ కాంపౌండ్‌లో ముఖ్యమైన పోషక పదార్థములు కలసియుండుటచే సౌఖ్యప్రదమగు జీవితమును ప్రసాదించి మీ కుటుంబమునకు అవసరమైన అదనపు శక్తిని చేకూర్చును

వాటర్ బరీస్ కాంపౌండ్ ఎడతెగని దగ్గు, పడిశములు, శ్వాసకోశపు రుగ్మతలను నివారించును వ్యాధినుండి త్వరితముగా కోలుకొనుటకు డాక్టర్లు దీనిని సిఫారసు చేయుచున్నారు.



ఇప్పుడు వాడుకలో లేని ఎఱ్ఱరాపర్

ఆరోగ్యమునకు హితవైన

వాటర్‌బరీస్ కాంపౌండ్

ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY

ఆంధ్ర సచిత్ర వారపత్రిక



హాస్య నటులు
(సచిత్ర వ్యాసం)

AR

29-7-59

25 న.పై



డోలాఖేల

చిత్రకారుడు: వెల్లటూరి పూర్ణానందశర్మ

19-8-59 సంచిక నుంచీ మరో కొత్త ఆకర్షణ

కార్టూన్ పోటీ

చిత్రలేఖనంలో ఆసక్తిగలవారికి మహదవకాశం



వ్యంగ్య చిత్రలేఖనాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ఆగస్టు 19 వ తేదీ సంచికనుంచీ "కార్టూన్ పోటీ" శీర్షిక ఏర్పాటు చేస్తున్నాము. చిత్రకారుల ఉత్సాహాన్నిబట్టి, వచ్చిన చిత్రాల స్థాయినిబట్టి ఈ శీర్షికను వారం వారం గాని, రెండువారాలకొకసారిగాని ప్రచురిస్తాము. ఈ శీర్షికను జయప్రదంగా నిర్వహించటంలో ఆంధ్ర చిత్రకారులంతా సహకరిస్తారని ఆశిస్తున్నాము.

ఉత్తమ చిత్రానికి

రూ. 12 బహుమతి

బహుమతి పొందని చిత్రాలలో ప్రచురణార్హమైనవాటిని మామూలు పారితోషికంతో ప్రచురిస్తూ ఉంటాము.

కార్టూన్ పోటీ నిబంధనలు

1. కార్టూన్‌లను ఇండియన్ ఇంక్‌తో మాత్రమే డ్రాయింగ్ పేపరుమీదనే వేసి పంపాలి.

2 చిత్రం 10″ × 8″ సైజుకి మించకూడదు.

3. ప్రతి చిత్రానికి వెనుక భాగాన "కార్టూన్ పోటీ శీర్షికకు" అని వ్రాసి, చిత్రకారుని పూర్తి చిరునామా వ్రాయాలి.

4. కార్టూన్‌లోని విషయము, లేఖనము స్వతంత్రమైనవై ఉండాలి.

5. సాధారణంగా తెలుగు జీవితానికి, వాతావరణానికి

6. వ్యాఖ్యానం (కాప్షన్) లేని చిత్రాలయితే మంచిది. వ్యాఖ్యానం అవసరమైతే ఒకటి, రెండు పంక్తులకు మించకూడదు.

7. ఈ శీర్షికపై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. నిరాకరించిన వాటిని త్రిప్పిపంపగోరేవారు తగిన స్టాంపులు పంపాలి.

8. ఒక్కొక్క చిత్రకారుడు ఎన్ని చిత్రాలయినా పంపవచ్చు. ప్రవేశరుసుము లేదు. బహుమతుల నిర్ణయంలో

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 53
సంచిక 43

29-7-59

వికారి ఆషాఢ బహుళ నవమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీథి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:

సాహిణీవారి
"బండరాముడు" చిత్రంలో
సావిత్రి

ఉత్తరాలు

"కథకాని కథ" కానికథ

అయ్యా,

మీరు ప్రచురిస్తోన్న "కథ కాని కథ" శీర్షికను మేము నిజంగా కొంత సంతోషించాము. అయితే ఆ శీర్షిక క్రింద ప్రచురింపబడుతూ వస్తోన్న కథలు మాత్రం ఎందుకూ కొరగాని చెత్తగా వుంటున్నందుకు విచారిస్తున్నాము.

ఎన్. టి. బాబు,
విశాఖపట్నం.]

* * *

ఈ శీర్షిక పాఠకులకుచాలా ఉత్సాహకరంగా ఉంటోంది. కొత్తవారిలో కూడా రచనా శక్తిని, రచనాశక్తినికూడా పెంపొందింపజేయడానికి ఇది బాగా ఉపకరిస్తుంది. ఈ శీర్షికలో ఇంకా మంచి రచనలు వస్తాయని ఆశిస్తున్నాను.

ఎం. కనకదుర్గ—
హైదరాబాదు.]

"కథకాని కథకు" పేరు పొందిన రచయిత లెవరూ రాయటం లేదా?

వి. వి. ఎస్. రెడ్డి,
—నెల్లూరు]

తెలుసుకోదగని విశేషాలా?

'తెలుసుకోదగిన విశేషాలు" అని 15-7-59 సంచికలో ఒక చిన్న వ్యాసం ప్రచురించారు. అందులో "పాంగ్రోష్టు" అనే దానిలో నాకు తెలుసుకోదగిన విశేష మేమీ కనబడలేదు. వ్రాసే టప్పుడు విపులంగా అర్థమయ్యేటట్లు వ్రాయాలి గాని, ఇట్లా పస్పెన్సులో పెట్టి మా ప్రాణా లెందుకు తీస్తున్నారో తెలియటం లేదు. ఇక ముందు నావంటి అల్పజ్ఞానికి కూడా అర్థమయ్యేట్లు చక్కగా వ్రాయగోర్తాను.

పోతుకూచి విద్యాపతిశాస్త్రి
—గుంటూరు.]

రుద్ర ముద్ర

ఆరుద్ర వ్రాత
పెసడుకి మేత.
గళ్ళ నుడికట్టు
ఉల్లి పాయల పెసరట్టు.
ఆయనకిది వ్రాసే తీరిక
ఎప్పుడూ ఉండాలని నా
కోరిక.

కొత్త చినభుజంగరావు
—సంగం జాగర్లమూడి]

* * *

"శ్లేష"గిరి రావుగారు కోరిన విధముగా 15-7-59 వ తేదీ వారపత్రికలో శ్రీ ఆరుద్ర చమత్ "కారం" ఎక్కువగా కలిపారు!

వాడ్రేవు సత్యప్రసాదు
రామచంద్రపురం.

అత్తగారు చదువుతారా?

వి సత్యవతి గారు వ్రాసిన "అనుమానాలు" అను వ్యాసము లోకసహజము గానున్నది. మనిషి అంటే అనుమానపడే నా అత్తయ్య, మా ఒదినగార్లకు దీని మూలము నైనా జ్ఞానోదయము కలుగుతుందనుకొంటాను.

'మోహిని' (భాస్కరపురం.)

(53-వ పేజీ చూడండి)

రాజధాని కబుర్లు

ప్రవీణ్

ఇది - 1959 నెల జూలై

ఆలోచన అనేది చాలా ప్రమాదకరమైనది — కొందరికి! ప్రజలు ఆలోచించడం ప్రారంభించారంటే, తెంగబెట్టకొని ముందరా ఎక్కుతారు. కొన్ని ప్రభుత్వాలు రష్యా, చైనావంటి దేశాల్లో ప్రజలు పూర్తిగా ఆలోచించకుండా చూసేందుకు, ప్రాణాలు నిలబెట్టుకుంటూనే ప్రజల ఆలోచనకి అడ్డుగోడలు చూపిస్తున్నాయి పత్రికలు, ప్రభుత్వం అమెరికావంటి దేశాల్లో కేంద్రంలో ప్రభుత్వంకాని, ప్రజలుకాని ఓకగా ఆలోచించగలిగితే— ఈనాటి పరిస్థితి ఉద్భవించేదే కాదు.

భారతదేశంకూడా ఈ రకంలో 'ప్రజాస్వామ్య' ప్రభుత్వాల కోవకి చెందుతున్నది. కొన్ని ఆదర్శాలను నిర్ణయించుకొని, సమస్యలను పరిష్కరించుకోవడం, ఆ సమస్యలకు సంబంధించిన అన్ని విషయాలను ప్రజలు స్వతంత్రంగా ఆలోచించుకోగల అవకాశం, ఆచరణలో సిద్ధాంతాలు ఎంతవరకు కొనసాగుతున్నా అవకాశాలను తొలగించకుండానే, పనికి వచ్చే వాటిని మార్చుకొని ముఖ్యంగా కొత్త కార్యక్రమాలను గురించి ప్రచారం చేయించడం జరిగింది.

ప్రభుత్వం పాశ్చాత్య సిద్ధాంతాలను అవలంబించాలని అనుకుంటే తగినదే. లేకపోయినా అవసరమున్నదా, లేదా అన్న అనుమానం వచ్చేది. ప్రభుత్వ నిర్మాణం సంపూర్ణంగా ఇలా నిర్వహించబడే 'సామ్యవాద సరళి సమాజం' అనేది వచ్చింది. రెండూ కలిసి ప్రచారం చేస్తున్నాయి, అన్యాయంగా ఆలోచనం చేస్తున్నాయి మొదటి పత్రికలు, తర్వాత — పదేళ్లు గడిచిపోయింది. కొత్తగా 'సహకార సేద్యం' పరదా కొత్తవాటితో మారుస్తూ వచ్చింది. 'సామ్యవాద సరళి సమాజం' అనే స్థలంనుంచి విస్తరింపజేసింది. క్రిందికూడా లేకపోయి, గందరగోళ పరిస్థితి వస్తుంది.

ఇది 1959వ సంవత్సరం — జూలై మాసం! ఆకస్మాత్ సంకోచం, క్రొత్త క్రొత్త సందర్భ గోల లోకం ఎగురుతూ ఉంది!


* * *

ప్రభుత్వం నిర్వహించే ఆర్థిక, రాజకీయ విధానాలను గురించి చర్చించడానికి అప్పుడప్పుడు చర్చావేదికలు స్థాపించడంగా ప్రజల్లో నాయకుల అనుభవాల్ని యథా రాజా తథా (ప్రజా(నాయక)) సమాలోచనలకు ఆధారంగా ఉంచుకుంటున్నారు, విభాగాలలో కలిసి చర్చించినప్పుడు ఈ సమాలోచనలు మంచి ఫలితాలను సాధించి ప్రారంభిస్తాయి.

గతవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలివారి ఆధ్వర్యాన 'ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సమస్యల'ను గురించి మూడు దినాలు చర్చలు జరిగాయి. చర్చలను డా॥ చింతామణి దేశ్‌ముఖ్ ప్రారంభించారు. సర్వోదయ నాయకుడు శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు. మూడురోజుల చర్చల్లోనూ చిన్న, పెద్ద తరహా పరిశ్రమలు, సర్వోదయ దృక్పథంనుంచి పరిశ్రమల్ని వన్య వ్యవస్థ, వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థ, సహకార సేద్యం, ఉద్యోగాలు, భూమి పంపకం ప్రణాళిక — వీటిని సంబంధించిన సమస్యల గురించి 'చర్చలు' జరిగాయి.

ఆంధ్రదేశపు అల్లుళ్ళు

అల్లుడంటే తాడిచెట్టుకూడా నిరాకరంగా వంగుతుందిట దక్షి



ఇటీవల హైదరాబాదులో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ సంస్థ సమితి ఆఫీసు కార్యవర్గం: డా॥ ఎస్. వి. ఖాన్, కోశాధికారి శ్రీ దుగ్గిరాల సత్యనారాయణమూర్తి, అధ్యక్షులు శ్రీ నంబూరి శ్రీనివాసరావు, సభ్యులు శ్రీ బోయినేమన్న, శ్రీ ఎస్ రామారావు.

★ రాజధాని కబుర్లు ★

చింతామణ్ దేశ్‌ముఖ్ విజ్ఞాన భారంతో వినమ్రుడైనవాడు. ఆంధ్ర దేశం వచ్చి కూడా అల్లుడిగా హక్కుల ప్రణాళికలను ప్రకటించనివాడు. ఈ అల్లుడికి మరో అల్లుడు, అతని తోడల్లుడు, డా. ఓంప్రకాశ్ గుప్త కృతజ్ఞతలు తెలిపాడు మొదటిరోజు సమావేశానంతరం.

అవసరాన్ని బట్టి, అవకాశాల ననుసరించి, అభిప్రాయాలను మార్చుకొనే స్వభావం కాదు డా దేశ్‌ముఖ్‌ది. ఆంధ్రప్రదేశ్‌ని గురించి తనకు ప్రత్యేకంగా విషయపరిజ్ఞానం లేదని, అందువల్ల సాధారణంగా దేశాన్ని ఎదుర్కొనే సమస్యలని గురించి ప్రస్తావిస్తానని డా. దేశ్‌ముఖ్ అన్నారు. "నన్ను ప్రారంభోపన్యాసం చదవమని వ్రాశారు. కాని ఆ లేఖ చేరిననాటినుంచి నేను దేశంలో తిరుగాడుతూనే ఉన్నాను. అందువల్ల అవకాశం లభించలేదు కాని—ఇక్కడ ఈ చర్చలకు ముందు ప్రాతిపదిక పత్రాలు కూడా సిద్ధం కాలేదని తెలుస్తోంది ప్రాతిపదిక పత్రాలు తయారుచేయనిదే, చర్చల వల్ల ప్రయోజనం అధికంగా ఉండదు" అని డా దేశ్‌ముఖ్ మొదటే వక్కాణించారు.

డా దేశ్‌ముఖ్ అభిప్రాయాలు పాఠక సోదరుల ఉపయోగం కోసం క్లుప్తంగా మనవి చేస్తాను క్లుప్తం చేయడంవల్ల ప్రయోజనం అల్పం కాకుండు గాక!

* * *

స్వాగతం పలికిన ఉపన్యాసకులు 'జయ్ జగత్' అంటూ తమ ఉపన్యాసం ముగించారు ఆంధ్రప్రదేశ్ సమస్యలను మిగిలిన ప్రపంచానికిచెందిన సమస్యలతో సంబంధం లేకుండా చర్చించడం వ్యర్థం భారతదేశపు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆంధ్ర దేశపు అభివృద్ధి కార్యక్రమ ప్రణాళికను చర్చించాలి ఇదివిధంగా-హీనస్థితిలో ఉన్న మనుష్యులందరి పరిస్థితిని బాగుపరిచే కార్యక్రమంలో ప్రధానమైన భాగంగా దాన్ని చర్చించాలి.

చర్చలకు ప్రాతిపదికగా ఉపయోగపడే సంఖ్యావళి సేకరించకపోవడంవల్ల చర్చా ఫలితం శూన్యతకి దారితీస్తుంది మనం ఎక్కడకేలతమో తెలుసుకోవాలంటే, మనం ముందు ఎక్కడున్నామో తెలుసుకోవాలి. ప్రపంచదేశాల జాతీయాదాయాల సంఖ్యలు ముందు పరిశీలిద్దాం. అన్నింట ఎక్కువ జాతీయాదాయం అమెరికాది అది 1870 డాలర్లు. రమారమి రు 9350 లు అని చెప్పవచ్చు తరువాతిది మన స్నేహితురాలు, కామన్‌వెల్తు సభ్యురాలు, ఇంగ్లండుది— రు 3900 లు తరువాత జపాన్ వస్తుంది రు 950 లతో. ప్రపంచదేశాలలోని అతి పేదదేశాలలో ఉన్నాం మనం. అది మన హక్కు! నిచ్చెనలో క్రింది మెట్టుపై ఉన్నాం. రు 300 లకంటె కొద్దిగా తక్కువ. మనకంటె తక్కువ ఆదాయం ఉన్న దేశాలసంగతి తలచుకోడంవల్ల మన మనసులు కుదుటబడతాయంటే - బర్మాది దాదాపు రు 250 లు పాకిస్తాన్ జాతీయాదాయం మనదానికంటెకూడా తక్కువ కాని-ఆ సంగతి చెప్పకోవద్దులెండి! కష్టాలు అనవసరంగా ఎందుకు తెచ్చిపెట్టుకోవడం?

పెరుగుతూన్న జనాభా

ఏడాదికి నూటికి మూడువంతులు జాతీయాదాయం పెరగాలని మొదట ప్రణాళిక లక్ష్యం. కాని జనాభా నూటికి 1.35 చొ॥న పెరిగింది దానికితోడు మొదటప్రణాళిక ప్రారంభం కావలసిన సమయానికి రెండు సంవత్సరాలతర్వాత ప్రారంభమైంది. కొరియా యుద్ధం యుద్ధానంతర పరిస్థితులు, ఇవన్నీ సమయానికి వచ్చిపడ్డాయి 1917 నాటికి మనదేశపు జాతీయాదాయం రెట్టింపౌతుంది తలసరి జాతీయాదాయం 78 నాటికి కాని రెట్టింపుకాదు జనాభా పెరుగుతోంది కదా మరి?

మొదటిప్రణాళిక అంతంఅయ్యేలోగా మనం సాధింపవలసిన మరో జటిలమైన సమస్య ఉందని తెలిసింది. ఉద్యోగాల సమస్య దేశంలో పనిపూర్తిగా లేనివారితో కలిపి రెండుకోట్ల మొదలు రెండున్నరకోట్ల వరకు నిరుద్యోగులు ఉన్నారని తేలింది. రెండో ప్రణాళికాకాలంలో ఒకకోటికి ఉద్యోగాలు చూపించాలని అనుకున్నాం. కాని జనాభా నూటికి 1.35 చొప్పునకాదు; నూటికి దాదాపు రెండుచొప్పున పెరిగిపోతూందని తెలిసింది. అందువల్ల మనం నాలుగుప్రణాళికలు పూర్తియేలోగా 4 కోట్ల ఏభైలక్షలఉద్యోగాలు చూపించవలసిన పరిస్థితి ఏర్పడింది

మనకి బలంలేదు విదేశీ వ్యవహారాల్లో తప్పిస్తే బహుశః, పరువులేదు ఇతరులమీద ఆధారపడాలి కాని ఎంత గొప్పవ్వన్నదైనా, అమెరికావంటి దేశాలు కూడా నూటికి ఒకటికంటె వాళ్ళ జాతీయాదాయంలో పంచి ఇవ్వవుగదా మనకి? ఆ ఒకటిలో భాగం కోసమే చేతులు చాపుకొని చాలమంది కూచున్నారు. అభివృద్ధి చెందవలసిన దేశాలలో నూట ఇరవై, నూట ఏభైకోట్లమంది ఉన్నారు

అవసరం ఎంత ఎక్కువైతే, మనం అంత ఎక్కువగా కషించాలి మానవ స్వభావం అంటూ ఒకటి ఉంది కాదు అని మార్గాలంటే దేవుడని ప్రార్థించి లాభంలేదు. మానవ స్వభావాన్ని మార్చడానికి మానవ యత్నాలే కావాలి. మంచి అభిప్రాయాలు, ఉద్దేశ్యాలు ఉన్నవాళ్ళకే శక్తి సామర్థ్యాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పడం కష్టం. కొంతవరకైనా బలవంతం చేసి పనులు చేయించుకోవలసి వస్తుందని నా (అంటే డా. దేశ్‌ముఖ్) అభిప్రాయం

ఆస్తి అనేది ఉన్నదని, వ్యక్తులు అయాచితంగా ఆస్తులను సంపాదిస్తారని భావించడం పొరపాటు ఈ కారణంవల్ల ఆదాయప్పన్ను విధించాం డబ్బొచ్చేచోటే పట్టుకుంటుందని భావం. అలా కాదనుకుంది ప్రభుత్వం తర్వాత సంపత్తిమీద పన్ను, ఖర్చుమీదపన్ను అంటూ విధించింది. ఇప్పుడప్పుడు తెలుస్తోంది ఈ విధానం అవలంబించడం పొరపాటని ఎది ఏమైనా, మనిషి తన పరిస్థితి తను మెరుగు చేసుకోడానికి, తను సంపాదించింది పోగొట్టుకోకుండా ఉంచడానికి యత్నిస్తాడని మనం గమనించాలి.

ప్రాజెక్టులున్న ప్రదేశాల్లోనే కొన్ని చోట్ల జాతీయాదాయం ఎక్కువగా ఎక్కువ కావడం, కొన్నికొన్ని చోట్ల చాలా తక్కువగా ఎక్కువ కావడం గమనించాలి—అన్నారు డా దేశ్‌ముఖ్

సంస్కృతీ సంవర్ధక సమితి

రాజధాని నగరంలోని సాంస్కృతిక సంస్థలకు మరో సంస్థ తోడుగా వచ్చి నిలిచింది. అది ఆంధ్ర ప్రదేశ్ సంస్కృతీ సంవర్ధక సమితి లక్ష్యాలు ఉత్తమమైనవైనా, లక్ష్య సాధనకు ఎన్ని సంస్థలేర్పడినా మంచిదే 'ఆంధ్ర సచిత్ర వార పత్రిక' ఈ క్రొత్త సాంస్కృతిక సంస్థకు స్వాగతం పలుకుతూంది.

నగరంలో రచయితల సంస్థలు ఇదివరలో చాలా ఉన్నాయి. సంస్థలున్నాయంటే, రచయితలు కూడా ఉన్నారనే కదా అర్థం? రచయితలు సాధారణంగా—కోప్పడకండి!—వ్యక్తులు కనుక విభిన్న మనస్తత్వాలు, దృక్పథాలు కలవారు.

కాగితంపై సిరా ఒలికించిన ప్రతీవ్యక్తీ రచయితగా భావింపబడే ఈ రోజుల్లో, రచయితల సంస్థలు సాధ్యమైనంత ఎక్కువ మందిని తమ సభ్యులుగా చేసుకోవాలని ఆరాటపడ్డంలో ఆశ్చర్యం లేదు. విభిన్న దృక్పథాలు గల రచయితలు ఒకే సంస్థలో సభ్యులై, దృక్పథాల సంఘర్షణలోపడి తమ ఉత్సాహాన్ని చల్లార్చుకోవడం, సంపుకోవడం జరుగుతూంది. ఈ దృక్పథంనుంచి కూడా, ఒకేరకమైన అభిప్రాయాలు గల రచయితలతో సంస్థ లేర్పడడంలో ఔచిత్యం ఉంది.

ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ సంవర్ధక

సమితికి కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ నంబూరి శ్రీనివాసరావు అధ్యక్షులు. ఈ సమితి కార్యదర్శి కాక ఎం ఎ ఖాన్. కుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, బోయి భీమన్న, ఎస్ రామారావు, వి జానకిరామరాజు, వి వీరాస్వామి రాజు, జి కృపాలనీ ప్రభృతులున్నారు

శ్రీకృష్ణజన్మస్థానం చెప్పిన కథలు

"ఆ ప్రవీణ్ ఎక్కడ?"—అంది శ్రీకృష్ణజన్మస్థానం క్రిందటి వారం హఠాత్తుగా

ఈ ప్రశ్న విన్న నృసింహా జన్మస్థానం స్తంభించిపోయింది. తేరుకొని అంది వెటకారంగా "ఎక్కడైతేనే మాత్రమేం? నీకు మాత్రం దూరంగానే ఉంటాడు!"

"చెప్పాలంటే, నీకు పుణ్యముంటుంది రాజధాని పౌరులకి ప్రత్యక్షంగా సంబంధించినకథలుకొన్ని వున్నాయి. చెప్పాలి అతని ద్వారా" అంది శ్రీ కృ. జ. స్థా అనునయంగా


"ఆకథలేమిటో నాకు చెబుతూ—నేనూ వింటాను" అంది నృసింహాజన్మస్థానం శ్రీకృష్ణ జన్మస్థానం చెప్పడం ప్రారంభించింది

ఒకటో కథ

"దొంగలు రకరకాల వేషాలు వేస్తూంటారు కోటివిద్యలు కూటికొరకే అన్నారు. కూటికొరకే కోటి వేషాలు కూడా మన రాజధాని నగరంలోని గూన్ బావులీ ప్రాంతంలో ఒక మసీదుంది ఆ మసీదులో గత ఎన్నాళ్ళుగానో ఒక భిక్షుకు నివసిస్తున్నాడు పెరిగిన గెడ్డం, ఏదో ఆలోచిస్తున్నట్లు కనిపించే కళ్ళు, పాత క్రిస్మిస్ బుష్‌కోటు, ఇరవైరూపాయలదాకా ఖరీదు చేసే లుంగీ పైన ఖరీదైన గళ్ళరుమాలు రోజుకి ఐదుసార్లు తప్పకుండా నమాజు చేసేవాడు

"అతన్ని చూసినవాళ్ళంతా అతనెవరో అరబ్బు దేశంనుంచి దిగివచ్చిన మతాచార్యుడని అనుకునేవారు వంగి, వంగి సలాములు చేసేవారు అతడు దగ్గర్లోనే ఒక గది తీసుకొని ఉండేవాడు ఆ ప్రాంతంలో చిన్నవీ, పెద్దవీ వస్తువులుపోడం ప్రారంభించినా, ఈ భిక్షుణ్ణి ఎవరూ అనుమానించలేరు సహజమే కదా మరి?

"ఇదివరా అక్షన్ హాల్ లో పోలీసులకి ఒక సారి కొన్ని తస్కరించబడిన వస్తువులు దొరికాయి నగర నేరాన్వేషణశాఖ అసిస్టెంటు



ఘులాం మహమ్మూద్ ఖాన్
కూటికొరకే కోటి వేషాలు

కమీషనర్ శ్రీ జి హనుమంత్ నాయుడు అనుమతితో, పరిపాలనాశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ అబ్దుల్ మజీద్ ఖాన్ నిఘావేశారు. వస్తువులమ్మేవారనుకొని, గెడ్డం దువ్వుకుంటూ డబ్బుకోసం వచ్చాడు ఈ భిక్షుకు నిలేసి అడిగితే—"ఇదెంతఘోరం? అల్లా క్షమిస్తాడా మిమ్మల్ని?" అన్నట్టు ఎదురుప్రశ్నలు వేశాడు

"అతని ఇల్లు సోదా చేస్తే గోడగడియారం, సైనోక్యులర్స్, రకరకాల వస్తువులు రూ. 1350 ల విలువకలిగినవి దొరికాయి ఇవికాక ఖైరతాబాదులో దొంగిలించిన పదహారు వందల రూపాయల విలువకలిగిన డైమండ్స్ అతికిన దుద్దులు దొరికాయి."

నృసింహాజన్మస్థానం భూకంపం వచ్చినట్టుగా నిలువెల్లా వణికిపోయింది. "అతని పేరు?" అంది. "అతనిపేరు ఘులాంమహమ్మూద్ ఖాన్. 27 సం॥ వయస్సు. గుల్బర్గాలో పింఛన్ తీసుకొన్న ఒక సిరస్తదారుకొడుకు. ఇదివరలో గుల్బర్గాలో మావాళ్ళింట్లో చాల కాలం ఉన్నాడు ఇప్పుడు దాదాపు పది దొంగతనాల వివరాలు దొరికి, పదమూడు, మూడు కలిపి పదహారు నెలల శిక్షకు పడి వచ్చాడు ఈ వారం" అంది శ్రీకృష్ణజన్మస్థానం.

"మనుష్యులింత ఘోరంగా ఉంటారా?" అంది నృసింహాజన్మస్థానం.

"పిల్లల్ని ఎత్తుకుపోయేవాడి సంగతి చెబుతాను విను. ఇంకా ఎంత ఆశ్చర్యపడిపోతావో?" అంది శ్రీకృష్ణ జన్మస్థానం. ★

యూరప్ యాత్రానుభవాలు:

ఇటలీ - ఇండియా భూస్వామ్యంలో సామ్యాలు

ప్రాచీనవైభవం-దాదాపు ఆ మాటలోనే ఏదో మధురానుభూతి ఉంది అటువంటి ప్రాచీనవైభవం అనుభవించి అదే శాశ్వతమని భ్రమించి నశించిపోయిన ఎన్ని నగరాలు! ఆఖరుకు మన రాజధానీ నగరం ఢిల్లీ చూడండి ద్వాపరంలోని శ్రీకృష్ణ పరమాత్ముని కాలంనుంచి, అంటే మన ఐతిహాసిక స్వర్ణయుగంనుంచి మహార్దశననుభవించిన మహానగరం. నేటికీ ఢిల్లీనగరానికి మహా వైభవం అనుభవిస్తున్నది. 'రోమ్'! ఎంతో ప్రాచీన వైభవం అనుభవించింది యూరప్‌లోకల్లా ప్రాచీన నగరం ఏథెన్స్‌ను మినహాయిస్తే సీజర్ ప్రభువుల నాటి 'రోమ్' నగరం ఇక్కడే అతి ప్రాచీనమైంది క్రైస్తవమత ప్రభలు అప్పటికింకా యూరప్‌లో అలముకోనే లేదు

రోమ్ నగరాన్ని గూర్చి చిరకాలంగా మూడు సూక్తులు వినవస్తున్నాయి అందులో రోమ్‌లో ఉండగా 'రోమనుల్లా' గానే ప్రవర్తించు అనే సూక్తి ఒకటి. మరో ముఖ్యమయిన సూక్తి ఉంది బహుశః ఈ సూక్తి మన ప్లానింగు కమిషన్ (ప్రణాళికా సంఘం) సభ్యులు గుర్తుంచుకోవడం యుక్తమేమో. 'ఒక్క రోజులోనే రోమ్ కట్టలేరు' అనేదే ఆ ముఖ్యమయిన సూక్తి అయినకాడికి 'రోమే' వెలసినట్లయితే మనం యీనాడు రోమ్‌ను గూర్చి మాట్లాడుకునే ఆస్కారమే వుండేది కాదేమో!

విమానాశ్రయంలో దిగి ఆ పురాతన నగర ప్రాంతంలో కాలు మోపేసరికి అదొక ఘన కార్యంలాగానే నేను ఫీలయ్యాను. కస్టమ్స్ ఎన్‌క్లోజర్ లోంచి బయటికి వస్తుంటే వెనకనుంచి ఎవరో పిలిచారు. తీరాచూస్తే ఎవరో కాదు—పాన్ అమెరికన్ ఉద్యోగిని! విమానంలోంచి నేను దిగేటప్పుడు నా సామానులన్నీ సంబాళించి పెట్టి మరీ సాగనంపిందామే. పాన్ అమెరికన్ కారుదాకా తీసుకుపోయింది. తరవాత నేను ఆ కారులో బసచేసే హోటలుకు వెళ్ళిపోయాను.

కొన్ని ముఖ్యవిషయాలు అనుపదం అనుక్షణం నేను స్వదేశం విడిచినప్పటినుంచీ గ్రహిస్తున్నాను వాటి కొత్తదనం గ్రహిస్తున్నాను. పేరునుబట్టి ఏ హోటల్నీ మనం మంచి చెడూ అని నిర్ణయించలేం అసలు హోటళ్ళను పేర్లతోను గుర్తించనూలేము.

నేను యూరప్‌లో ఒకసారి ఒక ప్రసిద్ధమైన హోటల్లో బసచేశాను ఇక అక్కడి భోజనం- 'ముక్కు ముకులించుకునే వాసన —జిహ్వకు చలి వేసే' చల్లదనం— కుంచులా ఉంది. కొవ్వు వాసన ఈసారి మా స్నేహితులు పాపం నాకోసం రోమ్‌లోకల్లా ప్రశాంతమైన హోటల్ నే చూపించారు చాలా చక్కని భోజన సదుపాయాలు, మంచి 'సర్వీసింగ్'. అక్కడ ఫరవాలేదనిపించింది మొత్తంమీద ఇటలీలో సరసమైన ధరకే సమృద్ధిగా భోజనం- పైగా ఆకలికూడా బాగా వేస్తుంది

యాత్రికుల సహకారంగా యూరప్‌లో పనిచేస్తున్న టూరింగ్ సంస్థలు చాలా సమర్థంగా పనిచేస్తున్నమాట వాస్తవం. భూస్వామ్యకాలం సముద్రయానాలనీ సాహసమైనంత సంతృప్తికరంగా ఈ సంస్థల యాజమాన్యాన జరుగుతున్నవి.

శ్రీ కృష్ణ

ఇక ఇండియా ఇటలీ ఈ రెంటికీ కొంత కొంత ప్రజాస్వామ్యంలో సామ్యం కనిపిస్తూ వుంది

నాగపూర్‌లో పెజంటుకు, పెజంటుగా, సహకార వ్యవసాయ తీర్మానం కాంగ్రెస్ ప్రసాదించింది. కృషీవుల పక్షపాతిత్వం వహించి నాగపూర్ కాంగ్రెస్ మహాసభికులు త్రిమూర్తులయిన బ్రహ్మ, విష్ణు మహేశ్వరులనదగిన నాయకులు భూవసతికి గరిష్ఠ పరిమితి, సహకార వ్యవసాయ సంస్థలు, ప్రభుత్వపరంగా ఆహారధాన్యాల టోకు వ్యాపారం అనే 'సూత్రాచరణ' సూత్రాలు రూపొందించారు.

భూ గరిష్ఠ పరిమితి తప్పకుండా ఆహారధాన్యాలు అదనంగా పండించలేకపోవచ్చు సేవా సహకారసంస్థలు కృషికులను 'కృషిం'చేలా కాక కృశించేటట్లే చేస్తాయేమో చెప్పలేం. ఇక ఆహారధాన్యాల విక్రయంలో ప్రభుత్వ జోక్యం లౌక్యం కాదు అది విధ్వంసకీటకాలను చెలరేపుతుంది ఇవన్నీ ఏకరువు పెట్టటం సందర్భం కాకపోయినా— అసందర్భమూ కాదు. ఇటలీకూడా ప్రణాళికాబద్ధంగానే భూవసతి గరిష్ఠప్రమాణాలు నిర్ణయించి ప్రయోగాలుచేసి చూసింది భారతి ప్రణాళికకు దానికి కొన్ని తేడాలున్నయ్.

ఇటలీలో వ్యావసాయికంగా గరిష్ఠపరిమితి కొన్ని ప్రాంతాలకే పరిమితంచేసి పరిశీలించి చూశారు కాగా ఇదివరలోనే సాఫీగా సాగుతున్న సాగుబడిపొలాలకు ఇది వర్తింపచేయలేరు. భూవసతిలేని కూలీలకు కేటాయించిన చిన్న చిన్న భూఖండాలసరసనే భూస్వాములకుల పెద్ద భూఖండాలనుకూడా స్వేచ్ఛగా సాగుబడి చేసుకోడానికి ఇటలీ ప్రభుత్వం అనుమతించింది

ఇక యీవిధంగా బీద కృషికులకు కేటాయించిన చిన్న భూవసతులు ముప్ఫయి సంవత్సరాలలోగా విక్రయించుకోరాదని ఆంక్ష విధించింది

తలవని తలంపుగా ఇటువంటి వ్యవసాయ క్షేత్రం ఒకటి నేను చూడటం తటస్థించింది. పరిమితమైన సాగుబడిపొలం అందులో చక్కని కుటీరం రైతు భార్యా పిల్లలతో అవసరాలున్న పొలంతో, అంతులేని ఆనందంతో హాయిగా కాలం గడుపుతాడు ఆ కుటీరంలో. ఎంతశుభ్రత! వంటయిల్లు అద్దంలాగా ఉంది. ఇక ఆ కుటీరంలో కృషీవలాంగన నిశ్చింతగా తనకేమున్నట్లు పరిసరాలు పైరులు చూసుకుంటూ ఆనందంతో కాలంగడుపుతుంది. దాదాపుఅంతటశాంతిని ఆనందాన్ని మన కృషి, కులం కూడా పొందేది మరి ఎప్పటికో అనే ఆశాలాపన, ఊహాగానం లోలోపల వినిపిస్తుంది

భారతదేశానికి, ఇటలీకిగల కొన్ని సామ్యాలు చూపించడానికిగాను ఇటలీలోని కొన్ని పరిస్థితులు వివరిస్తాను

ఇటలీలో కృషికులకు సంవత్సరం మొత్తంమీద వాతావరణపరిస్థితులనుబట్టి పని ఉంటుంది. ఎప్పుడు పని ఉంటుందో, ఎప్పుడు ఉండదో, చెప్పడం కష్టం. లెక్క ప్రకారం వ్యావసాయిక కార్యకలాపాలు అంగుకనే జరుగవు ఏట మొత్తం మీద 100,120 రోజులకైనా పొలంపని ఉండదు ఎరువులమేత పైరు మినహాయిస్తే ముఖ్యమైన పంట గోధుమ చెట్లపెంపకం చాలవరకు ముఖ్యంగానే ఉన్నది. కాకపోతే అక్కడక్కడ కొద్దిపాటి ఆదాయం తెచ్చే ఆల్‌మండ్ అవిసె, చెట్ల పెంపకం చేస్తున్నారు కాగా భూసంస్కరణల మూలంగా ఎస్టేట్లు భూములు (అధికంగా ఉన్నవి) ప్రభుత్వం తీసుకుని పెంపకంతో స్వతః బీదవాడైన కృషికుడు తన చిన్న భూపరిమితికి తగిన వ్యవసాయ సామగ్రిని కొనలేకపోవడం, దానిపై జీవించలేక

పోవడం జరుగుతున్నది ఇక భూఖామందులు వ్యవసాయ విజ్ఞానంలో 'మందులు'—వారు తరతలనాటి పాతపద్ధతులలో సాగుబడి చేస్తారు సరిఅయిన వస్తుసామగ్రి లేక భూపరిమితి ప్రకారం జరుగుతున్న వ్యవసాయం దెబ్బతింటున్నది

ప్రభుత్వ భూస్వాధీన కుంభకోణంలో ఎన్ని సమస్యలున్నాయో నిజానికి ఇటలీ ఒక తార్కాణం, కొన్నిచోట్ల ఈ భూమి పెద్ద ఉమ్మడి ఖండాలుగా, మరి కొన్ని చోట్ల చిన్న సిలికలుగా చెక్కలుగా స్వాధీనం అయింది మారెమా 'పో' డెల్టా ప్రాంతం, ఫ్యూసినో సైలా మైదానం, అపూలియా, కాలాబ్రియా, సార్డీనియాలలో అధిక భూఖండాలు అసంఖ్యాకంగా ప్రభుత్వ పరం అయినవి సిసిలీద్వీపం ప్రాంతాల్లో ఇందుకు విలోమంగా చిన్న చిన్న భూఖండాలు, 300, 400 హెక్టేర్స్ వైశాల్యం గల 'నేల తునకలు' స్వాధీనమయినవి

ఈ వ్యత్యాసంవల్ల భూసంస్కరణలపై మాత్రప్రాయంగా ఉన్న విశ్వాసం, ఆచరణ విషయంలో దీర్ఘ నిశ్వాసంగా మారింది ఇది ఇటలీ 'లీలాపురాణం' గా త్రోసివేస్తే, మనకు గుణపాఠం కరువుకావచ్చు ఇక ప్రభుత్వం ఈ విషయంలో జాగ్రత్తగా సూటిగా ఉన్నది భూఖండం కావలసినవారు ప్రభుత్వానికి ఒక దరఖాస్తు పెట్టుకోవాలి. వ్యవసాయ పరిశీలకుడు (అగ్రేరియన్ ఇన్‌స్పెక్టర్), దరఖాస్తును పరిశీలించి 'కిస్తీ' నిర్ణయించి కాస్తాకాస్తో ప్రభుత్వ సహాయంతో తథాస్తు అంటారు దరఖాస్తుదారుని తలనుబట్టి, యోగ్యతలనుబట్టి ప్రభుత్వం ఆమోదిస్తుంది.

దీనితో మునుపు వ్యవసాయకూలీలుగా ఉన్నవారు స్వయంకృషికు లీనులవుతున్నారు వీరిని వ్యవసాయ యజమానులుగా అక్కడ ప్రభుత్వం పేర్కొంటున్నది

ఇదివరకటి వ్యవసాయ కూలీలంతా ఈ కొత్త తరగతికి మారినా, స్థితిగతి మారక 'మిశ్రమ'శాఖ మరోటి బయలుదేరింది. వీరు ఇటు వ్యవసాయ కూలీలూ కారు, అటు వ్యవసాయ యజమానులూ కారు. ప్రభుత్వ యాజమాన్యం క్రింద నిపుణులయిన వ్యవసాయకూలీల సాగుబడి కౌశలం నాశనం అయిపోతూ వచ్చింది. పై ఆజ్ఞల ననుసరించి చేయవలసిందేగాని, తమ నైపుణ్యం ప్రదర్శించే అవకాశం అట్టే లేదు వారం వారం ప్రభుత్వం వీరికి భత్యా లిస్తుంది. కుప్పలనూర్పిళ్ళదాకా పొదుపు చేయడం, ఋణాల కోరడం జరగకుండా వారం భత్యం వారంతోనే సరిపెట్టుకోవాలనే అంతు కొంతఉంది. మరి ఎన్నో దీర్ఘకాలిక వ్యవసాయ పథకాలు వ్యవసాయదారుని మనస్సులోఉన్నా ప్రభుత్వ నిరంతర జోక్యంతో వాటికి అదనుపోయి, భూమికి పదనుపోయి పంటలు దెబ్బతినడం, దానితో తన తక్షణ భంగురావసరాలు చూసుకోవడం, ముఖ్యపంట అయిన గోధుమ పండించడం రైతుకు విధ్యుక్తం అయినవి. దీనివల్ల ఇక్షులతలు (వైన్‌ప్లాంట్స్), అవిసె మొక్కలు, ఆల్‌మండ్ వృక్షాల, వీటి పెంపకం చూసే తీరిక రైతుకు లేకపోయింది. ఆర్థిక విలువలు గుర్తించి, నిత్యావసరవినియోగ విషయాల వెలుగులో మాత్రమే రైతులు ఈ వ్యవసాయ క్షేత్రాలను కనిపెట్టుకు కాలంగడపడంతో ప్రభుత్వ ప్రణాళిక—నాలిక కొరుక్కోవలసిన స్థితికి వచ్చింది

ఏరోజు కూలీడబ్బులు ఆరోజు టకాయించి పుచ్చుకుని ఉత్సాహం ఖిరాయించుకునే పేద వ్యవసాయ కూలీలకు, ఉత్పత్తి, వ్యవసాయం, ఏటిపోడుగుపాటు నిరీక్షణ, ధనేషణ చాలాబాధకరంగా భారంగా పరిణమించాయి ఇక చేతికివచ్చిన ధాన్యం కస్కర్తికి అమ్ముకునే తొందర మినహాయించి, ధరవరలు పరిశీలించి నిదానించి విక్రయించుకొనే ఓపిక, తెలివీ కూడా వీరికి లేవు

ఇటువంటి రైతులకు సరిఅయిన అజమాయిషీ—అంటే మార్గదర్శకత్వం; సహకారం—అంటే సలహా, సానుభూతి; అవసరం. ముందు వ్యవసాయక్షేత్రజ్ఞుడుగా అతను మారడానికి తగినశిక్షణ, అయిదారేళ్ల అనుభవం అవసరం, మానసిక పరివర్తన కష్టసాధ్యం. అడుగుపెట్టబోయే కొత్తఅనుభవాలతోపాటు మానసికంగా రైతు మారేలాగా తరచు అతనికి శిక్షణ కావాలి. అంతేగాని ప్రభుత్వం ఉదారంగా భూములు కట్టబెటినందువల్ల లాభం ఏమాత్రం లేదని ఇటలీలో తేలింది. పైగా వారిని ఒకచేత్తో ఇలాఖా 'మందులను' చేసి ప్రభుత్వ పర్యవేక్షకులను నియమిస్తే, వెనుకటి గుమాస్తా, మేస్త్రీల క్రిందకూలీలుగా పనిచేసిన స్వభావమే అలవడుతుంది ప్రభుత్వ కూలీలుగా వీరు మారిపోతారుగానీ, స్వతంత్ర వ్యవసాయదారులుగా మారరు యీ పేదరైతులు. అసలు దీనితోనే ఇటలీలో భూసంస్కరణం పుట్టింది.

కనుక పై అనుభవాల వెలుగులో చూసి, మానవప్రాతిను ప్రతిసంస్కరణలోనూ నిగూఢంగా పరిశీలించి అమలుచేయాలి లేకపోతే అలవాటులేని అవుపోసనపడితే మూతి మీసాలు తెగకాలినట్లు పరిణమిస్తుంది ప్రణాళికాంగాను లక్ష్యం (సశేషం)

చంద్రమ్మ స్వయంవరం

సందెచీకట్లు నలుమూలలనుంచి కమ్ముకొస్తున్నాయి. చెట్లమీద పక్షుల కిలకిలారావాలు చెలరేగుతున్నాయి. రైతు జనం ఎక్కడివారక్కడ పొలాలనుండి మెల్లగా పదాలు పాడుకుంటూ యిండ్లకు చేరుకుంటున్నారు.

గ్రామపంచాయతీబోర్డు బంట్రోతు నిచ్చెన బుజంమీదేసుకుని ఓచేత్తో కిరసనాయిలుడబ్బా పట్టుకుని తనపని ఆ గ్రామంలోనున్న ఒక్కొక్క దీపస్తంభం దగ్గిర నెరవేర్చుకుంటూ వచ్చేస్తున్నాడు.

ఆ సమయంలో, ఆవూరి చెరువులోంచి వయ్యారంగా బిందె నడుమీద పెట్టుకుని, ఒక చేతిని ఎందుకేనా మంచిదన్నట్లు బిందెకానించి రెండో చేతిని విసురుగా వూపుకుంటూ చంద్రమ్మ వస్తున్నది.

చెరువుగట్టు కోసం వాళ్ళు వేయించిన కొత్తగోడ్డు మలుపుదగ్గరకొచ్చేసరికి మలుపు దగ్గరున్న మర్రిమాను పక్కనుంచి ఎవరో వచ్చి ఆమె చెయ్యిపట్టుకున్నారు.

దాంతో ఆమె కెవ్వున కేకవేసి రివ్వున చెయ్యిరుళాయించి విడిపించుకొని ఆ చేత్తోనే తనచెయ్యిపట్టుకున్న వాడిచెంప చెళ్ళుమనిపించింది.

ఆమె చెయ్యిపట్టుకున్న దెవరో కాదు పోలయ్యమామ కొడుకు నరిసిగాడే "ఏరా? నీకొచ్చినపోగాలం! వూళ్ళో తిన్నగా బతకనలసినవాళ్ళం లేరేటి నీ కెకసక్కాన్కి? చేతనయితే చెంపకటి చెయ్యాట్టికో అంతేకాని ఒంటరిదాన్ని చెరువుకొస్తే చెంగుచాటునుంచొచ్చి చెయ్యట్టుకుంటావా? దొంగ సచ్చినోడా!" అంది చంద్రమ్మ ముక్కు తిప్పుకోకుండా. "ఓయబ్బో! ఏంకోపం పొడుసుకొచ్చిందే నీకు?" అన్నాడు నరిసిగాడు.

"మా అమ్మమ్మతో చెప్పి నీపక్క తిరగదన్నిత్తా సూడు" అని పయిటకొంగు నడుం చుట్టూ చుట్టి నడిచిపోయింది.

"ఓలె ళ్ళే! నీలాంటోళ్ళని శానామందిని సూసినోళ్ళే!" అంటూ తలపాగా చుట్టిన తువ్వాలు గులిపి బుజంమీదేసుకుంటూ, పోబోయాడు నరిసిగాడు.

"అదే! అదే! సూసినావు కొబ్బట్టే నా పక్షాన కూసే నూర్గురుగాని తిరగదన్నేటి దగుకున్న నేటి ఈ సింద్రమ్మ? మరిడమ్మ మనవరాల్ని జాగర్తగా సుసులుకో" అంటూ వాడేదు నేగి లెక్క చెయ్యకుండా అక్కణ్ణుంచి యింటివేపు వెళ్ళిపోయింది.

అది వెళ్ళిపోయిన దారివేపు కనుచూపుమేరవరకు చూసి చిన్ననవ్వు నవ్వుకుంటూ తనదారిని తను పోయేడు నరిసిగాడు.

* * *

చంద్రమ్మ వెళ్ళి వాళ్ళమ్మమ్మ మరిడమ్మతో జరిగినసంగతంతా చెప్పింది. దాంతో మరిడమ్మ తోకతొక్కిన తాచులాగ లేచి "నా మనవరాలి ఒంటమీద చెయ్యెయ్యగల మగాడెవడున్నాడు? ఆ నరిసిగాడి మక్కెలిరగదన్నిస్తాను, సూసోక్క ఈ మరిడమ్మ తడాఖా!" అంటూ శివమెత్తినట్లాడ్డం మొదలెట్టింది మరిడమ్మ. అప్పుడు చంద్రమ్మ మెల్లిగా వాళ్ళమ్మమ్మను శాంతపర్చి "అది కాదే? అంత ఒళ్ళు లేని పేముంటే పెళ్ళిసేసుకుని ఏలుకుంటే నేనుమాత్రం ఒద్దన్నానేటి? అంతేకాని

జి. నరసింహశర్మ

చెరువు కెళ్ళినపుడు చాటునుంచొచ్చి చెయ్యట్టుకుంటే సిగ్గెయ్యనేటిమరి అందుకలా కొట్టేనుకాని" అంది మనస్సులో వాడిమీదున్న ప్రేమకనబరుస్తూ, ఆ మాటల్లో వాణ్ణి అప్పుడు కొట్టినందుకు విచారంకూడా వ్యక్తంచేసిందామె.

"పెళ్ళిమాట తరవాతసూద్దాం కాని ఆడు సేసిందిమాత్రం తప్పు. చెరువుకెళ్ళిన ఆడపిల్ల చెయ్యట్టుకుంటాడా," అంటూ మొదలుపెట్టి చంద్రమ్మను తీసుకుని పక్కవీధిలోవున్న పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగారి యింటికెళ్ళింది.

జరిగిన సంగతంతా విన్న ప్రెసిడెంటు పోలయ్యని, నరిసిగాడిని వెంటనే రమ్మని కబురంపేడు.

అప్పుడు చంద్రమ్మ ప్రెసిడెంటుగారితో "అదికాదయ్యగోరూ? అంత వల్లమాలిన పేముంటే చేతనయితే సెంగుకట్టి సెయ్యట్టుకోమనండి," అంది.

ఆ మాటలు విన్న ప్రెసిడెంటుకి నవ్వొచ్చింది "అయితే నీకు వాణ్ణి పెళ్ళిచేసుకోవటం యిష్టమేనన్నమాట చూశావా మరిడమ్మా! నీ మనవరాలు స్వయంవరం పెళ్ళి చేసుకుంటున్నది" అన్నాడు.

"ఎటబాబూ! ఎలాకోళం," అని ముసిముసి నవ్వులు నవ్వింది చంద్రమ్మ. మరిడమ్మ ప్రేమగా ఆమె తల నిమిరింది.

ఇంతలో నరిసిగాడు, పోలయ్య ప్రెసిడెంటుగారి బంట్రోతు వెనకాతల "ఏం గొడవ జరుగుతుందో" అన్న భయంతో వచ్చారు.

వస్తూనే "దణ్ణాలయ్యగోరూ" అన్నారిద్దరూ ఒక్కసారి.

"ఏంరా? నరిసిగా! నువ్వు చేసిన పనేమైనా బాగుందిరా?" అని గట్టిగా అడిగేడు ప్రెసిడెంటు.

"అది కాదు బాబూ," అని భయంచేత వణుకుతున్న గొంతుకతో ఏదో చెప్పబోయేడు.

"ఏమిటరా అది కాదు! అలా ఆడపిల్లల్ని అల్లరి పెడుతున్నావని పోలీసు రిపోర్టిస్తే జెల్లో వేసాగ తెలిసిందా?' అని ఓ చిన్న లెక్చర్లా చెప్పకెడుతూవుంటే, పోలీసులన్నమాట వినేసరికి చంద్రమ్మ గుండె ఆగినంతపనయి, "నరిసగాడిమీద ఎందుకు అందరికీ చెప్పేను? ఎలాగూ వాడు చెయ్యట్టుకున్నందుకు చెంపదెబ్బ కొట్టేనుకదా" అని మనస్సులో తన్ను తను తిట్టుకుంది.

"ఏదో దొరగోరు! కనికరించండి తెలియక తప్పు సేశాడు ఇంకెప్పుడూ యిలా జరగకుండా నే సూసుకుంటా," అని పోలయ్య ప్రెసిడెంటుగారిని బతిమాలుకున్నాడు.

"ఒరే నరిసిగా! నువ్వు చంద్రమ్మని పెళ్ళిసేసుకోవాలంటె అది ఓ చిన్న పరీక్ష పెట్టింది ఆ పరీక్షలో నెగ్గితేనే నిన్ను పెళ్ళి చేసుకుంటుంది, లేకపోతే నీపనంతే," అన్నాడు ప్రెసిడెంటు.

"ఏటా పరీక్ష బాబూ?" అన్నాడు ఆత్రుతగా నరిసిగాడు.

జోక్సూత్రం

తండ్రి: "ఒరే రామూ! 'అ' పక్కన సున్నా పెడితే ఏమవుతుందిరా?"

కొడుకు: "అం అవుతుంది నాన్నా"

తండ్రి: "ఒకటి పక్కన సున్నా పెడితే?"

కొడుకు: "ఒకటిం."

"ఏమీ లేదు. చెంగుకట్టి చెయ్యి పట్టుకో మంది!"

"అప్పుడే చెంపదెబ్బ కొట్టినప్పుడు ... అంది అయ్యగారూ", అని అమాయకంగా అది కొట్టినట్టు బయల్పెట్టేశాడు నరిసిగాడు.

ఆమాట వేసరికి చంద్రమ్మ గర్వంగానూ, జాణగానూ కూడా వాడివేపు చూసింది.

"సరేబాబూ! రేపు పున్నానికే దాని కొళ్ళో పుస్తెకడతాను. చూస్కోండి", అన్నాడు నరిసిగాడు.

"ఛీ, సూద్దువు నేరా?" అంటూ తుర్రున పారిపోయింది చంద్రమ్మ.

"సూగువుగాని, సూగువుగాని నర్సిగాడి తడాఖా" అంటూ శెలవుపుచ్చుకొని వెళ్ళి పోయాడు నరిసిగాడు. ప్రెసిడెంటు నవ్వు తున్నాడు.

చెంగు కటడమంటే ఆమెకు తెలియ కుండా ఆమె చీరకొంగుకి వాడిపైమీద కండువా కొంగుకటాలన్నమాట. అది ఎవరి దగ్గర సాధ్యమయినా అవచ్చుగాని చంద్రమ్మదగ్గర సాగదు. ఆమెకి కొంచెం దూరంలో సూదిపడినా చప్పుడు పసికట్టే స్తుంది. అందుకే ఆ ఊరివారందరు దాన్ని పాముచెవుల్ది అంటారు.

* * *

నరిసిగాడికి ఏం తోచటంలేదు. పున్నం లోపున పుస్తె కడతానన్నాడు. ఏదోలా సాధించలేక పోతానా అన్న మొండి ధైర్యంతోవున్నా రోజులు గడిచిపోతూ వుంటే బెంగ హెచ్చు కాజొచ్చింది సాధించలేనేమో నని. ఇంక పున్నం పది రోజులే వుంది.

ఆ ఊర్లో ప్రతీమాఘశుద్ధ ఏకాదశినాడు పార్వతమ్మ అనే ముత్తయిదువ పేరని పెద్ద పండుగ జరుగుతుంది. ఆ పండుక్కి చుట్టు పక్కల అయిదారు వూర్లనుంచి కూడా జనం వస్తారు. ఆ దేవతకి మొక్కితే తలుచు కున్న కార్యాలన్నీ అవుతాయని ఆగ్రామస్తు లందరికీ ఒకనమ్మకం.

ఆవేళ పొద్దుట చంద్రమ్మలేచి నీళ్ళు పోసుకుని, నీలంరంగు పువ్వులచీర కట్టుకుని, ఎర్రరవిక తొడుక్కుని కొప్పులో పువ్వులు తురుముకుని వయ్యారంగా ఒకచేత్తో పసుపు కాయలు పెట్టిన పళ్ళెం, మరోచేత్తో వసంతంనింపిన చెంబు పట్టుకుని గుడికి బయలుదేరింది.

ఆమె ముఖంనిండా పచ్చగా పసుపు రాసుకుని నుదుటన రూపాయంత కుంకం బొట్టు పెట్టుకుని కాటుక కళ్ళనిండా పెట్టు కుని నరిసిగాడి కళ్ళకి కన్నులపండువుగా కనిపించింది.

ఆమె వాళ్ళింటిముందునుంచి వెళుతూ "ఇయ్యాళ ఏకాశి సుమా, పున్నం దగ్గర పడిపోతున్నాది. జ్ఞాపకం పెట్టుకో, తెల్దేమో" అంది నరిసిగాడి నుద్దేశిస్తూ.



మర్రిచెట్టు పక్కనుంచి ఎవరోవచ్చి ఆమెచెయ్యి పట్టుకున్నారు.

ఆమాటన్నందుకు నరిసిగాడు బాధపడ లేదుగాని, ఆమె తనకు దక్కదేమోనని మాత్రం బాధపడ్డాడు

ఆ సమయంలో అతని చెలెలు బంగారం వచ్చి "గుడికి రావేటన్నయ్యా?" అని అడిగింది

ఆమాట విన్న నరిసిగాడికి చటుక్కున ఆలోచనొకటి తట్టింది పెదవులమీద చిరు నవ్వు మెరిసింది కనుబొమ్మలు మీదకి రెట్టిం చేడు చంద్రమ్మ తనకిదక్కినట్టే భావించు కుని మురిసిపోయేడు. బంగారం చెవిలో ఏదో చెప్పేడు ఆమె తలవూపింది ఇద్దరూ కదలిపోయేరు.

ఉదయం ఎనిమిది గంటలయింది. ఊరంత హడావుడిగా వుంది. ఏయిటు చూసినా ... చుట్టాలతో నిండివుంది.

ఆ సమయంలో అమ్మవారి గు...

(55-వ పేజీ చూడండి

పొదుపు

'ఈరోజు చేయగలిగినపని రేపటి కన్నడూ వాయిదా వెయ్యద్దు' అనే సూక్తిని అక్షరాలా ఆచరించే వాళ్లలో నేనొకణ్ణి. అందుకే ఆలస్యం చేయక నా పథకాన్ని శ్రీమతికి నచ్చజెప్పాలనే సంకల్పంతో ఆఫీస్‌నుండి తిన్నగా యిల్లు చేరుకున్నాను. నా బూట్లచప్పుడు విని బుజ్జి 'నాన్నగారొచ్చారోచ్' అని గంతు లేస్తున్నాడు.

"బుజ్జీ, అమ్మనిలా పిలవరా. తొందరని చెప్పు" అన్నాను.

"ఏమిటో అంత తొందర" అంది రాజ్యం వంటింట్లోనుంచే.

"మాట. నీతో అత్యవసరంగా ఒక విషయం చర్చించాలి" అన్నాను సీరియస్ గా.

"ఇప్పుడు రావడానికి వీల్లేదండీ. బుజ్జికి అన్నం తినిపిస్తున్నాను" అంది రాజ్యం.

"ఇక్కడ తినిపించొచ్చులే. ఇలారా. తొందరగా," అన్నాను.

"అలా కొంగుట. వాడికి టేబుల్ మీదే తినిపించాలిట."

"ఏమిటీ వెధవాయ్‌కి రెండేళ్లు నిండినయ్యో లేదో అప్పుడే ఈ పటాటోపాలా. సరే తొందరగా తెముల్చుకుని బయటపడు" అని వాలుకుర్చీలో వాలిపోయాను. నా పథకాన్ని నెమరువేసుకుంటూ వుండగా రాజ్యం వయ్యారంగా వచ్చి ప్రక్కన నిలబడింది. వెనకే బుజ్జిగాడు, జిడ్డుమూతీ వాడూను. సరాసరి నా వద్దకొచ్చి వాడి మూతితో నా ప్యాంటు ఖరాబు చేశాడు. విఘ్నేశ్వరుడి పెండ్లికి అన్నీ విఘ్నాలే. నేనేమో ఈ రోజునుంచీ చాల పొదుపు చెయ్యాలనీ, ఆ పొదుపు వుద్యమాన్ని గురించి రాజ్యానికి చెప్పాలని హుటాహుటిని వస్తే వీడు కాస్తా నా పాంటు ఖరాబుచేసి అణాకర దండుగ చేశాడు.

"ఏమిటిస్వామీ, అంత అత్యవసర విషయం," అంది రాజ్యం ఎగతాళిగా ఒత్తిలుకుతూ.

"చెబుతా కూర్చోమరి. ఒరేయ్, బుజ్జీ! నువ్వు చాల మంచివాడివి గాని ఆ బంతి తీసుకుని ఆడుకో పో...పోమ్మా" అని వాణ్ణి పంపించి వేశాను.

"చూడు రాజ్యం, ఇప్పుడు మనం ఎంతమందిమి?" అన్నాను.

"అంటే?"

"అహాఁ. మనింట్లో ఎంతమంది మెంబర్లూ అని" అన్నాను.

"ముగ్గురం," అంది రాజ్యం.

"అంతేగదా! ఇంకో మెంబరు సభ్యత్వం కోసం దరఖాస్తు పెట్టాడుగదా. అంటే నలుగురం కాబోతున్నామన్నమాట," అన్నాను. రాజ్యం ముఖం వికసించింది.

"మరి వీళ్లకు చదువూ సంధ్యా చూడాలా వద్దా?" అన్నాను.

"మరి చూడొద్దూ?"

"పెళ్లి పేరంటాలూ చెయ్యాలంటావా"

"తప్పుతుందా మరి" అంది రాజ్యం.

"మరి వీటన్నిటికీ డబ్బు నిలవ చెయ్యాలంటావా?"

"ఎవరొద్దంటారు?"

"అందుకే నా కొచ్చినచిక్కంట. నేనేమో గుండెలు పగిలేట్టు ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే నీవేమో, అవునూ, కాదూ అని రెండుముక్కల్లో తేల్చేస్తున్నావ్" అన్నాను సీరియస్ గా.

"అయ్యోరామ! నన్ను మాట్లాడనిస్తేగదుటండీ? చెప్పండి?" అంది రాజ్యం సన్నగా నవ్వుతూ.

"అలా దారికిరా చెబుతాను. ఏదీ ఈ కాగితం కొంచెం చదువు. వింటాను."

"పొదుపు చేయండి. అబ్బాయికి చదువు చెప్పించడానికీ, పెళ్ళికి లేదా జీవితంలో ఒక దారి చూసుకోవడానికీ, పని చాలించుకున్నాక సుఖంగా జీవించడానికి, ఒక యిల్లు కట్టుకోడానికీ, ఇలా ఏదో ఒక అవసరానికి గాను పొదుపు చేయండి" ఒక పత్రికలో పొదుపుగురించి ప్రభుత్వం ప్రకటించిన కరపత్రాన్ని చదివింది. "అర్థమయిందా? ప్రభుత్వం ఒక పొదుపు వుద్యమాన్ని ప్రారంభించింది. ఈ విషయం గురించి ప్రచారం కోసం మా ఆఫీసులో ఒక సమావేశం జరిగింది. దాన్లో నన్ను ప్రసంగించమన్నారు. తప్పదుగా మరి. ఇలా ప్రసంగించాను."

"కొంపదీసి నా దగ్గర ఆ వుపన్యాసం ఇవ్వరూగదా" అంది రాజ్యం.

"ఫరవాలేదు. విను.

"స్నేహితులారా! ఈ రోజుల్లో దుబారా చెయ్యని మానవుడు లేడంటే అతిశయోక్తి గాదు. ప్రతిరోజూ మనం తెలిసికొంతా, తెలీకకొంతా డబ్బు వృధా చేస్తున్నాము. నాగరికత పేరుతో మానవుడు ప్రతివిలాస వస్తువుని, అత్యవసరమైన వస్తువుక్రింద పరిగణించి వాటికి వృధాగా డబ్బును తగలేస్తున్నాడు. చిన్న వుదాహరణే తీసుకోండి. ఒక్క అణాతో పండుపొడికొంటే ఇంటిల్లిపాదీ నెలంతా గడుపుకోవచ్చు. కాని మనం నెలకి రూపాయన్నా తగలేసి టూత్ పేస్టు కొంటున్నాము. ఇలాటివే రోజుకి ఎన్నో చేస్తున్నాం. మనలో చాలమంది—నేను కాదనుకోండి—రోజుకు రెండు కిళ్ళీలన్నా నములుతారు. అంటే రోజుకు రెండణాలు. దీన్ని పాతిక సంవత్సరాలకు లెక్కగట్టండి. ఇంచుమించు పన్నెండు వందల రూపాయలు కేవలం కిళ్ళీలకు తగలేస్తున్నామన్నమాట. ఈ డబ్బే అంటే ఇలా వృధాచేసే అనేకరకాల డబ్బే నిలవచేసుకుంటే మనకు వృద్ధాప్యంలో గాని, లేదా మరో కష్ట సమయంలో గాని ఆదుకుంటుంది. కాబట్టి మనమంతా ఈ రోజునుండీ పొదుపుగా గడపాలనీ దుబారా ఏ మాత్రం చేయగూడదనీ, కోరుతూ, ఈ విషయంలో స్నేహితులంతా నాతో ఏకీభవిస్తారనీ, ఆశిస్తూ విరమిస్తాను".

"ఎలావుంది?' అన్నాను వుత్సాహంగా.

"నా మొహంలాగుంది" అంది రాజ్యం ఒపీనుని. నా వుత్సాహం నీరుగారిపోయింది. అయినా యిలాంటి విషయాల్లో పట్టువిడవకుండాలిమరి.

"అవున్లే! నువ్వుమాత్రం ఆడదానివి కాదూ? ఎక్కడికిపోతుంది బుద్ధి. సింక్లేర్ లెవిస్ తనకు నోబుల్ బహుమతి వచ్చిన సంగతి పేపర్లో చూసి, పెళ్లాంకి చెప్పడానికి, పరుగెత్తుకెళ్ళి పెళ్లాంతో 'ఏమేవ్—నాకు నోబుల్ బహుమతి వచ్చిందే. నోబుల్ బహుమతి...' అన్నాట్ట రొప్పుకుంటూ. పెళ్లాం విసుక్కుతూ 'అయ్యో! అదేవిటండీ, అది గొప్పవాళ్లకు గాని రాదంటారుగా? మీకెలా వచ్చింది' అందిట అలావుంది నీవరస. అక్కడేమో నా వుపన్యాసంవిని వాళ్లంతా ఆఫీసెగిరిపోయేట్టు తప్పట్లుకొడితే నీవేమో "నీ మొహం లాగుందంటావ్," అన్నాను ఉక్రోషంగా. రాజ్యం విరగబడి నవ్వింది. ఇహ ఈ నవ్వుల ధోరణి మార్చి కార్యరంగంలో దూకాలనే వుద్దేశ్యంతో "నవ్వులాట సరేగాని ఈ విషయం తేల్చుకోందే ఈరోజు నిద్రపోను,"అన్నాను. నా బాధ

ఉలుకు పలుకు

"మహాత్ముడి పుట్టిన రోజు అంతా చేసుకుంటారు. మరి నా పుట్టిన రోజెవరూ చేసుకోకపోవటానికి కారణం?" మేష్టారు క్లాసులో పాఠం చెబుతూ అడిగారు.

వెంటనే ఒక కుర్రాడు లేచి, "మీమాదిరిగా ఆయన ఎవరికీ మొట్టికాయలు, తొడపాశాలు పెట్టలేదు సార్. కనీసం ఒక అబద్ధమైనా చెప్పలేదు," అని ధీమాగా అన్నాడు.

అర్థం చేసుకున్నట్లుంది, బుద్ధిగా కూర్చుంది రాజ్యం. ఉపక్రమించాను.

"మనకు నెలకెంతొస్తుంది?"

"రెండువందల అరవైఅయిదు. టి. ఎ. మగో డెబ్భై ఎనభైలోపు." అంది రాజ్యం

"మొత్తం ఎంతలేసినా మూడు వందల పాతికందాం. అయితే మనింట ఎంత ఖర్చు చేసినా నూటయాభై దాటదని నీవేఅంటావు గదా. మిగతాదంత లెక్క చెప్పు" అన్నాను. తెరాజువ్వలా లేచింది రాజ్యం.

"అదేమిటండీ నేను మింగేస్తున్నట్లు మాట్లాడతారు! అబ్బ! కాబట్టి వినండి. డెభ్భైరూపాయలు మీ తమ్ముడికి పంపిస్తున్నారా? నెలకు ముప్ఫైరూపాయలు ఇన్సూరెన్సులు కడుతున్నారా. ఇహ తేలవలసింది డెభ్భైఅయిదు రూపాయలు. అదేమో నాకు ఇచ్చినట్లే ఇచ్చి తన్నుకు పోతారాయె," అంది రాజ్యం

"అంటే మనం నెలకు డెబ్బయిఅయిదు రూపాయలు దుబారా చేస్తున్నమన్నమాట" అన్నాను.

"ఆ బహువచనమే వద్దంటా. అదంతా మీరే ఖర్చుపెట్టుకుంటున్నారు నేను ధర్మే కానీ వృధాగా ఖర్చుపెట్టను," అంది రాజ్యం

"పోనీ జరిగిపోయిందేదో జరిగింది. ఆ దుబారాకి నేనే బాధ్యుణ్ణనుకుంటాను ఇహ ఇప్పుడు జరగవలసిందేమిటంటే ఇంట్లో వీలయినంత పొదుపు నీవు చేయాలి బయట నేను చూసుకుంటాను. ఏమంటావు?" అన్నాను.

"న్యాయం మాట్లాడితే నేనెప్పుడూ కాదన్ను. ఇందుకేనా ఇహోళియా ఇంత ఉపోద్ఘాతం. నేనూ చూస్తా ఎంతవరకు నిగ్రహం అవుతుందో అంది రాజ్యం నన్ను వెక్కిరిస్తున్నట్లు నా 'ఎకానమీ డ్రైవ్' మీద విశ్వాసం లేనట్లుంది. అయినా తెలుసుకుంటుందిలే అని అప్పటికూరుకున్నాను.

ఈ పొదుపు ఉద్యమాన్ని నామట్టుకు నేను కఠినంగా, నిర్దయగా అమలుపరుస్తున్నాను. రాజ్యం "నేను కొత్తగా పొదుపుచేయాల్సిందేమీ లేదు సుమా" అన్నట్లు మామూలుగానే సంచరిస్తోంది. నాకు మాత్రం ఈ పరీక్ష చాల కఠినంగానే వుంది. ఎప్పుడైనా బిచ్చగాడికి ఓ కానీ వేద్దామని చెయ్యి జేబులోకిపోతే మళ్ళీ 'ఇలాంటి కానులన్నీ కూడబెడితే బోలెడు డబ్బవుతుంది. వృధాగా ఎందుకివ్వాలి' అనిపించేది ఎప్పుడైనా దారింట పోతుంటే అలవాటుపడ్డ ప్రాణం మేమో హోటల్లో జొరబడదామనిపించేది నాకు. నేనే సర్దిచెప్పుకునేవాణ్ణి 'వెడితే వెళ్ళవచ్చు ఒంటి కాఫీ తీసుకో బుద్ధిపుట్టదు. ఏదో ఒకటి తినాలనిపిస్తుంది. కానీ మనవైపునవలె ఈ ఉత్తర హిందూస్థానంలో వేడివేడి సరుకు దొరికినా దొరకదు. రసగుల్లా, దాల్ మోడ్, భజియాలు (పకోడీలు), కోవా మొదలైనవి నిలవ వుంచితేనేగాని రుచిరావనట్టు నిలవ వుంచి మరీ అమ్ముతారు. అయినా బజారు సరుకులు తింటే జబ్బు చేయొచ్చు గాంతో మూలబడాలి దేశంగాని దేశంలో ఎవరు దిక్కు? పోనీ డాక్టర్ల దగ్గరకెడదామా అంటే తగని భయం. వాళ్ళు మనశరీరాల్లో పరిశోధనలు చేస్తారు ఒక రంగుకు తగ్గకపోతే ఇంకో రంగు. దానికీ తగ్గకపోతే మరొకటి. చివరకు తగ్గితే డాక్టరు ఘనత. తగ్గకపోతే మనఖర్మం 'ఇలా' గేవి నా ఆలోచనలు. నా ఆలోచనలు పూర్తయ్యేసరికి హోటళ్ళన్నీ దాటిపోయి వూరుకునేని. నిలవుంటే మాత్రం ఎంత రుచిగా వుంటుంది రసగుల్లా అనిపించేది. దాంతో ఎందుకు పెట్టకున్నానా ఈ పొదుపు వుద్యమం అనిపించేది. మళ్ళీ బింకంగా తమాయించుకుని వూరుకునేవాణ్ణి.

రోజులు భారంగా గడుస్తున్నయ్.

రాజ్యం పొదుపు చేస్తోందా లేదా పరిశీలించాలనిబుద్ధిపుట్టింది దొడ్లో లైటవసరంగా వెలుగుతోంది. ఇలాంటి అనవసరపు ఖర్చులు గురించి హెచ్చరించకపోతే ఆడవాళ్ళకర్థం కాదు.

"రాజ్యం! దొడ్లో లైటింకా వెలుగుతోందే!" అన్నాను.

"బాగుందండీ, దొడ్లో ఏమండదూ! వెయ్యటం, తియ్యటం ఎందుకని కాసేపు వేసుంచాను" అంది.

"అనవసరంగా దండుగెందుకు చెప్పు. అవసరమున్నప్పుడు వేసుకోగూడదూ" అన్నాను నవ్వుచెప్పాలని.

"మీ చాదస్తం కాకపోతే ఆ వొక్కసెటు అరగంట వెలిగినంత మాత్రాన ఎంత దండగవుతుందండీ?" నన్ను చాదస్తుణ్ణి

★ పొదుపు ★

చేసింది. ప్రక్కగదిలో చప్పుడేమిటా చెప్మా అని అటు చూశాను.

"అయ్యయ్యో ఇది సంసారం గాదే. మన ఖర్మమా అని ఈ బీహార్‌లో బియ్యం మణుగు ముప్పై రెండు రూపాయలే. బుజ్జిగాడలా చిమ్మేస్తుంటే చూస్తూ వూరుకున్నావ్?"

"సాయంత్రం నేనే క్రింద పోయించావండీ బాగు చేయించడానికి. అబ్బబ్బ మీ పొదుపుతో నా ప్రాణం తీసేస్తున్నారు. అయినా యింటివిషయంలో మీకు జోక్యం ఎందుకు చెప్పండి?" అంది రాజ్యం కిమ్మనకుండా రాజ్యానికి ఈ వుద్యమంలో శ్రద్ధ లేదని తీర్మానించుకుని వూరుకున్నాను.

జీతంరోజు రానే వచ్చింది. జీతం తీసుకుని తిన్నగా యింటికొచ్చాను. రాజ్యం కాఫీ తీసుకొచ్చి, నా కోటు జేబులో డబ్బు తీసి లెక్క పెడుతోంది.

"నీ చాదస్తం గాని యింతలోనే డబ్బు మాయమైపోతుందనుకుంటావా," అన్నాను విసుగ్గా.

"అబ్బెబ్బే! నాకు డబ్బు లెక్కించడం సరదా అండీ. అంతేగాని." ఆగిపోయింది. తిరిగి లెక్కపెట్టింది.

"ఇదేమిటి, పాతిక రూపాయలు తగ్గినయ్?" అంది రాజ్యం. నేను వినిపించనట్లు బుజ్జిగాణ్ణి వొళ్లోకి తీసుకున్నాను. మళ్ళీ అడిగింది ఈసారి కోపంగా.

"ఆ. అదా నీతో చెబుదామనే అనుకున్నాను రాజ్యం. ఇంతలో నువ్వే అడిగేశావు బీహార్‌లో మనమున్న ప్రాంతం కరువు ప్రాంతం క్రింద ప్రకటించారట. మా ఆఫీసులో ఒక సమావేశం జరిపి ఎవరికి తోచింది వారు సహాయం చేయమన్నారు. పదిహేను రూపాయలు చందా వెయ్యక తప్పలేదు," అన్నాను.

"అలాగేనటండీ, ఎవరికి తోచింది వాళ్లు వెయ్యమంటే ఏ అర్థో, రూపాయో వేస్తారు గాని పదిహేను రూపాయలా? ఇది సంసారమేనా," అంది రాజ్యం. నేను మాట్లాడి లాభం లేదని మెదలకుండా వూరుకున్నాను.

"మిగతా పది?" మళ్ళీ అడిగింది. జవాబుకు సిద్ధంగానే వున్నాను.

"ఇక్కడ ఆంధ్ర సమాజ్ వాళ్లు తెలుగు ఎలిమెంటరీస్కూలొకటి కట్టిస్తారుట దాని కోసం చందాలు వసూలు చేస్తున్నారు. పెద్ద వాళ్ళంగదా అని మొదటే మనవద్దకొస్తే పది రూపాయలకన్నా తక్కువిస్తే బావుండదని ఇచ్చేశాను," అన్నాను.

"రామ, రామ ఇంత అన్యాయం నేనెక్కడా చూళ్లేదు. నేనేమో కానీ దగ్గర్నుంచీ చూసి ఖర్చు పెడితే, మీరేమో మహారాజులా ధర్మాలు చేస్తారు," అంది రాజ్యం.

నన్ను కాదన్నట్లు వూరుకుని కాఫీ తాగుతున్నాను నా పరిస్థితి అర్థం చేసుకున్నట్టుంది, కొంచెం సేపాగి "ఇంత మాత్రానికేనా మహాశయా! పొదుపు పొదుపని నా ప్రాణం తీశారు?" అంది నవ్వుతూ.

ఆనవ్వులో నేనూ భాగం పంచుకోక తప్పలేదు. ★

దక్కని కీర్తి

★

నగరానికి తూర్పువేపున ఓ పెద్ద గోడను అరవై రోజుల్లోగా పూర్తిగా కట్టించాలని పెకింగ్ ప్లానింగ్ డిపార్టుమెంటు చీఫ్ చిర్-లి-షావకు చైనా ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది. ఆయన ముందు జాగ్రత్తపడి ముప్పై రోజుల్లోగానే గోడ పూర్తి చేయించవలసిందని మేనేజరుకు ఆర్డరు వేశాడు. మేనేజరు ఆ గోడ యిరవై అయిదు రోజుల్లోనే కట్టించవలసిందని ఓ కంట్రాక్టరును ఆజ్ఞాపించాడు. ఆ కంట్రాక్టరు కూలీలతో దానిని ఇరవై రోజుల్లో పూర్తి చేయించాడు. అనుకున్న టైముకన్నా రెండింతలు ముందుగా గోడ తయారవటంతో అధికారులు విస్తుపోయారు. దానిని తనిఖీ చేయటానికి ఓ ఆఫీసరును పంపారు. ఆయన అందమైన చిన్న కారులో హుందాగా వచ్చి కారు గోడ ప్రక్క నిలిపి దిగి కూలీలను మెచ్చుకుంటూ "ఇంత అందమైన పెద్దగోడను అనతికాలములో పూర్తి చేసిన కీర్తి మీకే దక్కుతుంది" అని వారిని అభినందించాడు. సరిగ్గా అదే నిముషంలో మూడొంతులు గోడ కారుమీద విరుచుకు పడిపోయింది. ఆయన మామూలుగా మళ్ళీ ఇలా అన్నారు "ఇంత అందమైన కారును అందంగా ధ్వంసం చేసిన కీర్తి కూడా మీకే దక్కుతుంది."

కె. లీలావతి.

చదరంగం

నిర్వహణ: 'క్రీడి'

ఆదిలో భారతదేశంలోనే ప్రభవించినా నేడు చదరంగం అంతర్జాతీయ క్రీడగా వెలుగుతోంది. ప్రపంచానికల్లా ఛాంపియన్లుగా విదేశీయులే విఖ్యాతి పొందుతున్నారు. పాశ్చాత్యులు ఈ క్రీడని కూలంకషంగా మథించి దీన్ని శాస్త్రీయం చేశారు. ధ్రువతారలాగ నిలిచిపోయే డాక్టర్ ఆలెఖైన్ వంటి మహామేధావులు వాళ్ళల్లో ఉన్నారు.

ఇక పోతే మన ఆంధ్రదేశంలో ఈ క్రీడ ఉన్నతస్థాయిలోనే ఉంది. జాతీయ పద్ధతులైన 'మసు' 'నిర్బస్తు' ఆటలలోనే కాక అంతర్జాతీయ విధానంలో కూడా అఖిలభారత కీర్తిని పొందిన ప్రవీణులు మనలో ఉన్నారు. ఈమధ్య మదరాసులో జరిగిన కస్తూరి కప్పు టోర్నమెంటులో ఆంధ్రులు అధికసంఖ్యలో పాల్గొనడమే కాక, మొదటి రెండు స్థానాలూ మన వాళ్ళే సాధించారు. అంతే కాదు. మొదటి నాలుగు స్థానాలలో మూడూ మనవాళ్ళవే!

మొత్తంమీద తగినంత ప్రోత్సాహం, ప్రచారం ఉంటే ఆంధ్రులు ఇంతకన్నా ఉన్నత శిఖరాలను అందుకోగలరు. అందుకే పత్రికలలో ఈ శీర్షిక అవసరం. దీనిని ఆంధ్రపత్రిక అధిపతులు గుర్తించారు. ఇప్పుడే కాదు, లోగడ వీరు కొన్నాళ్ళపాటు దీనిని నడిపారు. మళ్ళా ప్రస్తుతం వీరు ఆసక్తిచూపి ఆదరించి ఈ శీర్షికను ప్రారంభిస్తున్నారు.


తెలుగులో చదరంగం శీర్షిక నడపాలంటే, సంక్షిప్త భాష, సాంకేతిక గుర్తులూ అన్నీ సమకూర్చుకోవాలి. అంతర్జాతీయ పద్ధతిని బోధించే పుస్తకాలు తెలుగులో తక్కువ. శ్రీ దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి గారు రచించిన 'చతురంగబోధిని'లో వాడిన సంకేతాలనే నేను ఆయనకు కృతజ్ఞతతో వాడదల్చుకున్నాను. పద్ధతి అంతర్జాతీయమైనా బాంలో కాయలకు మన పేర్లే వాడుకొందాం. ఇంగ్లీషులో క్వీన్-రాణి అన్నా మనం మంత్రి అనే వ్యవహరిద్దాం. మొదటి ఎత్తు మంత్రి బంటుని మంత్రికి ముందున్న నాలుగవ గడిలోకి తోసినప్పుడు 1. బ-మ 4 అని రాసుకొందాం. అలాగే తక్కినవన్నీ. సమస్య, జవాబులు జర్మను గళ్ళ సంకేతాలలో కాక ఈ విధంగానే రాసుకొందాం.

ఉదాహరణగా ఒక సమస్యనిచ్చి దానికి జవాబు కూడా ఇస్తాను. పత్రికాముఖాన ఈ క్రీడకి విశేషప్రచార మిచ్చిన స్వర్గీయ శ్రీ టి. ఎ. కృష్ణమాచారియర్ గారి సమస్యనే తీసుకోవడం చాలా సముచితమని దానినే తీసుకొంటున్నాను. చిత్రపటంకింద ముద్రిస్తున్నా. ఫార్ సిత్ సంకేతాలు కూడా రాస్తున్నాను. మనకు ప్రింటింగ్ అక్షరాలు చిన్నక్షరాలు లేవు కనుక నల్ల కాయలముందు 'న' అనీ, తెల్ల కాయలముందు 'తె' అని రాస్తాను.

సమస్య: తెలుపు మూడెత్తులలో నలుపు ఆట కట్టాలి.

8/7 న బ/8/4 తె శ 1 న రా1/4 తె శ 3/7 తె ఏ/7 తె బ/7 తె రా.

ఫార్ సిత్ సంకేతాలు తెలియనివాళ్ళ కోసం వివరణ. నల్లవాండ్ల కుడిచేతిపక్క నుంచి ఆటలో కాయలు పేర్చుకొంటూ వస్తే మొదటి వరసలో ఎనిమిది గళ్ళు ఖాళీ తరువాత వరసలో ఏడు గళ్ళు ఖాళీ పిదప నల్లబంటు ఒకటుంది. మూడవవరసలో ఎనిమిదీ ఖాళీ. నాలుగవ వరసలో నాలుగు ఖాళీ, పిదప తెల్లశకటం, ఒక గడి ఖాళీ, నల్లరాజు, ఒక గడి ఖాళీ (ఎన్ని గళ్ళు ఖాళీ అయితే ఆ అంకె వేస్తారు) ఇలాగే ఎనిమిది వరసలూ రాస్తారు.



మూడెత్తులలో ఆటకట్టు. (నలుపు 2 కాయలు, తెలుపు 5 కాయలు)

కీలకం ఎత్తు: ఏనుగుబంటుని కొట్టెయ్యాలి. అన్ని ఎత్తుల క్రమం:

1. ఏ × బ; రా-గు 5
2. బ-ఏ 4; రా-ఏ 6
3. శ-శ 5 (షా); ఆటకట్టు.


సమస్యలో ప్రతి ఒక్క కాయకీ ఏదో ఒక ప్రయోజనం ఉండితీరాలి. ఈ సమస్యలో తెలుపుకు ఏ కాయ లేకపోయినా మూడెత్తులలో ఆటకట్టడం అసాధ్యం. నల్లరాజు చేత తప్పనిసరి ఎత్తులు వేయించడానికి అది అవసరం.

ఈ శీర్షికలో వారం వారం సమస్యలివ్వడమే కాక, అప్పుడప్పుడు పరిష్కారం పోటీ కూడా నడుపుతాము. ప్రముఖుల ఆటలు వ్యాఖ్యానంతో ప్రచురిస్తాం. ఈ వారం పోటీ సమస్య కాక సాధారణ స్వతంత్ర సమస్య ఇస్తున్నాను.

సమస్య-1


రచన. పి. యస్. సుందరశాస్త్రి.

7 తె ఏ/24/6 న బ 1/3 తె గు తె రా 1 తె బ నబ/తె ఏ 4 తెశ నశ నరా మూడెత్తులు.



దీనిని పరిష్కరించి జవాబులు ఈ నెలాఖరుకు పంపండి. ఎన్నిరకాల ఎత్తులు వీలవుతాయో అన్నీ రాయండి. ★

ఇది మరొక సమస్య. డి. జె. ప్రిన్ ప్రిచర్డ్ వ్రాసిన పుస్తకంలోనిది.



పరిష్కారం

1. ఏ-రా1 ఏ-శ 7 (ఏ × ఏ. 2. గు-శ (మంత్రి వస్తుంది) షా, రా-శ 2. 3. మ శ5 షా., రా-మ 1. 4. మ-ఏ 5 షా., ఏనుగు చంపేస్తాను, లేక 3...రా-మ 1/2 4. మ గు 4 షా., ఈ ఎత్తు వేసినా ఏనుగు చస్తుంది 2. బ-ఏ 8 (ఇప్పుడు నలుపు బలం పెంచడానికి వీలు లేదు. ఎత్తు వేసి తీరాలి. ఏ-గు లేక ఏ 7, వేసినా బంటు మంత్రి అవుతుంది కాక రాజు కదిపితే రా-రా 7 గెలుస్తుంది. ఏ-శ 8. 3 ఏ × బ. ఏ-శ 6 (ఏనుగు నిలువు గడిని (ఫైల్) వదలడానికి లేదు). 4. ఏ మ 2 షా., రా-శ 1. 5. ఏ-మ 6, రా-శ 6. ఏ-శ 6, ఏ-రా 6 షా. 7. రా-శ ఆ తరవాత మంత్రి ఎత్తులు. ఆట కట్టుతుంది.

★ ఋణానందలహరి ★

(గత వారం తరవాయి)

కళ్ళుమూసుకుని కథఅంతా వింటూ మనసు సమాధాన పరచుకొంటున్న సుబ్బన్నకి అంతలో సే,—ఐ. పి. పెడుతున్న వాడిక్కి, ఆశ్రితంగోజే ఆ స్తిమీద అరవై వేలు అప్పిచ్చిన వాణ్ణిచూసి తోటివాళ్ళు నవ్వుతున్న రకం అలికిడి వినబడి కళ్ళు తెరచి చూశాడు.

దాదాపు రెండులక్షల చీమలు పొట్టలు చెక్కలయేలా నవ్వుతున్నాయి. కొన్ని కిందపడి దొర్లుతున్నాయి. కొన్ని ఇందాకట నుంచి కథ చెబుతున్న పెద్ద చీమకి జోహార్లు చేస్తున్నాయి.

"అద్భుతం మహయ్యా! ఇంత గొప్పవాడి వనుకోలే. ఈజన్మలూ గిన్మలూ ఇవన్నీ ఎలా అల్లావయ్యా. "ఈకథ ఎలా కల్పించావయ్యా." అంటున్నాయి కొన్ని చీమలు.

పెద్ద చీమ వినమ్రత నటించి "ఏదో గమ్మత్తు.. ఏం చెప్పకపోతే ఈ పాములు ఈపాటికి పుట్టని ధ్వంసంచేసేవి కదా" అంటోంది.

చీమలన్నీ పగలబడి నవ్వుతున్నాయి.

'అయితే స్వామీ! ఈజన్మల గోలుసుకథ ఎక్కడిది. లేనిపోని ఈ కోతలు, అబద్ధాలూ చెప్పడం ఎక్కడ నేర్చావూ...క్రితం జన్మలో మనిషిగా పుట్టావా ఏవిటి పుట్ట తీసి" అంగో ఆడచీమ.

"అబద్ధాలకి మనిషే కావాలనేముంది?... మీరు చాలరూ—" అన్నాడామె మొగుడు ఎత్తిపొడుపుగా

పెద్ద చీమ తుళ్లి తుళ్లి నవ్వుతుంటూంది. 'జన్మట. పాత జన్మట సె. సె..' అంటూ.

సుబ్బన్నకీ నాగలక్ష్మికీ కూడా జరిగిన కథ క్షణంలో తెలిసి పోయింది.

ఒక్కసారిగా నాగలక్ష్మి తోకమీద లేచి బుస్సుమంది. పుట్టమీద చీమలు కకావికలై పోయాయి. నాగలక్ష్మి పుట్టమీదకి విరుచుకు పడబోయింది. 'అంతలోకి సుబ్బన్న' చుట్టూ చూసి గతుక్కుమని నాగలక్ష్మిని ఆగమన్నాడు. నాగలక్ష్మి ఆగింది. ఆగి చుట్టూ చూసింది.

పది లక్షల కొత్త చీమలు, ఎప్పుడొచ్చాయో చడీచప్పుడూ లేకుండా చీమలా వచ్చేసి పాముల్ని చుట్టుముట్టడించి నిలబడి ఉన్నాయి గంభీరంగా. ఎటుచూసినా, కనుచూపు మేరలో నేల కనబడటం లేదు.

"ఝుమిటేది. ఝుమి కేటే ఓ ఘాయిత్యం. మిమ్మల్నందరినీ బూడిద చేసేస్తాను" అన్నాడు సుబ్బన్న.

"బలవంతమైన సర్పము చలిచీమలచేత జిక్కి" అంటో చీమ తెలివిగా. సాటి చీమలన్నీ పగలబడినవ్వాయి.

"ఏడిశారు బోడి తెలివి మీకూను... అసలు మీరు చలిచీమలు కారుగా" అంది నాగలక్ష్మి వెటకారంగా.

"మాస్టారా యేవిటి తడాఖా. పద్యం రైటో కాదో ఇపుడే తేల్చేదాం" అంది చిన్న చీమ దూకుడుగా.

పెద్దచీమ, దాన్ని మందలించి సుబ్బన్నని అనునయించింది. "అయ్యా సుబ్బన్నగారూ సారస్వతగోష్ఠి మన సమస్యను పరిష్కరించదు. జరగాల్సింది చూదాం...ఇపుడు జరిగిందేదో జరిగింది. దిగినవాళ్ళం ఎలాగా దిగిపోయాం. ఇపుడు కదలిపోవడం కష్టం; పోతే, మిమ్మల్ని ఓడించడం సులభం. ఇప్పటికే కొంత స్నేహాతుల మైనంగవల్లా కందపద్యాలలో ప్రాసాది కాలవంటి ఛందో బాంధవ్యాలవల్లా రెండూ మనకి తగవు. అందువల్ల సంధి చేసుకుందాం. ఈ పుట్టని మీరు మాకు అప్పుగా ఇవ్వండి. మేము స్థిమితపడాక, కావాలంటే మీకో పుట్ట కట్టిపెడతాం—"

ముళ్ళపూడి వెంకటరమణ

"అన్నన్నా! ఎంతమాటన్నావు ఇంకేమైనా అను. ప్రాణం అడుగు. అంతే తప్ప...ఓ పక్కనించి స్నేహం బాంధవ్యం అంటూ అప్పు అడుగుతా వేమిటయ్యా?" అన్నాడు సుబ్బన్న.

పెద్దచీమ తెల్లబోయింది.

సుబ్బన్న మందహాసం చేశాడు. "ఔను అప్పు అడగడం అంత అకార్యం ఇవ్వడమే. ఇన్నాళ్లూ మనం, బోలెడంత ప్రేమా గీమా లేకపోయినా, పగ లేకుండా బతుకుతున్నాం అప్పు అనగానే అది వచ్చిపడుతుంది...సువ్వెరగవు కాబోలు గాని నేను కనీ వినీ చాలా అనుభవం గడించాను అదీ ఎవరిదగ్గరనుకున్నావు? మనకన్న తెలివైనవాళ్లు, నీతిపరులు అని చెప్పదగ్గ మనుషుల దగ్గిర. నేను అక్కడే పుట్టి పెరిగానులే. ఊరిశివారులో మునసబుగారింటిదగ్గర పుంతలో మా అమ్మ నన్ను కంది. తరవాత ఏ డేగో తన్నుకుపోతుందని వారింటి పెరట్లో గడ్డిమేటుచాటున గోడలో కూర్చోబెట్టింది. ఆ పెరట్లో ఆడవాళ్ళ బుణగుణ్వని వినలేకా, వీధివెంపు ఉంటే కాస్తంత కొత్త మొహాలు కనబడి కాలక్షేపం అవుతుందనీ మెల్లిగా వాకిలివేపువెళ్ళి వీధరుగుమీద గోడచాటున బసచేశాను. మునసబుగారు పెద్దవాడై కొడుక్కు పని ఒప్పగించేశాడు. గాదెకి కొంచెం అనంటూ పడక్కుర్చీ వేసుకుని పులిలా కూర్చుని కృష్ణా రామా అనుకుంటూ, వాళ్లకూ వీళ్లకూ చివాట్లేస్తూ పిల్లలకి సలహాలు చెబుతూ గడించిన ఆస్తిని నిలబెట్టుకునే ఉపాయాలు చేస్తూఉండేవాడు. ఆయన ఉండడం మా నేస్తే బాగుండునని ఆయనకు అప్పుపడ్డవాళ్లు అనుకుంటూ ఉండేవారు. కాని ఆయన మొండి. వసూళ్లు పూర్తి కాందే పోరాదని తీర్మానించుకున్నాడు. ఆయన కులదీపకుడు గుర్నాథం ఒకనాడు హడావుడిగా ఎక్కణ్ణించో ఇంటికొచ్చి, నాన్నా ఓ అయిదొంద లివ్వవే నాన్నా అర్జెంటుగా అన్నా డర్జెంటుగా.

ఏవిటోయ్ ఆ అర్జెంటూ ఏమిటా దూకుడూ ఎందుకంత డబ్బు అన్నాడు మునసబు గారు.

ఓ ఫ్రెండుకి అప్పివ్వాలి లేపోతే మళ్లీ రేపిచ్చేస్తానన్నాడు అన్నాడు గుర్నాథం.

అట్టఅట గుర్నిక్కట్టేయ్. ఔను గానీ, నువ్వూ వాడూ పోట్లాడుకున్నారా? అన్నాడు తండ్రి.

మునసబుగారు విట్టిగా మాట్లాడతారని ఆయన పెళ్ళాంబిడ్డలూ, ఊళ్ళో జనాభా, అప్పులడిగవచ్చే వాళ్ళూ అంతా చెప్పుకుంటూనే ఉంటారు. ఆయన మొహంమీదే నిర్మొహమాటంగా అనేస్తారుకూడా.

తండ్రి చమత్కారానికి కొడుకు నవ్వాడు.

బలేవాడివే నాన్నా. పోట్లాడుకుంటే అప్పు కావాలని వాడెలా అడుగుతాడు. నేనెందుకిస్తానూ అన్నాడు.

ఇంకెందుకుటా అందుకే.పోట్లాడుకోబట్టే వాడికి నీమీద కోపంవచ్చి అప్పడిగేశాడు. నీకు వాడిమీద తిక్కరేగి ఇస్తానంటున్నావు ...అప్పంటూఇచ్చాక ఇహ కజ్జాలు రావడం ఎంతసేపుటా అన్నాడు మునసబు గారు.

పోవే నాన్నా. నువ్వంతా పిడ్డూరంగా మాటాడతావు. తొరగా తాళపు జేతులివ్వు. అతను శివాలయంకాడ కూచున్నాడు. బాగుండదు కష్టపెట్టుకుంటాడు అన్నాడు గుర్నాథం.

కొడుకుమాట పట్టించుకోకుండా, ఓ చుట్ట తీసి వెలిగించారు మునసబు గారు. అబ్బీ శివాలయం వీధిలో శేషయ్యగార్నెరుగుదువు గదా అన్నాడు.

ఆ ఎరక్కేం. వెధవ. మహాదుర్మార్గుడు రాక్షసుడు.

ఓయ్ ఓయ్ ఆగు. అందుకే అడిగాను. రాక్షసుడవడానికి కారణంఏమిటి? బాలనాగమ్మని ఎత్తుకుపోయాడా? ఏకచక్రపురం మీదపడి మనుషుల్ని మింగేశాడా? ఏవిటంటావు?..... నువ్వేమీ అనొద్దులే. విను. శేషయ్యగారు చేసిన తప్పల్లా, రాక్షసత్వనీ మరేం కాదు. నర

సింహులు అనే ఓ మిత్రుడు కష్టంలో వుంటే తలతాకట్టుపెట్టి పదొందల రూపాయలు అప్పిచ్చి ఆదుకోవడం అంతే నయ్యా. గిరుక తిరిగేసరికి ఆ బ్రాహ్మడికి వ్రేలెత్తించేశారనుకో. ఇచ్చిన రోజున, పుచ్చుకున్న నరసింహులు ఇతగాణ్ణి ఇంతవాడనీ, అంతవాడనీ తెగ పొగిడేశాడు. స్నేహం అనే మాటమీద ఎక్కడలేని వాదాలున్నే శేషయ్య అనే అర్థం తంగున సరిపోతుందని వండోరా వేశాడు. తీర అప్పు తీర్చే వాయిదావచ్చి వెళ్ళేవరకూ, ఆ ఉత్సాహం అప్పు చేసిన డబ్బులా కూడా విడిగా ఖర్చయిపోయింది. పూర్వం మల్లె నరసింహులికి ఋణదాత శేషయ్య మొహంలో కరుణ తొణికిసలాడడం కనబడడం మానేసింది. అతని మాటలో పూర్వం ప్రేమ వెగిపోతూ వచ్చిన అణకువ దరిమిలా అణగారిపోయినట్లు అనుమానం వచ్చింది శేషయ్యగారి ఆత్మవిశ్వాసం కత్తిలేని పొగరే అని ఇన్నాళ్ళూ పోల్చుకోలేకపోయినందుకు అతనూ, అతని కొత్తమిత్రులూకూడా పనులు మానుకు మరీ ఆశ్చర్యపడసాగారు.

శేషయ్యని కొందరు మిత్రులు కదలేశారు ఆ నరసింహులుగారి గూబకదలేసి అప్పు వసూలు చెయ్యవేమయ్యా అని. నరసింహులు నా స్నేహితుడు అతనే ఇచ్చేస్తాడు. చాలా మంచివాడు అన్నాడట శేషయ్య.

హారి వెధవా! వీడికి అష్టమైనవాడూ అప్పులిస్తావ్! ఎంత హేళన! ఇదంతా వెంగెం, శ్లేషాగ్ర కాబోలు. బొడిచే.. వీడికీ వీడి బతుక్కీ చమత్కారం ఒకటి అనుకున్నారు నరసింహులూ వాళ్ళూను శేషయ్యకి వ్యంగ్యంలో ప్రజ్ఞ ఉందని నిర్ణయించిన మర్నాటినుంచి నరసింహులు కోసం తెచ్చుకున్నాడు.

నేను చచ్చినా వీడికి ఆ బాకీ తీర్చను. చూదాం వాడికెంత ఓపికో. వాడి ఓపిక అంతు కనుక్కునే ఓపిక నాకూ ఉంది–అన్నాడు నరసింహులు. అతని వాక్చాతుర్యానికి పొంగిపోయి శేషయ్య శత్రువోడు ఉన్నపళంగా పదిరూపాయలు అప్పిచ్చేశాడు. అతుర లక్షలు అప్పుడును పెట్టుబడి పెట్టేవాడుంటే అన్నాడాయన ఉదారంగా అప్పుడు నరసింహులు కృతజ్ఞతతో ఉక్కిరిబిక్కిరైపోయి, పదిరూపాయల్లోనూ మూడురూపాయలు అప్పటికప్పుడే అప్పు తీర్చిపారేశాడు.

శేషయ్య మర్యాదగా వడుచుకుని ఉంటే, వాడికిమాత్రం ఇలా పారెయ్యకపోయేదా అన్నాడు ఓ నిముషం తరవాత మిగతా ఏడులోను ఓమూడు అప్పడిగబోతున్న అప్పారావు. తక్షణం, శేషయ్య మర్యాదస్తుడు కాడు అని గూవన్మంది తీర్మానించుకుని, మర్నాడు సెలవులు పెట్టి అద్దెసైకిళ్ళమీద ఆఘైనం నలుగురికీ బట్వాడా చేయబోయారు.

ఇలా అప్పులిచ్చి చాలా క్రూరంగా వసూలు చేసిన గుప్తుల కథలన్నీ పైకి తీసి గులిపి వెల్లవేసి రంగులువేసి అందరికీ పంచిపెట్టారు. వర్ధమాన నాటక రచయిత ఒకడు 'శేషయ్యలూ పెరుమాళ్ళూ' అనే ఉజ్వల సాంఘిక నాటకం రాసేసి, అంగుల్లో అప్పులిచ్చేవాళ్ళని ఏకేసి అవతల పారేశాడు. ఋణబాధితులంతా కక్షవంచన లేకుండా గబగబా అప్పులు దండేత్తుకొచ్చి నాటకం ప్రదర్శనకు ఏర్పాట్లు చేసుకున్నారు. అంతలో శేషయ్యకు నిజంగా డబ్బు అవసరం వచ్చింది. వియ్యంకుడు, శేషయ్య కూతుర్ని ఇంటికి పంపేసి, తిరుగు పాలో కట్నంబకాయి జమ కానిపక్షంలో, తమ కుమారుడు చి॥ వెంకట్రామయ్య పునర్వివాహ శుభలేఖ మరుగుటపాలో అందగలవనిన్నీ గాన తెలియపర్చడమైనదనిన్నీ జాబు వ్రాశాడు అటు నరసింహులు తల కాయడం కోసం, శేషయ్య తన తల తాకట్టుపెట్టగా డబ్బిచ్చినవారు కూడా డబ్బుగాని, పదరు శేషయ్య తలగాని రాబోయే ధిలానా తదియ

ఇతరులు నిన్నెప్పుడూ
మెచ్చుకుంటూ వుండాలని
వుందా? అయితేనువ్వుమానెయ్.
—పాస్కల్]

నాటికి జమ చేయకపోతే కోర్టులవెంట తిప్పి పరువు ఖర్చుపెట్టించవలసి వస్తుందని అభిప్రాయపడడం మొదలుపెట్టారు

నాయనా, ఏం చెప్పమంటావు. శేషయ్య, ఒకా రాత్రిపూట గుట్టగా వెళ్ళి నరసింహులికి సంగతంతా చెప్పుకున్నాడు. నా పరువు నిలిపి నీ పరువు నిలబెట్టుకో అన్నాడు.

డబ్బేదీ బావా. ఉంటే ఇన్నాళ్ళు. నాకసలు అప్పులంటే అసయ్యం. ఒకాడికి ఇచ్చినాణ్ణేనప్పు దేహీ అన్నవాణ్ణి గాను. ఇన్నాళ్ళకి ఖర్మగాలి నీదగ్గిర అఘోరించాను బుద్ధిగడ్డితిని. చాలు నువ్వు చేసిన మేలు. పంచె కొంపకి రానీ ఇచ్చేస్తా. ఆ శెట్టికో పంతో రెండొందలో ఇవ్వాలి. వాడిదికూడా మొహాన కొట్టేస్తాను పీడా విరగడవుతుంది అన్నాడు నరసింహులు వినయంగా.

బావా నేను అప్పివ్వబట్టిగదా ఇంతరభస ఇటు పిల్లకాపరం నాశనం అయేలాగుండే. లేపోతే రెండేళ్ళు ఆగినవాణ్ణి ఆర్నెల్లు ఆగనా. నువ్వైనా బాగుపడ్డావుగదా. డబ్బు పడీకి తిప్పుతున్నావుట. పోని అలా సర్దినా సరే అన్నాడు శేషయ్య దురాశకొద్దీ.

నరసింహులికి, అప్పుతీసుకున్నవాడికొచ్చేటంత కోపమూ వచ్చేసింది. అతని కేకలు విని దొంగలు పడ్డారనుకుని జనం పోగయ్యారు.

నరసింహులు బాగుమని ఏడిచేశాడు.

అయ్యా చూడండి. ఇదీ వరస. నా దగ్గిర దేనితాలూకో రొఖ్ఖం ఉందని. ఇస్తావా ఛస్తావా అని రోజూ ఇలా అర్ధరాత్రి వేళ వచ్చి ప్రాణం కొరుక్కుతినేస్తున్నాడు. లోకంమీద అప్పులిచ్చినవాళ్ళూ వున్నారు పుచ్చుకున్నవాళ్ళూ ఉన్నారు—

—మరీ ఇంత చెటా ఎంత చేటైనాగాని అంది నరసింహులు ధర్మపత్ని.

నలుగురూ శేషయ్యనే ఆడిపోసుకున్నారు. అతను తలొంచుకు వెళిపోయాడు. మర్నాడు పట్నంవెళ్ళి కోర్టులో ఓ ముక్క తగిలించి, వియ్యంకు డింటికెళ్ళి మరోక్క వాయిదా అడిగి తిరిగి వచ్చేవరకూ ఊరు గగ్గోలుగా ఉంది

నరసింహులింట దొంగలుపడ బోయారట. ఏమనుకుని ఏంలాభం? వాళ్ళకి ఋణపడి ఉంటావు. వచ్చి అప్పుతీర్చుకు పోయారు అన్నారు కొందరు.

శేషయ్యే చేయించాడన్నారు కొందరు. గిట్టనివాళ్ళ మాటలు లెస్తూ అన్నారు కొద్దిమంది, కనీసం ఇలా నరసింహులింటి నాలుగువేలు నగగున్నవైనం చెబుతూ ఏ దొంగలముఠాకో శేషయ్య ఓ కొరుముక్క రాసపారేసి ఉంటాడన్నారు నరసింహులు ఆత్మీయులు. చివరికి అంతా శేషయ్యనే ఆడిపోసుకున్నారు. వాడి వెధవ చేతో భోరున ఏడుస్తూ వచ్చాడు. చెడిపకొట్టి కొంపకొల్లంపా నాశనం అయిపోయింది అనుకున్నారు అమ్మ, లక్కాను.

నాటికీ నేటికీ అతనిమీద ఆ అపకీర్తి ముద్రపుట అలాగే ఉండిపోయింది. అంచేత బాబూ! అప్పులిచ్చేటప్పుడు జాగర్తగా ఆలోచించి మరి ఇవ్వాలి. నువ్వు ఏ చెడ్డ పని చేసినా చెడ్డపేరు పెట్టడానికి గడువు దొరుకుతుంది గాని, అప్పిస్తేమటుకు అరక్షణంలో చెడ్డవాడివి అయిపోతావు దరిమిలా డబ్బు చెడ్డవాడివి, చివరికి స్నేహం బంధుత్వం చెడ్డవాడివీకూడా అయిపోతావు. ఆ పైన నీయిష్టం. తాళంచెతులు ఇవిగో. కావాలంటే పైకం పట్టికెళ్ళు. ఇదంతా నీదే. నాదేముంది. అన్నాడు ముసలుగారు.


కుర్రదీపకుడు వందనతల ఎత్తిలేదు. ఎగిరి గంతేసి తాళం అందుకోలేదు. ఓ నిముషం అలాగే కూర్చుని లేచి, "సరే నాన్నా ఆలోచిద్దాం. రేపు చూదాం అని చెబుతా నా స్నేహితుడితో" అన్నాడు.

* * *

కాన, ఓ చీమలసింహాద్రీ! విన్నావా అదీ కథ అని సుబ్బన్న కథ ఆపాడు.

చివరకి ఏమైంది? ఆ పిల్లడు మర్నాడ వెళ్ళి స్నేహితుడికి అప్పిచ్చాడా? అంటా చీమ ఉండబట్టలేక.

(63-వ పేజీ చూడండి)



మాటకు మాట

(మొదటి బహుమతి—రూ. 10/=)

ఒక అణా తమలపాకులు కొనుక్కొని రమ్మని మా అక్కయ్య నన్ను మార్కెట్టుకు పంపింది. అది సంజ వేళ. మార్కెట్టులో ఒక వరుసన తమలపాకులు అమ్మే ఆడవాళ్లు కూర్చొని వుంటారు. దగ్గరగానే ఒక ఎలక్ట్రిక్ లైటు స్థంభం కూడ వుంది. ఆరోజు ఎందుచేతో ఆలైటు వెలగడంలేదు. కాని అలవాటు ప్రకారం తమలపాకులవాళ్లు అక్కడే కూర్చొని వున్నారు. నేను ఒకామె దగ్గరకు వెళ్ళి 'ఒక అణాకు తమలపాకులు ఇవ్వ' మన్నాను. ఆమె సరేనని తమలపాకులు కడుతూన్నది. నేను ఛలోక్తిగా 'ఏమమ్మో! చీకటిగావుందని ముగురాకులు కట్టేవు. మంచి లేతాకులుకట్టు." అన్నాను. ఆమె ఏమీ జవాబివ్వలేదు. తమలపాకులు ఇచ్చేసిన తర్వాత 'అణా' ఆమెచేతిలో పెట్టా. 'ఏమయ్యోయ్! చీకటిగావుందని మారని అణా ఇచ్చేవు. తీసదాన్ని' అంది.

ఇక నోరు తెరవలేక ఒక్క క్షణంలో అక్కడినుంచి వచ్చేశా.

ఆర్. కృష్ణమూర్తి - నెల్లూరు.

* * *

కామెడీ ఆఫ్ ఎర్రరు

(రెండవబహుమతి—రూ. 5/=)

ఆ రోజు పరీక్ష అడ్మిటు కార్డు తెచ్చుకొందామని జి. ఎమ్. కాలేజికి వెళ్ళేను. నేను వెళ్ళినతరవాత మరో ముగ్గురుకూడా అదే పనిమీద అక్కడికి వచ్చేరు. అందులో ఒకాయన మద్రాసునుండి, మిగతా ఇద్దరు బెంగుళూరునుండి వచ్చేరు. మేము వెళ్లేటప్పటికి ప్రిన్సిపాలు క్లాసులో ఉండబట్టి ఆయన కోసం ఆయన ఆఫీసువద్ద నలుగురము కాచుకొని నిలబడ్డాము. కొంతసేపటికి బెల్ కొట్టారు. క్లాసునుండి వస్తూ ప్రిన్సిపాలు మమ్మల్ని చూసి "మీ కోసం మేము 12 గంటలదాకా చూశాము. మీ రెవ్వరూ రాలేదు. సరేలెండి, నేను భోజనంచేసి వచ్చేదాకా ఉండండి," అని మృదువుగా పలికి తన రూములోనికి వెళ్ళిపోయారు.

తరువాత ఒక పెద్దమనిషివచ్చి మా పేర్లు అడిగి ఒక కాగితముమీద రాసుకొన్నాడు. మరి కొద్దిసేపట్లో ఒక ప్యూను వచ్చి మాకు కూర్చొడానికి జాగా చూపేడు అక్కడే ఉన్న ఒక రూములో. మాకు జరుగుతున్న ఈ మర్యాదకి ప్రిన్సిపాలుని మాలో మేము అభినందించుకొన్నాం. ఇంతలో ప్రిన్సిపాలుగారి భోజనం ముగిసిందికాబోలు, ఒక ప్యూనువచ్చి మద్రాసునుండి వచ్చిన ఆసామీని పిలచేడు. మద్రాసుఆసామి ప్రిన్సిపాలు రూములో ప్రవేశించేడు. ఆ గదిలోని వాతావరణంమూసి విసుపోతూ చూపించిన కుర్చీలో ఆసీనుడయ్యాడు. పేరు అడిగిన తరువాత "ఏ ఊరునుండి వచ్చావు?" అని ప్రిన్సిపాలు ప్రక్కనున్న ఆసామీని అడిగేరట. "మద్రాసునుండి," అని జవాబు విని వారంతా కుర్చీల్లో చారబడిపోయారట. "స్టోరుకీపరు ఉద్యోగానికి మద్రాసునుండి వచ్చావా?" అన్నారుట ప్రిన్సిపాలుగారు. "నేను స్టోరుకీపరుపనికి రాలేదు. మేమంతా మా అడ్మిటు కార్డుకోసం వచ్చాము" అని చెప్పాడు మద్రాసువ్యక్తి. ఆతరువాత ప్రిన్సిపాలు మమ్మల్నందరిని పిలిపించి చెప్పేరు: ఆరోజు స్టోరుకీపరుపనికి ఇంటర్వ్యూ ఉన్నదని, అభ్యర్థులు ఎవ్వరూ రాలేదని. అందరం నవ్వుకొన్నాం.

జి. వి. ఎల్. నరసింహాం-జార్సుగుడా (ఒరిస్సా)

* * *

చిక్కీలు, కమ్మలు

(రెండవ బహుమతి—రూ. 5/=)

మా పెద్దన్నయ్య కూతురు లీలకు సరిగా అయిదేళ్ళు ఉన్నాయో లేదో. మాటల్లో మాత్రం మహా చురుకు. దానికి మైసూరు వక్కపొడి పొట్లాలు (లీల భాషలో చిక్కీలు) చాలా ఇష్టం. మా యింకో అన్నయ్య ఏదైనా ఊరువెళ్ళి హైదరాబాదు వచ్చినప్పుడల్లా చిక్కీలుకొని తీసుకొచ్చి లీలకిస్తాడు. ఎప్పుడైనా మరిచిపోయి వస్తే "చిన్నాయనా! చిక్కీలు తేలేదం? నీ దోస్తీ కటాఫ్" అని మూతి ముడుచుకుని కూర్చుంటుంది.

ఒకసారి అలాగే మరిచిపోయివస్తే లీల "చిక్కీ లేవీ?" అని అడిగింది. అందుకాయన "మరేమో, నువ్వు బడికిపోయిన తరవాత వచ్చాను. చిక్కీ మొక్క తెచ్చి ఆ గులాబి చెట్టు లేదూ! దానిపక్క నాటాను. అది పెద్దదైతే దాన్నిండా చిక్కీలే కాస్తాయి. అవి బజారులో వాటికంటే బావుంటాయి. నీ యిష్టం వచ్చినన్ని తినచ్చు. నువ్వుమాత్రం దానికి నీళ్లు పోస్తూ ఉండు," అని సమాధాన మిచ్చాడు. లీల ఏదో పిచ్చి మొక్క చూసి చిక్కీ మొక్క అనుకుని సంతోషించింది. మేము దాన్ని ఏడిపించటానికి "నీ చిక్కీ మొక్క పీకేస్తాం" అని బెదిరిస్తూ ఉండేవాళ్లం. ఒకసారి మా వదినె దానికి నిజం చెప్పేసింది.

లీలకి కమ్మలజతో, లోలాకుల జతో మాటిమాటికీ మార్చుకోవటం అలవాటు. అందుకని మేము నకిలీ వస్తువులుకొని పెట్టేవాళ్లం. ఒకసారి మా అన్నయ్య ఊరినుంచి వచ్చి భోజనం చేస్తూఉంటే, లీలవచ్చి "చిన్నాయనా! నా కమ్మలు బావున్నాయా?" అని మా వదినె ఆరోజే కొని పెట్టిన కమ్మల జత చూపించింది. "చాలా బాగున్నాయికాని లీలా! నే నెప్పుడు చూసినా నువ్వు కొత్తకమ్మలు పెట్టుకొనే వుంటావు. ఇవన్నీ బంగారువా? లేక ఇత్తడివా?" అని అడిగాడు.

"అవన్నీ ఇత్తడివే. మాటి మాటికీ మార్చుకుంటూంటే నకిలీవికొని పెడుతున్నాం" అని నేను మా అన్నయ్యకు చెప్పాను.

వెంటనే లీల అందుకుని "కాదు చిన్నాయనా! నువ్వు చికినీల చెట్టు పెట్టలేదా? దాని పక్కనే నేను కమ్మలచెట్టు పట్టాను. దానికి రోజుకొక జత కొత్తకమ్మలు కాస్తాయి. అందుకనే నువ్వెప్పుడు చూసినా నేను కొత్తకమ్మలు పెట్టుకొనివుంటా" అన్నది. అంతా ఆశ్చర్యపడి నవ్వేశాం.

అప్పటినించీ లీలఅడగకముందే మా అన్నయ్య చిక్కీపొట్లం దాని చేతిలో పెట్టేవాడు.

జి. అండాళు—హైదరాబాదు.

శరత్ చెప్పిన కథలు

తెనిగింపు: సాంబశివరావ్ బొబ్బిళ్ల



శరత్ బాబు ఓనాడు పిచ్చాపాటీగా తన చిన్ననాటి ముచ్చట్లు చెప్తున్నాడు. ఆయన చుట్టూతా చేరినవాళ్ళల్లో ఆయన మామగారూ, గొప్పసాహిత్యవేత్తా అయినటువంటి సురేంద్రనాథ గంగూలీకూడా ఒకారు. శరత్ బాబు రచించిన 'శ్రీకాంత' పైని జరుగుతోంది చర్చ. వాదోపవాదాలు మాంచి రసకందాయంలో వుంటూండగా మధ్య నొకాయన గభాల్న లేచి,– "అయ్యా, శరత్ బాబుగారూ! ఇంతకూ యీ 'శ్రీకాంత' నవల్లో ఇంద్రనాథుడు పాత్ర ఉంది చూశారూ! ఈ పాత్ర వొట్టికల్పనేనా, లేకపోతే వాస్తవంగా జీవితంలో యెక్కడయినా చూశారా?" అంటూ అడిగాడు.

"ఎబ్బెబ్బే అది వుత్తకల్పనకాదు. అసలుసిసలు వాస్తవికపాత్రం టే నమ్మండి. భగల్పూర్లో మా మావయ్యగారింటిపక్కనే ఒకాయన వుంటూండేవారు. ఆయన మాంచి పేరుకెక్కిన గొప్పయింజనీరు. పేరు రామరతన్ మజుందారు. ఆయనగారి అబ్బాయి రాజన్ అయితే అందరూ ఆ అబ్బాయిని "రాజా–రాజా" అంటూ పిలవడం పరిపాటి. ఈ రాజే నా 'శ్రీకాంత' నవల్లో కనిపించే ఇంద్రనాథుడు. రాజు అన్నయ్య రావు బహద్దూర్ సురేన్ మజుందారు, డిప్టీ కలెక్టరు. ఆయన గొప్పసాహిత్యవేత్తా, సంగీత శాస్త్రజ్ఞుడున్నూ;—

"అయితే రాజుమాత్రం గొప్పగా చదువుకున్నవాడేంకాదు. కాని మాంచి వుపాయమున్న కుర్రాడు. అంత చిన్నవయసులో అలాంటి చురుకైన కుర్రాణ్ణి యింతవరకూ నేనెక్కడా చూళ్ళేదు. అందుకే 'శ్రీకాంత' నవల రాసేప్పుడు ఇంద్రనాథుడి చరిత్ర చిత్రించడానికి ఏమీ యిబ్బందిపడాల్సిన అవసరంలేకపోయింది. రాజు తరహాకూడా ముమ్మూర్తులా యిదే!– ఈవేళ సైతం ఆ అబ్బాయి తలపుకురాగానే నామనసెంతో ముగ్ధమవుతూంది. ఇప్పుడతగాడి ప్రస్తావన ఎలాగూ వొచ్చింది గనక ఓ చిన్నముచ్చట చెప్తానివండి." అంటూ శరత్ బాబు రాజుకథ నిలా చెప్పడం మొదలెట్టాడు:

"రాజువుండే యింటికి చేరువలో నే పారుతూంది గంగానది. ఆ నదివొడ్డున ఓ పెద్ద మఱ్ఱిచెట్టు! తుపాకివేసికొట్టినా యెవ్వరూ కనిపించరక్కడ; – ఆ మఱ్ఱిచెట్టు తాలూకు కొమ్మలు కొన్ని నదివేపు వొంగివున్నాయి. వాటిల్లో ఓ కొమ్మపైని యేవో నాలుగు చిన్నకేకులు బిగించి రాజు అక్కడ తనకో చిన్నయిల్లు కట్టుకున్నాడు. రోజూ తెల్లవారేసరికి లేచి ఆ బుల్లి యింట్లో కళ్ళు మూసుకుని గంటలతరబడి తదేకధ్యానంగా దేవుణ్ణి ధ్యానిస్తుండేవాడు. అందుకే ఆ చిన్నయింటిని ప్రతీవాళ్ళూ రాజు తాలూకు పూజగది అంటూండేవాళ్ళు. కానయితే ఆ యింట్లో అడుగుపెట్టేపాటి గుండె నిబ్బరం యింకొకరెవ్వరికీ వుండేదికాదు. నాకు మాత్రం తొలినుంచీ లైసెన్సిచ్చేశాడు. రాజు తరుచుగా నన్నా గదిలోకి స్వయంగా తీసుకెళ్తూండేవాడు. మఱ్ఱిచెట్టుకొమ్మలపైకెక్కి అంతవరకూ వెళ్లడమంటే ఏవంత తేలికకాదు.

ఓనాడు పూజాపునస్కారాలవీ ముగించుకుని రాజుయింటికి తిరిగొచ్చేస్తున్నాడు. దార్లో గంగానదివొడ్డున ఓచోట గబుక్కున ఆగిపోయాడు. అక్కడో గమ్మత్తు జరిగింది. మంచి యౌవనంలో మిసమిసలాడుతున్న ఓ అందాల అమ్మాయి వొడ్డున కూచుని స్నానం చేస్తోంది. ఆ పక్కనే పల్లెటూరు మోటుమనిషెవడో ఒకాతను ఈత కొడ్తున్నట్లు నటిస్తూ ఆ యమ్మాయిపైని నీళ్ళు చిలకరిస్తున్నాడు. ఆ యమ్మాయికి అపరిమితమైన సిగ్గు!–అందుకని పాపం ఏమీ అన్లేక వూరుకుంది. అది చూచి రాజు కెక్కడలేని కోపం ముంచుకొచ్చింది. ఇహ ముందూ, వెనకా చూడకుండా ఆ పళాన దభేల్న నదిలోకి గంతేశాడు. పైమీది తుండుగుడ్డతో ఆ పల్లెటూరి బైతు మెడకి తగిలించి గబుక్కున ఓ మునక వేయించాడు. ఆ ఒక్కసారితో వూరుకున్నా డనుకున్నారేవిటి? వాడు వూపిరాడక వుక్కిరిబిక్కిరై ప్రాణాలు పోయేంత వరకూ అలా గిబ్బ గిబ్బన మునకలు వేయిస్తూనే వున్నాడు. వాడు వతలచచ్చాను బాబో అని అరుస్తూంటే, మనవాడింకా వన్–టూ–త్రీ లెఖ్ఖపెడుతున్నాడు అలా వంద సార్లు ముంచి తేల్చేక, "ఏమండీ! ఇహనైనా అందంగా కనిపించే అమ్మాయిని ఒంటరిగా చూ. అలుసుచేసి ఆమెపైని నీళ్లు జల్లరు గదా!" అంటూ హెచ్చరించాడు రాజు.

'బతికాన్రా భగవంతుడా' అనుకుని అప్పుడే బాగా వూపిరి పీల్చుకుంటున్న ఆ పల్లెటూరి మొనగాడు ఆపసోపాలు పడుతూ "అమ్మోయ్–నాయనోయ్–లెంపలేసుకు చెప్తున్నా. ఇహ మళ్ళీ ఇలాటి పనికి పోతే వొట్టు. బాబ్బాబూ–ఇహ నన్నొదిలెయ్యండి" అంటూ బ్రతిమాలుకో సాగాడు.

"సరే, ఇదుగో చూడు. ఇటుపక్క మళ్ళీ చూడకుండా పారిపో" అంటూ అతిగాణ్ణి వొదిలిపెట్టేశాడు రాజు.

ఇంకోనాడు మరో సంగతిజరిగింది. ఆవేళ సాయంకాలం అలా షికారుకని ఇంటినుంచి బయలుదేరాడు రాజు. వెళ్తే దార్లో అతనికి పైనుంచి హెడ్మాస్టరుగారు కనిపించారు. రాజుని చూసీ చూడగానే ఆయన భోరుమని ఏడుస్తూ "వొచ్చావా నాయనా, నీగురించే చాలసార్లుగా గాలిస్తున్నానయ్యా" అన్నారు.

"అదేవిటి మాస్టారూ! అలా యేడుస్తున్నారు?" అంటూ అడిగాడు రాజు.

"ఏం చెప్పను నాయనా! నా కర్మ ఇలా కాలింది. ఒకరి జోలి కెళ్ళేవాణ్ణి కాను. ఒకరితో కయ్యాలాడేవాణ్ణి కాను. అలాంటి వాణ్ణి ఆ పోలీసు యినస్పెక్టరెంతలా బాదాడో చూడు. ఇదుగో నువ్వే చూడు. ఆవేళ జరిగిందేవిటంటే. ప్రయివేటు చెప్పేందుకని జమీందారుగారింటికి బయల్దేరి వెళ్తున్నాను. దార్లో పోలీసు ఇనస్పెక్టరు గుర్రంపైని వొస్తూండడం చూసి గబుక్కున పక్కకి తప్పుకున్నాను. కానీ నా ఖర్మం కాలి, యినస్పెక్టరుగారి కెక్కడాలేని కోపం పుట్టుకొచ్చింది. "దార్లో కళ్లు మూసుకు నడుస్తావేం గాడిదకొడకా" అంటూ నోటి

★ బడాయితో లడాయి ★

కొచ్చిన తిట్లూ, చీవాట్లూ పెడ్తూ, చేతిలో వున్న బెత్తంతో దబదబా నన్ను బాదసాగాడి చక్కాపోయాడు" అన్నాడు హెడ్మాష్టరు బావురుమని చిన్నపిల్లాడిలా ఏడుస్తూ.

"అలాగా! అయితే వాడిపని నే పడతా లెండి మాస్టారూ, వాణ్ణి నావరికగ్గాట్టే ప్రూఫ్ వాడి. ఇప్పుడు క్లబ్బులో బిలియర్స్ ఆడుతుండికి పోయుంటాడు. తిరిగొచ్చేటప్పుడు వాడి అంతేవిటో నే తేలుస్తా. మీరు నిశ్చింతగా పోయి పడుకోండి. నేను ఆ పొగరుబోతువాడికి చేసే శాస్తి ఏమిటో రేపు మీకే తెలుస్తుంది" అంటూ హెడ్మాష్టరుకి కొంత ధైర్యంచెప్పి, రాజు తిన్నగా నా దగ్గిరికొచ్చాడు. వాడిల్లు బంగారం కొన్న, వొచ్చిన వాడు వొచ్చినట్టే వూరుకుంటే బావుండును; కాని అగ్గిపిడుగులా అమాంతంగా నామీద విరుచుకుపడి— "శరత్ బాబూ, వున్నఫళంగా మీరు నాతో రావాలి. రావాలేమిటి వొచ్చి తీరాల్సిందే" అన్నాడు.

ఇటువంటి దెప్పు ఇంత హఠాత్తుగా ఝాక్లో తెచ్చిపెట్టి నసుకున్నాను. అయినా అలాగని అతగాడివెంట బెక్కికపోయినా, కొంప మునిగిపోతుంది. 'నాకు' అనేపాటి గుండెధైర్యంకూడా నాకు లేకపోయెను. అందుకని బిరుకు బిరుకులాడ్తూ—"అదేవిటి రాజూ, అంత కోపంగావున్నావే? అయినా మన మెక్కడికి?— ఆ ఇనస్పెక్టర్ ఎక్కడ చెప్పు? ఆయన దగ్గర ఎప్పుడూ ఓ పిస్తోలుంటుంది. మనదగ్గరమాత్రం పిస్తోలు కాదుగదా, చిన్నకత్తి ముక్కకూడా లేదుమరి! ఈసంగతి బాగా గుర్తుంచుకో?", అన్నాను.

"అదంతా మీ కనవసరం. మీరు నాతో రండి. అంతే. తర్వాత ఏం జరుగుతుందో చూస్తూండండి."

అతనింతలా అంటూంటే యింకేం వాదించను? నోరుమూసుకు చక్కా అతనివెంట బయల్దేరాను. ముందుగా మేం ఆదంపూర్ ఘాటు కెళ్ళాం. ఆ ఘాటుదగ్గిర ఓడ లాగుతాయి. అక్కడ ఎప్పుడూ ఏదో స్టీమరు గానీ, బోటుగానీ లంగరేసుకుని వుంటుంది. ఆ చీకట్లో కిక్కురుమనకుండా ఓ పెద్ద బోట్లోకెక్కి ఎవరికీ తెలీకుండా దాని వాటి తాడు పట్టుకొచ్చాడు. నేనుమాత్రం ఒడ్డుమీదే ఓవారని వాక్కున్నా. రాజు గబగబా వొచ్చి పడుతున్నాడు.

ఆ పోలీసు ఇనస్పెక్టరుగారిబంగళా క్లబునించి ఇంచుమించు అరక్రోసు దూరాన ఉంటుంది. అంతదూరం ఆయన రోజూ గుర్రంపైని వెళ్తా వొస్తూంటాడు. కానయితే ఎప్పుడుచూసినా గుర్రాన్ని యమస్పీడులో దౌడుతీయిస్తుంటాడు. అదే ఆయన దుర్గుణం. గాలికన్న వేగంగా పరుగెత్తుతుంది ఆయన గారాలగుర్రం.

క్లబ్బుకీ, ఆయన బంగళాకీ మధ్య దార్లో ఓ చోట మేం ఇద్దరం పక్కగా నక్కి కూచున్నాం. చీకటి అంతకంతకు దట్టమవుతోంది. ఆయన ఎప్పుడు వొస్తాడా అని ఎదురుచూస్తున్నాం. ఆయన వొచ్చే సమయం చూసుకుని, రాజు తన చేతిలోని తాడు విప్పి ఎదురుగావుండే మానిడి చెట్టుపైకి రివ్వున విసిరి గట్టిగా కట్టాడు.

బాగా చీకటిపడిందని అప్పుడే చెప్పా గదూ! అందుకని అటువేపు కాకిపిట్టయినా కదులాడ్లేదు. ఒక్క పిసరయినా జనసంచారం లేదక్కడ నమ్మండి. అటూ ఇటూ చెట్ల మధ్యను తాడుకట్టి, మేం కొమ్మలపైకెక్కి కూచున్నాం. కొంతసేపలా కూచున్నాక, టకటకమని దూరాన్నుంచి గుర్రం పరుగెత్తుకొస్తున్న చప్పుడు మా చెవిని పడింది. ఆ చప్పుడుబట్టే అర్థంచేసుకున్నాం అయ్యగారేమో అప్పుడే క్లబ్బునుంచి దిగబడుతున్నారని. మామూలు అలవాటుప్రకారం వాయువేగంతో ఆయన గుర్రంపైని రయ్యిన కొట్టుకొచ్చేస్తున్నాడు. మేం ఉన్నచోటికొచ్చేసరికల్లా అయ్యగారూ, ఆయన గుర్రమూ అమాంతంగా తాడుకి తగులుకుని బోల్తాపడ్డారు. గుర్రానికేదో దెబ్బతగిలింది. [illegible] ఏమో, ఆ విసురుకి మొహంఅంతా రక్తంతో చిక్కిపోయింది. ఆయన పాపం ఇంకా లేవనైనా లేవలేదు. అంతలో కొమ్మపైనించి కోదమసింగంలా దభేల్న ఆయనమీదపడి కథి కథిమని గుద్దులు లంకించుకున్నాడు రాజు. ఆ దెబ్బలకి అయ్యగారి సారాయిమత్తు ఎక్కడిదక్కడే పటాపంచలై పోయింది. కొంత తెలివొచ్చింది. పోతేప్రాణం వచ్చే ప్రాణంతో గిజగిజమని గింజుకుంటున్నాడా ఇనస్పెక్టరు. ఆ సమయం చూసుకుని రాజు ఆయన నడుంకి తగిలించిన పిస్తోలు పైకితీసి నుంచుని "ఊఁ— ఇహపదండి," అంటూ నాకు సైగజేశాడు.

అప్పటాన్న మేం ఇద్దరం అక్కణ్ణుంచి కాళ్ళకు బుద్ధిచెప్పాం. మళ్ళీ ఆదంపూర్ ఘాటుకి తిరిగొచ్చి తాడు మళ్ళీ యథాస్థానములో పెట్టేసి, పిస్తోలు నీట్లోకి విసిరేసి చక్కావొచ్చాం. ఇంటికొచ్చి— "ఇహ చాలు. వాడికి చెయ్యాల్సిన మరమ్మతు ఇంతే!" అన్నాడు రాజు.

"ఆ రాజే నా 'శ్రీకాంత' నవలలో నాయకుడు ఇంద్రనాథుడు. అన్యాయం అంటే పసిమిగా సహించడు. దాన్ని ఎదిరించేందుకు తన ప్రాణాలనైనా పణంగా అర్పించగలిగిన సాహసవంతుడు. నా జీవితములో ఎన్నడూ అలాంటివ్యక్తిని మళ్ళా చూడి ఎరగను. ఆ రాజు ఓనాడు ఎవరికీ చెప్పకుండా, చెయ్యకండా పరారీఅయిపోయాడు. ఎక్కడికెళ్ళిపోయాడో, ఏమయాడో ఎవ్వరికీ తెలీదు. ఈనాడు అతనిరూపం కళ్ళకు కట్టినట్టుంటుంది. మనసు చివుక్కుమంటుంది. అతను నా ప్రియమైనమిత్రుడు, సఖుడు, బంధువు. బడాయి అంటే గిట్టదు. పైగా బడాయి చెప్పకునేవారితో లడాయి వేసుకుంటాడు. దేశ దేశాలెన్నో తిరిగాను, రకరకాల మనస్తత్వంగల మనుష్యులెందరినో కలుసుకున్నానుగాని, రాజులాంటి అసామీ ఇంతవరకూ ఒక్కడూ, ఎప్పుడూ అగుపించలేదంటే నమ్మండి," అంటూ ముగించాడు శరత్ బాబు. ★